

'ప్రతి కుటుంబం సుఖ సంతోషాలతో గడపాలి. అందుకు సంక్షేమ పథకాలు పెద్దన్న పాత్ర పోషించాలి'

సత్యమేవ జయతే

సాక్షి

WWW.SAKSHI.COM

పేజీలు: 14+32 పేజీల ఆదివారం అనుబంధం | వెల: ₹ 8.00 | సంపుటి: 15 | సంచిక: 288

SUNDAY Special | ఆదివారం 2-7-2023

SIMULTANEOUSLY PRINTED AT BANGALORE | VIJAYAWADA | CHENNAI | DELHI | HYDERABAD | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VISAKHAPATNAM | WARANGAL



నీరజ్ మెరిసె..

భారత స్టార్ అథ్లెట్, జావెలిన్ త్రోయర్ నీరజ్ చోప్రా మరోసారి మెరిశాడు. డైమండ్ లీగ్ సిరీస్‌లో భాగంగా లూసాన్‌లో జరిగిన మీట్‌లో జావెలిన్‌ను 87.66 మీటర్ల దూరం విసిరి టైటిల్ గెల్చుకున్నాడు.

- వివరాలు 12లో



రెస్ట్‌లెస్ లెగ్ సింద్రోమ్

కాళ్లు కదుపుతూ ఉండే సమస్యనే రెస్ట్‌లెస్ లెగ్ సింద్రోమ్ అంటారు. చాలా మందిలో ఉండే ఈ సమస్యపై అవగాహనకు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై కథనం.

- వివరాలు 11లో



మహారాష్ట్రలో ఘోర ప్రమాదం

ప్రైవేట్ బస్సు.. విద్యుత్ స్తంభాన్ని, డివైడర్‌ను ఢీకొట్టి రోడ్డుపై బోల్తా పడింది. దీంతో మంటలు చెలరేగి 25 మంది సజీవ దహనమయ్యారు.

వివరాలు 6లో ▸



20 నుంచి పార్లమెంట్ భేటీ

పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ఈ నెల 20న మొదలవుతాయని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి ప్రహ్లాద్ జోషి తెలిపారు.

వివరాలు 6లో ▸



'గ్యారంటీలు' అమలు చేస్తున్నాం

వ్యవసాయ రంగంతో పాటు రైతుల సంక్షేమం కోసం కేంద్రం ఏటా రూ.6.5 లక్షల కోట్లు ఖర్చు చేస్తోందని ప్రధాని మోదీ చెప్పారు.

వివరాలు 6లో ▸



ఫ్రాన్స్ రణరంగం

ఫ్రాన్స్‌లో యువకుడిని పోలీసులు కాల్చి చంపడంతో మొదలైన ఆస్తుల విధ్వంసం కొనసాగుతోంది. 2,400 మందిని అరెస్టు చేశారు.

వివరాలు 6లో ▸

అక్కడికక్కడే.. అప్పటికప్పుడే

తొలిరోజే 3.69 లక్షలకు పైగా వినతుల పరిష్కారం

రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమంలా సాగుతున్న 'జగనన్న సురక్ష'

- రాష్ట్రంలో 1,305 సచివాలయాల వద్ద శనివారం నుంచి జగనన్న సురక్షా క్యాంపులకు శ్రీకారం
- 7 నుంచి 30 రోజులు పట్టే వాటికి కూడా గంటల వ్యవధిలోనే మోక్షం
- 11 రకాల సేవలు ఉచితంగా..
- వారం ముందే వలంటీర్లు ఇల్లిల్లూ జల్లెడ పట్టి సమస్యలు నమోదు
- అర్హులు ఏ ఒక్కరూ మిగిలిపోకుండా ప్రభుత్వ సేవలు అందించడమే లక్ష్యం
- కౌలు రైతులకు ఎంతో ఉపయోగపడుతున్న క్యాంపులు
- ఈనెల 31 వరకు 'జగనన్న సురక్ష' కార్యక్రమం

2లో



పల్నాడు జిల్లా నరసరావుపేట పట్టణం సాయినగర్‌లో శనివారం జగనన్న సురక్ష కార్యక్రమానికి హాజరైన ప్రజలు

వెంటనే సర్టిఫికెట్లు..



ఈమె పేరు సునీత. వీళ్లది విజయవాడ శివారులోని కృష్ణాజిల్లా పెనమలూరు నియోజకవర్గం కానూరు గ్రామం. జగనన్న సురక్ష క్యాంపులో కుల ధ్రువీకరణ, ఇన్‌కం సర్టిఫికెట్ల కోసం సచివాలయంలో దరఖాస్తు చేశారు. వలంటీర్లు వెంటనే ఇంటికి వచ్చి ఈమెకు అవసరమైన సర్టిఫికెట్ల గురించి వాకబు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం జూలై ఒకటి నుంచి ప్రారంభించిన జగనన్న సురక్ష క్యాంపులో అధికారులు వీటిని అక్కడికక్కడే ఉచితంగా అందజేశారు. గతంలో ఒక సర్టిఫికెట్‌కు దరఖాస్తు చేసుకుంటే అధికారుల చుట్టూ నెలల తరబడి తిరగాల్సిన పరిస్థితి. కానీ, సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇలా ప్రజల వద్దకే పాలనను తీసుకురావడంతో ఇప్పుడు ఆ ఇక్కట్లు తప్పాయి.

న్యూస్‌రీల్

పెద్దపులికి రూట్ క్లియర్



నల్లమల అడవుల నుంచి శేషాచల కొండల్లోకి పెద్దపులులు రానున్నాయి. ఇందుకోసం నల్లమల నుంచి బద్వేలు మీదుగా శేషాచలానికి ప్రత్యేక కారిడార్ ఏర్పాటుకు చర్యలు చేపట్టినట్లు అటవీ శాఖ అధికారులు తెలిపారు.

వివరాలు 10లో ▸

నేడే సింహ'గిరి ప్రదక్షిణ'



శ్రీవరాహ లక్ష్మీస్వామి గిరి ప్రదక్షిణ ఆదివారం ఉదయం 6 గంటలకు ప్రారంభం కానుంది. భక్తులు విశాఖలోని సింహాచలం క్షేత్రంలో వెలసిన సింహగిరి తొలి పావంచా నుంచి గిరి ప్రదక్షిణ ప్రారంభిస్తారు.


వివరాలు 13లో ▸

వైఎస్సార్‌సీపీ క్లీన్‌స్వీప్

ఇప్పటికిప్పుడు ఎన్నికలు జరిగితే 51 శాతం ఓట్లు

24 నుంచి 25 లోక్‌సభ స్థానాల్లో వైఎస్సార్‌సీపీదే విజయం

- టైమ్స్ నౌ-నవభారత్ సర్వేలో వెల్లడి
- లోక్‌సభలో మూడో అతి పెద్ద పార్టీగా వైఎస్సార్‌సీపీ ఆవిర్భావం
- ముఖ్యమంత్రి వైఎస్ జగన్ సంక్షేమ పథకాలు, సుపరిపాలనే ఈ ప్రభంజనానికి కారణం
- రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అడ్రస్ గల్లంతవడం ఖాయం
- టీడీపీకి వచ్చేది 36 శాతం ఓట్లే
- ఒక్క లోక్‌సభ స్థానంలోనే టీడీపీ ఉనికి చాటుకునే అవకాశం



- కేంద్రంలో మూడోసారీ బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయేదే విజయం
- 285 నుంచి 325 స్థానాల్లో విజయంతో ఎన్డీయే హ్యాట్రిక్
- 111 నుంచి 149 స్థానాలకు కాంగ్రెస్ కూటమి పరిమితం
- తెలంగాణలో బీఆర్ఎస్‌కు 9 నుంచి 11 లోక్‌సభ స్థానాలు

3లో

'జాతీయ విద్యా విధానం'లో ఏపీ టాప్



జాతీయ విద్యా విధానం అమలులో ఏపీ దేశంలోనే ముందంజలో ఉందని యూజీసీ చైర్మన్ జగదీశ్ కుమార్ చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వ తోడ్పాటు, సహకారం అభినందనీయమన్నారు. ఏపీలో ఉన్నత విద్య చాలా పటిష్టంగా ఉందని ప్రశంసించారు. - వివరాలు 2లో

కొప్పర్తిలో ఏఐఎల్ డిక్సన్ ఉత్పత్తి

- సీసీటీవీ, ఐపీ కెమెరాలు, డిజిటల్ వీడియో రికార్డుల తయారీ
- రూ.127 కోట్లతో ఏర్పాటు.. 1,800 మందికి ఉపాధి
- ఈ నెల మొదటి వారంలో సీఎం చేతుల మీదుగా ప్రారంభానికి ఏర్పాట్లు

3లో



ఒంగోలులో సీతమ్మకు పింఛన్ ఇస్తున్న వలంటీర్ కళ్యాణి

ఒకటినే రంచన్‌గా పింఛన్

1వ తేదీనే అవ్వాతాతలు, వితంతువులు, దివ్యాంగులు, చేతివృత్తిదారులు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు పింఛన్ డబ్బులు చేరాయి. తొలి రోజే 55,01,743 మందికి వలంటీర్లు రూ.1,514.67 కోట్లు అందజేశారు.

- వివరాలు 2లో

అనంత సాగరం.. అంతులేని జీవ వైవిధ్యం

సాక్షి, అమరావతి: సాగర గర్భంలో సరికొత్త ప్రపంచాన్ని ఆవిష్కరించే అన్వేషణ మొదలైంది. పదేళ్లలో లక్షకు పైగా సముద్ర జాతులను గుర్తించడం ద్వారా జీవవైవిధ్య పరిజ్ఞానాన్ని 'ఓషన్ సెన్సస్' విస్తరించనుంది. అందుకే సముద్ర జీవ వైవిధ్య హాట్‌స్పాట్‌లలో పరిశోధనలకు శాస్త్రవేత్తల బృందాలను తరలిస్తోంది. తద్వారా లోతైన సముద్ర పర్యావరణ వ్యవస్థను అర్థం చేసుకోవడానికి వీలు కల్పిస్తోంది. సముద్ర పరిశోధకుల అంచనా ప్రకారం.. 22 లక్షల సముద్ర జాతుల్లో కేవలం 2.40 లక్షలు (10 శాతం) మాత్రమే అధికారికంగా గుర్తించారు. మరిన్ని కొత్త జాతులను గుర్తించేందుకు యూకే ఆధారిత సముద్ర శాస్త్రం, పరిరక్షణ సంస్థ నెక్టన్ నాయకత్వం వహిస్తోంది. జపాన్‌లోని స్వచ్ఛంద సంస్థ ది నిప్పన్ ఫౌండేషన్ భాగస్వామ్యంతో ఇది పని చేస్తోంది. అధిక రిజల్యూషన్ ఇమేజరీ, డీఎన్ఏ సీక్వెన్సింగ్, మెషిన్ లెర్నింగ్ వంటి అధునాతన సాంకేతికతను నెక్టన్ సంస్థ వినియోగిస్తోంది. శాస్త్రవేత్తలు పసిఫిక్ మహాసముద్రంలో ఒక ప్రాంతంలోనే వేలాది కొత్త జాతులను గుర్తించారు. సుమారు 1.70 మిలియన్ చదరపు మైళ్ల ప్రాంతంలో 5,578 జాతులను కనుగొన్నారు.

విండీస్... హతవిధి!



వన్డే ప్రపంచకప్ టోర్నీలో ఆడే అర్హతను వెస్టిండీస్ కోల్పోయింది. జింబాబ్వేలో జరుగుతున్న క్వాలిఫయర్స్‌లో 'సూపర్ సిక్స్' దశలోనే నిష్క్రమించింది. శనివారం జరిగిన కీలక మ్యాచ్‌లో స్కాట్లాండ్ ఏడు వికెట్ల తేడాతో విండీస్‌పై ఘనవిజయం సాధించింది.

- వివరాలు 12లో

తండ్రి వద్దే ఉంటామంటే..

అక్రమ నిర్బంధం కాదు

- పిల్లలకు తండ్రే సహజ సంరక్షకుడు
- పిల్లలను భర్త అక్రమంగా నిర్బంధించారంటూ ఓ మహిళ పిటిషన్
- తండ్రి వద్దే ఉంటామని చెప్పిన పిల్లలు
- వారు తండ్రి నిర్బంధంలో లేరని హైకోర్టు స్పష్టీకరణ

14లో

ఫైనల్లో భారత్

దక్షిణాసియా ఫుట్‌బాల్ చాంపియన్‌షిప్‌లో భారత జట్టు తొమ్మిదో టైటిల్‌కు విజయం దూరంలో నిలిచింది. శనివారం జరిగిన సెమీఫైనల్లో సునీల్ ఛెత్రి కెప్టెన్సీలోని టీమిండియా 'పెనాల్టీ షూటౌట్'లో 4-2తో లెబనాన్ జట్టును ఓడించింది.

- వివరాలు 12లో

క్లుప్తంగా...

తెలుగు యువత రాష్ట్ర నేత తండ్రికి రూ.10 వేల పింఛన్



వెంకటరెడ్డికి పింఛను అందిస్తున్న సర్పంచ్ గంగాభవాని, ఎంపీటీసీ భాగ్యలక్ష్మి

అనపర్తి: రాష్ట్రంలో సీఎం వైఎస్ జగన్ పాలన పారదర్శకతకు చిరునామాగా నిలుస్తోంది. కుల, మత, రాజకీయాలకు అతీతంగా ప్రజల శ్రేయస్సే పరమావధిగా ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేస్తోంది. తాజాగా తూర్పుగోదావరి జిల్లా అనపర్తి మండలం రామవరంలో కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతున్న టీడీపీకి చెందిన తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి సబ్బెళ్ల సత్య నారాయణరెడ్డి(సత్య) తండ్రి వెంకటరెడ్డి(కొండ)కి రూ.10 వేలు పింఛను మంజూరైంది. ఈ సొమ్మును గ్రామ సర్పంచ్ గిరడా గంగాభవాని, ఎంపీటీసీ నల్లమిల్లి భాగ్యలక్ష్మి చేతుల మీదుగా శనివారం అందజేశారు.

12న రాష్ట్ర మంత్రివర్గ సమావేశం

సాక్షి, అమరావతి: రాష్ట్ర మంత్రివర్గ సమావేశం 12వ తేదీన జరుగనుంది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధ్యక్షతన సచివాలయంలోని మొదటి బ్లాక్‌లో ఉదయం 11 గంటలకు జరిగే ఈ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకోనున్నారు.

కంటైనర్ల హ్యాండ్లింగ్‌లో విశాఖ పోర్టు మరో రికార్డు

సాక్షి, విశాఖపట్నం: వరుస రికార్డులతో విశాఖపట్నం పోర్టు అథారిటీ(వీపీఏ) దూసుకుపోతోంది. ఇటీవలే కొత్త కంటైనర్ సర్వీసు ప్రారంభించడం, ఒకే రోజులో అత్యధికంగా ఐరన్ ఓర్ హ్యాండ్లింగ్ నిర్వహణలో రికార్డులు నెలకొల్పిన పోర్టు... తాజాగా మరో రికార్డుని అధిగమించింది. కంటైనర్ల హ్యాండ్లింగ్‌లో మే నెలలో నెలకొల్పిన తన రికార్డును తానే తిరగరాసింది. ఒకే నెలలో అత్యధికంగా 20 అడుగుల కంటైనర్లు(టీఈయూ–ట్వంటీ ఎక్విప్‌మెంట్ యూనిట్) సరుకు రవాణా నిర్వహించింది. ఈ ఏడాది మే నెలలో 61,468 టీఈయూలు హ్యాండ్లింగ్ చేయగా.. జూన్ నెలలో ఏకంగా 63,256 టీఈయూలు రవాణా నిర్వహించినట్లు పోర్టు చైర్మన్ డాక్టర్ అంగముత్తు తెలిపారు.

ఏపీలో రూ.3,477 కోట్ల జీఎస్టీ వసూలు

కేంద్ర ఆర్థిక శాఖ ప్రకటన

సాక్షి, న్యూఢిల్లీ: జీఎస్టీ వసూళ్లలో దూకుడు కొనసాగుతోంది. 2022 జూన్‌తో పోలిస్తే గత నెలలో 16 శాతం వృద్ధితో ఆంధ్రప్రదేశ్‌లో రూ.3,477.42 కోట్లు జీఎస్టీ వసూలైనట్లు కేంద్ర ఆర్థిక శాఖ శనివారం ప్రకటించింది. 20శాతం వృద్ధితో తెలంగాణలో రూ.4,681.39 కోట్లు వసూలు అయినట్లు పేర్కొంది. గత నెల జీఎస్టీ స్థూల రాబడి రూ.1,61,497 కోట్లు కాగా, ఇందులో సీజీఎస్టీ(కేంద్ర జీఎస్టీ) రూ.31,013 కోట్లు, ఎస్‌జీఎస్టీ (రాష్ట్ర జీఎస్టీ) రూ.38,292 కోట్లు, వస్తువుల దిగుమతిపై చేసిన రూ.39,035 కోట్ల వసూళ్లతో కలిపి మొత్తం ఐజీఎస్టీ (ఇంటిగ్రేటెడ్ జీఎస్టీ) రూ.80,292 కోట్లు, సెస్ రూ.11,900 కోట్లు ఉన్నాయని ప్రకటించింది. దేశంలో జూన్ నెలలో స్థూల జీఎస్టీ ఆదాయం రూ.1,61,497 కోట్లు సేకరించినట్లు తెలిపింది. గతేడాదితో పోలిస్తే ఈ ఏడాది జూన్‌లో 12శాతం అధికంగా వసూళ్లు నమోదయ్యాయి. కాగా, జీఎస్టీ ప్రారంభమైనప్పటినుంచి నాలుగోసారి జీఎస్టీ వసూళ్లు రూ.1.6 లక్షల కోట్ల మార్క్ దాటాయి. వరుసగా 14 నెలల నుంచి జీఎస్టీ వసూళ్లు నెలకు రూ.1.4 లక్షల కోట్లు దాటాయని కేంద్రం తెలిపింది.

గ్యాప్ పొలంబడి.. సర్టిఫికేషన్

సాక్షి, అమరావతి: వైఎస్సార్ పొలంబడుల ద్వారా ఉత్తమ యాజమాన్య పద్ధతులు పాటించే రైతులకు ప్రస్తుత ఖరీఫ్ సీజన్ నుంచి గ్యాప్ సర్టిఫికేషన్ ఇచ్చేందుకు వ్యవసాయశాఖ రంగం సిద్ధం చేసింది. సమగ్ర పంట నిర్వహణ పద్ధతులను పాటించడం ద్వారా సాగువ్యయాన్ని తగ్గించుకుని నాణ్యమైన ఉత్పాదకతను పెంచాలన్న సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం 2019లో శ్రీకారం చుట్టిన పొలంబడులు సేంద్రియసాగుకు బాటలు వేస్తున్నాయి. ఎంపికచేసిన రైతుక్షేత్రాల్లో 14 వారాల పాటు నిర్వహించే ఈ పొలంబడుల కోసం పంటల వారీగా యూనివర్సిటీల ద్వారా ప్రత్యేకంగా సిలబస్ కూడా రూపొందించారు. సమగ్ర సస్యరక్షణ, పోషక, నీటి, కలుపు యాజమాన్య పద్ధతులతో పాటు కూలీల ఖర్చును తగ్గించుకునేందుకు ఎలాంటి యంత్రాలను ఎప్పుడు ఎలా వినియోగించాలో ఆర్బీకేల ద్వారా అవగాహన కల్పిస్తూ ఆచరణలో సత్ఫలితాలను సాధించారు. సాధారణ వ్యవసాయ క్షేత్రాలతో పోలిస్తే పొలంబడి క్షేత్రాల్లో 5 నుంచి 15 శాతం సాగు ఖర్చులు తగ్గడమేగాక.. 9 నుంచి 27 శాతం మేర దిగుబడులు పెరిగాయని ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తల బృందం అధ్యయనంలో గుర్తించింది. అంతర్జాతీయంగా 100కు పైగా దేశాలకు ప్రామాణికంగా ఉన్న గుడ్ అగ్రికల్చర్ ప్రాక్టీస్ (గ్యాప్) సర్టిఫికేషన్ జారీచేసేందుకు దేశంలోనే తొలిసారి మన రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన ఏపీ స్టేట్ సీడ్ సర్టిఫికేషన్ అథారిటీకి ఇటీవలే గుర్తింపు లభించింది. విత్తు నుంచి కోతవరకు 300కుపైగా నిర్దేశించిన అత్యుత్తమ ప్రమాణాలు పాటిస్తూ పండించే ఉత్పత్తులకే ఈ గ్యాప్ సర్టిఫికేషన్ జారీచేస్తారు.



ఎన్టీఆర్ జిల్లా విజయవాడలో ఆదెమ్మకు పింఛన్ ఇస్తున్న వలంటీర్ స్పందన



గుంటూరులో నరసింహరావుకు పింఛన్ అందజేస్తున్న వలంటీర్ శిరీష



నెల్లూరులో సౌభాగ్యమ్మకు పింఛన్ ఇచ్చేందుకు బయోమెట్రిక్ తీసుకుంటున్న వలంటీర్ సునీత



ఏలూరులో నారాయణమ్మకు పింఛన్ అందిస్తున్న వలంటీర్ గోపి



శ్రీకాకుళంలోని సన్యాసమ్మకి పింఛన్ అందజేస్తున్న వలంటీర్ గౌరీశ్వరి



తూ.గో. జిల్లా వేములవాడలో వెంకట మహాలక్ష్మికి పింఛన్ అందిస్తున్న వలంటీర్ కృష్ణచైతన్య

ఒకటినే ఠంచన్‌గా పింఛన్

తొలి రోజే 55.01 లక్షల మంది చేతికి చేరిన రూ.1,514.67 కోట్లు

87.34 శాతం పంపిణీ పూర్తి

మరో నాలుగు రోజులు కొనసాగనున్న పింఛన్ల పంపిణీ

సాక్షి, అమరావతి: ఠంచన్‌గా ఒకటో తేదీన అవ్వాతాతలు, వితంతువులు, దివ్యాంగులు, వివిధ చేతివృత్తిదారులు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తుల చేతికి పింఛను డబ్బులు చేరాయి. వలంటీర్లు శనివారం తెల్లవారుజాము నుంచే లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పింఛన్లు అందించారు. తొలి రోజే 55,01,743 మంది లబ్ధిదారులకు రూ.1,514.67 కోట్లు అందజేశారు. ఈ నెలకు సంబంధించి రాష్ట్రవ్యాప్తంగా 62,99,378 మంది లబ్ధిదారులకు పింఛను పంపిణీ చేసేందుకు ప్రభుత్వం రూ.1,735.36 కోట్లను శుక్రవారమే అన్ని గ్రామ, వార్డు సచివాలయాల బ్యాంకు ఖాతాల్లో జమ చేసిన విషయం తెలిసిందే. కాగా, ఒకటో తేదీనే 87.34 శాతం మందికి పింఛన్ల పంపిణీ పూర్తయిందని, మిగిలినవారికి మరో నాలుగు రోజులపాటు వలంటీర్లు వెళ్లి అందజేస్తారని ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు తెలిపారు. కాగా, మొత్తం 26 జిల్లాల్లో విజయనగరం, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో ఒకటో తేదీనే 90 శాతం మందికి పైగా లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ పూర్తయిందని, అత్యల్పంగా అల్లూరి సీతారామరాజు జిల్లాలో 65 శాతం పంపిణీ చేసినట్లు సెర్ప్ అధికారులు వివరించారు.



విజయనగరం జిల్లా కొత్తపేటలో దివ్యాంగుడు లోకేశ్‌కు పింఛన్ అందజేస్తున్న వలంటీర్ వాసవి



విశాఖలో బొట్ట పోలిపిల్లమ్మకు పింఛన్ అందజేస్తున్న వలంటీర్ గౌతమి



అనంతపురం హౌసింగ్ బోర్డులో దివ్యాంగుడు నిరుగునారెడ్డికి పింఛన్ అందజేస్తున్న వలంటీర్ గాయత్రి



వైఎస్సార్ జిల్లా కడపలో ఎస్.మహబూబ్‌బాషకు దివ్యాంగ పెన్షన్ అందిస్తున్న వలంటీర్ స్వప్న



నంద్యాల జిల్లా లింగాలలో దివ్యాంగురాలు హజిరాబీకి పింఛన్ అందిస్తున్న ఉసేనయ్య



చిత్తూరు జిల్లా ఊరునాయునిపల్లెలో పొలం వద్ద కదిరప్పకు పింఛన్ అందజేస్తున్న వలంటీర్ గణపతి

అక్కడికక్కడే.. అప్పటికప్పుడే

తొలిరోజే 3.69 లక్షలకు పైగా వినతులు పరిష్కారం

- రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమంలా సాగుతున్న 'జగనన్న సురక్ష'
- అర్హులు ఏ ఒక్కరూ కూడా మిగిలిపోకుండా ప్రభుత్వ సేవలు అందించడమే లక్ష్యం
- కౌలు రైతులకు ఎంతో ఉపయోగపడుతున్న క్యాంపులు
- ఈనెల 31 వరకు అన్ని సచివాలయాల వద్ద 'జగనన్న సురక్ష' కార్యక్రమం

సాక్షి, అమరావతి

'జగనన్నకు చెబుదాం' కార్యక్రమానికి అనుబంధంగా శనివారం (జులై 1) నుంచి రాష్ట్ర ప్రభుత్వం అన్ని గ్రామ, వార్డు సచివాలయాల వద్ద మండల స్థాయి అధికారుల ఆధ్వర్యంలో నిర్వహిసున్న జగనన్న సురక్ష క్యాంపుల్లో తొలిరోజే భారీ స్పందన వచ్చింది. ఒక్కరోజులోనే మొత్తం 3,69,373 వినతులను అప్పటికప్పుడే పరిష్కరించారు. సచివాలయాల వద్దకే మండల స్థాయి అధికారులందరూ వచ్చి క్యాంపుల్లో పాల్గొని నిబంధనల మేరకు వాటిని పరిష్కరించారు. సాధారణంగా వారం నుంచి 30 రోజుల వ్యవధిలో జారీచేయాల్సిన వాటిని కూడా రెండు, మూడు గంటల వ్యవధిలోనే అధికారులు అర్జీదారులు కోరిన సర్టిఫికెట్లను అందజేశారు. నిజానికి.. నాలుగేళ్ల క్రితం వరకు ప్రభుత్వాఫీసుల్లో పని కావాలంటే వాటిచుట్టూ రోజులు లేదా నెలల తరబడి కాళ్లరిగేలా తిరగాల్సిన పరిస్థితి. కానీ, వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సీఎంగా బాధ్యతలు చేపట్టిన వెంటనే వినూత్న రీతిలో ప్రభుత్వ పాలనను గడప వద్దకే తీసుకొచ్చేలా గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థకు శ్రీకారం చుట్టారు. ఫలితంగా.. రాష్ట్రంలో ఎవరికి ఏ పని ఉన్నా వారి సొంత ఊరిలోని సచివాలయాల్లోనే దాదాపు 600 పైగా ప్రభుత్వ సేవలు అందుతున్నాయి. ప్రభుత్వం అమలుచేస్తున్న ప్రతి సంక్షేమ పథకంతో పాటు అన్ని రకాల ప్రభుత్వ కార్యక్రమాలు అర్హతే ప్రామాణికంగా ఎలాంటి వివక్ష, లంచాలకు తావులేకుండా సంతృప్తస్థాయిలో పూర్తి పారదర్శకంగా అందజేసే కార్యక్రమం కొనసాగుతోంది. ఫలితంగా.. ఇప్పుడు అర్హులెవ్వరూ మిగిలిపోకూడదన్న ఆశయంతో 'జగనన్న సురక్ష'ను చేపట్టింది. ఇందులో భాగంగా.. జులై 31 వరకు నిర్వహించ తలపెట్టిన ఈ కార్యక్రమాన్ని సీఎం జగన్ జూన్ 23న లాంఛనంగా ప్రారంభించిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా శనివారం నుంచి ప్రారంభమైన సురక్ష క్యాంపుల్లో పలుచోట్ల మంత్రులు, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.



నంద్యాల జిల్లా సంజామలలో నిర్వహించిన 'జగనన్న సురక్ష' కార్యక్రమంలో ప్రజలు

తొలిరోజే 3.69 లక్షలకు పైగా అర్జీల పరిష్కారం..

రాష్ట్రవ్యాప్తంగా 14.28 లక్షల కుటుంబాలు నివాసం ఉండే 1,305 గ్రామ, వార్డు సచివాలయాల వద్ద శనివారం ఆయా మండల స్థాయి అధికారుల ఆధ్వర్యంలో జగనన్న సురక్ష క్యాంపులు జరిగాయి. వీటిల్లో 4,42,840 రకాల వినతుల పరిష్కారం కోసం అర్జీదారులు దరఖాస్తు చేసుకోగా, వాటిల్లో 3,69,373 వినతులను అక్కడికక్కడే పరిష్కరించి, వాటికి సంబంధించిన ధృవీకరణ పత్రాలను ఆయా అర్జీదారులకు అందజేసినట్లు గ్రామ, వార్డు సచివాలయాల శాఖ డైరెక్టర్ లక్ష్మీశా వెల్లడించారు. తొలిరోజు క్యాంపుల్లో అక్కడికక్కడే పరిష్కరించిన సమస్యల్లో అత్యధికం కొత్త బియ్యం కార్డుల మంజూరు, హౌస్ హోల్డు లిస్టులో మార్పులు–చేర్పులతో పాటు విద్యార్థులకు సంబంధించి ఇన్‌కం, కుల ధృవీకరణ పత్రాల జారీ, పలు రకాల ఆధార్ సేవలు వంటివి ఉన్నాయి.

కొత్త కార్డుల మంజూరుకు వీలుగా ముందే..

హౌస్ హోల్డ్ సర్వే ప్రకారం ప్రభుత్వ రికార్డుల్లో ఉమ్మడి కుటుంబాలుగా నమోదై ప్రస్తుతం వేరుగా ఉంటున్న వారు కొత్త కార్డుకు అవకాశంలేక ఇబ్బందులు పడుతున్న వారి సమస్యను ప్రభుత్వం ఈ సందర్భంగా జగనన్న సురక్ష పరిష్కరిస్తోంది. స్ప్లిట్ ఆఫ్ హౌస్‌హోల్డ్ (ప్రభుత్వ డేటాలోని కుటుంబ వివరాల్లో కొంతమంది సభ్యుల పేర్ల తొలగింపు) కోసం ఇప్పటికే దరఖాస్తు చేసుకున్న దాదాపు 82 వేల వినతులను జగనన్న సురక్ష కార్యక్రమం ప్రారంభానికి ముందే ప్రభుత్వం పరిష్కరించింది.

11 రకాల సేవలు ఉచితంగా..

మండల స్థాయి అధికారులు నిర్వహించే క్యాంపుల్లో అన్ని రకాల వినతులు, ధృవీకరణ పత్రాల జారీకి సంబంధించిన అర్జీలు స్వీకరిస్తారు. అయితే, ఇందులో 1) ఇంటిగ్రేటెడ్ సర్టిఫికెట్లు (కుల, నివాస ధ్రువీకరణ) 2) ఆదాయ ధ్రువీకరణ 3) పుట్టిన రోజు 4) మరణ ధ్రువీకరణ 5) మ్యుటేషన్ ఫర్ ట్రాన్సాక్షన్ (భూ కొనుగోలు అనంతరం ఆన్‌లైన్‌లో నమోదు) – మ్యుటేషన్ ఫర్ కరక్షన్స్ (ఆన్‌లైన్‌లో భూ వివరాల నమోదులో మార్పులు చేర్పులు) 6) వివాహ ధ్రువీకరణ(పట్టణ ప్రాంతాల్లో 90 రోజుల్లోగా, గ్రామీణ ప్రాంతాల్లో 60 రోజుల్లోపు) 7) ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్లు 8) ఆధార్‌కార్డులో మొబైల్ నంబరు అప్‌డేట్ 9) కౌలు గుర్తింపు కార్డులు (సీసీఆర్‌సీ) 10) కొత్త రేషన్ కార్డు లేదా రేషన్‌కార్డు విభజన 11) స్ప్లిట్ ఆఫ్ హౌస్‌హోల్డ్ సంబంధిత సర్వీసులకు ఈ క్యాంపుల్లో ఎలాంటి సర్వీసు చార్జీలు లేకుండా ప్రభుత్వం వీటిని జారీచేస్తోంది.

కౌలు రైతులకు సీసీఆర్సీ కార్డులు

ప్రస్తుతం ఖరీఫ్ సీజన్ కావడంతో చాలామంది కౌలు రైతులు సీసీఆర్సీ కార్డులు పొందడానికి ఈ క్యాంపులు ఎంతగానో ఉపయోగపడ్డాయి. సచివాలయాల్లో అందుబాటులో ఉన్న దరఖాస్తులను పూర్తిచేసి అనేకమంది రైతులు సీసీఆర్సీ కార్డులు పొందారు. క్యాంపులు తమకు బాగా ఉపయోగపడ్డాయని వారు ఎక్కడలేని సంతోషం వ్యక్తంచేస్తున్నారు. ఆధార్ డెస్క్‌లో ఆధార్ కార్డుతో ఫోన్ నంబర్ లింకింగ్ సేవలూ అనేకమంది అందుకున్నారు. అలాగే, మ్యుటేషన్ కోసం చాలామంది తమ సర్వీసులను రిజిస్టర్ చేసుకున్నారు. వాటిని ఎప్పటికప్పుడు అధికారులు పరిష్కరిస్తున్నారు.

సేవలు మరింత విస్తృతం

ఈ ప్రభుత్వం రాకముందు గతంలో 2–3 గ్రామాలకు ఒకరిద్దరు మాత్రమే ప్రభుత్వోద్యోగులు ఉండేవారు. కానీ, నేడు సచివాలయ పరిధిలో కనీసం 10–11 మంది ఉండడంతో ఇలాంటి క్యాంపుల ద్వారా సేవలు మరింత విస్తృతం అయ్యాయి. అంతేకాక, నాణ్యమైన సేవలు ప్రజలకు అందుతున్నాయి. అవసరాలను బట్టి.. అక్కడక్కడ వైద్య సేవలు కూడా జగనన్న సురక్ష క్యాంపుల్లో నిర్వహించారు.

గతంలో ఏడు కిలోమీటర్లు వెళ్లేవాళ్లం



గతంలో ఏ సర్టిఫికెట్ కావాలన్నా మేం ఏడు కిలోమీటర్ల దూరంలో ఉన్న పెండేకల్లు రైల్వే జంక్షన్‌కు వెళ్లాల్సి వచ్చేది. సర్టిఫికెట్లు వచ్చేసరికి వారం రోజుల పైగా పట్టేది. ఇప్పుడు ఆ బాధలు తప్పాయి. ఈ కార్యక్రమం ద్వారా అధికారులు గ్రామానికే వచ్చి ఉచితంగా వాటిని ఇచ్చారు. వ్యయప్రయాసలు తప్పాయి.

– వంశీ, విద్యార్థి, బొందిమడుగుల, తుగ్గలి మండలం, కర్నూలు జిల్లా

సమస్యలు పరిష్కారం



నాకు పెళ్లై రెండేళ్లవుతోంది. నా భర్త కార్తీక్ ప్రైవేటు ఉద్యోగి. ఉమ్మడి కుటుంబంలో ఉండడంతో కొత్త రేషన్‌కార్డు స్ప్లిట్ ఆప్షన్ కోసం ఏడాది క్రితం దరఖాస్తు చేశాం. సాంకేతిక కారణాలతో కార్డు రాలేదు. సురక్ష కార్యక్రమంలో భాగంగా మళ్లీ దరఖాస్తు చేసుకోగా ఒక్క రోజులో కొత్త రేషన్‌కార్డు ఇచ్చారు.

– చాముండేశ్వరి, మురగానిపల్లె, చిత్తూరు జిల్లా

తొలిరోజు విశేష స్పందన



రాష్ట్రంలో తొలిరోజు 1,305 సచివాలయాల్లో జగనన్న సురక్ష శిబిరాలు నిర్వహించాం. 22,728 మంది వలంటీర్లు వారం పాటు తిరిగి 11.32 లక్షల కుటుంబాలను క్యాంపులకు ముందే సర్వేచేసి, వారి సమస్యలు తెలుసుకున్నారు. నెలరోజులపాటు జరిగే క్యాంపులను ప్రజలు తప్పకుండా వినియోగించుకోవాలి.

– డా.జి.లక్ష్మీశా, గ్రామ వార్డు సచివాలయ శాఖ డైరెక్టర్

ఉద్యమంలా క్యాంపులు..



జగనన్న సురక్ష క్యాంపులు ఒక ఉద్యమంలా జరుగుతున్నాయి. స్వయంగా నేను క్యాంపును సందర్శించి చూశా. అక్కడ అధికారులు ప్రజలతో స్నేహపూర్వకంగా వ్యవహరించి వారికి కావాల్సిన సర్టిఫికెట్లను అక్కడికక్కడే అందిస్తున్నారు.

– రవి, అంతర్జాతీయ భారత అంధుల క్రికెట్ బ్యాట్స్‌మన్, విజయనగరం జిల్లా

చాలామందికి వరం.. జగనన్న సురక్ష కార్యక్రమం..



కాకినాడ జిల్లా పిఠాపురం మండలం చిత్రాడ గ్రామానికి చెందిన గుండ్ర అమరావతికి గతంలో సాంకేతిక కారణాలతో ఆదాయ, కుల ధ్రువీకరణ పత్రాలు రెండేళ్లపాటు అందలేదు. ఎన్నోసార్లు దరఖాస్తులు పెట్టుకున్నా ఇతరుల కరెంటు బిల్లు, భూములు ఆమె పేరున చూపించడంతో ధ్రువపత్రాలు మంజూరు కాలేదు. ఇటీవల వలంటీరు ఆమె ఇంటికొచ్చి వివరాలు నమోదు చేసుకున్నారు. జగనన్న సురక్ష కార్యక్రమంలో ఇలాంటి సమస్యలు పరిష్కరిస్తారని చెప్పారు. దీంతో ఆమె వెంటనే రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. చెప్పినట్లుగానే ఆమె సమస్యను పరిష్కరించి రెండు ధ్రువపత్రాలను ఎమ్మెల్యే పెండెం దొరబాబు, జేసీ ఇలాక్కియా అందజేశారు. జగనన్న సురక్ష కార్యక్రమం ఇలా తనలా చాలామందికి అపరిష్కృతం కాని పనులను వెంటనే పరిష్కరించిందని ఆమె సంతోషంతో చెప్పింది.

ఎన్నో ఏళ్ల సమస్యకు పరిష్కారం..



వంశపారంపర్యంగా వచ్చిన భూమికి ఇన్నాళ్లు మాకు పట్టాదారు పాసుపుస్తకం రాలేదు. ఎఫ్‌ఎంసీ సర్టిఫికెట్ రాకపోవడంవల్ల మ్యుటేషన్ జరగలేదు. జగనన్న సురక్ష కార్యక్రమం సందర్భంగా వలంటీర్లు, సచివాలయ సిబ్బంది మా ఇంటికొచ్చారు. మొత్తం సమస్యను తెలుసుకుని పరిష్కరించారు. ఈరోజు రాజాం ఎమ్మెల్యే కంబాల జోగులు పట్టదారు పాసుపుస్తకం అందించారు.

– కొమ్ము నర్సింహులు, రైతు, అంతకాపల్లి గ్రామం, రాజాం మండలం, విజయనగరం జిల్లా

అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించడమే

జగనన్న సురక్ష లక్ష్యం

సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మేరుగు నాగార్జున, ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్





సాక్షి, అమరావతి: రాష్ట్రంలో అర్హత ఉన్న 99 శాతం మందికి సంక్షేమ పథకాలను సీఎం వైఎస్ జగన్ అందించారని.. సాంకేతిక కారణాలతో లబ్ధి పొందని ఒక శాతం లబ్ధిదారులకు కూడా ప్రయోజనం చేయాలన్న లక్ష్యంతోనే 'జగనన్న సురక్ష' కార్యక్రమాన్ని చేపట్టారని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మేరుగు నాగార్జున, ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్ చెప్పారు. శనివారం రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభమైన ఈ కార్యక్రమాన్ని వినియోగించుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల్లో మండలానికి రెండు చొప్పున 1,305 సచివాలయాల్లో క్యాంపులు నిర్వహించారని తెలిపారు. లబ్ధిదారులకు అవసరమైన ధ్రువపత్రాలను అక్కడికక్కడే అధికారులు జారీ చేశారని వెల్లడించారు. ఇంకా ఏమన్నారంటే...

దేశ చరిత్రలో ఇదే ప్రథమం: మంత్రి మేరుగు

కులం, మతం, పార్టీలు చూడకుండా అర్హతే ప్రామాణికంగా.. ఎలాంటి లంచాలకు తావు లేకుండా అత్యంత పారదర్శకంగా సంక్షేమ పథకాల ద్వారా లబ్ధిదారుల ఖాతాల్లో డీబీటీ రూపంలో రూ.2.23 లక్షల కోట్లను జమ చేశారు. దేశ చరిత్రలో ఈ స్థాయిలో డీబీటీ రూపంలో పేదల ఖాతాల్లో డబ్బులు జమ చేసిన దాఖలాలు లేవు. చిన్న చిన్న సాంకేతిక కారణాల వల్ల పథకాలు అందని వారు ఎవరైనా ఉంటే.. వారికి లబ్ధి చేకూర్చడానికి అవసరమైన సర్టిఫికెట్లు ఉచితంగా జారీ చేయడం, వారి సమస్యలను పరిష్కరించడమే లక్ష్యంగా జగనన్న సురక్ష పథకాన్ని సీఎం వైఎస్ జగన్ ప్రారంభించారు. వలంటీర్లు, సచివాలయాల సిబ్బంది, గృహసారథులు ప్రతి ఇంటి వద్దకు వెళ్లి.. వారి సమస్యలను తెలుసుకుని టోకెన్లు ఇస్తారు. శనివారం నుంచి ఈ నెల 30 వరకూ సచివాలయాల పరిధిలో క్యాంపులు నిర్వహించి.. ప్రజలకు అవసరమైన సర్టిఫికెట్ల జారీ, పథకాల ద్వారా లబ్ధి చేకూర్చడం వంటి సమస్యలను మండల, సచివాలయ అధికారులు దగ్గరుండి పరిష్కరిస్తారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి.

అధికారులే ప్రజల వద్దకు వస్తున్నారు

ఎక్కడైనా మాకు సమస్యలు ఉన్నాయని ప్రజలు అధికారుల వద్దకు వస్తారు. కానీ.. సీఎం వైఎస్ జగన్ మాత్రం అధికారులనే ప్రజల వద్దకు పంపి వారి సమస్యలు ఏమిటో తెలుసుకుని పరిష్కరించేలా క్యాంపులు ఏర్పాటు చేయడం సుపరిపాలనకు తార్కాణం. ఈ నెలలోనే విద్యార్థులు కళాశాలలకు వెళ్తారు కాబట్టి వారికి కావాల్సిన సర్టిఫికెట్లను ముందుగానే ఇవ్వడం ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. దీంతోపాటు ఆగస్టు నుంచే సంక్షేమ పథకాల క్యాలెండర్ కూడా అమలవుతుంది.

జాతీయ విద్యా విధానం అమలులో ఏపీ టాప్

- పటిష్టంగా ఉన్నత విద్య
- 600 వర్సిటీలలో పరిశోధనలు
- రానున్న ఐదేళ్లలో రూ.50 వేల కోట్లు
- యూజీసీ చైర్మన్ జగదీష్‌కుమార్ వెల్లడి

సాక్షి ప్రతినిధి, కాకినాడ: జాతీయ విద్యా విధానం అమలులో ఆంధ్రప్రదేశ్ దేశంలోనే ముందంజలో ఉందని యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ చైర్మన్ జగదీష్‌కుమార్ చెప్పారు. ఈ విద్యా విధానాన్ని అమలు చేయాలనుకున్న తొలినుంచి రాష్ట్ర ప్రభుత్వం తోడ్పాటు, సహకారం అభినందనీయమన్నారు. రాష్ట్రంలో ఉన్నత విద్య చాలా పటిష్టంగా ఉందని ప్రశంసించారు. కాకినాడ జేఎన్‌టీయూలో రెండు రోజులపాటు జరిగే ఉన్నత విద్య ప్రణాళిక 5వ సమావేశం శనివారం జేఎన్‌టీయూ ప్రాంగణంలో ప్రారంభమైంది. ముఖ్య అతిథిగా హాజరైన జగదీష్ కుమార్ మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో కేంద్ర, రాష్ట్ర విశ్వవిద్యాలయాలు సమన్వయంతో పని చేస్తున్నాయని చెప్పారు. జాతీయ విద్యా విధానంతో 2030 నాటికి భారతదేశ విద్యా వ్యవస్థలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకురావాలనే లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. ఈ విద్యావిధానం అమలు చేయడంలో రాష్ట్రాలు, స్థానిక సంస్థలు, పాఠశాలల స్థాయిలో సరైన నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుందన్నారు. దేశవ్యాప్తంగా 600 యూనివర్సిటీలలో రీసెర్చ్ ఫౌండేషన్ ద్వారా పరిశోధనలు జరుగుతున్నాయని వెల్లడించారు.

ఐదేళ్లలో రూ.50 వేల కోట్లు

వివిధ రకాల పరిశోధనల కోసం రానున్న ఐదేళ్లలో రూ.50 వేల కోట్లు వినియోగించేందుకు యూజీసీ కార్యచరణ ప్రణాళిక రూపొందించిందని యూజీసీ చైర్మన్ జగదీష్‌కుమార్ చెప్పారు. యువతకు ఉద్యోగవకాశాలు రావాలంటే నైపుణ్యం ఉండాల్సిందేనన్నారు. ఇందుకోసం రాష్ట్ర ప్రభుత్వం కృషి బాగుందన్నారు. ఈ యూనివర్సిటీల ఏర్పాటుకు వచ్చే పార్లమెంట్ సమావేశాల్లో బిల్లుకు ఆమోదం లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ–యూనివర్సిటీలలో దేశవ్యాప్తంగా 5 కోట్ల మంది విద్యార్థులను చేర్చుకోవాలని లక్ష్యంగా నిర్ణయించినట్టు జగదీష్ కుమార్ చెప్పారు. సమావేశంలో ఉన్నత విద్యా మండలి చైర్మన్ హేమచంద్రారెడ్డి, ఉన్నత విద్య ముఖ్య కార్యదర్శి శ్యామలరావు, సాంకేతిక విద్య కమిషనర్ పోలా భాస్కర్ పాల్గొన్నారు.



హరియాణ సీఎం ఖట్టర్‌కు ఆహ్వానపత్రిక అందిస్తున్న స్వాత్మానందేంద్ర

హరియాణ, ఉత్తరాఖండ్ సీఎంలకు ఆహ్వానం

విశాఖ శ్రీశారదాపీఠం ఉత్తరాధికారి స్వాత్మానందేంద్రస్వామి ఛండీగఢ్, ఉత్తరాఖండ్‌లో పర్యటించారు. హరియాణ సీఎం మనోహర్‌లాల్ ఖట్టర్, గవర్నరు బండారు దత్తాత్రేయ, పంజాబ్ గవర్నరు భన్వర్‌లాల్ పురోహిత్, ఉత్తరాఖండ్ సీఎం పుష్కర్‌సింగ్ ధామిలను కలిసి ఈ నెల 3 నుంచి రిషికేష్‌లో చేపడుతున్న చాతుర్మాస్య దీక్షకు హాజరు కావాలని ఆహ్వానించారు.



ఉత్తరాఖండ్ సీఎం పుష్కర్‌సింగ్ ధామికి ఆహ్వానపత్రిక అందిస్తున్న స్వాత్మానందేంద్ర

కొప్పర్తిలో ఏఐఎల్ డిక్సన్ ఉత్పత్తి షురూ!

- సీసీటీవీ, ఐపీ కెమెరాలు, డిజిటల్ వీడియో రికార్డుల తయారీ
- రూ.127 కోట్లతో ఏర్పాటు.. 1,800 మందికి ఉపాధి
- ఈ నెల మొదటి వారంలో సీఎం చేతుల మీదుగా ప్రారంభానికి ఏర్పాట్లు
- రూ.52 కోట్లతో టెక్నోడోమ్ ఎల్‌ఈడీ టీవీల తయారీ యూనిట్‌కు శంకుస్థాపన కూడా...
- రూ.71 కోట్లతో ఎలక్ట్రికల్ వెహికల్స్ బ్యాటరీల తయారీ యూనిట్‌కూ..
- ఈ రెండు యూనిట్ల ద్వారా 1,550 మందికి లభించనున్న ఉపాధి



వైఎస్సార్ ఈఎంసీలో 'సీపీ ప్లస్' బ్రాండ్ పేరుతో సీసీ కెమెరాలు తయారు చేసే ఏఐఎల్ డిక్సన్ యూనిట్



ఏఐఎల్ డిక్సన్ యూనిట్‌లో వివరాలు తెలుసుకుంటున్న అపిటా గ్రూపు సీఈవో ఎస్.కిరణ్‌కుమార్‌రెడ్డి

సాక్షి, అమరావతి: వైఎస్సార్ జిల్లా కొప్పర్తిలో వైఎస్సార్ ఎలక్ట్రానిక్ మాన్యుఫాక్చరింగ్ క్లస్టర్ (వైఎస్సార్ ఈఎంసీ)లో ఏఐఎల్ డిక్సన్ కంపెనీ వాణిజ్య ఉత్పత్తికి సిద్ధమవుతోంది. ఈ సంస్థ రూ.127 కోట్లతో భద్రత కోసం వినియోగించే సీసీ టీవీ, ఐపీ కెమెరాలు, డిజిటల్ వీడియో రికార్డుల తయారీ యూనిట్‌ను ఏర్పాటు చేసింది. గత నెల రోజుల నుంచి ప్రయోగాత్మకంగా ఉత్పత్తిని ప్రారంభించిన ఏఐఎల్ డిక్సన్ త్వరలో వాణిజ్యపరంగా ఉత్పత్తికి రంగం సిద్ధం చేసుకుంటోంది. రెండు లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఏఐఎల్ డిక్సన్ యూనిట్‌ను ఏర్పాటు చేసింది. ఇందులో సీపీ ప్లస్ బ్రాండ్ పేరున్న సీసీ కెమెరాలను ఉత్పత్తి చేయనుంది. అత్యాధునిక టెక్నాలజీతో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), ఇంటెలిజెంట్ నెట్‌వర్క్ సొల్యూషన్స్ వెర్టికల్ సర్వైవ్‌లెన్స్ కెమెరాలను తయారుచేస్తుంది. ఆదిత్య ఇన్ఫోటెక్‌తో కలిసి డిక్సన్ టెక్నాలజీస్ ఏర్పాటు చేసిన ఈ యూనిట్ ద్వారా 1,800 మందికి ఉపాధి లభించనుంది. ఈ నెల మొదటి వారంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేతుల మీదుగా ఈ యూనిట్‌ను ప్రారంభించడానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు ఏపీ ఎలక్ట్రానిక్ ఐటీ ఏజెన్సీ(అపిటా) గ్రూప్ సీఈవో ఎస్.కిరణ్‌కుమార్‌రెడ్డి తెలిపారు.

మరో రెండు తయారీ యూనిట్లు..

దుబాయ్‌కి చెందిన ప్రముఖ ఎలక్ట్రానిక్ ఉత్పత్తుల తయారీ సంస్థ.. ఎలిస్టా కొప్పర్తిలో టెక్నోడోమ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్‌తో కలిసి ఎల్‌ఈడీ టీవీలు, ఎలక్ట్రానిక్ ఉత్పత్తుల తయారీ యూనిట్‌ను ఏర్పాటు చేస్తోంది. సుమారు 2.95 ఎకరాల విస్తీర్ణంలో రూ.52 కోట్ల వ్యయంతో దీన్ని సిద్ధం చేస్తున్నారు. ఈ యూనిట్ ద్వారా 200 మందికి ఉపాధి లభించనుంది. ఇక్కడ తయారు చేసిన ఉత్పత్తులను మిడిల్ ఈస్ట్, ఆఫ్రికా, కామన్‌వెల్త్ దేశాలకు ఎగుమతి చేస్తుంది. అలాగే వర్చువల్ మేజ్ సాఫ్ట్‌సిస్ ప్రైవేట్ లిమిటెడ్.. ఎలక్ట్రిక్ వెహికల్ బ్యాటరీల తయారీ, జీపీఎస్ ట్రాకర్, స్మార్ట్ పీసీబీల తయారీ యూనిట్‌ను ఏర్పాటు చేస్తోంది. 7.2 ఎకరాల విస్తీర్ణంలో రూ.71.10 కోట్లతో ఏర్పాటు చేస్తున్న ఈ యూనిట్ ద్వారా 1,350 మందికి ఉపాధి లభించనుంది. ఈ రెండు యూనిట్ల నిర్మాణ పనులకు కూడా సీఎం వైఎస్ జగన్ శంకుస్థాపన చేయనున్నారు. నిర్మాణ పనులు మొదలైన 24 నెలల్లోగా ఉత్పత్తిని ప్రారంభించే విధంగా కంపెనీలు ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్నాయి.

రూ.749 కోట్లతో వైఎస్సార్ ఈఎంసీ అభివృద్ధి



ఎలక్ట్రానిక్ ఉత్పత్తుల తయారీ కోసం వైఎస్సార్ ఈఎంసీని 801 ఎకరాల్లో అభివృద్ధి చేస్తున్నాం. ఇందులో భాగంగా తొలిదశలో 540 ఎకరాలు, రెండో దశలో 261 ఎకరాలు అభివృద్ధి చేయనున్నాం. తొలిదశలో రూ.749 కోట్లతో వైఎస్సార్ ఈఎంసీని అభివృద్ధి చేశాం. సుమారు రూ.8,910 కోట్ల పెట్టుబడులను ఆకర్షించడం ద్వారా సుమారు 28,250 మందికి ఉపాధి లభిస్తుందని అంచనా వేస్తున్నాం. ఇప్పటికే ఆరు యూనిట్లకు సుమారు 30 ఎకరాల వరకు కేటాయించాం. రానున్న కాలంలో ఎలక్ట్రానిక్ తయారీ హబ్‌గా కొప్పర్తి కొత్త రూపు సంతరించుకోనుంది.

– కోన శశిధర్, ఐటీ శాఖ కార్యదర్శి

ఈ ఏడాది 1.50 లక్షల ఎంఎస్‌ఎంఈ యూనిట్లు లక్ష్యం

- 7.50 లక్షల మందికి ఉపాధి కల్పన
- అక్టోబర్ 2న పలు యూనిట్లు ప్రారంభం
- ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కేఎస్ జవహర్ రెడ్డి
- ఎంఎస్‌ఎంఈ రంగంపై ఉన్నతాధికారులతో సమీక్ష

సాక్షి, అమరావతి: : రాష్ట్రంలో సూక్ష్మ, చిన్న, మధ్య తరహా (ఎంఎస్‌ఎంఈ) యూనిట్ల ద్వారా చదువుకున్న యువతకు పెద్ద ఎత్తున ఉపాధి కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) డాక్టర్ కేఎస్ జవహర్ రెడ్డి చెప్పారు. ఆయన శనివారం ఎంఎస్‌ఎంఈ రంగంపై అధికారులతో సమీక్షించారు. రాష్ట్రంలో 2022–23 ఆర్థిక సంవత్సరంలో రూ.15,625 కోట్ల విలువైన 1.25 లక్షల యూనిట్లు నెలకొల్పి 1.56 లక్షల మందికి ఉపాధి కల్పించాలని లక్ష్యం కాగా, ఇప్పటివరకు రూ.9,677 కోట్లతో (62 శాతం) 92,707 యూనిట్లు (75 శాతం) ఏర్పాటు చేశామన్నారు. వీటి ద్వారా 3.61 లక్షల మందికి ఉపాధి కల్పించామన్నారు. ఉపాధి కల్పనలో 231 శాతం సాధించినట్టు పేర్కొన్నారు. ఈ ఆర్థిక సంవత్సరం (2023–24)లో మరో 1.50 లక్షల యూనిట్ల ద్వారా 7.50 లక్షల మందికి ఉపాధి కల్పించనున్నట్లు తెలిపారు. అన్ని జిల్లాల్లో ఎంఎస్‌ఎంఈలకు భూముల గుర్తింపు, మౌలిక సదుపాయాలు కల్పించాలని పరిశ్రమల శాఖ కమిషనర్ ప్రవీణ్ కుమార్‌ను ఆదేశించారు. ఎంఎస్‌ఎంఈ క్లస్టర్ డెవలప్‌మెంట్ కార్యక్రమం కింద ఏర్పాటు చేస్తున్న యూనిట్లను అక్టోబరు 2న ప్రారంభించాలని ఆదేశించారు. 'ఒక జిల్లా–ఒక ప్రొడక్టు' అనే విధానం కింద ప్రతి జిల్లా నుంచి కనీసం రెండు మూడు ప్రతిపాదనలను కేంద్ర ప్రభుత్వానికి పంపాలని ఆదేశించారు. అంతకు ముందు రాష్ట్ర పరిశ్రమల శాఖ కమిషనర్ కె.ప్రవీణ్ కుమార్ రాష్ట్రంలో ఎంఎస్‌ఎంఈ రంగం ప్రగతిని వివరించారు. రాష్ట్రంలో ఇప్పటివరకు రూ.69,338 కోట్లతో 3.94 లక్షల యూనిట్లు నెలకొల్పి, 34.84 లక్షల మందికి ఉపాధి కల్పించినట్లు చెప్పారు. క్లస్టర్ డెవలప్‌మెంట్ కార్యక్రమం కింద 46 ప్రాజెక్టుల డీపీఆర్‌లు అందాయన్నారు. చేనేత జౌళి శాఖకు సంబంధించి ఒక జిల్లా ఒక ఉత్పత్తి కింద 35 రకాల ఉత్పత్తులను గుర్తించినట్లు ఆ శాఖ ముఖ్య కార్యదర్శి కె.సునీత చెప్పారు. రాష్ట్ర పరిశ్రమల శాఖ జేడీ రామలింగేశ్వర రాజు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

దేశంలో పెరిగిన పాల ధర

- ఏడాదిలో లీటరుకు 12 శాతం పెరిగింది
- లంపి చర్మవ్యాధితో పశువుల మరణాలే ప్రధాన కారణం
- నాబార్డు అధ్యయన నివేదిక వెల్లడి



సాక్షి, అమరావతి: దేశవ్యాప్తంగా పాల ధరలు పెరిగిపోయాయి. పాల సగటు రిటైల్ ధర లీటర్‌కు ఏడాదిలోనే 12 శాతం పెరుగుదలతో రూ.57.15కు పెరిగిందని నాబార్డు అధ్యయన నివేదిక వెల్లడించింది. ఇటీవల పాడి పశువులకు లంపి స్కిన్ వ్యాధి సోకడంతో పాల ఉత్పత్తిలో స్తబ్దత, దాణా ధరల పెరుగుదల ఇందుకు కారణమని తెలిపింది. లంపి స్కిన్ వ్యాధి కారణంగా దేశవ్యాప్తంగా పాడి పశువులు భారీ సంఖ్యలో మరణించినట్లు పేర్కొంది. 30 లక్షలకుపైగా పశువులకు ఈ వ్యాధి సోకగా వాటిలో 1.68 లక్షలకు పైగా పశువులు మరణించాయని వెల్లడించింది. దీంతో పాల ఉత్పత్తి గణనీయంగా తగ్గిందని తెలిపింది. 2023లో పశువుల దాణాలో వాడే తృణధాన్యాలు బియ్యం నూక వంటి ధరలు భారీగా పెరిగి, దాణా ఖర్చు పెరిగిపోయిందని, రవాణా వ్యయం కూడా పెరిగిందని, ఇవన్నీ పాల ధర పెరగడానికి కారణాలని వివరించింది. లంపి స్కిన్ వ్యాధి నివారణకు టీకా డ్రైవ్ నిర్వహించడంతో పరిస్థితి మెరుగుపడిందని నివేదిక పేర్కొంది. దేశవ్యాప్తంగా సుమారు 6,68,93,290 పశువులకు టీకా వేసినట్లు ఆ నివేదిక వెల్లడించింది.

రాష్ట్రంలో సకాలంలో టీకాలు

లంపి వ్యాధి వ్యాప్తి మొదలైన వెంటనే రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. పశువులకు సకాలంలో టీకాలు వేసింది. ఇందుకు ప్రత్యేక చర్యలు చేపట్టింది. రాష్ట్రంలోని అన్ని పశువులకు టీకాలను వేయడంతో మరణాల సంఖ్య చాలా తక్కువగా ఉందని నాబార్డు నివేదిక తెలిపింది. రాష్ట్రంలో కేవలం 767 పశువులకు లంపి వ్యాధి సోకగా 58 పశువులు మాత్రమే మరణించాయని, 709 పశువులు రికవరీ అయ్యాయని తెలిపింది. రాష్ట్రంలో మొత్తం 1,17,300 పశువులకు టీకాలు వేసినట్లు పేర్కొంది. రాజస్థాన్‌లో అత్యధికంగా 75,820 పశువులు మరణించాయని నివేదిక పేర్కొంది.

వైఎస్సార్‌సీపీ ఎన్‌ఆర్‌ఐ విభాగాల కన్వీనర్లు వీరే..

17 దేశాల విభాగాలకు కన్వీనర్లను నియమించిన సీఎం వైఎస్ జగన్

దేశం	కన్వీనర్ పేరు
1. అమెరికా	కల్లూరి వెంకట్, పమ్మి సుబ్బారెడ్డి, వల్లూరు రమేష్, అన్నపురెడ్డి శివ, కోడూరు కృష్ణ
2. కెనడా	చుక్కలూరి వేణుగోపాల్
3. యూకే	డాక్టర్ చింతా ప్రదీప్
4. జర్మనీ	వాటంబేటి రాజేంద్రప్రసాద్
5. ఈయూ	యల్లాప్రగడ కార్తీక్
6. ఆస్ట్రేలియా	ఎం.సూర్యనారాయణరెడ్డి
7. న్యూజిలాండ్	నెల్లూరి బుజ్జిబాబు
8. దక్షిణాఫ్రికా	పెట్లూరు విక్రమ్
9. సింగపూర్	దువ్వూరు మురళీకృష్ణ
10. మలేషియా	షేక్ బాబు
11. గల్ఫ్–జీసీసీ	బీహెచ్ ఇలియాస్, గోవింద్ నాగరాజు
12. కువైట్	ముమ్మడి బాలిరెడ్డి
13. యూఏఈ	సయ్యద్ అక్రమ్ బాష
14. ఖతార్	దొండపాటి శశికిరణ్
15. ఒమన్	సత్తుపల్లి బాలకృష్ణ
16. బెహ్రెయిన్	బలరామరాజు
17. సౌదీఅరేబియా	రివెల్ ఆంటోని

ఎన్‌ఆర్‌ఐ విభాగాల అడ్వైజరీ ప్యానల్

దేశం	అడ్వైజరీ ప్యానల్
1. అమెరికా	పండుగాయల రత్నాకర్, డాక్టర్ వాసుదేవ నలిపిరెడ్డి, లింగాల హరి, భీమిరెడ్డి ప్రతాప్, చంద్రహాస్ పెద్దమల్లు
2. కెనడా	డాక్టర్ జగన్‌మోహన్‌రెడ్డి
3. యూకే	సి.రవీందర్‌రెడ్డి
4. సింగపూర్	కోటిరెడ్డి
5. యూఏఈ	సోమిరెడ్డి ప్రసన్న సత్య

బావిలోకి దూసుకెళ్లిన బైక్..

- రక్షించేయత్నం చేసిన ముగ్గురు సహా నలుగురి దుర్మరణం
- తమిళనాడులో విషాదం

సేలం(తమిళనాడు): ద్విచక్రవాహనం బావిలోకి దూసుకెళ్లిన ఘటనలో విద్యార్థి సహా రక్షించడానికి వెళ్లిన ముగ్గురుతో కలిపి నలుగురు మృతిచెందారు. ఈ ఘటన తమిళనాడు నామక్కల్ జిల్లాలో శనివారం జరిగింది. రాశిపురం సమీపంలోని గనవాయిపట్టికి చెందిన అభినేష్, పిలిప్పగుట్టాయికి చెందిన నితీష్‌కుమార్, విఘ్నేష్ పదో తరగతి చదువుతున్నారు. ఈ ముగ్గురు శనివారం మధ్యాహ్నం గనవాయిపట్టి నుంచి బైక్‌పై పిలిప్పగుట్టాయికి బయలుదేరారు. గ్రామ సమీపంలో వెళుతుండగా బైక్ బ్రేక్ వైర్ కట్ అయి అదుపుతప్పి సమీపంలోని 100 అడుగుల బావిలోకి దూసుకెళ్లింది. ఇది చూసిన అభినేష్ తండ్రి కుప్పుస్వామి(50), ఆయనకు సహకారంగా శరవణన్(30), అశోకన్(36) బావిలోకి దూకి విద్యార్థులను రక్షించే ప్రయత్నం చేశారు. అగ్నిమాపక సిబ్బంది ఘటనస్థలానికి వెళ్లి అభినేష్, నితీష్‌కుమార్‌లను రక్షించారు. అయితే బైక్‌పై వచ్చిన విఘ్నేష్ ఈ ప్రమాదంలో మృతిచెందాడు. రక్షించే ప్రయత్నం చేసిన కుప్పుస్వామి, శరవణన్, అశోకన్ బురదలో కూరుకుపోయి మృతిచెందారు.

మరో 1.47 లక్షల రేషన్ కార్డులు

'జగనన్న సురక్ష'లో పంపిణీ చేస్తున్నట్లు మంత్రి కారుమూరి నాగేశ్వరరావు వెల్లడి



పుంగనూరు(చిత్తూరు జిల్లా): ప్రజా సమస్యలను సంతృప్త స్థాయిలో పరిష్కరించడం, అర్హులెవరూ మిగిలిపోకుండా పథకాలను అందించడమే లక్ష్యంగా చేపట్టిన 'జగనన్న సురక్ష' కింద 1.47 లక్షల రేషన్‌కార్డులు పంపిణీ చేస్తున్నట్లు పౌరసరఫరాల శాఖ మంత్రి కారుమూరి నాగేశ్వరరావు చెప్పారు. శనివారం చిత్తూరు జిల్లా పుంగనూరులో నిర్వహించిన 'జగనన్న సురక్ష' కార్యక్రమంలో మంత్రులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, కారుమూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు. లబ్ధిదారులకు పలు ధ్రువపత్రాలు, గోధుమపిండి, రాగులు పంపిణీ చేశారు. అనంతరం కారుమూరి మాట్లాడుతూ చంద్రబాబు గతంలో అధికారంలోకి వచ్చినప్పుడు తమ పార్టీ వాళ్లనే చూసుకోవాలంటూ అధికారులకు ఆదేశాలిచ్చారని గుర్తుచేశారు. సీఎం జగన్ అధికారంలోకి రాగానే పార్టీలు, కులాలు, మతాలకు అతీతంగా పేదలందరికీ సంక్షేమ పథకాలివ్వాలంటూ ఆదేశాలిచ్చారని గుర్తు చేశారు.

క్లుప్తంగా...

ముగిసిన భారత్–ఫ్రాన్స్ ఎంపాక్స్



విన్యాసాల్లో పాల్గొన్న భారత్, ఫ్రెంచ్ నౌకలు

సాక్షి, విశాఖపట్నం: భారత్–ఫ్రాన్స్ దేశాల నౌకాదళాల మధ్య మారిటైమ్ పార్టనర్‌షిప్ ఎక్సర్‌సైజ్ (ఎంపాక్స్) శనివారం ఘనంగా ముగిసింది. విశాఖలోని బంగాళాఖాతం సముద్రజలాల్లో ఆరు రోజుల పాటు వివిధ దశల్లో ఈ విన్యాసాల్ని నిర్వహించారు. భారత్ తరపున గైడెడ్ మిసైల్ డిస్ట్రాయర్ యుద్ధ నౌక ఐఎన్‌ఎస్ రాణా, స్వదేశీ ఆఫ్‌షోర్ పెట్రోల్ వెసల్ ఐఎన్ఎస్ సుమేధా ప్రాతినిధ్యం వహించగా.. ఫ్రెంచ్ నేవీ షిప్ సర్‌కౌఫ్ ఫ్రాన్స్ తరపున విన్యాసాల్లో పాలుపంచుకుంది. ఇరుదేశాల నౌకాదళాధికారులు, సిబ్బంది మధ్య పరస్పర సహకార చర్చలు, క్రీడా సంబరాలు, క్రాస్ డెక్ విజిట్‌లు జరిగాయి. ఇరు దేశాల మధ్య స్నేహపూర్వక భాగస్వామ్య ఒప్పందాల్ని మరింత బలోపేతం చేసుకునేలా ఎంపాక్స్ దోహదపడిందని తూర్పు నౌకాదళాధిపతి వైస్ అడ్మిరల్ బిస్వజిత్‌దాస్ గుప్తా అన్నారు. ఫ్రెంచ్ యుద్ధ నౌకలు, అధికారులు, సిబ్బందికి తూర్పు నౌకాదళం సంప్రదాయ వీడ్కోలు పలికింది.

మున్సిపాలిటీల్లో ఫోర్టిఫైడ్ గోధుమ పిండి పంపిణీ

- పౌరసరఫరాల శాఖ కమిషనర్ అరుణ్‌కుమార్

సాక్షి, అమరావతి: రాష్ట్రంలోని మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా ఫోర్టిఫైడ్ గోధుమ పిండి పంపిణీని ప్రారంభించినట్టు పౌరసరఫరాల శాఖ కమిషనర్ హెచ్. అరుణ్‌కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. తొలి దశలో పట్టణ, నగర ప్రాంతాల్లోని సుమారు 35 లక్షల కార్డుదారులకు ప్రతి నెలా కిలో రూ.16కు గోధుమపిండి సరఫరా చేస్తామని వెల్లడించారు.

ఆ ఇల్లు జప్తుతో చంద్రబాబుకు ఏం సంబంధం

- టీడీపీ నేత వర్ల రామయ్య

సాక్షి, అమరావతి: ఉండవల్లి పరిధిలోని కరకట్టపై లింగమనేని రమేష్ ఇంట్లో చంద్రబాబు అద్దెకు ఉంటున్నారని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య చెప్పారు. అద్దెకు ఉంటున్న ఇంటిని జప్తు చేస్తే చంద్రబాబుకు ఏం సంబంధం ఉంటుందని ఆయన ప్రశ్నించారు. మంగళగిరిలోని టీడీపీ కార్యాలయంలో శనివారం వర్ల రామయ్య మీడియాతో మాట్లాడుతూ లింగమనేని రమేష్‌కు, ప్రభుత్వానికి మధ్య జరుగుతున్న గొడవలోకి చంద్రబాబును లాగడం సరికాదన్నారు. చంద్రబాబు నివాసం ఉంటున్న కరకట్ట ఇంటిని జప్తు చేశారని సజ్జల రామకృష్ణారెడ్డి మాట్లాడడం తగదన్నారు. చంద్రబాబు కుప్పంలో ఇల్లు కట్టుకునేందుకు అనుమతి ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్నారని, ఆయన ఇల్లు నిర్మించుకోవడం సీఎం జగన్‌కు ఇష్టం లేదన్నారు. ప్రస్తుతం ఉంటున్న ఇంటి నుంచి బయటికి పంపినా ఆయన కోట్లాదిమంది గుండెల్లో స్థిర నివాసం ఏర్పాటు చేసుకున్నారన్నారు.

రాబోయేది మా ప్రభుత్వమే

- టీడీపీ ప్రధాన కార్యదర్శి లోకేశ్



ముత్తుకూరు: సింహపురిలో తాను ఒక సింహంలా అడుగుపెట్టానని, రాబోయేది తమ ప్రభుత్వమేనని టీడీపీ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ అన్నారు. లోకేశ్ పాదయాత్ర శనివారం సాయంత్రం శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా ముత్తుకూరు మండలంలో కొనసాగింది. ముత్తుకూరులో జరిగిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ వైఎస్ జగన్ ప్రభుత్వం గ్యాస్, పెట్రోలు, డీజిల్ ధరలను పెంచేసిందని, బీసీలకు, మైనార్టీలకు తీరని అన్యాయం చేసిందని ఆరోపించారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వ్యవసాయ మోటార్లకు మీటర్లు పెడితే పగలగొట్టాలని లోకేశ్ చెప్పారు.

వైఎస్సార్‌సీపీ క్లీన్‌స్వీప్

టైమ్స్ నౌ–నవభారత్ సర్వేలో సీఎం వైఎస్ జగన్‌కు జై కొట్టిన ఏపీ ప్రజలు

- సీఎం 'వై నాట్ 175'కి దగ్గరగా జనాభిప్రాయం
- రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ తిరుగులేని ఆధిక్యం సాధిస్తుందని సుస్పష్టం
- వచ్చే ఎన్నికల్లోనూ టీడీపీకి ఘోర ఓటమి తప్పదని వెల్లడి



సాక్షి, అమరావతి: వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి రాష్ట్రంలో చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి ప్రజల్లో వైఎస్సార్‌సీపీ పట్ల ఆదరణను మరింతగా పెంచాయి. వైఎస్ జగన్ సుపరిపాలనకే రాష్ట్ర ప్రజలు జై కొడుతున్నారు. జాతీయ స్థాయిలో ప్రముఖ మీడియా సంస్థ అయిన టైమ్స్ నౌ–నవభారత్ నిర్వహించిన సర్వేలో ఇదే ప్రతిబింబించింది. రాష్ట్రంలో ఇప్పటికిప్పుడు ఎన్నికలు జరిగితే వైఎస్సార్‌సీపీ ఘనవిజయం సాధించడం ఖాయమని ఆ సర్వే స్పష్టం చేసింది. 51 శాతం ఓట్లతో 24 నుంచి 25 లోక్‌సభ స్థానాల్లో వైఎస్సార్‌సీపీ విజయకేతనం ఎగురవేయడం ఖాయమని తేల్చి చెప్పింది. ఈ ఎన్నికల్లో టీడీపీ అడ్రస్ గల్లంతవడం ఖాయమని తేల్చింది. టీడీపీ కేవలం 36 శాతం ఓట్లకే పరిమితమవుతుందని, ఆ పార్టీ లోక్‌సభ స్థానాల్లో ఒక్కటైనా గ్యారంటీగా గెలిచే అవకాశం స్పష్టంగా కనిపించడంలేదని తేటతెల్లం చేసింది. అయితే, ఒక్క లోక్‌సభ స్థానంలో ఉనికిని చాటుకునే అవకాశం మాత్రమే ఉందని సర్వే చెప్పింది. సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ 24 నుంచి 25 స్థానాలను చేజిక్కించుకోవడం ద్వారా లోక్‌సభలో బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే, కాంగ్రెస్ నేతృత్వంలోని కూటమి తర్వాత మూడో స్థానంలో నిలుస్తుందని వెల్లడించింది. రాష్ట్రంలో నాలుగేళ్లుగా సంక్షేమ పథకాలు, సుపరిపాలన అందిస్తున్న సీఎం వైఎస్ జగన్‌కు ప్రజల్లో ఆదరణ నానాటికీ పెరుగుతోందని, ఇదే వైఎస్సార్‌సీపీ తిరుగులేని విజయానికి బాటలు వేస్తుందని తమ సర్వేలో వెల్లడైందని టైమ్స్ నౌ–నవభారత్ సంస్థ వెల్లడించింది.

ఎన్డీయే హ్యాట్రిక్

దేశవ్యాప్తంగా ప్రజల అభిప్రాయాన్ని తెలుసుకునేందుకు టైమ్స్ నౌ–నవభారత్ సంస్థ భారీ సర్వే నిర్వహించింది. ఇప్పటికిప్పుడు ఎన్నికలు జరిగితే ఏ పార్టీని గెలిపిస్తారని అన్ని వర్గాల ప్రజలను ప్రశ్నించి, అభిప్రాయాలను సేకరించింది. వాటిని విశ్లేషించి.. ఫలితాలను శనివారం విడుదల చేసింది. ఇప్పటికిప్పుడు సార్వత్రిక ఎన్నికలు జరిగితే 543 లోక్‌సభ స్థానాల్లో బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే 285 నుంచి 325 స్థానాలను గెలుచుకొని హ్యాట్రిక్ కొట్టడం ఖాయమని ఆ సంస్థ పేర్కొంది. కాంగ్రెస్ నేతృత్వంలోని కూటమి 111 నుంచి 149 స్థానాలకే పరిమితమవుతుందని స్పష్టం చేసింది. వైఎస్సార్‌సీపీ లోక్‌సభలో మూడో అతి పెద్ద పార్టీగా అవతరిస్తుందని తేల్చింది. టీఎంసీ 20 నుంచి 22 లోక్‌సభ స్థానాలు, బీజేడీ 12 నుంచి 14 స్థానాల్లో విజయం సాధిస్తాయని తెలిపింది. ఆమ్ ఆద్మీ 4 నుంచి 7 స్థానాలు, సమాజ్‌వాదీ పార్టీ 4 నుంచి 8 స్థానాలకే పరిమితం అవుతాయని స్పష్టం చేసింది. తెలంగాణలో బీఆర్ఎస్ 37 శాతం ఓట్లతో 9 నుంచి 11 లోక్‌సభ స్థానాలను చేజిక్కించుకుంటుందని వెల్లడించింది. తెలంగాణలో 29.2 శాతం ఓట్లతో కాంగ్రెస్ రెండో స్థానంలో, 25.3 శాతం ఓట్లతో బీజేపీ మూడో స్థానంలో నిలుస్తాయని పేర్కొంది. వామపక్షాలుఇతర పార్టీలు 18 నుంచి 38 లోక్‌సభ స్థానాలను గెలుచుకొనే అవకాశం ఉందని తెలిపింది.

2019 ఎన్నికలకంటే మిన్నగా..

రాష్ట్రంలో 2019 సార్వత్రిక ఎన్నికల్లో 50 శాతం ఓట్లు, 151 శాసన సభ, 22 లోక్‌సభ స్థానాల్లో విజయకేతనం ఎగురవేయడం ద్వారా వైఎస్సార్‌సీపీ రికార్డు సృష్టించింది. అధికారంలోకి వచ్చిన తొలి ఏడాదే మేనిఫెస్టోలోని 95శాతం హామీలను అమలు చేయడం ద్వారా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దేశం మొత్తం చూపును తన వైపునకు తిప్పుకొన్నారు. సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా రాష్ట్రాన్ని ప్రగతిపథంలో నడిపిస్తున్నారు. దేశంలోనే అగ్రభాగాన నిలబెట్టారు. అర్హతే ప్రామాణికంగా ఎలాంటి వివక్ష, లంచాలకు తావు లేకుండా సంక్షేమ పథకాలను పారదర్శకంగా అమలు చేస్తున్నారు. నాలుగేళ్లలో సంక్షేమ పథకాల కింద డీబీటీ పద్ధతిలో పేదల ఖాతాల్లో రూ.2.23 లక్షల కోట్లు జమ చేశారు. వ్యవసాయం, విద్య, వైద్య రంగాలలో విప్లవాత్మక సంస్కరణలు తెచ్చారు. గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా పరిపాలనను వికేంద్రీకరించి ప్రజల ఇంటి గుమ్మం వద్దనే ప్రభుత్వ సేవలను అందిస్తున్నారు. దాంతో సీఎం వైఎస్ జగన్‌కు ప్రజల్లో ఆదరణ నానాటికీ పెరుగుతోంది. 2019 ఎన్నికల తర్వాత జరిగిన ప్రతి ఎన్నికల్లోనూ వైఎస్సార్‌సీపీ చారిత్రక విజయాలు సాధించడమే ఇందుకు తార్కాణం. ఇప్పటికిప్పుడు సార్వత్రిక ఎన్నికలు జరిగితే 2019 ఎన్నికల కంటే మిన్నగా.. అంటే.. 51 శాతం ఓట్లతో 24 నుంచి 25 లోక్‌సభ స్థానాల్లో వైఎస్సార్‌సీపీ విజయం సాధించడం ఖాయమని టైమ్స్ నౌ–నవభారత్ సర్వేలో వెల్లడైంది. 'వైనాట్ 175' అంటూ ముఖ్యమంత్రి చెబుతున్న విషయానికి ఈ సర్వే దగ్గరగా ఉండటం గమనార్హం.



ఆకాశమునకెక్కి మరల దిగినవాడెవడు? తన పిడికిళ్లతో గాలిని పట్టుకొన్నవాడెవడు? భూమియొక్క దిక్కులన్నిటిని స్థాపించిన వాడెవడు? ఆయన పేరేమి ఆయన కుమారుని పేరేమో నీకు తెలిసియున్నదా?

– క్రైస్తవ ధర్మం

గ్రహం అనుగ్రహం

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయణం, గ్రీష్మ ఋతువు, ఆషాఢ మాసం, **తిథి:** చతుర్దశి రా.7.19 వరకు, తదుపరి పౌర్ణమి, **నక్షత్రం:** జ్యేష్ఠ ప.12.34 వరకు, తదుపరి మూల, **వర్జ్యం:** రా.8.16నుండి 9.47 వరకు, **దుర్ముహూర్తం:** ప.4.48 నుండి 5.40 వరకు, **అమృతఘడియలు:** తె.5.24 నుండి 6.54 వరకు (తెల్లవారితే సోమవారం).

సూర్యోదయం : 5.33
సూర్యాస్తమయం : 6.34
రాహుకాలం : సా.4.30 నుంచి 6.00 వరకు
యమగండం : ప.12.00 నుంచి 1.30 వరకు

నరేంద్ర మోదీ (భారత ప్రధాని)

రాయని డైరీ


మాధవ్ శింగరాజు

ఇండియా వచ్చి అప్పుడే వారం అయింది! అసలైతే.. 'అమెరికా నుంచి వచ్చి అప్పుడే వారం అయిందా..!' అనిపించాలి. దీనర్థం ఏమిటో కాంగ్రెస్ వాళ్లకు, కేజ్రీవాల్‌కు చెప్పినా అర్థం కాదు.

'ఇండియా వచ్చి అప్పుడే వారం అయిందా!' అని అనిపించడం అంటే.. అమెరికా నుంచి ఎప్పుడెప్పుడా అని ఇండియా తిరిగి వచ్చేసినట్లు. 'అమెరికా నుంచి వచ్చి అప్పుడే వారం అయిందా!' అని అనిపించడం అంటే అమెరికాను వదల్లేక వదల్లేక ఇండియాకు తిరిగి వచ్చినట్లు.

అమెరికాతో ట్రేడ్ అగ్రిమెంట్లు, డిఫెన్స్ అగ్రిమెంట్లు, స్పేస్ అగ్రిమెంట్‌లు.. ఎన్ని అగ్రిమెంట్‌లు చేసుకుని వచ్చినా అక్కడ ఉన్న నాలుగు రోజులూ.. పరాయి గ్రహంపై తిరిగినట్లే ఉంది. ఈజిప్టులో మాత్రం అక్కడ భూగోళంపై దిగినట్లుగా ఉంది!

కైరోలోని 11వ శతాబ్దపు అల్ హకీమ్ మసీదులో ఉన్న ఆ కొద్దిసేపూ క్రీ.పూ. మౌర్య సామ్రాజ్య చక్రవర్తి అశోకుడి ఆత్మ నాలో ప్రవేశించిన అనుభూతి కలిగింది!! భారతీయులతో సహజీవనంలో నేడు ముస్లిములు పొందుతున్న సాంత్వన వంటి భావననే నేను అల్ హకీమ్ మసీదు ప్రాంగణంలో పొందానా!



అమెరికా, ఈజిప్టు దేశాలకు వెళ్లడం నాకిదే మొదటిసారి అయినా, ఈజిప్టుకు నేను గత జన్మ నుంచే కనెక్ట్ అయి ఉన్నట్లుగా అనిపించింది.. అక్కడున్న రెండు రోజులూ.

పరమత సహనం కలిగిన వారికి భూగోళం మొత్తం స్వర్గధామమే. మరి అమెరికాలో నాకెందుకు అలా లేదు? భూగోళం మీదే కదా అమెరికా కూడా ఉంది! కానీ భూగోళమే తన మీద ఉందని అమెరికా అనుకుంటుంది. అదే అమెరికాతో సమస్య.

పర్యటన ముగించుకుని సోమవారం తెల్లవారుజామున ఢిల్లీ విమానాశ్రయంలో దిగగానే.. మీనాక్షీ లేఖి, జె.పి.నడ్డా, హర్షవర్ధన్, హంసరాజ్, గౌతమ్ గంభీర్ నాకోసం ఎదురు చూస్తూ కనిపించారు.

"ఏంటి విశేషాలు నడ్డాజీ.." అని అడిగాను.

'మీకు తెలియని విషయాలు, విశేషాలు ఏముంటాయి మోదీజీ..' అన్నట్లుగా నవ్వారు నడ్డా. మిగతావాళ్లు వంత నవ్వారు.

నిజానికి నేను 'ఢిల్లీలో ఏం జరుగుతోంది నడ్డాజీ?' అని అడిగి ఉండాల్సింది. అప్పుడు వంత నవ్వుల్లేకుండా సొంత నవ్వులు ఉండేవి.

మీనాక్షీ లేఖి న్యూఢిల్లీ ఎంపీ. హర్షవర్ధన్ ఢిల్లీ–చండీచౌక్ ఎంపీ. హంసరాజ్ నార్త్–వెస్ట్ ఢిల్లీ ఎంపీ. గౌతమ్ గంభీర్ ఈస్ట్ ఢిల్లీ ఎంపీ.

ఢిల్లీ వాళ్లంతా ఎయిర్‌పోర్ట్‌కి వచ్చారు. ఢిల్లీ సీఎం కేజ్రీవాల్ కూడా వచ్చి ఉంటే.. ఇండియాలో పరమత సహనంతో పాటుగా పరపార్టీ సహనం కూడా ఉందన్న సంకేతం ప్రపంచ దేశాలకు అంది ఉండేది. కేజ్రీవాల్ ఆర్టికల్ 370 కి లైక్ కొట్టారు. ఉమ్మడి పౌరస్మృతికి లైక్ కొడతానంటున్నారు. పరపార్టీ సహనానికి లైక్ కొట్టడానికే ఇష్టపడటం లేదు.

శనివారం 'పంచవటి' లాన్‌లో.. నేను, షా, సంతోష్, నడ్డా.. కూర్చొని ఉన్నాం.

"ఏం జరుగుతోంది నడ్డాజీ?" అన్నాను.

"మీ కళ్లలో భయం కనిపిస్తోందట మోదీజీ! పవార్ అంటున్నారు" అన్నారు నడ్డా.

"అది తొమ్మిదేళ్లుగా వాళ్లకు కనిపిస్తున్నదే కదా నడ్డాజీ. లేటెస్టుగా ఏం జరుగుతోంది?" అన్నాను.

సంతోష్, నడ్డా, అమిత్‌షా నవ్వారు.

"ఇప్పుడేం జరగడం లేదు మోదీజీ. ఇకముందు జరగొచ్చు. నిన్ననే కదా పుతిన్, మీరు ఒకరితో ఒకరు ఫోన్‌లో మాట్లాడుకున్నారు..!" అన్నారు నడ్డా నవ్వుతూ.

"...మాట్లాడుకుంటే?!" అన్నాను.

"ముందు మీరు పుతిన్‌కి ఫోన్ చేశారా, పుతినే ముందు మీకు ఫోన్ చేశారా అని బయట టాక్ మొదలైంది.." అన్నారు నడ్డా.

టాక్ నడిస్తే చాలు.. కాంగ్రెస్ వాళ్లకు, కేజ్రీవాల్‌కు టాపిక్ దొరికినట్లే.

అటూ ఇటూ ఎవరూ డయల్ చేయకుండా.. అటో ఇటో మొదట ఫోన్ రింగ్ అయ్యేదెలా?!

కదిలిన ఉమ్మడి తేనెతుట్టె

కేంద్ర ప్రభుత్వం 'ఉమ్మడి పౌర స్మృతి' (యూనిఫామ్ సివిల్ కోడ్ – యూసీసీ) తేనెతుట్టెను మళ్లీ కదిలించింది. ఫలితంగా దానిపై చర్చోపచర్చలు, వాదోపవాదాలు జరుగుతున్నాయి. లౌకికవాద రాజకీయవాదులూ, మైనారిటీ మతాలవారూ దీనిని హిందూయేతరుల హక్కులనూ, ఆచార సంప్రదాయాలనూ హరించడానికి తెస్తున్నారని ధ్వజమెత్తుతున్నారు. కానీ ప్రభుత్వ సమర్థకులు మాత్రం... రాజ్యాంగంలోని ఆర్టికల్ 44లో పేర్కొన్న 'ఒకే రకమైన సివిల్ కోడ్'ను తేవడం ద్వారానే మత, వర్గ, లింగభేదాలకు అతీతంగా సమానత్వాన్ని అందించడం సాధ్యమవుతుందని అంటున్నారు.

ప్రతిపక్షాలు బీజేపీ ఉచ్చులో పడరాదు!

అభిప్రాయం



యోగేంద్ర యాదవ్

యూనిఫాం సివిల్ కోడ్ (యూసీసీ)పై వివాదాన్ని మళ్లీ రాజేసేందుకు బీజేపీ ప్రభుత్వం చేపట్టిన చర్య ఊహించదగిన ప్రతిస్పందనలనే రాబట్టగలిగింది. అనేక మంది ప్రతిపక్ష నాయకులు యూసీసీకి వ్యతిరేకంగా గళమెత్తారు. ముస్లిం సంస్థలు ఒక అడుగు ముందుకేసి దీన్ని మైనారిటీలకు, రాజ్యాంగానికి విరుద్ధమైన ప్రమాదకరమైన చర్యగా ఖండించాయి. రాజ్యాంగం వాగ్దానం చేసిన సమానత్వాన్ని అందరికీ అందించడం కోసం అంటూ యూసీసీని బరిలోకి దించింది బీజేపీ. అయితే లౌకికవాద రాజకీయాలు సంప్రదాయ (మైనారిటీ) మతనాయకులతో గొంతుకలుపుతూ దానికి వ్యతిరేకంగా నిలబడ్డాయి. దీంతో విషాదకరమైన, హాస్యస్ఫోరకమైన సైద్ధాంతిక పోరాటానికి వేదిక సిద్ధమైంది.

లౌకికవాదం పేరుతో ప్రతిపక్షాలు యూసీసీకి వ్యతిరేకంగా నిలబడటం ఖాయమని ఊహించే బీజేపీ ఈ చదరంగాన్ని ప్రారంభించి ఉంటుంది. ఆరెస్సెస్, బీజేపీలు చట్టవిరుద్ధంగా హిందూ మతాన్నీ, సంప్రదాయాలనూ, జాతీయవాదాన్నీ ఆక్రమించి ముందుకు వెళుతుంటే లౌకికవాద రాజకీయాలు ఆ మేర వెనకబడిపోతూ వస్తున్నాయి. ఇప్పుడు బీజేపీ ముందుకు తీసుకువచ్చిన ఉమ్మడి పౌర స్మృతి విషయంలోనూ ప్రతిపక్షాలు పప్పులో కాలువేసి బీజేపీకి అనుకూలమైన వాతావరణం ఏర్పడటానికి కారణమవుతున్నాయి. ఈ తిరోగమనం ఆగాలంటే, లౌకిక రాజకీయాలు ఉమ్మడి పౌరస్మృతి పట్ల సూత్రప్రాయమైన, ప్రగతిశీలమైన పాత్ర పోషించాలి. యూసీసీకి ఏ ఒక్క మతానికి చెందిన ఆచారాలు, సంప్రదాయాలతో ప్రమేయం ఉండదనీ, దీని ద్వారా వివిధ మతపరమైన సమూహాల్లోనూ, సమూహాల మధ్య రాజ్యాంగం నిర్దేశించిన సమానత్వాన్ని పాదుకొల్పడమే ప్రధాన ఉద్దేశం అనే సంగతినీ గుర్తెరగాలి. స్త్రీ పురుషుల మధ్య ఉన్న అసమానతలను తొలగించి అందరికీ ఒకే విధమైన న్యాయాన్ని ప్రదానం చేయడం దీని ఉద్దేశమని గ్రహించాలి. యూసీసీని వ్యతిరేకించడం పేలవమైన రాజకీయం! 2024 లోక్‌సభ ఎన్నికలకు ముందు లౌకికవాదులకు ఇది చెడు రాజకీయ వ్యూహం అని చెప్పక తప్పదు.

ఉమ్మడి పౌర స్మృతి ఆలోచన చట్టం ముందు సరళమైన, శక్తిమంతమైన హేతుబద్ధ సమానత్వాన్ని ప్రతిపాదిస్తోంది. పౌరులందరినీ ఒకే శిక్షాస్మృతి ద్వారా పాలించగలిగితే, సివిల్ కోడ్‌కు అదే సూత్రాన్ని ఎందుకు వర్తింపజేయకూడదు? అలాగే వివిధ సంఘాలు వారి ప్రత్యేక ఆచారాలను సంప్రదాయాలను ఆస్వాదించవచ్చు, అయితే వ్యక్తుల ప్రాథమిక హక్కులను ఉల్లంఘించేలా ఏ సంఘాన్నైనా అనుమతించవచ్చా? ఒక మతం లేదా సంస్కృతికి చెందినవారు తమ ఆచారం పేరుతో సొంత సమాజంలోని మహిళల సమానత్వ హక్కును హరించడాన్ని అనుమతించవచ్చా? ఇవి బీజేపీ వాదనలు కావు. యూసీసీ కోసం మహిళా సంస్థల అసలు డిమాండ్ వెనుక ఉన్న కారణం ఇదే.

రాజ్యాంగంలోని ఆర్టికల్ 44 ఈ న్యాయబద్ధం కాని ఆదేశిక సూత్రము (సమానత్వం)ను కలిగి ఉంది. భారత భూభాగం అంతటా పౌరులకు ఒకే విధమైన సివిల్ కోడ్‌ను అందించడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తుంది. రాజ్యాంగంలో పేర్కొన్న ఆదేశిక సూత్రాలకు ప్రభుత్వం కట్టుబడి ఉండాలని డిమాండ్ చేస్తూనే ఉన్న మనలాంటి వారు ఈ కీలక సూత్రాలలో ఒకదాని నుంచి అకస్మాత్తుగా వెనుదిరగలేరు.

జాతీయ ఎన్నికలకు 10 నెలల ముందు, లా కమిషన్ అంతకు ముందు తిరస్కరించిన యూసీసీనే తిరిగి ప్రవేశపెట్టాలని బీజేపీ భావించడం మైనారిటీలను దెబ్బతీయడానికి మరొక సైటన్‌ను తెరవడమే. కాంగ్రెస్ వంటి పార్టీలు కుటుంబ చట్టాల సంస్కరణలను హిందువుల గొంతుకపైకి నెట్టేయగలవనీ, అయితే ముస్లింలు, క్రిస్టియన్ల విషయంలో అలా చేయడానికి ధైర్యం చేయవనీ దీని ఉద్దేశ్యం. ముస్లిం, క్రైస్తవ వర్గాల సంప్రదాయవాద నాయకత్వంతో ప్రతిపక్షాలు గొంతు కలుపుతాయని ఊహించే బీజేపీ ఈ ఎత్తుగడ వేసింది. ఇంతకు ముందు ట్రిపుల్ తలాక్‌ను వ్యతిరేకించి తప్పు చేసిన ప్రతిపక్షాలు ఇప్పుడు బీజేపీ పన్నిన యూసీసీ ఉచ్చులో పడిపోతున్నాయి.

ప్రతిపక్షాలు యూసీసీ ఆలోచనను వ్యతిరేకించే బదులు, 'యూనిఫాం' సివిల్ కోడ్‌ను బీజేపీ ఏ విధంగా తప్పుగా వ్యాఖ్యానిస్తుందో చెప్పాలి. 'యూనిఫాం' సివిల్ కోడ్ అంటే దేశంలో బహుళ కుటుంబ చట్టాల స్థానంలో ఒకే చట్టం ఉండాలి. పైగా ఆ చట్టం అన్ని మత వర్గాల సభ్యులకు వివాహం, విడాకులు, దత్తత, వారసత్వం కోసం ఒకే విధమైన నిబంధనలను కలిగి ఉండాలి. ఇదే ముందుకు తేవాల్సిన వెర్షన్. కానీ బీజేపీ విమర్శకులు ప్రతిఘటిస్తున్న సంస్కరణ ఇది. ఇది రాజ్యాంగ ఆదేశాన్ని తప్పుగా అర్థం చేసుకోవడమే అవుతుంది.

సంఘ సంస్కర్తల దార్శనికత, రాజ్యాంగ నిర్మాతల ఉద్దేశం, స్త్రీవాద ఉద్యమం డిమాండ్ వంటివి 'ఉమ్మడి పౌర స్మృతి' అంటే ఏమిటో అర్థం చేసుకోవడానికి ఉపకరిస్తాయి. ఏకరూప కోడ్ అనేది ఒకే రూపంలో కానీ ఒకే సూత్రంగా కానీ ఉండదు. బదులుగా, ఇది ఉమ్మడి సూత్రాలు, విభిన్న నియమాలను కలిగి ఉంటుంది. ఇక్కడ, ఏకరూపత అంటే అన్ని మత, సామాజిక సంఘాలు ఒకే రాజ్యాంగ సూత్రాలకు లోబడి ఉండడం. సమానత్వ హక్కును, వివక్షకు వ్యతిరేకంగా ఉన్న హక్కును, లింగ న్యాయం ఆలోచనను ఉల్లంఘించేలా ఏ కమ్యూనిటీకి చెందిన కుటుంబ చట్టం అనుమతించబడదు. ఈ సూత్రాలను ఉల్లంఘించే ఏ ఆచారం లేదా కుటుంబ చట్టానికి స్థానం ఉండదు.

అదే సమయంలో, ఈ ఉమ్మడి సూత్రాలు వివిధ సంఘాలకు వేర్వేరు రూపాలను తీసుకోవచ్చు, వాటి ప్రస్తుత లేదా క్రోడీకరించిన పద్ధతులపై ఇది ఆధారపడి ఉంటుంది. హిందూ ఆచారాల మాదిరిగా కాకుండా, ముస్లిం వివాహం 'నిఖా నామా'పై ఆధారపడిన ఒప్పందం. 'యూనిఫాం' సివిల్ కోడ్‌కు ముస్లింలు దీనిని విడిచిపెట్టాల్సిన అవసరం లేదు, లేదా హిందువులు దానిని స్వీకరించాల్సిన అవసరం లేదు. వివిధ సంఘాలు అందరికీ ఉద్దేశించిన రాజ్యాంగ సూత్రాలను ఉల్లంఘించనంత కాలం... వివాహం, విడాకులు, దత్తత, వారసత్వానికి సంబంధించి పూర్తిగా భిన్నమైన, పరస్పర విరుద్ధమైన ఆచారాలు, పద్ధతులను అనుసరించడం కొనసాగించవచ్చు.

చాలా కాలంగా, లౌకిక రాజకీయాలు బీజేపీ చొరబడిన నేలను ఖాళీ చేశాయి. ప్రతిపక్షాల ఈ స్వీయ–ఓటమి రాజకీయాలకు యూసీసీ మరొక ఉదాహరణగా మారకూడదు. బీజేపీ రచించిన స్క్రిప్ట్ ప్రకారం ఆడటానికి, మైనారిటీ వర్గాల సంప్రదాయవాద నాయకత్వంతో చేతులు కలపడానికి బదులుగా, లౌకిక రాజకీయాలు బీజేపీ బుకాయింపునకు ఎదురొడ్డాలి. ప్రతిపాదిత యూసీసీ గణనీయమైన ముసాయిదాను సమర్పించమని అడగాలి.

వ్యాసకర్త రాజకీయ విశ్లేషకులు
('ద ప్రింట్' సౌజన్యంతో)



పౌర స్మృతి ప్రయోజనాలెన్నో!

అభిప్రాయం



మకరంద్ ఆర్. పరాంజపే

భారతదేశం సుసంపన్నమైన సాంస్కృతిక వారసత్వాన్ని కలిగి ఉన్న వైవిధ్య భరితమైన దేశమని లేదా అది భిన్నత్వంలో ఏకత్వం గురించి గర్వించే దేశమని నొక్కి చెప్పడం మూసధోరణే అవుతుంది. అయితే, వ్యక్తిగత చట్టాల (పర్సనల్ లా) విషయానికి వస్తే, మన దేశంలో పూర్తి వైరుధ్యం ఉంది. తమ 'విభజించు, పాలించు' విధానంలో భాగంగా మన వలస పాలకులు ప్రత్యేక వ్యక్తిగత చట్టాలు రూపొందిస్తూ వచ్చారు. చివరకు చట్టాలనే కాదు, స్పోర్ట్స్ టీమ్‌లు, జింఖానాలను కూడా మతపరంగా విభజించారు. ఉమ్మడి పౌరస్మృతి లేదా యూనిఫామ్ సివిల్ కోడ్ (యూసీసీ) అమలు కోసం జూన్ 27న భోపాల్‌లో ప్రధాని నరేంద్ర మోదీ పిలుపునిచ్చిన తర్వాత, దానిపై మరింత చర్చ జరుగుతోంది. ఈ సమస్యను రాజకీయం చేయడానికి ప్రయత్నించే ముందు, రాజ్యాంగం కూడా యూసీసీకి కట్టుబడి ఉందని గుర్తుంచుకోవాలి. రాజ్యాంగంలోని ఆర్టికల్ 44 ప్రకారం 'భారత భూభాగంలోని పౌరులందరికీ ఒకే విధమైన సివిల్ కోడ్‌ను తెచ్చేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తుంది'. అయితే ఈ రాజ్యాంగ నిర్దేశాన్ని పాటించే విషయంలో మనకు ఇంత సమయం ఎందుకు పట్టిందన్నది అసలు ప్రశ్న.

ఈ ప్రశ్నకు సమాధానం స్పష్టంగా ఉండాలి. మైనారిటీలుగా పిలిచేవారిని బుజ్జగించడం, ఓటు బ్యాంకు రాజకీయాల ఒత్తిడి అనేదే దీనికి సమాధానం. యూసీసీ అమలు అనేది అధికార బీజేపీ ఓటు బ్యాంకు రాజకీయాలలో భాగమేననీ, కేవలం మెజారిటీ కమ్యూనిటీ అంటున్న హిందువులను మాత్రమే లక్ష్యంగా చేసుకుని దాన్ని అమలు చేస్తున్నారనీ వాదన కోసమైనా సరే... మనం ఊహిద్దాం. అయితే, హిందూ అనుకూల దిశలో ఉన్నప్పటికీ, ఎన్నికల లాభాల విషయానికి వస్తే ఇతర పార్టీల కంటే బీజేపీకి తక్కువ లాభాలను సమకూర్చే నిర్ణయంగా యూసీసీ ఆలోచనను చెప్పాలి.

రాజకీయాలను పక్కన పెట్టి, ఉమ్మడి పౌర స్మృతి అంశాన్ని ఒకసారి పరిశీలిద్దాం. దీని సానుకూల అంశాలన్నిటిలోకి మొదటిది... యూసీసీ మరింత న్యాయమైన, సమానమైన సమాజానికి దోహదపడుతుంది. ఇది మతపరమైన సరిహద్దులను దాటి పౌరులలో జాతీయ ఐక్యతా భావాన్ని పెంపొందిస్తుంది. ఈ చర్య వారి మతపరమైన అనుబంధంతో సంబంధం లేకుండా చట్టం ముందు అందరూ సమానమని నిరూపిస్తుంది. విభిన్న 'పర్సనల్ లా'ల ఉనికి తరచుగా సమాజాల మధ్య విభేదాలకు, విభజనలకు దారి తీస్తుంది. యూసీసీని అమలు చేయడం వల్ల దేశ పౌరులందరిలో సామరస్య భావన పెరుగుతుంది. ఇది కమ్యూనిటీల మధ్య అంతరాలను తొలగిస్తుంది. సాధారణ విలువలు, సూత్రాల ఆధారంగా భాగస్వామ్య గుర్తింపును ప్రోత్సహిస్తుంది. తద్వారా మన రాజ్యాంగంలో పొందుపర్చిన సమానత్వం, న్యాయం, ఐక్యతా విలువలను సమర్థిస్తూ జాతీయ సమగ్రతను ప్రోత్సహిస్తుంది.

రెండవది, యూసీసీ లింగ న్యాయానికి, మహిళా సాధికారతకు దారి తీస్తుంది. మతపరమైన సంప్రదాయాలలో పితృస్వామ్య నిబంధనలు ఎంత లోతుగా వ్యాప్తి చెందాయో మనందరికీ తెలుసు. ఉమ్మడి పౌరస్మృతి ప్రధాన ప్రయోజనాల్లో ఒకటి ఏమిటంటే, పర్సనల్ చట్టాలలో ప్రబలంగా ఉన్న లింగ అసమానతలను సరిదిద్దగల సామర్థ్యం. నిజానికి, అనేక పర్సనల్ చట్టాలు మహిళలపై వివక్ష చూపుతున్నాయి, వారి ప్రాథమిక హక్కులను నిరాకరిస్తున్నాయి, జెండర్‌పరమైన మూస పద్ధతులను బలపరుస్తున్నాయి. ఈ నేపథ్యంలో యూసీసీ ఈ అన్యాయాలను సరిదిద్దడానికీ, లింగ సమానత్వాన్ని ప్రోత్సహించడానికీ అవకాశాన్ని అందిస్తుంది. వివాహం, విడాకులు, వారసత్వ నిర్వహణ వంటి రంగాలలో మహిళలకు సమాన హక్కులను నిర్ధారించడం ద్వారా, యూసీసీ... మహిళలకు సాధికారత కల్పిస్తుంది. అలాగే గౌరవంగా, స్వాతంత్ర్యంతో కూడిన జీవితాన్ని గడపడానికి వీలు కల్పిస్తుంది.

యూసీసీ విమర్శకులు దాన్ని లౌకికవాదానికీ, మత స్వేచ్ఛ సూత్రాలకూ విరుద్ధంగా ఉందని వాదిస్తున్నారు. అయితే, వాస్తవానికి, యూసీసీ మతపరమైన స్వేచ్ఛను అరికట్టడం లక్ష్యంగా పెట్టుకోలేదు. ఇది వ్యక్తిగత చట్టాలుప్రాథమిక హక్కులను ఉల్లంఘించకుండా చూస్తుంది. యూసీసీ ప్రతి మతానికి చెందిన సూత్రాలనూ గౌరవిస్తుంది; కానీ న్యాయం, సమానత్వ సూత్రాలకు విరుద్ధంగా ఉండే ఏ వ్యక్తిగత చట్టాలనైనా తిరస్కరిస్తుంది. ఇది మత స్వేచ్ఛకూ, రాజ్యాంగంలో పొందుపరిచిన విస్తృతమైన సూత్రాలకూ మధ్య సమతుల్యతను సాధిస్తుంది.

యూనిఫామ్ సివిల్ కోడ్‌ను అమలు చేయడంలో ఉన్న మరో ప్రయోజనం ఏమిటంటే న్యాయ వ్యవస్థకు అది తీసుకురాగల సరళీకరణ, ప్రాప్యతేనని చెప్పాలి. ప్రస్తుతం, వివిధ వ్యక్తిగత చట్టాలు చట్టపరమైన ప్రాకృతిక దృశ్యాన్ని సంక్లిష్టంగానూ, గందరగోళంగానూ మారుస్తున్నాయి. యూసీసీ ఈ వ్యవస్థను సులభతరం చేస్తుంది, పౌరులు చట్టాలను అర్థం చేసుకోవడాన్నీ, అవి అమలవ్వడాన్నీ అది సులభతరం చేస్తుంది. ఇది న్యాయాన్నిఅందుబాటులోకి తీసుకురావడాన్ని మెరుగుపరుస్తుంది, అదే సమయంలో న్యాయవ్యవస్థపై భారాన్ని కూడా తగ్గిస్తుంది.

అంతేకాకుండా, సామాజిక పురోగతికీ, ఆధునికీకరణకు కూడా యూసీసీ అవసరం. ప్రస్తుతం ఉన్న వ్యక్తి గత చట్టాలు ఎక్కువ శాతం పురాతనమైనవి. మారుతున్న సమాజ అవసరాలనూ, ఆకాంక్షలనూ తీర్చడంలో అవి విఫలమవుతున్నాయి. యూసీసీని అమలు చేయడం ద్వారా భారతదేశం... సమకాలీన విలువలకు అనుగుణంగా, వేగంగా అభివృద్ధి చెందుతున్న సమాజంలోని సవాళ్లను పరిష్కరించే మరింత ప్రగతిశీల చట్టపరమైన చట్రం వైపు వెళ్లవచ్చు. కాబట్టే యూసీసీని అమలు చేసే సమయం ఆసన్నమైంది. మైనారిటీ సంస్థల్ని పాడుచేసే వారితో ఆటాడటానికి బదులుగా, ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డ్ యూసీసీని సమర్థించడంలో ముందంజలో ఉండాలి.

వాస్తవానికి, నేను ఇక్కడ కొంత వ్యంగ్యధోరణితో ఉన్నాను. నేను రాసిన ఈ 'కాలమ్' ప్రెస్‌కు చేరుతూ ఉన్న సమయంలోనే వారు ఇప్పటికే యూసీసీని 'పూర్తి శక్తి'తో నిరోధించే వ్యూహాన్ని రూపొందించారు. డీఎంకే వంటి కొన్ని ఇతర 'హిందూ వ్యతిరేక' పార్టీలు ఉమ్మడి పౌర స్మృతి పట్ల తమ వ్యతిరేకతను ఇప్పటికే ప్రకటించాయి. అయినప్పటికీ, వివిధ వర్గాలలో, యూసీసీని ప్రతిపాదిస్తున్నవారు ఈ కథన యుద్ధంలో విజయం సాధిస్తారని నేను ఆశిస్తున్నాను. ఇక్కడ, ఏకాభిప్రాయాన్ని రూపొందించడంలో 'పస్మాందా' (వెనుకబడిన) ముస్లింల సహకారం కీలకం అవుతుంది. రాబోయే వారాల్లో మాటల యుద్ధానికీ, అధికార పార్టీ రాజకీయ సంకల్పానికీ మధ్య మనల్ని మనం కట్టడి చేసుకోవలసి ఉంటుంది.

వ్యాసకర్త జేఎన్‌యూ ప్రొఫెసర్, కాలమిస్టు
('ఫస్ట్ పోస్ట్' సౌజన్యంతో)

బాబూజీ నా రోల్‌మోడల్!

సందర్భం



సుశీల్ కుమార్ శిండే

జవహర్‌లాల్ దర్డా (1923–1997) లేదా 'బాబూజీ' ఇప్పుడు మన మధ్య లేకపోవచ్చు కానీ... ఆయన ఆలోచనలు నిత్యం మన వెంటే ఉంటాయి. రాజకీయాల్లో అత్యంత మేధతో ఆయన పనిచేశారు. జీవితాంతం మహాత్మాగాంధీ ఆలోచనలతోనే గడిపారు. ఆ కాలంలో ఇంకా చాలామంది నేతలు చురుకుగానే వ్యవహరించారు కానీ... బాబూజీ మాత్రం మహారాష్ట్రలో అజాతశత్రువుగా ఉండిపోయారు. మహారాష్ట్ర రాజకీయాలపై తనదైన ముద్ర వేశారు. మహారాష్ట్ర రాష్ట్రంలో వార్తా పత్రికల ద్వారా సామాజిక సేవ చేయాలన్నది బాబూజీ ఎంచుకున్న మార్గం!

అచార్య వినోభా భావేను కలిసేందుకు నేను ఒకానొక సందర్భంలో విదర్భ వెళ్లాను. ఆ పర్యటన నాకు బాగా గుర్తుంది. బాబూజీ ఆలోచనలు బోలెడన్ని నన్ను చుట్టుముట్టాయి. బాబూజీ కలం మహాత్మగాంధీ, వినోభా భావేల ఆలోచనలతోనే రచనలు చేస్తుందని అప్పుడే గుర్తించాను. వాస్తవానికి నేను రాజకీయాల్లోకి రాకముందే బాబూజీని కలిశాను. ఓ హౌసింగ్ సొసైటీ మరమ్మతుల విషయమై ఆయన్ని కలవాల్సి వచ్చింది. హౌసింగ్ ఫైనాన్స్‌కు ఛైర్మన్‌గా వ్యవహరిస్తూండేవారు ఆయన అప్పట్లో. తొలి సమావేశంలోనే ఆయన నన్ను ఆకట్టుకున్నారు. స్వభావం కూడా బాగా నచ్చింది. భిన్నమైన వ్యక్తిత్వమని అర్థమైంది. హౌసింగ్ సొసైటీ సమస్యలను ఏకరవు పెట్టినప్పుడు ఆయన వాటిని వెంటనే అర్థం చేసుకోగలిగారు. సొసైటీ పేదవారికి చెందినదని తెలుసుకున్న తరువాత వెంటనే సంబంధిత అధికారులకు తగిన ఆదేశాలు జారీ చేశారు. ఆ సొసైటీ ఇప్పుడు ముంబైలోని శాంతాక్రూజ్ ప్రాంతంలో ఉంది.

1974లో నేను తొలిసారి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యాను. ఆ తరువాత బాబూజీని వేర్వేరు సందర్భాల్లో రకరకాల అంశాల విషయంలో కలిశాను. అంతేకాదు, రాజకీయాల్లో బాబూజీని (మహారాష్ట్ర ప్రభుత్వంలో వివిధ శాఖలకు మంత్రిగా పనిచేశారు) నా రోల్‌మోడల్‌గా ఎంచుకున్నాను కూడా. ఇష్టమైన విషయాలపై ఎంత లోతుగా తెలుసుకోవాలి, ఎంతగా ఆనందించాలి? ఇష్టం లేని విషయాలను కూడా ఎంత మేరకు పట్టించుకోవాలో నేను బాబూజీ ప్రవర్తన ద్వారా అర్థం చేసుకోగలిగాను. అందుకే ఆయన రాజకీయాల్లో ఓ ఆదర్శ వ్యక్తి అని నేను భావిస్తాను. రాజకీయాలకు అతీతంగా కూడా ఆనందం ఉందని మాకు బాగా తెలుసు. ఆ జీవితాన్ని కూడా అనుభవించాలి, ఆనందించాలి. అయితే ఈ విషయంలో బాబూజీ నాకంటే ఎప్పుడూ ఒక అడుగు ముందుండేవారు.

ప్రస్తుత పరిస్థితుల్లో మనకంటూ ఓ సిద్ధాంతం కలిగి ఉండటం ఎంతో ముఖ్యం. బాబూజీ ఎప్పుడూ సైద్ధాంతిక, వ్యక్తిగత సంబంధాల మధ్య అంతరాన్ని స్పష్టంగా గుర్తించేవారు. బాబూజీకి వసంతరావ్ నాయక్ అతిదగ్గరి మిత్రుల్లో ఒకరు. అయితే రాజకీయపరమైన, సైద్ధాంతిక పరమైన విషయాల్లో వసంతరావ్ నాయక్‌కు (మహారాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి) దూరంగా ఉండాల్సి వచ్చినప్పుడు ఒక్క క్షణం కూడా ఆలోచించలేదు. అయితే ఎంతటి విభేదాలున్నా వ్యక్తిగత మైత్రిని మాత్రం వదులుకోలేదు. బారిస్టర్ ఎ.ఆర్.అంతులే విషయంలోనూ ఇంతే. బాబూజీకి ఆయనతో మంచి సంబంధాలుండేవి. కానీ అంతులే కాంగ్రెస్‌ను వదిలేశారు. బాబూజీ మాత్రం కాంగ్రెస్‌ను, రాజీవ్‌జీని (మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ) మాత్రం వదల్లేదు. నేను రాజకీయాల్లోకి రావడానికి శరద్ పవార్ (అనంతరం, ఎన్సీపీ వ్యవస్థాపకుడు) కారణం. అయితే రాజకీయపరమైన నిర్ణయాలు తీసుకునే సందర్భంలో మాత్రం ఇందిరాజీ, రాజీవ్‌జీ, పీవీ నరసింహరావుజీ, కాంగ్రెస్ పార్టీలకు నేను దూరం కాలేదు.

ప్రస్తుతం దేశం అలివికానీ సమస్యలు ఎదుర్కొంటోంది. విషయం రాజ్యాంగానికి సంబంధించినది. మహానేతలు మనకు అందించిన రాజ్యాంగం ప్రకారం ఈ దేశాన్ని నడిపేందుకు మనం ప్రయత్నిస్తున్నాం. ఈ సమయంలో జవహర్‌లాల్ నెహ్రూ నమ్మిన ఆలోచనలు, సిద్ధాంతాలు చాలా ముఖ్యం. ఈ సిద్ధాంతాలు, ఆలోచన ధోరణితో ముందుకెళితేనే దేశంలో శాంతి సాధ్యం.

బాబూజీ బతికి ఉన్నంత కాలం మహాత్మాగాంధీ సిద్ధాంతాలనే నమ్మారు, ఆచరించారు. గాంధీ సిద్ధాంతాలకు కట్టుబడినట్లుగానే తన వార్తా పత్రికకు(లోక్‌మత్) ఆయన విశ్వాసంగా పనిచేశారు. ప్రస్తుతం ఆయన కుమారులు విజయ్‌జీ దర్డా, రాజేంద్రజీ దర్డా బాబూజీ ఆశయాలను, జాతీయత స్ఫూర్తిని కొనసాగించే ప్రయత్నం చేస్తున్నారు. బాబూజీ మహారాష్ట్ర ముద్దుబిడ్డ మాత్రమే కాదు, ఈ దేశానికి సంబంధించిన ముఖ్య నేత కూడా. ఆయనకు నా మనఃపూర్వక శ్రద్ధాంజలి.


వ్యాసకర్త ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ గవర్నర్; కేంద్ర మాజీ హోంమంత్రి
(నేడు జవహర్‌లాల్ దర్డా శతజయంతి)



నెహ్రూతో బాబూజీ




ఇందిరా గాంధీతో బాబూజీ



బాబూజీతో వ్యాసకర్త

స్థిర చిత్తానికి చిహ్నాలు

అదుపులో ఉండని ఆలోచనలను చేసే మనసును వీధికుక్కతో పోల్చాడు మడికి సింగన. 'యాన్ ఐడిల్ మైండ్ ఈజ్ ఎ డెవిల్స్ వర్క్‌షాప్' అని ఆంగ్లంలో ఒక సామెత ఉంది. మనిషి శరీరానికి పని లేకున్నా ఫరవాలేదు కాని, చిత్తానికి పనిలేకపోతే అనర్థం. ఈ అత్యాధునిక యుగంలో మనిషి సగం బాధలకు కారణం అదుపులో ఉండని ఆలోచనలు అన్నా అతిశయోక్తి కాదేమో! అదుపులోకి రాని అర్థరహిత భయాలెన్నో ఆధునిక జీవనంలో అంతర్భాగాలైనాయి. అస్థిరత, అనిశ్చితి కారణంగా మనసు పరిపరి విధాలుగా ఆలోచించడం తప్పని స్థితి అయి కూర్చుంది. సామాన్యుడి చిత్తాన్ని, అన్నింటికంటె ముందు, తన శక్తిహీనత అనే ఒక భూతం ఆవహించి ఉంటుంది. అది లేని ఆపదలను కూడా ఊహించుకునేలా చేస్తుంది. ఆ గాబరాలో బలహీనపడిన మనసుని భయం అనే మరొక భూతం హేతుబద్ధతకు దూరం చేసి, శునకంలా పరిగెత్తిస్తుంది.



'దూరము పనిగలగతి జను/నూరక యిల్లిల్లు సొచ్చు, నొగి జీయనగా/గూరదు సిగ్గన, సుజనుల/జేరదు, చిత్తంబు, గ్రామ సింహము వోలెన్' అని మడికి సింగన 'వాసిష్ఠ రామాయణం' కావ్యంలో చెప్పినట్లుగా, ఏదో పెద్ద పని ఉన్నదానిలా ఊరి పొలి మేర దాకా వెళ్ళి వస్తుంది. ఎందుకు ఎవరి ఇంట్లోకి అడుగు పెడుతుందో తెలీకుండా ఒక ఇంట్లో ప్రవేశించి అంతలోనే ఆ ఇల్లు వదిలి మరొక ఇంట్లోకి, అలా ఇల్లు విడిచి ఇల్లు తిరుగుతుంది. 'ఛీ పో' అని విదిలించినా సిగ్గుపడదు. నిలుచున్న చోటి నుండి కదలదు. మంచివాళ్ళ దగ్గరికి వెళ్ళదు గాక వెళ్ళదు. సరిగ్గా అటువంటిదే ఆలోచనలను అదుపులో పెట్టుకోలేని చిత్తం. ఊరిలో కుక్క వంటిది సుమా! అని పైపద్యంలో భావం. ఆలోచనలను నియంత్రించుకోవడం, భయంలోనూ హేతుబద్ధతను పోగొట్టుకోక పోవడం అన్నవి ఆరోగ్యకరమైన ఆలోచనలు చేసే స్థిరమైన చిత్తానికి చిహ్నాలుగా నిలుస్తాయి అని తెలుసుకోవాలి.

– వెంకట్ భట్టు

ఆరో తేదీ నుంచి సదరం స్లాట్ బుకింగ్స్

- జూలై, ఆగస్టు, సెప్టెంబర్ నెలలకు అందుబాటులో స్లాట్స్
- గ్రామ, వార్డు సచివాలయాల్లో దరఖాస్తుకు అవకాశం

సాక్షి, అమరావతి : సదరం సర్టిఫికెట్లు పొందేందుకు స్లాట్ బుకింగ్‌లు ఈ నెల ఆరో తేదీ నుంచి ప్రారంభం కానున్నాయి. జూలై, ఆగస్టు, సెప్టెంబర్ నెలలకు స్లాట్‌లు అందుబాటులో ఉంటాయి. అభ్యర్థులు అన్ని గ్రామ, వార్డు సచివాలయాల్లో దరఖాస్తు చేసుకోవచ్చు. స్లాట్‌లు బుక్ చేసుకున్న వారికి రాష్ట్రవ్యాప్తంగా వైద్యశాఖ ఆధ్వర్యంలో 173 ప్రభుత్వాస్పత్రుల్లో ఆర్థోపెడిక్, మానసిక, కంటి, ఈఎన్‌టీ వైద్యులు పరీక్షలు నిర్వహించి అర్హులైన వారికి శాశ్వత ధ్రువీకరణ పత్రాలిస్తారు. గతేడాది జూలై నుంచి స్థానికతతో సంబంధం లేకుండా రాష్ట్రంలోని ఏ జిల్లాలోని ఆస్పత్రిలో అయిన స్లాట్ బుకింగ్స్‌కు అవకాశం కల్పిస్తున్నారు. ఒకప్పుడు ఏ జిల్లాకు చెందినవారు ఆ జిల్లాలోని ఆస్పత్రుల్లోనే స్లాట్ బుక్ చేసుకుని స్క్రీనింగ్‌కు హాజరుకావాల్సి ఉండేది. అయితే ప్రజల సౌకర్యార్థం రాష్ట్రంలోని ఏ జిల్లాలో అయినా సదరం స్క్రీనింగ్‌కు అభ్యర్థులు హాజరుకావడానికి ప్రభుత్వం అవకాశం కల్పించింది.

గణనీయంగా పెరిగిన సర్టిఫికెట్ల జారీ

టీడీపీ ప్రభుత్వంతో పోలిస్తే ప్రజలకు ఇప్పుడు సులువుగా సదరం సేవలు లభిస్తున్నాయి. టీడీపీ ప్రభుత్వంలో ఏడాదికి 25 నుంచి 30 వేల మధ్య మాత్రమే సర్టిఫికెట్లు జారీచేస్తుండేవారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం తీసుకున్న చర్యలతో సర్టిఫికెట్ల జారీ గణనీయంగా పెరిగింది. 2022–23 సంవత్సరంలో 2.99 లక్షల స్లాట్‌లను ప్రభుత్వం విడుదల చేయగా, 2.25 లక్షల స్లాట్‌లు బుక్ అయ్యాయి. సదరం క్యాంప్‌లకు హాజరయిన వారికి స్క్రీనింగ్ నిర్వహించి 74,233 శాశ్వత, 8,447 తాత్కాలిక సర్టిఫికెట్లను మంజూరు చేశారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఇప్పటికే 30వేల శాశ్వత సదరం సర్టిఫికెట్లను జారీ చేశారు.

పార్లమెంట్ భవన నిర్మాణంలో తెలుగు ఇంజినీర్

- కొత్త పార్లమెంట్ విజువల్, సౌండ్ సిస్టమ్స్ సృష్టికర్త కాకినాడ జిల్లా వాసి
- ప్రకృతి విపత్తులను తట్టుకునేలా రూపొందించిన ఇంజినీర్ సూర్య


కొత్త పార్లమెంట్‌లో విజువల్, సౌండ్ సిస్టమ్స్ పరీక్షిస్తున్న ఇంజినీర్ సూర్య

సాక్షి ప్రతినిధి, కాకినాడ: ప్రపంచ చరిత్ర పుటల్లో నిలిచిపోయేలా రూపుదిద్దుకున్న భారత నూతన పార్లమెంట్ భవన నిర్మాణంలో కాకినాడ జిల్లాకు చెందిన యువ ఇంజినీర్ పాలుపంచుకుని తెలుగోడి సత్తా చాటారు. పార్లమెంట్ భవన నిర్మాణంలో ప్రధానంగా సౌండ్ సిస్టమ్స్, విజువల్ ఎఫెక్ట్, కాగిత రహిత ఆధునిక సాంకేతికత పనులను చింతపల్లి వెంకట సూర్యనారాయణరెడ్డి పర్యవేక్షణలో పూర్తి చేశారు. కాకినాడ జిల్లా కొత్తపల్లి మండలం నాగులాపల్లికి చెందిన చింతపల్లి వెంకట సూర్యనారాయణరెడ్డి తన టీమ్ వర్క్‌తో పనులు పూర్తి చేసి గ్రామానికి పేరు తెచ్చారు.

యూఎస్ కంపెనీలో టెక్నికల్ హెడ్‌గా..

మద్రాస్ ఐఐటీలో ఎంటెక్ పూర్తి చేసిన సూర్యనారాయణరెడ్డి పలు మల్టీనేషనల్ కంపెనీల్లో పని చేశారు. తైవాన్‌లో సబ్‌మెరైన్ డిజైన్ ఇంజినీరింగ్‌లో నిష్ణాతుడిగా పేరు తెచ్చుకున్నారు. అలా చేస్తూ చేస్తూ ఇంజనీర్డ్ ఆకోస్టిక్స్ అనే యూఎస్‌కు చెందిన ఎమ్ఎన్‌సీలో చేరి ఇండియా టెక్నికల్ హెడ్‌గా పనిచేస్తున్నారు. ఈ క్రమంలోనే పార్లమెంట్ భవన నిర్మాణంలో సౌండ్ సిస్టమ్స్, విజువల్ ఎఫెక్ట్, కాగిత రహిత ఆధునిక సాంకేతికతను వినియోగించారు. ఈ రెండు విభాగాల్లో ప్రపంచ స్థాయి ఇంజినీర్‌గా గుర్తింపు రావడానికి తైవాన్‌లో సబ్‌మెరైన్ డిజైన్లు చేయడం వల్లే సాధ్యమైందంటున్నారు సూర్యనారాయణరెడ్డి. డిజిటల్ ఓటింగ్ సిస్టం, సెంట్రల్ ఎయిర్ కండిషన్ తదితర ప్రపంచస్థాయి అధునాతన సదుపాయాలు కల్పించడం ద్వారా సూర్యనారాయణరెడ్డి ఔరా అనిపించుకున్నారు. అతి ప్రధానమైన శబ్ద, వాయు కాలుష్యానికి అవకాశం లేని నిర్మాణాలతో ప్రపంచ దృష్టిని ఆకర్షించారు. పార్లమెంట్ భవన నిర్మాణంలో పునాదుల నుంచి అధునాతన విజువల్ సిస్టం ఏర్పాటు వరకు ఆయన పర్యవేక్షణలో జరగడం విశేషం. లోక్‌సభ, రాజ్యసభ పక్కపక్కనే ఉన్నా ఒక భవనంలో జరిగే సమావేశాల్లో ప్రసంగాలు,.. పక్కనే ఉన్న మరో భవనంలోకి వినిపించకుండా అత్యంత ఆధునిక సౌండ్ సిస్టమ్‌ను వినియోగించారు. భూకంపాలు వంటి ప్రకృతి విపత్తులు వచ్చినా పార్లమెంట్ భవనం చెక్కుచెదరకుండా నిలబడేలా సాంకేతికతను జోడించి నిర్మించారు.

నా పాత్ర ఉండటం గర్వకారణం



పార్లమెంట్ భవన నిర్మాణంలో నా పాత్ర కూడా ఉండటం నాకెంతో సంతోషం. మా కంపెనీ ఆధ్వర్యంలో భారత్‌లో భారీ ప్రాజెక్టులు చేపట్టాం. కొత్త పార్లమెంట్ భవనం అతి పెద్ద సవాల్‌గా తీసుకున్నాం. పెను విపత్తులు, భూకంపాలు తట్టుకునే విధంగా డిజైన్ చేసి నిర్మించాం.

– చింతపల్లి వెంకటసూర్యనారాయణరెడ్డి, నాగులాపల్లి, కాకినాడ జిల్లా

డేటింగ్.. చీటింగ్

- ఆన్‌లైన్ డేటింగ్ యాప్‌ల పేరిట వలపు వల వేస్తున్న సైబర్ నేరగాళ్లు
- యువతుల ద్వారా రెచ్చగొట్టి న్యూడ్ కాల్స్ రికార్డు చేస్తూ డబ్బు కోసం బెదిరింపులు
- పరువు పోతుందన్న భయంతో రూ. లక్షలు సమర్పించుకుంటున్న బాధితులు



సాక్షి, హైదరాబాద్: సరదా కోసమో.. కాలక్షేపం కోసమో చేసే కొన్ని పనులు కొత్త తలనొప్పులు తెచ్చిపెడతాయనడానికి డేటింగ్ యాప్స్ వ్యవహారం ఓ ఉదాహరణ. ఏదో కాసేపు టైంపాస్ చేద్దామని కొందరు.. ఒంటరితనంతో మరికొందరు ఆన్‌లైన్ డేటింగ్ యాప్‌ల వలలో చిక్కుతున్నారు. ఈ తరహా మోసాలకు గురవుతున్న వారిలో యువకుల నుంచి వయోవృద్ధులు వరకు ఉంటున్నారు. ఎదుటివారి బలహీనతలను అనుకూలంగా మార్చుకుంటున్న సైబర్ నేరగాళ్లు... అందమైన యువతులతో న్యూడ్ వీడియోకాల్స్ మాట్లాడిస్తున్నారు. ఎదుటి వ్యక్తిని మాటల్లో దింపి రెచ్చగొట్టి తర్వాత వారిని నగ్నంగా వీడియోకాల్స్ మాట్లాడేలా చేస్తున్నారు. ఆ వీడియోలను రికార్డు చేసి, ఆపై సోషల్ మీడియాలో పెడతామని, కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులకు పంపుతామంటూ బెదిరింపులకు దిగుతున్నారు. దీంతో పరువు పోతుందని భావించి బాధితులు సైబర్ నేరస్తులు డిమాండ్ చేసినట్లు రూ. లక్షలు సమర్పిస్తున్నారు.

లింక్‌లు పంపి...

మనకు డేటింగ్ యాప్‌లపై ఆసక్తి లేకున్నా సోషల్ మీడియాలో మన సమాచారాన్ని ఆధారంగా చేసుకొని కూడా కొందరు సైబర్ నేరగాళ్లు ఈ తరహా లింక్‌లు పంపి రెచ్చిగొట్టి ఆ తర్వాత మోసాలకు పాల్పడుతున్నారు. ఇటీవల నారాయణగూడ ప్రాంతానికి చెందిన 78 ఏళ్ల ఓ వృద్ధుడికి వీడియోకాల్ చేసిన ఓ యువతి.. ఆ వృద్ధుడిని నగ్నంగా ఫోన్ మాట్లాడేలా చేసి దాన్ని వీడియో తీసి బెదిరింపులకు దిగింది. ఇలా రూ. లక్షల్లో డబ్బు పోగొట్టుకున్న ఆ వృద్ధుడు చివరకు హైదరాబాద్ సీసీఎస్ పోలీసులను ఆశ్రయించాడు. లాలాపేటకు చెందిన 59 ఏళ్ల బీమా కంపెనీ ఉద్యోగి సైతం రూ. 8 లక్షలు ఇదే రీతిలో పోగొట్టుకున్నాడు. సైబర్ నేరగాళ్లు ప్రజల సోషల్ మీడియా ఖాతాల నుంచి సమాచారం సేకరించి వాటి ఆధారంగా డేటింగ్ యాప్ లింక్‌లు, వాట్సాప్ వీడియో న్యూడ్‌కాల్స్ చేసి మోసాలకు పాల్పడుతున్నారు. అప్రమత్తంగా ఉండటం ద్వారానే ఇలాంటి ముప్పు నుంచి బయటపడగలుగుతామని సైబర్ నిపుణులు హెచ్చరిస్తున్నారు.

పెద్దపులికి రూట్ క్లియర్



నల్లమల నుంచి శేషాచలానికి తరలి వెళ్లేలా ఏర్పాట్లు	బద్వేల్ నుంచి శేషాచలానికి కారిడార్	తిరుమల నడకమార్గంలో భక్తులకు ఇబ్బందుల్లేకుండా అటవీశాఖ చర్యలు

తిరుమల: నల్లమల అడవుల నుంచి శేషాచల కొండల్లోకి పెద్దపులులు రానున్నాయి. ఆ మేరకు అటవీశాఖ అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. అహోబిలం నుంచి తిరుపతి వరకు 4,759 కిలోమీటర్ల మేర విస్తరించి శేషాచల కొండలు అపురూపమైన వృక్ష సంపదకే కాదు, వన్య మృగాలకూ నెలవు. ప్రపంచంలో మరెక్క డా కనిపించని ఎర్రచందనం చెట్లు ఒక్క శేషాచలం అటవీ ప్రాంతాల్లో మాత్రమే కనిపిస్తాయి. చిరుతలు, ఎలుగుబంట్లు వంటి వన్యప్రాణులకు అడ్డాగా శేషాచలం ఉంది. దట్టమైన అటవీ ప్రాంతమైనా.. పెద్ద పులులు నివసించేందుకు అనువైన ప్రదేశమైనా.. ఇప్పటివరకు ఆ సందడి లేదు. కాగా శేషాచలం అటవీ ప్రాంతంలోకి పెద్ద పులులు వచ్చేలా అటవీశాఖ కారిడార్ ఏర్పాటు చేయనుంది. శేషాచలం అటవీ ప్రాంతంలో చిరుతల సంచారం ఎక్కు వగా ఉంటుంది. ఇవి అప్పుడప్పుడు తిరుమల ఘాట్ రోడ్డు, నడక మార్గాల్లో భక్తులకు కనిపిస్తూ ఉంటాయి. వారిపై దాడి చేసిన ఘటనలూ ఉన్నాయి. 2008లో శ్రీవారి మెట్టు నడకమార్గంలో బాలికపై చిరుత దాడి చేయగా.. రెండేళ్ల కిందట రెండో ఘాట్ రోడ్డులో ద్విచక్ర వాహనదారులపై చిరుత దాడికి పాల్పడింది. ఈ ఘటనలో భక్తులకు ఎలాంటి ప్రాణాపాయం లేదు. 2008లో మాత్రం బాలికపై దాడికి పాల్పడిన చిరుతను పట్టుకుని తిరిగి వైఎస్సార్ జిల్లా చిట్వేల్ అటవీ ప్రాంతంలో అటవీశాఖ అధికారులు వదిలిపెట్టారు. అనంతరం వారం కిందట బాలుడిని తీసుకెళ్లి 500 మీటర్ల దూరంలో చిరుత వదిలిపెట్టి వెళ్లింది. టీటీడీ ఈ ఘటనపై వెంటనే స్పందించింది. 24 గంటల వ్యవధిలోనే చిరుతను బంధించి భాకరాపేట అటవీ ప్రాంతంలో వదిలిపెట్టింది.

నల్లమలలో ఎక్కువైన పెద్ద పులులు

ప్రస్తుతం నల్లమల అడవుల్లోని శ్రీశైలం, నాగార్జున సాగర్ ప్రాంతాల్లో పెద్ద పులులున్నాయి. ప్రస్తుతం నల్లమల అటవీ ప్రాంతంలో పెద్ద పులుల సంచారం పెరుగుతూ ఉండటంతో వాటిని శేషాచల కొండల వైపు మళ్లించాలని అటవీశాఖ అధికారులు భావిస్తున్నారు. నల్లమల నుంచి బద్వేలు మీదుగా సిద్దవటం నుంచి తిరుమలకు కారిడార్ ఏర్పాటు చేయాలని భావిస్తున్నారు. తిరుమల నడకమార్గంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందుల్లేకుండా చర్యలు చేపడుతున్న అటవీశాఖ అధికారులు.. శేషాచల కొండలు పెద్ద పులుల సంచారానికి అనువుగా ఉన్నాయని గుర్తించి తదనుగుణంగా ఏర్పాట్లు చేస్తున్నారు. తిరుమలలోని మూడు వేల హెక్టార్లు మినహాయిస్తే మిగిలిన ప్రాంతాన్ని రిజర్వుడ్ ఫారెస్టుగా పేర్కొంటారు. ఇక్కడ మనుషుల కన్నా జంతువులకే ఎక్కు వ ప్రాధాన్యం ఉంటుంది. మనుషులపై దాడిచేసే అలవాటు లేని చిరుతలే అప్పుడప్పుడు అటవీ ప్రాంతాన్ని దాటి వచ్చి తిరుమల నడకదా రులు, ఘాట్ రోడ్లపైకి వచ్చి భక్తులపై దాడికి పాల్పడుతున్నాయి. చిరుత దాడుల వల్ల ఎలాంటి ప్రాణాపాయం ఉండే అవకాశం లేకపోవడంతో భక్తులు సురక్షితంగా వాటి నుంచి బయటపడుతున్నారు. కానీ పెద్ద పులుల వ్యవహారం అలా ఉండదు. మరి చిరుతల తరహాలో పెద్ద పులులు అటవీ ప్రాంతాన్ని దాటి వస్తే పరిస్థితి ఏంటన్నది ఇప్పుడు ప్రశ్నగా మారింది. దీనిపై టీటీడీ ఎలా స్పందిస్తుందో వేచి చూడాలి.

బద్వేల్ మీదుగా శేషాచలానికి కారిడార్



పెద్ద పులులు శేషాచలం అడవిలో తిరిగేలా బద్వేల్ మీదుగా శేషాచల కొండలకు కారిడార్‌ను ఏర్పాటు చేస్తాం. శ్రీశైలం, నాగార్జునసాగర్‌లో పెద్ద పులుల సంఖ్య గణనీయంగా పెరిగింది. ప్రస్తుతం శేషాచల కొండల్లో పెద్దపులి సంచారం లేదు. తిరుమల నడకమార్గంలో ఇబ్బందుల్లేకుండా చర్యలు. – మధుసూదన్ రెడ్డి, పీసీసీఎఫ్

శ్రీవారి సేవలో సుప్రీంకోర్టు న్యాయమూర్తి


ఆలయం వెలుపల జస్టిస్ మనోజ్ మిశ్రా

తిరుమల: సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ మనోజ్ మిశ్రా శనివారం తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. శ్రీవారి దర్శనం అనంతరం ఆలయ రంగనాయకుల మండపంలో పండితులు వేదాశీర్వచనాలు అందించారు. అధికారులు లడ్డూ ప్రసాదాలను అందజేశారు.శాసనమండలి చైర్మన్ మోషేన్‌రాజు కూడా శ్రీవారిని దర్శించుకున్నారు.

టీటీడీకి మహేంద్ర వాహనం విరాళం

శ్రీవారికి మహేంద్ర ట్రాక్టర్ డివిజన్ ప్రెసిడెంట్ హేమంత్ సిక్క శనివారం రూ.22.90 లక్షల విలువైన ఒక మహేంద్ర ఎక్స్ యూవీ 700 వాహనాన్ని విరాళంగా అందజేశారు.

రేపు పౌర్ణమి గరుడ సేవ

జూలై 3న పౌర్ణమి సందర్భంగా శ్రీవారి ఆలయంలో గరుడ సేవ జరుగనుంది. కాగా అదేరోజు గురుపౌర్ణమి కావడం విశేషం. ప్రతినెలా పౌర్ణమి పర్వదినాన టీటీడీ గరుడ సేవ నిర్వహిస్తున్న విషయం విదితమే. శ్రీమలయప్ప స్వామివారు గరుడ వాహనంపై తిరుమాడ వీధుల్లో ఊరేగుతారు.

వైభవంగా స్వర్ణోత్సవాలు


జ్యోతి ప్రజ్వలన చేస్తున్న శ్రీమఠం పీఠాధిపతి సుభుదేంద్రతీర్థులు, తమిళనాడు గవర్నర్ ఆర్ఎన్ రవి

మంత్రాలయం: చెన్నైలోని ట్రిప్లికేన్‌లో ఉన్న నంజనగూడు రాఘవేంద్రస్వామి మఠం స్వర్ణోత్సవాలు శనివారం వైభవంగా జరిగాయి. రాఘవేంద్రుల మృత్తిక బృందావనానికి శ్రీమఠం పీఠాధిపతి సుభుదేంద్రతీర్థులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నూతన కల్యాణ మండపాన్ని తమిళనాడు గవర్నర్ ఆర్ఎన్ రవితో కలిసి సుభుదేంద్రతీర్థులు ప్రారంభించారు. గవర్నర్‌ను పీఠాధిపతి సత్కరించారు. పండిత కేసరి గిరియాచార్, మఠం అధికారులు పాల్గొన్నారు.

6న అమ్మవార్లకు ఆషాఢం సారె



తాడేపల్లిగూడెం రూరల్: రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అమ్మవార్ల ఆలయాల్లో ఆషాఢ మాసాన్ని పురస్కరించుకుని ఈ నెల 6న ఆషాఢం సారె సమర్పించనున్నట్టు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ చెప్పారు. మహిళలందరికీ మంచి జరగాలని కాంక్షిస్తూ ఈ కార్యక్రమాన్ని సీఎం వైఎస్ జగన్ తలపెట్టారని చెప్పారు. శనివారం పశ్చిమ గోదావరి జిల్లా చినతాడేపల్లిలో విలేకరులతో మాట్లాడారు. 6న శ్రీశైలం భ్రమరాంబికకు ఆషాఢం సారె సమర్పించనున్నట్లు తెలిపారు. 7న తాడేపల్లిగూడెంలోని బలుసులమ్మకు, 8న భీమవరం మావుళ్లమ్మకు ఆషాఢం సారె అందించనున్నామన్నారు. ద్రాక్షారామం, పిఠాపురం, తలుపులమ్మ లోవ, విజయవాడ కనకదుర్గమ్మ, కాళహస్తి ఆలయాల్లోని అమ్మవార్లకు ఆషాఢం సారె సమర్పిస్తామని చెప్పారు.

బాబు అండ్ కో అవినీతిపై విచారణ చేయాలి

1,007వ రోజు రిలే దీక్షలో బహుజన నాయకులు



తాడికొండ: గతంలో అధికారాన్ని అడ్డుపెట్టుకుని రాష్ట్రంలో బాబు అండ్ కో చేసిన అవినీతిపై ప్రత్యేక విచారణ జరిపి రాష్ట్రాన్ని లూటీ చేసిన దోషులను అరెస్టు చేయాలని బహుజన పరిరక్షణ సమితి నాయకులు డిమాండ్ చేశారు. గుంటూరు జిల్లా తుళ్ళూరు మండలం తాళ్ళాయపాలెం సీడ్ యాక్సిస్ రోడ్డు జంక్షన్‌లో మూడు రాజధానులకు మద్దతుగా బహుజన పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో 1,007వ రోజు కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలో శనివారం పలువురు మాటాడారు. ఓటమి అనంతరం పత్తా లేకుండాపోయిన బాబు అండ్‌కో ఎన్నికలు సమీపిస్తుండడంతో అవినీతి ధనంతో అందలమెక్కేందుకు తీవ్రంగా శ్రమిస్తున్నారని, వీరు ఎన్ని డ్రామాలు ఆడినా ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు. 14 సంవత్సరాలు అధికారంలో ఉన్న బాబు పేదలకు చేసిన మేలు ఒక్కటైనా ఉందేమో చెప్పి ఎన్నికలకు రావాలని డిమాండ్ చేశారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంలో అన్ని వర్గాలకు సమ ప్రాధాన్యం ఇస్తున్నారనేందుకు రాష్ట్రంలో పేదలకు 35 లక్షల ఇళ్ల స్థలాలు ఇచ్చి.. అందులో పక్కా ఇళ్లు నిర్మించడమే నిదర్శనమన్నారు. పవన్ కళ్యాణ్, లోకేశ్ యాత్రలు జోకర్ షోలను తలపిస్తున్నాయని ఎద్దేవా చేశారు. బాబును గెలిపించేందుకు బ్రోకర్‌లా మారి యాత్ర చేస్తున్న పవన్ కళ్యాణ్ ఈ సారి కూడా తనసీటు తాను గెలవడం కష్టమేనన్నారు. అధికారం కోసమే బహుజనుల జపం చేస్తున్న పచ్చ పార్టీలను మట్టి కరిపిస్తామని హెచ్చరించారు. నాయకులు నూతక్కి జోషి, బేతపూడి సాంబయ్య, పెరికే వరప్రసాద్, పులి దాసు, కారుమూరి పుష్పరాజ్, బొలిమేర శ్యామ్యూల్ పాల్గొన్నారు.

వక్ఫ్ ఆస్తుల పరిరక్షణకు పటిష్ట చర్యలు

వక్ఫ్ బోర్డు ప్రత్యేక అధికారిణి షేక్ షిరీన్ బేగం


నంద్యాలలో వక్ఫ్ భూముల్లో ఆక్రమణల తొలగింపును పరిశీలిస్తున్న ఆంధ్రప్రదేశ్ స్టేట్ వక్ఫ్ బోర్డు ప్రత్యేక అధికారిణి షేక్ షిరీన్ బేగం

సాక్షి, అమరావతి: రాష్ట్రంలో వక్ఫ్ ఆస్తుల పరిరక్షణకు పటిష్ట చర్యలు చేపట్టినట్లు ఆంధ్రప్రదేశ్ స్టేట్ వక్ఫ్ బోర్డు ప్రత్యేక అధికారిణి షేక్ షిరీన్ బేగం స్పష్టం చేశారు. ఈ మేరకు శనివారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. నంద్యాల పట్టణంలోని నూనెపల్లి ప్రాంతంలో వక్ఫ్ భూముల ఆక్రమణల తొలగింపు పనులను స్వయంగా పరిశీలించినట్టు తెలిపారు. ఆక్రమణదారులు ఏకంగా వ్యాపార సముదాయాలు నిర్మించారని పేర్కొన్నారు. స్థానిక రెవెన్యూ, మునిసిపల్ అధికారుల సహకారంతో పోలీస్ భద్రత మధ్య వాటిని తొలగించే ప్రక్రియ శుక్రవారం నుంచి ప్రారంభించామన్నారు. వక్ఫ్ ఆస్తులను ఆక్రమణల నుంచి కాపాడతానని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీ అమలులో భాగంగా ఉప ముఖ్యమంత్రి అంజాద్ బాషా ఆదేశాలతో వక్ఫ్ భూముల పరిరక్షణకు పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. ఇప్పటి వరకు వక్ఫ్ బోర్డుకు చెందిన స్థలాలు, ఆస్తులను అక్రమంగా అనుభవిస్తున్న వారి జాబితాను సిద్ధం చేశామని, దశలవారీగా ఆక్రమణలు తొలగిస్తామన్నారు.

శాకంబరీదేవిగా కనకదుర్గమ్మ

- ఇంద్రకీలాద్రిపై శాకంబరీదేవి ఉత్సవాలు ప్రారంభం


శాకంబరీదేవి అలంకారంలో దుర్గమ్మ

ఇంద్రకీలాద్రి(విజయవాడపశ్చిమ): ఇంద్రకీలాద్రిపై శ్రీ దుర్గా మల్లేశ్వరస్వామి వార్ల దేవస్థానంలో శాకంబరి ఉత్సవాలు శనివారం ఉదయం ప్రారంభమయ్యాయి. శాకంబరీ దేవిగా దుర్గమ్మ భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారిని కూరగాయలు, పండ్లు, ఆకు కూరలతో అలంకరించారు. మూడు రోజులపాటు ఈ ఉత్సవాలు నిర్వహిస్తారు. కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు జిల్లాలకు చెందిన రైతులు, వ్యాపారులు, భక్తుల నుంచి సేకరించిన కూరగాయలతో అమ్మవారి ఆలయాన్ని ముస్తాబు చేశారు. తొలి రోజు రాత్రి 9.30గంటల వరకు భక్తుల రద్దీ కొనసాగింది. దర్శనానికి సుమారు మూడు గంటల సమయం పట్టింది. ఆలయ పాలకమండలి చైర్మన్ కర్నాటి రాంబాబు, ఈవో భ్రమరాంబ, పాలకమండలి సభ్యులు, పలువురు ప్రముఖులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

దుర్గమ్మ సేవలో హైకోర్టు న్యాయమూర్తులు

విజయవాడ ఇంద్రకీలాద్రిపై శాకంబరీదేవి అలంకారంలో ఉన్న దుర్గమ్మను రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ వి.సుజాత, జస్టిస్ సుబ్బారెడ్డి, జస్టిస్ శ్రీనివాసరెడ్డి తదితరులు శనివారం దర్శించుకున్నారు. కుటుంబ సభ్యులతో వేర్వేరుగా ఆలయానికి వచ్చిన న్యాయమూర్తులకు అధికారులు సాదరంగా స్వాగతం పలికారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు జరిపించుకున్న అనంతరం వేద పండితులు ఆశీర్వచనం అందజేయగా, ఆలయ ఈఈ కె.వి.ఎస్.కోటేశ్వరరావు అమ్మవారి ప్రసాదం, శేషవస్త్రాలతో సత్కరించారు.

థియేటర్ ధ్వంసం చేసిన పవన్ అభిమానులపై కేసు


ధ్వంసమైన థియేటర్

సత్యనారాయణపురం(విజయవాడసెంట్రల్): తొలిప్రేమ సినిమా ప్రదర్శించిన థియేటర్‌ను ధ్వంసం చేసిన పవన్ కళ్యాణ్ అభిమానులపై విజయవాడ సత్యనారాయణపురం పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... పవన్ కళ్యాణ్ నటించిన తొలిప్రేమ సినిమా శుక్రవా రం నగరంలోని గాంధీనగర్‌లో ఉన్న కపర్థి థియేటర్‌లో ప్రదర్శించారు. సెకండ్ షో రాత్రి 10.30 గంటలకు మొదలవగా, 10.45కి కొంతమంది అభిమానులు స్క్రీన్ వద్దకు చేరి డ్యాన్సులు చేశారు. స్క్రీన్‌ను చింపేందుకు ప్రయత్నించగా, థియేటర్ సిబ్బంది అడ్డుకున్నారు. దీంతో పవన్ అభిమానులు రెచ్చిపోయి సిబ్బందిపై దాడి చేశారు. స్క్రీన్‌ను చించివేశారు. కుర్చీలు, తలుపులు విరగ్గొట్టారు. అద్దాలను పగులగొట్టారు. సినిమాకు వచ్చిన గుర్తుతెలియని వ్యక్తులు థియేటర్‌లో విధ్వంసం సృష్టించి రూ.4 లక్షలు ఆస్తి నష్టం కలిగించారని థియేటర్ మేనేజర్ బి.మోహనరావు పోలీసులకు ఫిర్యాదు చేశారు.పోలీసులు శనివారం కేసు నమోదు చేసి ఏడుగురిని అదుపులోకి తీసుకున్నారు. విచారణకు మూడు బృందాలను ఏర్పాటు చేశారు.

కొమ్మినేనికి 'నాటా' అవార్డు ఇన్ జర్నలిజం ఎక్సలెన్సీ ప్రదానం


అమెరికాలో అవార్డు అందుకుంటున్న మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాసరావు

మొగల్రాజపురం (విజయవాడ తూర్పు): ఉత్తర అమెరికా తెలుగు సమితి (నాటా) అవార్డు ఇన్ జర్నలిజం ఎక్సలెన్సీ–2023 అవార్డును ఆంధ్రప్రదేశ్ సి.రాఘవాచారి మీడియా అకాడమీ చైర్మన్ కొమ్మినేని శ్రీనివాసరావు అందుకున్నారు. భారత కాలమానం ప్రకారం శనివారం అమెరికాలోని డల్లాస్ నగరంలోని డల్లాస్ కన్వెన్షన్ సెంటర్‌లో జరిగిన కార్యక్రమంలో నాటా నిర్వాహకుల నుంచి ఈ అవార్డును అందుకున్నారని ఇక్కడి మీడియా అకాడమీ కార్యాలయ వర్గాలు ఓ ప్రకటనలో తెలిపాయి. జర్నలిజం రంగంలో 46 ఏళ్లు కొమ్మినేని శ్రీనివాసరావు చేసిన కృషికి 'నాటా' ఈ అవార్డును అందజేసింది.

సికిల్‌సెల్ అనీమియా నివారణకు పటిష్ట చర్యలు



- గ్రామస్థాయిలోనే పరీక్షలు చేయాలని ప్రణాళిక
- పాథోక్యాచ్ సికిల్‌సెల్ ర్యాపిడ్ కిట్లతో పరీక్షలు
- రాష్ట్రంలో 2026 నాటికి 20 లక్షల మంది గిరిజనులకు నిర్ధారణ పరీక్షలు
- ప్రస్తుత ఏడాది 6,68833 మందికి పరీక్షలు లక్ష్యం

సాక్షి, అమరావతి: రాష్ట్రంలో సికిల్‌సెల్ అనీమియా వ్యాధి నియంత్రణకు ప్రభుత్వం పటిష్ట చర్యలు చేపడుతోంది. ఇందుకోసం రాష్ట్రంలోని గిరిజనులందరికీ ఈ వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేసి, అవసరమైన వారికి వైద్యం అందించాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా 2026 నాటికి రాష్ట్రంలోని దాదాపు 20 లక్షల మంది గిరిజనులకు వైద్య పరీక్షల నిర్వహణకు వైద్య, ఆరోగ్య శాఖ నిర్ణయించింది. 40 ఏళ్ల లోపు వయస్సు ఉన్న వారందరికీ పరీక్షలు చేస్తారు. ఇందుకోసం ఈ నెలాఖరులోగా గిరిజన జనాభా అధికంగా ఉండే ఉత్తరాంధ్రలోని పాడేరు, పార్వతీపురం మన్యం జిల్లాల్లో పైలెట్ ప్రాజెక్టుగా స్క్రీనింగ్‌ను ప్రారంభించనున్నారు. ప్రస్తుత 2023–24 సంవత్సరంలో 6,68,833 మందికి పరీక్షలు నిర్వహించాలని నిర్ణయించారు. 2024–25లో 6,68,833 మందికి, 2025–26లో 6,52,612 మందికి పరీక్షలు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ సంవత్సరంలో వ్యాధి నియంత్రణ కార్యకలాపాలకు ప్రభుత్వం రూ.7 కోట్లు కేటాయించింది. గ్రామ స్థాయిలోనే వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయడానికి వైద్య శాఖ పాథోక్యాచ్ సికిల్‌సెల్ ర్యాపిడ్ కిట్లను కొనుగోలు చేస్తోంది. హై పెర్ఫార్మెన్స్ లిక్విడ్ క్రోమాటోగ్రఫి (హెచ్‌పీసీఎల్) పరీక్ష నిర్వహణకు ప్రత్యేకంగా ఓ ఏజెన్సీని ఎంపిక చేశారు. ఇప్పటికే వ్యాధి లక్షణాలున్న వారికి ప్రభుత్వం ఉచితంగా వైద్య పరీక్షలు చేయిస్తోంది. విశాఖ కేజీహెచ్, కాకినాడ, గుంటూరు, కర్నూలు జీజీహెచ్‌లు, పాడేరు ప్రభుత్వ ఆస్పత్రుల్లో ఈ పరీక్షలు చేస్తున్నారు. గత ఏడాది 53 వేల మందికి పరీక్షలు చేయగా 169 మందిలో వ్యాధి నిర్ధారణ అయింది. ఈ పరీక్షలను మరింత సమర్థంగా, వేగంగా గ్రామస్థాయిలోని చేయాలని ప్రభుత్వం తాజాగా నిర్ణయించింది.

బాధితులకు అండగా ప్రభుత్వం

ఓ వైపు వ్యాధి నియంత్రణకు పక్కాగా చర్యలు తీసుకుంటూనే బాధితులకు అన్ని రకాలుగా ప్రభుత్వం అండగా నిలుస్తోంది. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సికిల్‌సెల్ అనీమియా బాధితులకు ఏకంగా రూ.10 వేలు పింఛన్ ఇస్తోంది. ప్రస్తుతం 1,800 మంది బాధితులు ఈ పింఛను అందుకుంటున్నారు.

ఏమిటీ వ్యాధి

సికిల్‌సెల్ అనీమియా వంశపారంపర్యంగా వచ్చే జన్యుపరమైన వ్యాధి. ఈ వ్యాధికి గురైనవాళ్లలో ఎర్ర రక్త కణాలు ప్రత్యేకమైన సికిల్ (కొడవలి) రూపాన్ని సంతరించుకుంటాయి. అవి సాధారణంగా 125 రోజులు బతకాల్సి ఉండగా 25 రోజుల్లోపే చనిపోతాయి. న్యుమోనియా, తీవ్రమైన కీళ్ల నొప్పులు, అవయవాల వాపులు, వంటివి ఈ వ్యాధి లక్షణాలు. సరైన చికిత్స చేయకపోతే శరీరంలోని పలు అవయవాలు దెబ్బతింటాయి.

అవకాశాలు గరిష్టం.. వినియోగం కనిష్టం

- దేశంలో 1,48,701 మెగావాట్ల జలవిద్యుదుత్పత్తికి అవకాశం
- 25 మెగావాట్లకంటే ఎక్కువ ఉత్పత్తయ్యే ప్రాంతాల సామర్థ్యం 1,45,320 మెగావాట్లు
- ప్రస్తుతం ఉత్పత్తి అవుతున్నది 46,512 మెగావాట్లు

సాక్షి, అమరావతి: దేశంలో జలవిద్యుత్ ఉత్పత్తికి అపారమైన అవకాశాలు ఉన్నాయి. ఇందులో మూడో వంతు మాత్రమే ఉత్పత్తి చేయగలుగుతున్నాం. ఉన్న అవకాశాలనూ వినియోగించుకోలేకపోతున్నాం. స్వాతంత్య్రానికి పూర్వం దేశంలో జలవిద్యుదుత్పత్తి కేంద్రాల స్థాపిత సామర్థ్యం 508 మెగావాట్లు. ప్రస్తుతం నిర్మాణం పూర్తయి, విద్యుత్‌ను ఉత్పత్తి చేస్తున్న కేంద్రాల సామర్థ్యం 46,512 మెగావాట్లు. అంటే.. దేశానికి స్వాతంత్య్రం వచ్చాక 76 ఏళ్లలో 46,004 మెగావాట్ల సామర్థ్యం కలిగిన జల విద్యుత్ కేంద్రాలను మాత్రమే నిర్మించాం. దేశంలోని హిమాలయ, ద్వీపకల్ప నదీ పరివాహక ప్రాంతాలలో 1,48,701 మెగావాట్ల జల విద్యుదుత్పత్తికి అవకాశం ఉంది. ఇందుకు అనువైన ప్రాంతాలను 1951లో సెంట్రల్ వాటర్ అండ్ పవర్ కమిషన్ (సీడబ్ల్యూపీసీ), 1974లో కేంద్ర జల సంఘం (సీడబ్ల్యూసీ) గుర్తించాయి.

90 వేల మెగావాట్లకుపైగా ఉత్పత్తికి అవకాశం

దేశంలో నైరుతి, ఈశాన్య రుతుపవనాల వల్ల సగటున 1298.6 మిల్లీ మీటర్ల వర్షం కురుస్తుంది. దీని వల్ల హిమాలయ, ద్వీపకల్ప నదుల ద్వారా 1,37,002.8 టీఎంసీల నీరు లభిస్తుందని సీడబ్ల్యూసీ అంచనా వేసింది. ఈ నదులపై 9,103.34 టీఎంసీల నిల్వ సామర్థ్యంతో 5,745 డ్యామ్‌లను దేశ వ్యాప్తంగా నిర్మించి.. 24,367.43 టీఎంసీలను సాగు, తాగు నీటి కోసం వాడుకుంటున్నారు. దేశంలోని నదులపై 25 మెగావాట్ల కంటే అధికంగా విద్యుత్ ఉత్పత్తి చేయడానికి అవకాశం ఉన్న ప్రాంతాలలో ఉత్పత్తి కేంద్రాలను నిర్మిస్తే 1,45,320 మెగావాట్లు లభిస్తుందని సీడబ్ల్యూసీ తేల్చింది. కానీ.. ఇప్పటివరకూ 46,512 మెగావాట్ల సామర్థ్యంతో మాత్రమే జల విద్యుదుత్పత్తి కేంద్రాలను కేంద్రం, రాష్ట్రాలు నిర్మించాయి. పోలవరం ప్రాజెక్టులో అంతర్భాగంగా 960 మెగావాట్ల సామర్థ్యంతో నిర్మిస్తున్న కేంద్రం సహా ప్రస్తుతం నిర్మాణ దశలో ఉన్న కేంద్రాల స్థాపిత సామర్థ్యం 9,057.5 మెగావాట్లు. పర్యావరణ, భూసేకరణ తదితర సమస్యల కారణంగా నిర్మాణ దశలో ఆగిపోయిన కేంద్రాల స్థాపిత సామర్థ్యం 2,216 మెగావాట్లు. వీటిని పరిగణలోకి తీసుకుంటే.. ఇప్పటికీ 90,915.5 మెగావాట్ల ఉత్పత్తికి ఉన్న అవకాశాలను వినియోగించుకోవడంలేదని స్పష్టమవుతోంది.

హిమాలయ రాష్ట్రాల్లో అపార అవకాశాలు

హిమాలయ పర్వతాల నుంచి ప్రవహించే గంగా, బ్రహ్మపుత్ర, సింధూ తదితర నదుల్లో ఏడాది పొడవునా ప్రవాహం ఉంటుంది. ఆ నదీ పరివాహక ప్రాంతాల్లో భౌగోళిక పరిస్థితుల కారణంగా వాటి పరిధిలోని రాష్ట్రాలలో జల విద్యుదుత్పత్తికి అత్యధిక అవకాశాలు ఉన్నాయి. హిమాచల్‌ప్రదేశ్‌లో అత్యధికంగా 18,470 మెగావాట్లు, ఉత్తరాఖండ్‌లో 17,998, జమ్మూ కశ్మీర్‌లో 11,567 మెగావాట్ల జల విద్యుదుత్పత్తికి అవకాశాలు ఉన్నాయి. ద్వీపకల్ప నదీ పరివాహక ప్రాంతాలైన కర్ణాటకలో 6,459, కేరళలో 3,378, ఆంధ్రప్రదేశ్‌లో 3,261, తెలంగాణలో 1,099 మెగావాట్లు ఉత్పత్తి చేయొచ్చు. ప్రస్తుతం పూర్తయిన కేంద్రాల ద్వారా హిమాచల్‌ప్రదేశ్ అత్యధికంగా 9,920 మెగావాట్లు ఉత్పత్తి చేస్తూ జల విద్యుదుత్పత్తిలో ప్రథమ స్థానంలో ఉంది. 3,855.4 మెగావాట్లతో ఉత్తరాఖండ్ ద్వితీయ స్థానంలో, 3,644.2 మెగావాట్లతో కర్ణాటక మూడో స్థానంలో, 3,360 మెగావాట్లతో జమ్మూ కశ్మీర్ నాలుగో స్థానంలో ఉన్నాయి. 1,610మెగావాట్లతో ఆంధ్రప్రదేశ్ 11వ స్థానంలో నిలిచింది.



అతిపై ప్రజాగ్రహం

ఫ్రాన్స్ రణరంగాన్ని తలపిస్తోంది. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించాడన్న ఆరోపణలపై పోలీసులు 17 ఏళ్ల యువకుడ్ని కాల్చి చంపడాన్ని నిరసిస్తూ పౌరులు పెను విధ్వంసమే సృష్టిస్తున్నారు. మైనార్టీలపై ఫ్రాన్స్ పోలీసుల అకృత్యాలు ఇదేమీ కొత్త కాదు. గతంలో కూడా ఇలాంటి ఘటనలు జరిగాయి. అమెరికాలో జాత్యహంకారంతో జార్జ్ ఫ్లాయిడ్ అనే నల్లజాతీయుడి హత్యపై కూడా అప్పట్లో ఫ్రాన్స్ నిరసనలతో దద్దరిల్లింది. గతంలో ఫ్రాన్స్‌లో పోలీసుల అతిపై పలుమార్లు తీవ్ర ప్రజాగ్రహం పెల్లుబికింది. వాటి వివరాలు..

1 నేహల్ ఎం..

అల్జీరియా సంతతికి చెందిన నేహల్‌కు 17 సంవత్సరాలు. మంగళవారం అతను కారు డ్రైవ్ చేసుకుంటూ వెళుతూ ఉంటే ట్రాఫిక్ సిగ్నల్స్ వద్ద పోలీసులు ఆ కారు ఆపడానికి ప్రయత్నించారు. అయితే నేహల్ కారు ఆపకుండా తమ మీదకి దూసుకురావడంతో అతనిపై కాల్పులు జరపాల్సి వచ్చిందని, దీంతో అందరి ప్రాణాలు కాపాడడానికే అతనిపై కాల్పులు జరిపామన్నది పోలీసుల వాదన. ఆ కాల్పుల్లో నేహల్ మృతి చెందడంతో సామాన్యుల్లో ఆగ్రహం కట్టలు తెంచుకుంది. పోలీసుల తీరుని నిరసిస్తూ పలు ప్రాంతాల్లో ఉద్రిక్తతలు వెల్లువెత్తుతున్నాయి. పోలీసుల వాదనకు పూర్తిగా విరుద్ధంగా సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న వీడియోలో కనిపిస్తోంది. ఆ యువకుడిపై పోలీసులు ఉద్దేశపూర్వకంగా కాల్పులు జరిపినట్టుగా తెలుస్తోంది. దీంతో వేలాది మంది యువతీయువకులు రోడ్లపైకి వచ్చి నిరసన ప్రదర్శనలు నిర్వహిస్తున్నారు. ప్రభుత్వ ఆస్తులకు నిప్పు పెడుతున్నారు. దేశం ఒక అగ్ని గుండంగా మారింది.

2 మైకేల్ జెస్లర్..

2020 నవంబర్‌లో నల్లజాతీయుడైన మ్యూజిక్ ప్రొడ్యూసర్ మైకేల్ జెస్లర్‌పై పోలీసులు తమ కర్కశత్వం ప్రదర్శించారు. పారిస్‌లో ఉన్న జెస్లర్‌ని ఒక కేసులో అరెస్ట్ చేయడానికి నలుగురు పోలీసులు వెళితే అతను ప్రతిఘటించాడన్న సాకుతో వారు తమ దాష్టీకం ప్రదర్శించారు. జెస్లర్‌ను గొడ్డును బాదినట్టు బాదారు. ఈ వీడియో బయటకి రావడంతో ప్రజలు పెద్ద ఎత్తున రోడ్డెక్కి నిరసనలకు దిగారు. దీంతో ప్రభుత్వం ఆ నలుగుర్ని సస్పెండ్ చేసింది. ఈ ఘటనతో ఫ్రాన్స్‌లోని వ్యవస్థల్లో జాతి వివక్షపై మరోసారి విస్తృతంగా చర్చ జరిగింది.

3 జార్జ్ ఫ్లాయిడ్

2020 జూన్‌లో అమెరికాలో నల్లజాతీయుడైన జార్జ్ ఫ్లాయిడ్‌ను తెల్ల తోలు అహంకారంతో ఒక పోలీసు అధికారి నేలపై పడేసి తన మోకాలితో అతని గొంతుపై ఎనిమిది నిమిషాల సేపు నొక్కి ఉంచి హత్య చేయడంపై నిరసనలు వెల్లువెత్తిన విషయం తెలిసిందే. ప్రపంచవ్యాప్తంగా పోలీసులు నల్లజాతి వారిని, అరబ్బులని లక్ష్యంగా చేసుకొని దాడులు చేస్తున్నారని సామాజిక కార్యకర్తలు ఆరోపణలు గుప్పించారు. ఫ్లాయిడ్ మృతిపై అమెరికాను మించి ఫ్రాన్స్‌లో నిరసనలు మిన్నంటాయి. ఈ నిరసనలకు తలొగ్గిన ప్రభుత్వం నిందితుల్ని అరెస్ట్ చేసినప్పుడు వారి మెడపై చెయ్యి వెయ్యడాన్ని నిషేధించింది.

4 యెల్లో వెస్ట్స్ ఉద్యమం

2018లో ఫ్రాన్స్ ప్రభుత్వం చమురుపై పన్ను విధించడానికి సన్నాహాలు చేస్తోందనే వార్తలపై ప్రజాందోళనలు భగ్గుమన్నాయి. ప్రతిపాదిత పన్నుని నిరసిస్తూ వేలాది మంది రోడ్లపైకి వచ్చారు. ఈ నిరసనల్ని అణగదొక్కడానికి పోలీసులు మరింత హింసకు పాల్పడ్డారు. రబ్బర్ బుల్లెట్లు, బాష్పవాయువు ప్రయోగం, గ్రనేడ్స్ కూడా వాడడంతో క్షతగాత్రులైన వేలాదిమంది శాశ్వతంగా మంచానికే పరిమితమైపోయారు.

5 అడమా ట్రయోర్..

2016 జూలైలో 24 ఏళ్ల వయసున్న అడమా ట్రయోర్ అనే యువకుడు పోలీసు కస్టడీలో మరణించడంతో ఫ్రాన్స్‌లో ఘర్షణలు చెలరేగాయి. ఉత్తర పారిస్‌లోని బీమాంట్ పోలీసుల అదుపులో ఉండగా అడమా ప్రాణాలు కోల్పోయాడు. అతని మృతి గల కారణాలపై వైద్యులు భిన్న నివేదికలు సమర్పించడం, అనారోగ్యంతో అడమా మరణించాడని పోలీసులు చెప్పడంతో ప్రజలు రోడ్డెక్కారు. జస్టిస్ ఫర్ అడమా అంటూ పోస్టర్లు ప్రదర్శిస్తూ వేలాది మంది రోడ్లపైకి రావడంతో ఉద్రిక్తతలకి దారితీసింది.

6 ఇద్దరు ముస్లిం యువకుల మృతి

2005 నవంబర్‌లో పోలీసులను తప్పించుకుంటూ వెళ్లిన ఇద్దరు ముస్లిం అబ్బాయిలు జయ్యద్ బెన్నా, బౌనా టరయోర్ విద్యుద్ఘాతంతో మరణించడంపై కూడా ప్రజలు పెద్ద ఎత్తున ఉద్యమించారు. ఇద్దరు మైనార్టీలపై పోలీసులు దొంగలన్న ముద్ర వేసి వారి మరణానికి కారకులయ్యారన్న ఆగ్రహంతో ఆందోళనలకు దిగారు. ఈ ఆందోళనల్లో 10 వేల ప్రభుత్వ వాహనాలను తగులబెట్టారు. 233 ప్రభుత్వ కార్యాలయాలను ధ్వంసం చేశారు. పోలీసులు 4 వేల మందిని పైగా అదుపులోనికి తీసుకున్నారు. ఈ సమయంలో అల్లర్లను అదుపు చేయడానికి ఎమర్జెన్సీ ప్రకటించాల్సి వచ్చింది.

7 పారిస్ ఊచకోత..

ఫ్రాన్స్‌లో పోలీసుల హింస దశాబ్దాల క్రితం నుంచే ఉంది. వలస పాలకులకు వ్యతిరేకంగా ఉద్యమించిన అల్జీరియన్లపై పోలీసుల అకృత్యాలు ఫ్రాన్స్ చరిత్రపై ఒక మాయని మచ్చగా మిగిలిపోతాయి. అరబ్బులు, ముస్లింలపై పోలీసులు ఎంత కర్కశంగా వ్యవహరిస్తారో తెలపడానికి ఇదే నిలువెత్తు ఉదాహరణ. పోలీసు కాల్పుల్లో 200 మంది ప్రాణాలు కోల్పోయారు.

పెరిగిపోతున్న పోలీసు హింస

➤ ఫ్రాన్స్‌లో పోలీసుల హింస రోజురోజుకి పెరిగిపోతోంది. గత అయిదేళ్లలో ఈ అకృత్యాలు 20% పెరిగినట్టు స్వచ్ఛంద సంస్థల నివేదికలు చెబుతున్నాయి. పోలీసులకుండే అధికారాలను పెంచుతూ 2017లో చట్టాలను సవరించారు. పోలీసుల కన్నుగప్పి పారిపోయే వారి వాహనాలపై కాల్పులు జరపవచ్చునని కొత్త చట్టాల్లో చేర్చారు. 2021లో వాహనాలపై పోలీసుల కాల్పుల ఘటనలు 157 జరగగా, 2022లో 138 జరిగాయి. ఇక గత ఏడాది పోలీసు కాల్పుల్లో 13 మంది అమాయకులు మరణించారు. దేశంలో శాంతి భద్రతల్ని కాపాడాల్సిన పోలీసులే చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకొని వ్యవహరిస్తూ ఉండడంతో ప్రజల భద్రత ప్రశ్నార్థకంగా మారింది.

\- సాక్షి, నేషనల్ డెస్క్

ఫ్రాన్స్ రణరంగం


పశ్చిమ ఫ్రాన్సులోని నాంటెస్‌లో మంటలను ఆర్పుతున్న ఫైర్ సిబ్బంది

దేశంలో ఆగని దహనాలు, లూటీలు, ఆస్తుల విధ్వంసం

- భద్రతా సిబ్బందితో యువత ఘర్షణలు
- నాలుగో రోజు 1,311 మంది అరెస్టు
- ఇప్పటిదాకా 2,400 మందిని అదుపులోకి తీసుకున్న పోలీసులు
- యువత బయటకు వెళ్లకుండా తల్లిదండ్రులు జాగ్రత్తపడాలని అధ్యక్షుడు మేక్రాన్ విజ్ఞప్తి

పారిస్: యూరప్ దేశం ఫ్రాన్స్ రణరంగాన్ని తలపిస్తోంది. నగరాలు, పట్టణాల్లో వాహన, గృహ దహనాలు, దుకాణాల లూటీలు, ఆస్తుల విధ్వంసం యథేచ్ఛగా కొనసాగుతున్నాయి. ఏకంగా 45,000 మంది పోలీసులను రంగంలోకి దించినప్పటికీ పరిస్థితులు అదుపులోకి రావడం లేదు. రేవు నగరం మార్సిలీలో ఆందోళనకారులు ఓ ఆయుధ దుకాణాన్ని లూటీ చేసి, ఆయుధాలు ఎత్తుకెళ్లారు. యువతీయువకులు బయటకు వెళ్లకుండా ఇంటిపట్టునే ఉండేలా వారి తల్లిదండ్రులు చూడాలని ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మేక్రాన్ విజ్ఞప్తి చేసినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. నాలుగో రోజు శనివారం సైతం పోలీసులకు, నిరసనకారులకు మధ్య ఘర్షణలు చోటుచేసుకున్నాయి. శనివారం ఒక్కరోజే 1,311 మందిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఇప్పటిదాకా 2,400 మందిని అరెస్టు చేసినట్లు అధికారులు వెల్లడించారు. అరెస్టుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందన్నారు. దేశవ్యాప్తంగా ఇప్పటివరకు 2,500 దాకా దహనాలు, లూటీల ఘటనలు చోటుచేసుకున్నాయని చెప్పారు. నిరసనకారుల దాడుల్లో వందలాది మంది పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది గాయపడ్డారు. అయితే, ఎంతమంది నిరసనకారులు గాయపడ్డారన్నది ప్రభుత్వం బహిర్గతం చేయలేదు. మంగళవారం రాజధాని పారిస్ శివారులోని నాంటెర్రేలో పోలీసు కాల్పుల్లో నేహల్ అనే 17 ఏళ్ల యువకుడు మరణించడం దేశవ్యాప్తంగా తీవ్ర అశాంతికి దారితీసిన సంగతి తెలిసిందే. నేహల్ అంత్యక్రియలను కుటుంబ సభ్యులు, మిత్రులు శనివారం నిర్వహించారు. మతాచారం ప్రకారం తొలుత మసీదులో ప్రార్థనలు చేసి, నాంటెర్రే అనంతరం శ్మశాన వాటికలో ఖననం చేశారు.

సంగీత కచేరీలో ఫ్రాన్స్ అధ్యక్షుడు

ఫ్రాన్స్‌లో ఘర్షణలను నివారించడంలో దారుణంగా విఫలమైనట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మేక్రాన్ తాజాగా మరో వివాదంలో చిక్కుకున్నారు. దేశమంతటా ఒకవైపు ఆందోళనలు, హింసాకాండ కొనసాగుతుండగా, మరోవైపు ఆయన పారిస్‌లో ఓ సంగీత కచేరీలో తన భార్యతో కలిసి పాల్గొన్నారు. సంగీతాన్ని ఆస్వాదిస్తూ ఆహ్లాదంగా గడిపారు. భార్యతో కలిసి డ్యాన్స్ చేశారు. ఈ సంగీత కచేరీ బుధవారం జరిగినట్లు తెలుస్తోంది. ఈ కార్యక్రమానికి సంబంధించిన వీడియో దృశ్యాలు సోషల్ మీడియాలో ప్రత్యక్షమయ్యాయి. మేక్రాన్ నిర్వాకంపై ప్రజలు సోషల్ మీడియాలో దుమ్మెత్తి పోస్తున్నారు. అధ్యక్షుడు చేయాల్సిన పని ఇదేనా? అని మండిపడుతున్నారు.

సోషల్ మీడియానే కారణం: మేక్రాన్

ఫ్రాన్స్‌లో అలజడికి సోషల్ మీడియానే కారణమని అధ్యక్షుడు మేక్రాన్ ఆక్షేపించారు. హింసను ప్రేరేపించడానికి కొందరు సోషల్ మీడియాను ఉపయోగించుకుంటున్నారని, వారిని కచ్చితంగా అరెస్టు చేస్తామని చెప్పారు. ప్రజల్లో భావోద్వేగాలను రెచ్చగొట్టే ఉద్దేశపూర్వక సమాచారాన్ని సోషల్ మీడియా వేదికల నుంచి తొలగించాలన్నారు. ఈ విషయంలో ఆయా సంస్థలతో ప్రభుత్వం కలిసి పని చేస్తుందన్నారు. యువత బయటకు వెళ్లకుండా జాగ్రత్త పడాల్సిన బాధ్యత తల్లిదండ్రులదేనని స్పష్టం చేశారు. సోషల్ మీడియాపై ఆంక్షలు విధించాలని అధికారులను మేక్రాన్ ఆదేశించారు. ఇదిలా ఉండగా, మేక్రాన్ సోమవారం నుంచి జర్మనీలో పర్యటించాల్సి ఉంది. స్వదేశంలోని పరిణామాల దృష్ట్యా ఈ పర్యటనను వాయిదా వేసుకున్నారు.

అంతమాత్రానికే కాల్చి చంపుతారా?

నేహల్ మృతి పట్ల అతడి తల్లి, అల్జీరియా మూలాలున్న మౌనియా స్పందించారు. తన బిడ్డను కాల్చి చంపిన పోలీసు అధికారిపై మాత్రమే తనకు ఆగ్రహం కలుగుతోందని, ఇతరులపై కాదని చెప్పారు. ఏ నేరమూ చేయని పిల్లల ప్రాణాలను బలిగొనే హక్కు పోలీసులకు ఎక్కడిదని ప్రశ్నించారు. తన కుమారుడు నేహల్ చూడడానికి అరబ్ దేశస్తుడిలా కనిపిస్తాడని, అంతమాత్రానికే కాల్చి చంపుతారా? అని నిలదీశారు.


బోండీ ప్రాంతంలో దుండగులు లూటీ చేసిన దుకాణం


పారిస్ శివారులో రోడ్డుపై చెత్త డబ్బాలను అడ్డు పెడుతున్న నిరసనకారులు

మహారాష్ట్రలో ఘోర ప్రమాదం

- ప్రైవేట్ బస్సు బోల్తా..ఆపై మంటలు
- 25 మంది ప్రయాణికులు సజీవ దహనం
- సురక్షితంగా బయటపడిన ఆరుగురు
- ప్రమాదంపై రాష్ట్రపతి, ప్రధాని దిగ్భ్రాంతి


ఘటనాస్థలం నుంచి బస్సును తొలగిస్తున్న సిబ్బంది

నాగ్‌పూర్: డ్రైవర్ తప్పిదం 25 నిండు ప్రాణాలను బలి తీసుకుంది. వేగంగా వెళ్తున్న ప్రైవేట్ స్లీపర్ కోచ్ బస్సు, విద్యుత్ స్తంభాన్ని, ఆపై డివైడర్‌ను ఢీకొట్టి పడిపోవడంతో మంటలు చెలరేగాయి. గాఢ నిద్రలో ఉన్న ప్రయాణికులు 25 మంది మంటల్లో సజీవ దహనమయ్యారు. బస్సు డ్రైవర్, క్లీనర్ మరో ఆరుగురు ప్రయాణికులు కిటికీ అద్దాలు పగులగొట్టుకుని బయటపడ్డారు. మహారాష్ట్రలోని బుల్దానా జిల్లాలో సమృద్ధి ఎక్స్‌ప్రెస్‌వేపై శుక్రవారం అర్ధరాత్రి దాటాక ఈ ఘోరం చోటుచేసుకుంది. ఘటనపై రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ప్రధానమంత్రి మోదీ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. విదర్భ ప్రైవేట్ ట్రావెల్స్‌కు చెందిన స్లీపర్ కోచ్ బస్సు శుక్రవారం సాయంత్రం 4 గంటల సమయంలో పుణె నుంచి నాగ్‌పూర్‌కు 33 మందితో బయలుదేరింది. యావత్మాల్ జిల్లా కరంజా వద్ద భోజనం కోసం ఆగింది. ఆ తర్వాత సింద్‌ఖేడ్రజాకు సమీపంలోని పింపల్‌ఖుటా గ్రామం వద్ద 1.30 గంటల సమయంలో ప్రమాదానికి గురైందని బుల్దానా ఎస్పీ సునీల్ కదాస్నే చెప్పారు. బస్సు రోడ్డు కుడి పక్కన ఇనుప స్తంభాన్ని, ఆపై డివైడర్‌ను ఢీకొట్టి కుడివైపునకు అంటే ఎంట్రీ డోర్ పైవైపు ఉండేలా పడిపోయింది. డీజిల్ ట్యాంక్ పగిలి మంటలు చెలరేగాయి. క్షణాల్లో బస్సు అంతటికీ వ్యాపించాయి. 'ఈ ఘటనకు డ్రైవర్ తప్పిదమే కారణమని భావిస్తున్నాం. నిద్రమత్తులో ఉండటం వల్లే బస్సు అదుపు తప్పి ప్రమాదానికి గురైనట్లు కనిపిస్తోంది. డ్రైవర్ చెబుతున్న విధంగా ఘటనకు టైర్ పేలడం కారణం కాదు. అందుకు తగిన ఆధారాలేవీ రోడ్డుపై కనిపించలేదు' అని అమరావతి రీజినల్ ట్రాన్స్‌పోర్ట్ కార్యాలయంతెలిపింది. పోలీసులు డ్రైవర్‌పై కేసు నమోదు చేశారు.

వాహనదారులు సాయం చేసుంటే..

బస్సు కిటికీ అద్దాలు పగులగొట్టి బయటకు వచ్చిన ప్రయాణికులు తమ అనుభవాలను వివరించారు. బస్సు నుంచి బయటపడ్డాక అటుగా వెళ్తున్న వాహనదారులను మంటల్లో చిక్కుకున్న వారిని కాపాడాలని కోరామన్నారు. ఎవరూ పట్టించుకోలేదని, ఆగకుండానే వెళ్లిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎవరైనా స్పందించి ఉంటే కొన్ని ప్రాణాలనైనా కాపాడి ఉండేవారమని చెప్పారు. మంటలు ఎగిసిపడుతుండటంతో అందులో చిక్కుకున్న ప్రయాణికులను కాపాడలేక నిస్సహాయతతో చూస్తుండి పోవాల్సి వచ్చిందని సమీప గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. మృతదేహాలను బుల్దానా ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. కుటుంబసభ్యులు గుర్తుపడితే వారికి అప్పగిస్తాం. లేనిపక్షంలో డీఎన్‌ఏ పరీక్షలు జరిపిస్తామని అధికారులు అన్నారు. సీఎం ఏక్‌నాథ్ షిండే, డిప్యూటీ సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ ఘటనాస్థలిని సందర్శించారు. మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున పరిహారం ప్రకటించారు.

తీస్తా షెతల్వాద్‌కు ఊరట

వారం రోజులపాటు అరెస్టు చేయకుండా స్టే ఇచ్చిన సుప్రీంకోర్టు



అహ్మదాబాద్: గుజరాత్‌లో 2002 గోద్రా ఘటన అనంతరం జరిగిన అల్లర్ల కేసుల్లో సామాజిక కార్యకర్త తీస్తా షెతల్వాద్‌కు సుప్రీంకోర్టు ఊరట కలిగించింది. వెంటనే లొంగిపోవాలని ఆమెను ఆదేశిస్తూ శనివారం గుజరాత్ హైకోర్టు జారీ చేసిన ఉత్తర్వులపై సుప్రీంకోర్టు వారం రోజులపాటు స్టే విధించింది. తొలుత తీస్తా షెతల్వాద్‌కు గుజరాత్ హైకోర్టు బెయిల్ నిరాకరించింది. అల్లర్ల కేసుల్లో అమాయకులను ఇరికించేందుకు తప్పుడు సాక్ష్యాలను సృష్టించారంటూ నమోదైన కేసుపై శనివారం జస్టిస్ నిర్జర్ దేశాయ్ విచారణ జరిపారు. ఈ కేసులో తనకు సాధారణ బెయిల్ మంజూరు చేయాలని విన్నవిస్తూ షెతల్వాద్ దాఖలు చేసిన పిటిషన్‌ను తిరస్కరించారు. తక్షణమే లొంగిపోవాలని ఆదేశించారు. ఈ ఆదేశాలపై 30 రోజుల పాటు స్టే ఇవ్వాలన్న షెతల్వాద్ తరఫు లాయర్ అభ్యర్థనను జడ్జి తోసిపుచ్చారు. దీంతో ఆమె వెంటనే సుప్రీంకోర్టును ఆశ్రయించారు. గుజరాత్ హైకోర్టు ఉత్తర్వుపై స్టే ఇవ్వాలని కోరుతూ పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై మొదట ద్విసభ్య వెకేషన్ ధర్మాసనం విచారణ జరిపింది. స్టే ఇచ్చేందుకు నిరాకరించింది. షెతల్వాద్ విజ్ఞప్తి మేరకు జస్టిస్ బీఆర్ గావై, జస్టిస్ ఏఎస్ బోపన్న, జస్టిస్ దీపాంకర్ దత్తాతో కూడిన సుప్రీంకోర్టు ధర్మాసనం శనివారం రాత్రి ప్రత్యేకంగా విచారణ చేపట్టింది. ఆమె విజ్ఞప్తిని అంగీకరిస్తూ హైకోర్టు ఉత్తర్వుపై వారం రోజుల పాటు స్టే విధించింది.

20 నుంచి పార్లమెంట్ భేటీ

- ఆగస్టు 11 వరకు వర్షాకాల సమావేశాలు
- యూసీసీ బిల్లును ప్రవేశపెట్టే అవకాశం



సాక్షి, న్యూఢిల్లీ: పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ఈ నెల 20వ తేదీ నుంచి ప్రారంభం కానున్నాయి. జూలై 20న ప్రారంభమై ఆగస్టు 11 వరకు కొనసాగుతాయని పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి శనివారం తెలిపారు. ఈ మేరకు ఆయన ట్వీట్ చేశారు. 'పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ఈ నెల 20న ప్రారంభమై ఆగస్టు 11 వరకు కొనసాగుతాయి. ఈ సమావేశాల్లో సభా వ్యవహారాలు, వివిధ అంశాలపై ఫలప్రదమైన చర్చలకు సహకరించాలని అన్ని పార్టీలను కోరుతున్నా'అని ట్విట్టర్‌లో పేర్కొన్నారు. 23 రోజుల పాటు జరిగే ఈ సెషన్‌లో మొత్తం 17 రోజుల పాటు పార్లమెంట్ సమావేశం కానుంది. సమావేశాలు పాత పార్లమెంటు భవనంలో ప్రారంభమై, సమావేశాల మధ్యలో కొత్త భవనానికి మారుతాయని తెలుస్తోంది. వచ్చే ఏడాది లోక్‌సభ ఎన్నికల దృష్ట్యా నరేంద్ర మోదీ నేతృత్వంలోని బీజేపీకి వ్యతిరేకంగా ఉమ్మడి ఐక్య ఫ్రంట్‌ను ఏర్పాటు చేయడానికి ప్రతిపక్ష పార్టీలు ప్రయత్నిస్తున్న వేళ ఈ సమావేశాలు వాడీవేడిగా సాగుతాయని భావిస్తున్నారు. ఈ సమావేశాల్లో ఉమ్మడి పౌర స్మృతి(యూసీసీ)బిల్లును కేంద్రం పార్లమెంట్‌లో ప్రవేశపెట్టే అవకాశం ఉంది. ఈ అంశాన్ని ప్రధాని మోదీ ఇటీవల ప్రముఖంగా ప్రస్తావించిన విషయం తెలిసిందే. సుప్రీంకోర్టు తీర్పును పక్కనబెడుతూ ఢిల్లీలో పరిపాలనాధికారాలపై పట్టుబిగించేందుకు జారీ చేసిన ఆర్డినెన్స్ స్థానంలో కేంద్రం బిల్లు ప్రవేశపెట్టే అవకాశాలున్నాయి. అదేవిధంగా, ఇప్పటికే కేబినెట్ ఆమోదం పొందిన నేషనల్ రీసెర్చ్ ఫౌండేషన్ బిల్లును కూడా ప్రవేశపెట్టనుంది. పార్లమెంట్ నూతన భవనాన్ని మే 28న ప్రధాని మోదీ ప్రారంభించిన విషయం తెలిసిందే.

ఉక్రెయిన్‌పై రష్యా దాడులు

ముగ్గురు పౌరులు మృతి, 17 మందికి గాయాలు

కీవ్: ఉక్రెయిన్‌పై రష్యా సైన్యం శనివారం ఉదయం జరిపిన దాడుల్లో ముగ్గురు మృతి చెందగా, మరో 17 మంది గాయపడ్డారు. తూర్పు, దక్షిణ ప్రాంతాల్లో ఈ కాల్పులు జరిగినట్లు ఉక్రెయిన్ తెలిపింది. డొనెట్స్క్ ప్రాంతంలోని బఖ్ముత్, లీమాన్, మరింకా నగరాల పరిసరాల్లో రెండు సైన్యాలకు మధ్య భీకర పోరు సాగుతోంది. ఇలా ఉండగా, ఉక్రెయిన్ నుంచి రష్యా బలగాలను వెళ్లగొట్టేందుకు జరుగుతున్న పోరాటంలో తుది వరకు యూరప్‌తోపాటు ఈయూ మద్దతుగా నిలుస్తాయని స్పెయిన్ ప్రధాని పెడ్రో సాంచెజ్ హామీ ఇచ్చారు. శనివారం ఈయూ అధ్యక్ష బాధ్యతలను స్పెయిన్ చేపట్టిన నేపథ్యంలో ఆయన ఈ ప్రకటన చేశారు.

51 మందిని బలి తీసుకున్న మృత్యు శకటం

నైరోబీ: మృత్యు శకటంలా మారిన ఓ ట్రక్కు 51 నిండు ప్రాణాలను కబళించింది. కెన్యాలోని లొండియాని పట్టణంలో శుక్రవారం సాయంత్రం హైవేపై వేగంగా వెళ్తున్న ఓ ట్రక్కు అదుపుతప్పి పలు వాహనాలను ఢీకొట్టింది. అనంతరం రహదారి పక్కనే ఉన్న మార్కెట్‌లో జనాలపైకి దూసుకెళ్లింది. ఈ ఘటనలో మొత్తం 51 మంది మృతి చెందారు. మరో 32 మంది క్షతగాత్రులయ్యారు. మరికొందరు వాహనాల్లో చిక్కుకున్నట్లు భావిస్తున్నారు.

హాని చేయాలని చూస్తే బుద్ధి చెబుతాం



కాంకేర్(ఛత్తీస్‌గఢ్): భారత్‌కు ఎవరైనా హాని కలిగించాలని చూస్తే తగిన బుద్ధి చెబుతామని రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ పొరుగుదేశాన్ని హెచ్చరించారు. ఛత్తీస్‌గఢ్‌లోని మావోయిస్ట్ ప్రభావిత కాంకేర్‌లో శనివారం జరిగిన ర్యాలీలో ఆయన మాట్లాడారు. తొమ్మిదేళ్లలో ప్రధాని మోదీ ప్రభుత్వం సాధించిన విజయాలను ఈ సందర్భంగా మంత్రి వివరించారు. పుల్వామా, ఉడి ఉగ్రదాడులకు ప్రతిగా 2016, 2019ల్లో చేపట్టిన సర్జికల్ స్ట్రైక్‌లను ఆయన ప్రస్తావించారు. ప్రధాని మోదీ నాయకత్వంలో దేశం శక్తివంతంగా మారింది, ఇప్పుడు బలహీన దేశం ఎంతమాత్రం కాదని చెప్పారు. కేంద్రం చేపట్టిన చర్యలతో వామపక్ష తీవ్రవాద సంబంధ ఘటనలు ఇప్పుడు కేవలం 10–12 జిల్లాలకు మాత్రమే పరిమితం అయ్యాయన్నారు.

'గ్యారంటీలు' అమలు చేస్తున్నాం

- 17వ భారత సహకార సదస్సులో ప్రధాని నరేంద్ర మోదీ
- కేవలం మాటలు చెప్పి ఊరుకోవడం లేదు
- వ్యవసాయం, రైతన్నలపై ఏటా రూ.6.5 లక్షల కోట్లు వెచ్చిస్తున్నాం
- ప్రతి రైతుకూ ఏటా రూ.50,000 మేర లబ్ధి

న్యూఢిల్లీ: దేశంలో వ్యవసాయ రంగంతోపాటు రైతన్నలపై కేంద్ర ప్రభుత్వం ప్రతిఏటా రూ.6.5 లక్షల కోట్లు ఖర్చు చేస్తోందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఉద్ఘాటించారు. హామీల గురించి కేవలం మాటలు చెప్పడం లేదని, క్షేత్రస్థాయిలో వాటిని అమలు చేసి చూపిస్తున్నామని అన్నారు. శనివారం ఢిల్లీలో 17వ భారత సహకార సదస్సులో మోదీ మాట్లాడారు. సహకార సంఘాలు రాజకీయాలను పక్కనపెట్టి సామాజిక, జాతీయ విధానాలను ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. పారదర్శక, అవినీతి రహిత పాలనకు నమూనాగా మారాలని సూచించారు. ఇందుకోసం ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వాడుకోవాలని చెప్పారు. వంట నూనెలు, తృణధాన్యాలు, శుద్ధి చేసిన ఆహారం, చేపల దాణాను దిగుమతి చేసుకోవడానికి మనం ఏటా రూ.2.5 లక్షల కోట్లు వెచ్చించాల్సి వస్తోందని, ఈ భారాన్ని తగ్గించుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. వంట నూనెల ఉత్పత్తిలో మనం స్వయం సమృద్ధి సాధించాలంటే దేశంలో నూనె గింజలు, తృణధాన్యాల ఉత్పత్తిని పెంచడానికి సహకార సంఘాలు కృషి చేయాలని కోరారు.

చేసిందే చెబుతున్నాం..

గత తొమ్మిదేళ్లలో వ్యవసాయం, అనుబంధ రంగాల్లో ఎంతో ప్రగతి సాధించామని ప్రధాని మోదీ వివరించారు. ఇతర దేశాలతో పోలిస్తే మన దేశంలో చౌక ధరలకే రైతులకు ఎరువులు సరఫరా చేస్తున్నామని గుర్తుచేశారు. కనీస మద్దతు ధర(ఎంఎస్‌పీ)తో భారీ మొత్తంలో పంటలను సేకరిస్తున్నామని చెప్పారు. పీఎం–కిసాన్ పథకం కింద నేరుగా రైతుల బ్యాంకు ఖాతాల్లోకే డబ్బులు బదిలీ చేస్తున్నామని తెలిపారు. గత నాలుగేళ్లలో రూ.2.5 లక్షల కోట్లు బదిలీ చేశామన్నారు. ప్రజలకు ప్రతిపక్ష కాంగ్రెస్ ఇస్తున్న గ్యారంటీలపై మోదీ వ్యంగ్యాస్త్రాలు విసిరారు. ప్రతి రైతుకు ఏటా వివిధ రూపాల్లో రూ.50,000 లబ్ధి చేకూరుతోందని, ఇది నరేంద్ర మోదీ ఇస్తున్న గ్యారంటీ అని వ్యాఖ్యానించారు. చేసిందే చెబుతున్నామని పేర్కొన్నారు. ఎంఎస్‌పీ ద్వారా గత తొమ్మిదేళ్లలో రైతులకు రూ.15 లక్షల కోట్లకుపైగా సొమ్ము అందజేశామని తెలియజేశారు. ఎరువుల రాయితీ కోసం ఏకంగా రూ.10 లక్షల కోట్లు ఖర్చు చేశామన్నారు. ఇంతకంటే పెద్ద గ్యారంటీ ఏముంటుందని ప్రశ్నించారు. మన దేశంలో రైతులకు ఒక్కో ఎరువు బస్తా కేవలం రూ.270కే లభిస్తోందని, అమెరికాలో దీని ధర రూ.3,000 పైగానే ఉందన్నారు. రైతుల జీవితాలను మార్చాలంటే చిన్న ప్రయత్నాలు సరిపోవు, భారీ ప్రయత్నాలు అవసరమని అభిప్రాయపడ్డారు.

విపక్షాల ఐక్యత నిలిచేది కాదు


షాదోల్ జిల్లా పకారియా గ్రామస్తులతో మోదీ

షాదోల్: ప్రతిపక్షాలు ఐక్యంగా ఒక్క తాటిపైకి వస్తాయనడానికి ఎలాంటి గ్యారంటీ లేదని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. పాత గొడవలతో పార్టీలన్నీ మునిగిపోయినప్పుడు వారందరూ ఐక్యంగా ఉంటారని భావించలేమన్నారు. కాంగ్రెస్ ఇతర కుటుంబ పార్టీలన్నీ ప్రజలకి తప్పుడు హామీలిస్తున్నాయని ఇవన్నీ వారంతా ఐక్యంగా ఉండలేరనడానికి సంకేతాలని ప్రధాని మోదీ అభిప్రాయపడ్డారు. వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీని గద్దె దించడానికి కాంగ్రెస్ సహా 17 ప్రతిపక్ష పార్టీలు ఒక కూటమిగా ఏర్పడడానికి అంగీకారానికొచ్చిన నేపథ్యంలో ప్రధాని వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. 2047 నాటికి దేశం ఎనీమియా (రక్తహీనత)ను పారద్రోలే లక్ష్యంతో మధ్యప్రదేశ్‌లోని షాదోల్‌లో ఒక మిషన్‌ను శనివారం ప్రధాని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వారసత్వ రాజకీయాలతో ఈ పార్టీలన్నీ తమ కుటుంబాల సంక్షేమమే చూస్తున్నాయే తప్ప ప్రజల సంక్షేమం కాదని అన్నారు. అవినీతి ఆరోపణల్లో చిక్కుకొని బెయిల్‌పై బయటకు వచ్చిన వారు, కుంభకోణాల్లో దోషులుగా తేలి జైల్లో ఉండి వచ్చినవారే ప్రతిపక్ష పార్టీల్లో ఉన్నారని నిందించారు. రాజకీయ పార్టీలిచ్చే హామీల్లో ఏమి అమలు చేయగలిగేవో ప్రజలే గుర్తించాలన్నారు. ఇలాంటి తప్పుడు హామీలిచ్చే వారంతా ఇప్పుడు ఒకే గూటికి వస్తామనడం విడ్డూరమేనని ఆయన ఎద్దేవా చేశారు.

నేడు, రేపు నందిహిల్స్ బంద్

• రేపు రాష్ట్రపతి పర్యటన

సాక్షి, బెంగళూరు: చిక్కబళ్లాపురలో నంది బెట్ట, పక్కనే ఉండే స్కంధగిరి బెట్ట నేడు ఆది, సోమవారాలు పూర్తిగా బంద్ అవుతాయి. ప్రజలు, పర్యాటకులకు ప్రవేశం నిషేధమని కలెక్టర్ పీఎస్ రవీంద్ర ప్రకటించారు. ఆదివారం ఉదయం ఆరుగంటల నుంచి సోమవారం సాయంత్రం ఆరు గంటల వరకు సాధారణ ప్రజలను బెట్టల మీదకు అనుమతించరు. జూలై 3 సోమవారం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చిక్కబళ్లాపుర జిల్లా ముద్దేనహళ్లి గ్రామం వద్ద ఉండే శ్రీ సత్యసాయి లోకసేవ ఆశ్రమానికి విచ్చేయనున్నారు. ముందు జాగ్రత్తగా పై చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. మంగళవారం నుంచి యథావిధిగా పర్యాటకులు, ప్రజలకు అనుమతిస్తారు.

న్యూస్‌రీల్

భక్తి తరంగం కైవారం



వేదికపై యోగి నారేయణ తాత విగ్రహం

చింతామణి: కైవారం శ్రీ యోగినారేయణ తాత మఠం ఆవరణలో గురు పౌర్ణమి సందర్భంగా గురుపూజా–సంగీతోత్సవాలను ధర్మాధికారి జయరాం గోపూజ చేసి ప్రారంభించారు. అనంత పద్మనాభుని నేపథ్యంలో తాత విగ్రహాన్ని విశేషంగా అలంకరించారు. సభాంగణంలో సంగీత కచేరిని ఏర్పాటు చేశారు. దేశం నలుమూలల నుంచి వచ్చిన గాయకుల భక్తి గీతాలు భక్తులను తన్మయుల్ని చేశాయి. కైవార గ్రామంలోని ఆలయాలను విద్యుత్ దీపాలతో అలంకించారు.

మంటల్లో కారు దగ్ధం



మండ్య: వేగంగా వెళుతున్న కారులో నుంచి మంటలు చెలరేగి కొంతసేపటికి దగ్ధమైంది. ఈ సంఘటన మండ్య జిల్లాలోని శ్రీరంగపట్టణం తాలూకాలోని గౌరిపుర దగ్గర మైసూరు–బెంగళూరు హైవేపై శనివారం జరిగింది. పీరాన్ అనే వ్యక్తి ముగ్గురు పిల్లలతో కలిసి డస్టర్ కారులో బెంగళూరు నుంచి కేరళలోని మలప్పురానికి బయల్దేరాడు. ఘటనాస్థలి వద్దకు రాగానే కారులో పొగ, మంటలు రావడంతో నిలిపివేసి పిల్లలను తీసుకుని బయటకు వచ్చాడు. చూస్తూ ఉండగానే కారంతా మంటలు వ్యాపించి కాలిపోయింది. అదృష్టవశాత్తు ఎవరికీ ఏమీ కాలేదు. స్థానికులు ఫైర్ సిబ్బందికి సమాచారం ఇవ్వగా, వారు వచ్చి మంటలను ఆర్పివేశారు.

పులి దాడిలో చిరుత మృతి

మైసూరు: అడవిలో పులి– చిరుతపులి పోరాటంలో చిరుతపులి ప్రాణాలు కోల్పోయింది. మైసూరు జిల్లాలోని నాగరహొళె అరణ్యంలోని దొడ్డహళ్ళ వద్ద ఈ సంఘటన జరిగింది. అడవిలో గస్తీ దారి దగ్గరగా చిరుతపులి కళేబరం పడిఉండగా, స్థానికులు అటవీ సిబ్బందికి సమాచారం ఇచ్చారు. వారు వచ్చి పశు వైద్యునితో పరిశీలన జరపగా, పులి దాడిలో మృతి చెందినట్లు తేల్చారు. దానికి పోస్టుమార్టం జరిపి అక్కడే అంత్యక్రియలు చేశారు.

ప్రళయం రావొచ్చు !



మీడియాతో మాట్లాడుతున్న కోడిమఠం స్వామి

హుబ్లీ: రాష్ట్రంలో భారీ వర్షాలతో పాటు జల ప్రళయం సంభవించే అవకాశం ఉందని కోడి మఠం స్వామి జోస్యం చెప్పారు. నగరంలో ఓ ప్రైవేట్ కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో భారీ వర్షాల కారణంగా ప్రళయం వచ్చే ప్రమాదం ఉందని కోడిమఠం శివానంద శివయోగి చెప్పారు. గతంలో రాష్ట్రంలో సుస్థిర ప్రభుత్వ ఏర్పడుతుందని చెప్పిన జోస్యం నిజమైందన్నారు. అదే విధంగా రాబోయే కాలంలో విశ్వంలో దురంతం సంభవిస్తుందన్నారు. మూడు గండాలు వచ్చే అవకాశం ఉందన్నారు. ఒకటి రెండు దేశాలు మునిగి పోతాయన్నారు. ప్రజల ఆకాల మృత్యువుకు బలవుతారని, విజయదశమి నుంచి సంక్రాంతి వరకు ఈ దుస్సంఘటనలు చోటు చేసుకోనున్నామని తెలిపారు. పాలకులు జాగ్రత్తలు తీసుకుంటే ముప్పు నుంచి తప్పించుకోవచ్చన్నారు.

10 తరువాత అన్నభాగ్య సొమ్ము

• ఈ నెల నుంచే గృహజ్యోతి : సీఎం

శివాజీనగర: అన్నభాగ్య పథకం కింద రేషన్‌కార్డుదారులకు 5 కేజీల బియ్యానికి బదులుగా నగదు పంపిణీని ఈ నెల 10 తరువాతే ప్రారంభిస్తామని సీఎం సిద్దరామయ్య చెప్పారు. శనివారం బెంగళూరులో నివాసంలో విలేకరులతో మాట్లాడిన ఆయన, అన్నభాగ్య కోసం నగదు చెల్లిస్తామన్నా కూడా కేంద్ర ప్రభుత్వం బియ్యం ఇవ్వలేదు. అదే ప్రకారంగా శనివారం నుంచి పథకం అమలులోకి వచ్చింది. జూలై నెల అన్నభాగ్య పథకం సొమ్మును ఈ నెలలోనే చెల్లించబడును. జూలై 1 నుండే నగదు ఇస్తామని చెప్పలేదు అని అన్నారు. కాగా, శనివారం నుంచి నగదు ఖాతాల్లోకి జమవుతుందని మంత్రి మునియప్ప శుక్రవారం చెప్పడం తెలిసిందే. గృహజ్యోతి పథకం ఈ నెల నుంచి మొదలవుతుంది, జూలై 1 నుంచి విద్యుత్ ఉచితమవుతోంది. ఆగస్టు నెలలో వచ్చే బిల్లును చెల్లించాల్సిన అవసరం లేదని తెలిపారు.

ఖాకీలకు భరోసా ఏదీ?

ప్రజల సమస్యలను తీర్చేవారు పోలీసులు అయితే వారి సమస్యలను పరిష్కరించేది ఎవరు? ఎంతో పని ఒత్తిడి, సెలవులు లేకపోవడం, ఇంకా పలు రకాల ఇబ్బందుల మధ్య విధులను నిర్వర్తించాలి. ఈ ఒత్తిడిని తట్టుకోలేక కొందరు బలవన్మరణాలకు పాల్పడడం జరుగుతోంది. దీని అడ్డుకట్టకు మానసిక నిపుణుల కౌన్సెలింగ్‌ను ప్రవేశపెట్టినా ఎంతవరకు ఉపకరిస్తోంది అనేది ప్రశ్నార్థకం.



అనేక సవాళ్ల మధ్య పోలీసుల విధులు

- మానసిక ఒత్తిళ్లతో ఆత్మహత్యలు
- నివారణకు మానసిక నిపుణులతో కౌన్సెలింగ్
- నిపుణుల కొనసాగింపుపై చర్చ

బనశంకరి: పోలీస్ అధికారులు, సిబ్బంది ఎదుర్కొంటున్న మానసిక ఒత్తిళ్లను ఎలా ఎదుర్కోవాలి అనే దానిపై మానసిక నిపుణులు ద్వారా మనోస్థైర్యం నింపడానికి పోలీస్‌శాఖ అనేక ప్రయత్నాలు చేస్తోంది. కాంట్రాక్టు పద్ధతిలో మానసిక నిపుణులను కొనసాగించడంపై ఆర్థికశాఖ కొన్ని సందేహాలను లేవనెత్తడం చర్చనీయాంశమైంది. మానసిక వైద్యులను నియమించినప్పటికీ పోలీసులు ఆత్మహత్య కేసులు తగ్గడం లేదు.

2016లో శ్రీకారం

చిక్కమగళూరు డీఎస్‌పీ కల్లప్ప హుండిబాగ్, ఎంకే గణపతి ఆత్మహత్య చేసుకోవడంతో 2016లో సిబ్బందిలో మానసిక ధైర్యం నింపడానికి పోలీసుశాఖ కొత్త పథకం చేపట్టింది. ఒక డైరెక్టర్, 9 మంది సీనియర్ మానసిక నిపుణులు, 50 మంది నిపుణులను కాంట్రాక్టు ఆధారంగా నియామకం చేపట్టింది. వారితో రాష్ట్రవ్యాప్తంగా సిబ్బందికి కౌన్సెలింగ్ ఇప్పిస్తోంది. ప్రతి ఏటా వీరి సర్వీసులను ఆర్థికశాఖ అనుమతితో పునరుద్ధరిస్తారు. ఈసారి పునరుద్ధరణ సందర్భంగా ఆర్థికశాఖ అనుమానాలను లేవనెత్తింది.

డీజీపీకి ఆర్థికశాఖ లేఖ

2023–24 అవధిలో మానసిక నిపుణులను కొనసాగించాలని పోలీస్ శాఖ అనుమతి కోరుతూ ప్రస్తావన అందజేసింది. వారి వల్ల నిజంగా ప్రయోజనం ఉందా అనేదాంతో పాటు మరికొన్ని ప్రశ్నలపై స్పష్టత ఇవ్వాలని డీజీపీ అలోక్‌మోహన్‌కు ఆర్థిక శాఖ లేఖరాసింది. దీంతో జిల్లాలవారీగా సమాచారం సేకరించి ప్రభుత్వానికి నివేదిక అందజేశారు.

ఇటీవల ఆత్మహత్య ఘటనలు..

- 2023 మే 3వ తేదీన కలబుర్గి జిల్లా చిత్తాపుర పట్టణ తహశీల్దార్ ఆఫీసుపై కాపలా ఉన్న కానిస్టేబుల్ మల్లికార్జున తలకు తుపాకీతో కాల్చుకుని ఆత్మహత్య చేసుకున్నాడు.
- 2023 జూన్ 14 న బెంగళూరు అశోకనగర ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ హెడ్‌కానిస్టేబుల్ కుమార్ క్యాన్సర్ జబ్బుకు గురై ఉరివేసుకుని ప్రాణాలు తీసుకున్నాడు.
- 2023 ఫిబ్రవరి 22 మహిళా కానిస్టేబుల్ గీతా మైసూరు కేఎస్‌ఆర్‌పీ వసతి కార్యాలయంలో ఆత్మహత్య చేసుకుంది.
- 2023 ఏప్రిల్ 30 హెడ్‌కానిస్టేబుల్ ఉమేశ్ నెలమంగల సమీపంలోని అగళకుప్పె గ్రామంలో పనసచెట్టుకు ఉరివేసుకుని ప్రాణాలు తీసుకున్నాడు. కుమార్తె మృతి చెందడంతో విరక్తి చెందాడు. ఇంకా పలువురు సిబ్బంది అర్ధాంతరంగా తనువు చాలించారు.



సమస్యలపై మానసిక నిపుణులచే కౌన్సెలింగ్

ఎలాంటి ప్రయోజనం లేదా?

- మానసిక నిపుణులు పోస్టుల నియామకం ద్వారా ఎలాంటి ఉపయోగం లేదు, ఒకటిరెండు సార్లు కౌన్సెలింగ్ నిర్వహించి మిన్నకుండిపోతారు.
- కౌన్సెలింగ్ ప్రక్రియ వచ్చాక కూడా పోలీస్ శాఖలో ఆత్మహత్యలు తగ్గలేదు.
- సెలవులు లేకపోవడం, పై అధికారుల వేధింపులు, కుటుంబ సమస్యలు, అనారోగ్యం తదితరాల వల్ల కొందరు ఆత్మహత్యలను ఆశ్రయిస్తున్నట్లు సమాచారం.
- సిబ్బంది ఎదుర్కొంటున్న చిన్నపాటి సమస్యలకు ఎస్పీల ఆఫీసుల్లో భరోసా లభించడం లేదన్న ఆరోపణలున్నాయి.

ఆర్థిక శాఖ ఏమి అడిగిందంటే...

- మానసిక నిపుణుల అర్హతలు ఏమిటి?, 50 మంది నిపుణులకు నెలకు రూ.35 వేల వేతనం నిర్ణయించగా, సీనియర్ నిపుణుల జీతభత్యాలపై సమాచారం ఇవ్వలేదు.
- వారి నియామకానికి కేటీపీపీ చట్టం వర్తిస్తుందా, అది వర్తించకపోతే పాటించాల్సిన నియమాలు ఏమిటి?
- వీరి నియామకాలకు ఏదైనా ఏజెన్సీ ఉందా?
- నియామకం సందర్భంగా మానసిక నిపుణులను ఇంటర్వ్యూ చేసే బృందం ఎవరు? వారి వివరాలివ్వండి.

ఎంపీపై ఆరోపణలు, పోలీస్ సస్పెండ్

మైసూరు: మైసూరు బీజేపీ ఎంపీ ప్రతాపసింహకు వ్యతిరేకంగా సోషల్ మీడియాలో పోస్ట్ చేసిన హెడ్ కానిస్టేబుల్‌ను పై అధికారులు సస్పెండ్ చేశారు. మైసూరు వి.వి.పుర పోలీస్ స్టేషన్‌లో పనిచేసే ప్రకాశ్.. ఎమ్మెల్యే ప్రదీప్ ఈశ్వర్ ఇటీవల ఎంపీ ప్రతాపసింహపై చేసిన ఆరోపణలను పోస్ట్ చేశాడు. ఎంపీ కుటుంబ సభ్యులు ముడా నుంచి రెండు స్థలాలను తీసుకున్నారు, రాష్ట్ర ప్రభుత్వానికి ద్రోహం చేసిన వ్యక్తి ప్రతాపసింహ అని పోస్ట్‌లో ఆరోపించాడు. అది వైరల్ కాగా ఎంపీ పోలీస్ కమిషనర్‌కు ఫిర్యాదు చేశారు. దీంతో ప్రకాశ్‌పై సస్పెన్షన్ వేటు పడింది.

మైసూరు హైవేపై దోపిడీ



బాధితుడు ముత్తప్ప

మండ్య: బెంగళూరు – మైసూరు జాతీయ రహదారిలో కారు నిలిపి విశ్రాంతి తీసుకుంటున్న వ్యక్తిని దుండగులు దోచుకున్నారు. వివరాలు.. మడికెరికి చెందిన ముత్తప్ప అనే యువకుడు బెంగళూరులో వైద్యం చేయించుకుని శుక్రవారం రాత్రి కారులో తిరుగు ప్రయాణమయ్యాడు. చన్నపట్టణ వద్ద టీ తాగి శనివారం తెల్లవారుజామున 02.15 గంటలకు మద్దూరు వద్ద కారు నిలిపి విశ్రాంతి తీసుకుంటున్నాడు. ఈ సమయంలో కత్తులు, రాడ్లు పట్టుకుని కొందరు దుండగులు వచ్చి ముత్తప్పను బెదిరించి డోర్ తీయించారు. అతన్ని కొట్టి రూ. 3.50 లక్షల విలువ చేసే 65 గ్రాముల బంగారు చైన్‌ను లాక్కుని వెళ్లిపోయారు. బాధితుడు మద్దూరు పోలీసులకు ఫిర్యాదు చేయగా పరిశీలించి కేసు నమోదు చేశారు.



చదువుల సేద్యానికి పసిడి ఫలితం

శనివారం బాగల్‌కోటలోని రాష్ట్ర ఉద్యాన వర్సిటీ స్నాతకోత్సవం ఘనంగా జరిగింది. అసమాన ప్రతిభతో 16 బంగారు పతకాలు పొందిన పీజీ పట్టభద్రురాలు ధరణి శెట్టి. గవర్నర్ గెహ్లాట్ హాజరై పట్టభద్రులకు పట్టాలను, మెడల్స్‌ను బహూకరించారు. ధరణిశెట్టిని ప్రత్యేకంగా అభినందించారు

మధ్యాహ్నం భోజనంలో బల్లి

- 49 మంది విద్యార్థులకు అస్వస్థత
- రాయచూరు తాలూకాలో ఘటన



రిమ్స్‌లో చికిత్సలు పొందుతున్న విద్యార్థులు



భోజనంలో పడిన బల్లి అవశేషాలు

రాయచూరు రూరల్: బల్లి పడిన ఆహారాన్ని భుజించిన పలువురు విద్యార్థులు అస్వస్థతతో ఆస్పత్రిపాలైన ఘటన శనివారం రాయచూరు తాలూకాలో చోటు చేసుకుంది. వివరాలు...తాలూకాలోని అప్పనదొడ్డి ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్నం భోజనంగా ఉప్మా వడ్డించారు. దాదాపు 143 మంది విద్యార్థులు ఆహారం తీసుకున్నారు. 49 మంది విద్యార్థులు భోజనం చేసిన పది నిమిషాలకే కడుపునొప్పి, వాంతులు చేసుకోవడంతో భయపడిపోయిన ఉపాధ్యాయులు అంబులెన్స్‌లను రప్పించి రిమ్స్‌కు తరలించారు. మరికొంత మందికి స్థానికంగానే చికిత్సలు చేస్తున్నారు. స్థానికులు వంటగది, ఉప్మా తయారు చేసిన బేసిన్‌ను పరిశీలించగా చనిపోయిన బల్లి కనిపించింది. వంట సిబ్బంది నిర్లక్ష్యం కారణంగానే ఈ ఘటన జరిగిందని స్థానికులు ఆరోపిస్తున్నారు. స్థానిక ఎమ్మెల్యే బసనగౌడ ఆదేశాల మేరకు జిల్లా ఆరోగ్య అధికారి సురేంద్రబాబు, విద్యాశాఖ అధికారి చంద్రశేఖర్, తాలూకా ఆరోగ్య అధికారి షాకీర్, పోలీసు అధికారులు ఘటన స్థలాన్ని పరిశీలించారు.

జగనన్న గెలుపే లక్ష్యంగా..



కార్ల ర్యాలీ పోస్టర్ ఆవిష్కరిస్తున్న మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తదితరులు

- 9న 175 కార్లతో బెంగళూరు వైఎస్సార్‌సీపీ నేతల ర్యాలీ

సాక్షి, బెంగళూరు: రానున్న ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఎన్నికల్లో 175 స్థానాల్లో విజయమే లక్ష్యంగా వైఎస్సార్‌సీపీ బెంగళూరు బృందం టార్గెట్–175 కారు ర్యాలీని నిర్వహిస్తోంది. జగనన్న ప్రగతి రథం పేరిట ఈ నెల 8న అతిపెద్ద కార్ల ర్యాలీని చేపట్టనుంది. బెంగళూరు నుంచి వి.కోట మీదుగా కుప్పం వరకు 175 కార్లతో ర్యాలీ జరుగుతుంది. దివంగత ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా ర్యాలీకి నాంది పలుకుతారు. ర్యాలీ పోస్టర్‌ను పుంగనూరులో బెంగళూరు టీమ్ ఆధ్వర్యంలో ఏపీ పంచాయతీరాజ్ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, పలమనేరు నియోజకవర్గ ఎమ్మెల్యే వెంకటేగౌడలు ఆవిష్కరించారు.

'గృహజ్యోతి' దరఖాస్తుకు గడువు లేదు

శివాజీనగర: 'గృహజ్యోతి' పథకానికి దరఖాస్తు చేసుకునేందుకు ఎలాంటి గడువు లేదని, అయితే త్వరగా దరఖాస్తు చేసుకోవాలని ఇంధన శాఖ మంత్రి కే.జే.జార్జ్ తెలిపారు. శనివారం ఆయన చిక్కమగళూరులో విలేకరులతో మాట్లాడారు. జూన్ నెల బిల్లు జూలై నెలకు వస్తుందని, జూలై నెల నుంచి లబ్ధిదారులకు ఉచిత విద్యుత్ అందుతుందన్నారు. జూలై నెలలో దరఖాస్తు చేసుకుంటే ఆగస్టు నుంచి ఉచిత విద్యుత్ పథకం వర్తిస్తుందన్నారు. విద్యుత్ బిల్లు పెండింగ్‌లో ఉంటే పథకం వర్తించదన్నారు. 200 యూనిట్లకు పైగా వినియోగించిన కరెంటుకు మాత్రమే బిల్లులు చెల్లించాల్సి ఉంటుందన్నారు. శుక్రవారం అర్ధరాత్రినుంచే పథకం అమలులోకి వచ్చిందన్నారు.

15 వేల పోలీస్ నియామకాలు: హోంమంత్రి

మైసూరు: రాష్ట్ర పోలీసు శాఖలో ఖాళీగా ఉన్న 15 వేల పోస్టులను విడతలవారీగా భర్తీ చేస్తాము. మొదటి విడతలో 4 వేల కానిస్టేబుల్, 400 ఎస్ఐ ఉద్యోగాలను భర్తీ చేస్తామని హోం మంత్రి జీ. పరమేశ్వర్ అన్నారు. శనివారం చాముండి కొండపై కుటుంబంతో కలిసి చాముండేశ్వరి అమ్మవారిని దర్శించుకున్నారు. తరువాత మైసూరు ప్యాలెస్‌ను వీక్షించి, మహారాణి ప్రమోదాదేవిని కలిసి మాట్లాడారు. తరువాత సుత్తూరు మఠంలో శివరాత్రి దేశికేంద్ర స్వామిని కలిసి ఆశీస్సులు అందుకున్నారు.

డ్రోన్ల ద్వారా విధ్వంసానికి కుట్ర

బనశంకరి: రోబోలు, డ్రోన్ల ద్వారా ఐసిస్ ఉగ్రవాదులు విధ్వంసానికి కుట్ర పన్నినట్లు వెలుగులోకి వచ్చింది. శివమొగ్గలో ప్రయోగాత్మక పేలుళ్ల కేసులో ఢిల్లీలో ఎన్ఐఏ కోర్టులో వేసిన చార్జిషీట్‌లో ఈ సంగతిని ప్రస్తావించింది. అరెస్టయిన ఐదుమంది ఇంజనీరింగ్ పట్టభద్రులు ఐసిస్ ఉగ్రవాదుల సహాయంతో రోబో, డ్రోన్లను ఉపయోగించి భారీ విస్ఫోటాలకు కుట్రపన్నినట్లు పేర్కొన్నారు. నిందితులు అబ్దుల్ రెహమాన్, నదీమ్ అహ్మద్, మాజ్ మునీర్ అహ్మద్, సయ్యద్ యాసీన్, రీషాన్ తాజుద్దీన్ షేక్ పట్టుబడ్డారు. వీరు ఇంజినీరింగ్ చదువుతున్న సమయంలో ఐసిస్ పట్ల ఆకర్షితులై దేశ వ్యతిరేక కార్యకలాపాల్లో పాల్గొన్నారు, విదేశాల నుంచి శిక్షణ తీసుకుని ఉగ్రవాద కార్యకలాపాలకు కుట్రపన్నినట్లు ఎన్ఐఏ దర్యాప్తులో తేలింది.

సికిల్‌సెల్‌పై జాగృతి: మంత్రి

బనశంకరి: ప్రభుత్వ, ప్రైవేటు వైద్యరంగంలో హాస్పిటల్ మేనేజ్‌మెంట్ చాలా అవసరమని ఆరోగ్యశాఖ మంత్రి దినేశ్ గుండూరావు అన్నారు. శనివారం ఐఐఎంబీ ఆధ్వర్యంలో బెంగళూరులో ఏర్పాటుచేసిన హాస్పిటల్ మేనేజ్‌మెంట్ కోర్సును మంత్రి ప్రారంభించారు. మంత్రి మాట్లాడుతూ సికిల్ సెల్ అనీమియా వ్యాధి పట్ల రాష్ట్రంలో అవగాహన కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు చెప్పారు. ఇది వంశపారపర్య రక్తహీనత రోగమని, ఈ వ్యాధికి గురైనవారిలో ఎర్ర రక్తకణాలు బలహీనమవుతాయని తెలిపారు. అటవీ ప్రాంతాల్లో నివసించే బుడకట్టు సముదాయంలో ఈ వ్యాధి ఎక్కువగా ఉందన్నారు. గతంలో వ్యాధి పీడితుల్ని కనిపెట్టడానికి చామరాజనగర, మైసూరు ఇటర్స్, చిక్కమగళూరు, ఉడుపి ఐదు జిల్లాల్లో బుడకట్టు ప్రజలకు పరీక్షలు నిర్వహించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ దేవిశెట్టి తదితరులు పాల్గొన్నారు.

పెళ్లి చేసుకుంటానని వంచన..

- కేసును కొట్టివేసిన హైకోర్టు



బనశంకరి: ప్రేమించి వివాహం చేసుకుంటానని హామీ ఇచ్చి, తరువాత పెళ్లి చేసుకోకపోతే సాక్ష్యాలు లేకుండా శిక్షించడానికి అవకాశం లేదని ఒక కేసులో హైకోర్టు అభిప్రాయపడింది. బీదర్ జిల్లా బాల్కి తాలూకాకు చెందిన యువకుడు హైకోర్టులో వేసిన క్రిమినల్ కేసు అప్పీల్‌ను శనివారం న్యాయమూర్తి జస్టిస్ కే.నటరాజన్ విచారించారు.

ఏమిటీ కేసు..

కేసు ఏమిటంటే.. యువతి, యువకుడు బెంగళూరులో స్పోకెన్ ఇంగ్లిష్ కోర్సుకు వెళ్లే సమయంలో పరిచయమైంది. ఇది ప్రేమకు దారితీసింది. ఇద్దరిదీ ఒకే కులం కాగా, పెళ్లి చేసుకుంటానని యువకుడు హామీ ఇచ్చాడు. ఇద్దరూ మైసూరు తదితర ప్రాంతాల్లో షికార్లు చేసి శారీరకంగా ఒక్కటయ్యారు. కొన్నాళ్లకు యువకుడు పెళ్లి చేసుకోనని చెప్పడంతో యువతి జ్ఞానభారతి పోలీస్‌స్టేషన్‌లో కేసుపెట్టింది. పోలీసులు విచారించి స్థానిక కోర్టులో చార్జిషీట్ వేశారు. విచారించిన న్యాయస్థానం అత్యాచారం, క్రిమినల్ బెదిరింపుల ఆరోపణల్లో నిరపరాధి అని ప్రకటించింది, కానీ వంచన కేసులో దోషి అని ప్రకటించి ఏడాది జైలుశిక్ష, లక్ష రూపాయల జరిమానా విధించింది. దీనిని ప్రశ్నిస్తూ యువకుడు హైకోర్టులో అప్పీల్ చేశాడు. బాధితురాలిని మోసగించాడనే ఆరోపణలకు ప్రాసిక్యూషన్ సరైన సాక్ష్యాధారాలను అందించలేకపోయిందని పేర్కొన్న హైకోర్టు న్యాయమూర్తి ఆ ఆరోపణలను కొట్టివేశారు.

ముంచేసిన సోషల్ మీడియా

- టూర్ ఫొటోలు చూసి ఇల్లు లూటీ



ఇంట్లో చెల్లాచెదరు చేసిన వస్తువులు

బొమ్మనహళ్లి: కుటుంబంతో కలిసి యాత్రకు వెళ్లాడు, అక్కడి అందమైన ప్రదేశాల మధ్య ఫోటోలు తీసుకుని ఫేస్‌బుక్, ఇన్‌స్టా గ్రాం తదితరాల్లో పోస్ట్ చేసి సంతోషించాడు. కానీ మరోవైపు ఆయన టూర్‌లో ఉన్నట్లు ఈ ఫోటోలు చూసి దొంగలు అలర్ట్ అయ్యారు, ఇంకేముంది.. ఇంట్లో పడి దోచేశారు. ఈ సంఘటన బెంగళూరు శివార్లలోని ఆనేకల్ తాలూకా సూర్యసిటీలో జరిగింది. వివరాలు.. ప్రైవేట్ విద్యాసంస్థల యజమాని శ్రీధర్ కుటుంబంతోను, అలాగే సిద్ధగంగ మఠం భక్తులతో కలిసి పుణ్యక్షేత్రాల సందర్శనకు వెళ్లాడు. ఎప్పటికప్పుడు ఆ ఫోటోలను సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తూ ఉన్నాడు. ఇదే అదనుగా దొంగలు ఆయన ఇంటిలో చొరబడి సుమారు రూ. 1.5 కోట్ల నగదు, 1 కిలో బంగారు నగలు, 5 కిలోల వెండి వస్తువులు, లాకర్‌ను ఎత్తుకుపోయారు. ఆచూకీ బయటపడరాదని సీసీ కెమెరాల రికార్డర్‌ను కూడా దొంగిలించారు. పుణ్యక్షేత్రాల నుంచి తిరిగివచ్చిన శ్రీధర్... ఈ చోరీని గమనించి పోలీసులకు ఫిర్యాదు చేయగా వారు వచ్చి పరిశీలించి విచారణ చేపట్టారు.

కాషాయంలో ధిక్కారస్వరాలు

- యడ్డిపై అగ్రనేతల కుట్ర అని రేణుకాచార్య ధ్వజం



బనశంకరి/ యశవంతపుర: అధికారాన్ని కోల్పోయిన బీజేపీలో అసంతృప్త స్వరాలు పెరుగుతున్నాయి. బీజేపీ మాజీ సీఎం బీఎస్.యడియూరప్పను మాజీ ఎమ్మెల్యే రేణుకాచార్య శనివారం కలిసి చర్చించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సొంతపార్టీపై రేణుకాచార్య తీవ్ర ఆరోపణలు చేశారు. బీజేపీ అగ్రనేతలు కుట్ర చేసి యడియూరప్పను రెండుసార్లు సీఎం పదవినుంచి తొలగించారు, ఆయన పాదయాత్ర వల్లే బీజేపీ ఈ స్థాయికి చేరుకుంది. యడియూరప్పకు అవమానం జరిగిందని అన్నారు. సర్దుబాటు రాజకీయాలు చేస్తున్నారని మైసూరు ఎంపీ ప్రతాపసింహ యడియూరప్ప వంటివారిని అవమానించడం సరికాదన్నారు. విమర్శలపై పార్టీ అధ్యక్షుడు నళిన్‌కుమార్ కటీల్‌నాతో సహా 11 మందికి నోటీస్ ఇచ్చామన్నారు, మిగతా 10 మంది ఎవరు అని రేణుకాచార్య మండిపడ్డారు. జేపీ.నడ్డా, అమిత్‌షా, నరేంద్రమోదీకి లేఖ రాసి రాష్ట్రంలో బీజేపీ ఓటమికి కారణం ఏమిటి అని అడుగుతానని చెప్పారు.

నేడు బీజేఎల్పీ నేత ఎన్నిక: బొమ్మై

విధానసభలో బీజేపీ పక్ష నేత ఎంపిక ప్రక్రియ నేడు ఆదివారం సాయంత్రానికి తేలిపోవచ్చని మాజీ సీఎం బసవరాజ బొమ్మై తెలిపారు. ఆయన చిక్కమగళూరులో విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రకటించిన గ్యారంటీలు గందరగోళంగా మారాయన్నారు. ఈ పథకాలపై అనేక అనుమానాలు ఉన్నాయన్నారు. వీటన్నింటిపై బీజేపీలో చర్చ జరుగుతోందన్నారు. పార్టీ క్రమశిక్షణ ఉల్లంఘన విషయాలను రాష్ట్ర అధ్యక్షుడు కటీల్ చూసుకోంటారన్నారు. మరోవైపు బీజేపీ శాసనసభాపక్ష నేతను ఎప్పుడు ఎన్నుకుంటారని కాంగ్రెస్ ట్విట్టర్లో హేళన చేసింది.

బాంబే బాయ్స్‌ని ఏమీ అనలేదు: ఈశ్వరప్ప

బీజేపీ జరిపిన ఆపరేషన్ కమలలో భాగంగా కాంగ్రెస్ నుంచి బీజేపీలో చేరినవారిపై తానేమీ అనలేదని మాజీ మంత్రి కేఎస్ ఈశ్వరప్ప అన్నారు. కాంగ్రెస్ నుంచి బీజేపీలో చేరినవారి వల్లే పార్టీలో క్రమశిక్షణ లోపించిందని ఆయన హుబ్లీ–ధార్వాడలో ఆరోపణలు చేయడం తెలిసిందే. దీనిపై శనివారం బెంగళూరులో పార్టీ ఆఫీసులో మాట్లాడారు. బాంబే బాయ్స్ విషయం తాను ఎక్కడా ప్రస్తావించలేదన్నారు. కాంగ్రెస్ గాలి బీజేపీపై వీచే ప్రమాదం ఉండవచ్చని మాత్రమే చెప్పానన్నారు. కాంగ్రెస్, జేడీఎస్ ఎమ్మెల్యేలు బీజేపీలో చేరడం వల్లనే బీజేపీ అధికారంలోకి వచ్చిందని తెలిపారు.

క్లుప్తంగా

యూనిఫాం పంపిణీ



విద్యార్థులకు యూనిఫాం వితరణ చేస్తున్న దాతలు

గౌరిబిదనూరు: సమాజంలో ధనికులు ఎంతమంది ఉన్నా దానగుణం కొందరిలో మాత్రమే ఉంటుందని ప్రిన్సిపాల్ ఆదిశేషరావ్ అన్నారు. కోటాలదిన్నెలోని ప్రభుత్వ పీయూ కళాశాలలో విద్యార్థులకు పలువురు దాతలు యూనిఫాం అందజేశారు. కెనడాలో ఉండే శారదమ్మ, ఆనంద్, హరీశ్, తారా ఎస్.రావ్‌లు కళాశాలకు పీఠోపకరణాలు, గ్రంథాలయానికి పుస్తకాలు, ల్యాబ్‌కు సామగ్రిని అందచేశారు. ఈ సందర్భంగా దాతలను సన్మానించారు.

ఆదర్శనీయులు జోషి

జగన్నాథరావ్ జోషి వ్యక్తిగత జీవితం, రాజకీయ జీవనం నేటి యువ రాజకీయ నాయకులకు ఆదర్శమని ప్రముఖ రచయిత రోహిత్ చక్రతీర్థ తెలిపారు. ఎఎన్ఆర్‌వి సభాభవనంలో తిమ్మణ్ణ భట్ రచించిన జగన్నాథరావ్‌జోషి జీవనం గురించి రాసిన పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఆర్ఎస్ఎస్ కార్యకర్తగా, రాజ్యసభ సభ్యునిగా ఎన్నో సేవలు చేశారని, దక్షిణభారత వాజ్‌పేయిగా అప్పటి ప్రధాని ఇందిరాగాంధీ కొనియాడారని తెలిపారు. వి.డి.గణేశ్ పాల్గొన్నారు.

మైనార్టీలకు అధిక నిధులు

శివాజీనగర: గతంలో తమ ప్రభుత్వ హయాంలో మైనారిటీలకు రూపొందించిన కార్యక్రమాలను పునః ప్రారంభించనున్నట్లు సీఎం సిద్దరామయ్య చెప్పారు. శనివారం రాష్ట్ర అల్పసంఖ్యాకుల ముస్లిం మేధావుల బృందం సీఎంను కలిసింది. అల్పసంఖ్యాకుల శాఖ, కార్పొరేషన్‌లలో నిధులు పెంచాలని, వసతి పాఠశాల, జిల్లాకొకటి అల్పసంఖ్యాకుల పాలిటెక్నిక్ కాలేజీని స్థాపించాలని కోరారు. సీఎం మాట్లాడుతూ వచ్చే సంవత్సరం నుంచి అల్పసంఖ్యాకులకు అధిక నిధులు కేటాయిస్తామన్నారు. సాహిత్య రంగం, కళ్యాణ కర్ణాటక అభివృద్ధి, విద్యార్థి, దళిత కార్యకలాపాల్లో మైనారిటీల పాత్ర ఎంతో ఉందన్నారు. ముజాఫర్ అసాది, ముస్తాన్ బిరాదర్, బాను ముస్తాక్, రహమత్ తరీకెర ఉన్నారు.

మంచినీటి ఎద్దడి రానీయొద్దు



తరగతి గదులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

సాక్షి,బళ్లారి: నగరంలో మంచినీటి సమస్య తలెత్తకుండా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే నారా భరత్‌రెడ్డి సూచించారు. ఆయన శనివారం నగరంలోని 23వ వార్డు పరిధిలో భగత్ సింగ్ కాలనీలో పైప్‌లైన్ పనులకు భూమిపూజ నిర్వహించడంతో పాటు ఆంధ్రాలలో నూతనంగా నిర్మించిన పాఠశాల గదులకు ప్రారంభోత్సవం చేశారు. అనంతరం మాట్లాడుతూ... వరణుడు ఈసారి కరుణించకపోవడంతో ఇంకా తుంగభద్ర డ్యాంలోకి నీరు రానందున, కాలువలకు నీరు ఎప్పుడు వదిలినా నగరంలో మంచినీటి సమస్య ఏర్పడకుండా చర్యలు తీసుకోవాలన్నారు. అన్ని వార్డుల్లో పర్యటిస్తూ నీటి సమస్యను గుర్తించాలన్నారు. విద్యతోనే అభివృద్ధి సాధ్యమని విద్యార్థులకు సూచించారు. సమయాన్ని వృథా చేసుకోకుండా బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలన్నారు. కార్యక్రమంలో మేయర్ త్రివేణి, ఉపమేయర్, కార్పొరేటర్లు, అధికారులు పాల్గొన్నారు.

ఆ మూడు చట్టాలను ఉపసంహరించుకోవాలి



వినతిపత్రం సమర్పిస్తున్న దృశ్యం

రాయచూరు రూరల్: రాష్ట్రంలో గత బీజేపీ సర్కార్ తీసుకువచ్చిన ఆ మూడు చట్టాలను ఉపసంహరించుకోవాలని రాష్ట్ర రాయచూరు బియ్యం మిల్లుల సంఘం డిమాండ్ చేసింది. శనివారం ఏపీఎంసీ సర్కిల్ వద్ద ఆందోళన చేపట్టిన అధ్యక్షుడు పాపారెడ్డి మాట్లాడుతూ... కేంద్ర సర్కార్ జారీ చేసిన ఏపీఎంసీ, విద్యుత్, కార్మిక చట్టాలను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. పెంచిన విద్యుత్ చార్జీలను తగ్గించాలన్నారు. ఈ మేరకు స్థానిక అధికారికి వినతిపత్రం అందజేశారు. అంతకు ముందు వారు ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ సంఘం నేతలు పురుషోత్తం, జంబన్న, తిప్పణ్ణ, మూర్తి తదితరులు పాల్గొన్నారు.

మైదానంలో మంత్రి తనిఖీ

చింతామణి: పట్టణంలోని ఝాన్సీ మైదానాన్ని మంత్రి ఎంసీ సుధాకర్ శనివారం పరిశీలించి మౌలిక సదుపాయాలను కల్పించాలని అధికారులకు సూచించారు. తాను ఎమ్మెల్యేగా పదేళ్ల కిందట చేసిన పనులు తప్ప కొత్తగా ఏమీ జరగలేదన్నారు. ప్రజలకు కావలసిన వసతులతో పాటు మైదానాన్ని మరింత బాగు చేయాలని సూచించారు. కలెక్టర్ రవీంద్ర, ఎస్పీ నాగేశ్, జెడ్పీ సీఈఓ ప్రకాష్ పాల్గొన్నారు.

ముఖం చాటేసిన ముంగారు



నల్లరేగడి భూముల దుస్థితి ఇది



ఎండిపోయిన కృష్ణానది

- కల్యాణ కర్ణాటకలో కరుణించని మేఘాలు
- కరువు కోరల్లో అన్నదాతలు ?
- లక్షల హెక్టార్లలో పడని విత్తనం

రాయచూరు రూరల్: నైరుతి రుతు పవనాలు ఆలస్యం కావడం, ఖరీఫ్ సీజన్ ముగిసిపోతున్నా వర్షాలు పలకరించలేదు. దీంతో కల్యాణ కర్ణాటకలో కరువు పరిస్థితులు కనిపించనున్నాయి. కొప్పళ, బీదర్, యాదగిరి, కలబుర్గి, రాయచూరు జిల్లాల్లో సాగు, తాగునీటి పథకాలు ఇబ్బందులు తప్పేలా లేవు. ఈ సీజన్‌లో లక్షల హెక్టార్లలో రైతులు విత్తనాలు వేయాల్సి ఉంది. వర్షాభావ పరిస్థితులు నెలకొనడంతో సేద్యం పనులు దాదాపుగా నిలిచిపోయాయి. ఇప్పటికే విత్తనాలు వేసిన రైతులు లబోదిబో మంటున్నారు.



రైతుల ఆశల సేద్యం

అడుగంటిన కృష్ణ: రాష్ట్రంలోని జలాశయాల్లో నీటి నిల్వలు అడుగంటి పోయాయి. రబకవి వద్ద కృష్ణానది పూర్తిగా ఎండిపోయింది. నల్లరేగడి భూములు బీటలు వారాయి. రుతు పవనాలు ముఖం చాటేస్తుండటంతో రాను రాను రైతుల్లో ఆశలు ఆవిరవుతున్నాయి.

ఏపీఎంసీ చట్టాన్ని సవరణ చేయొద్దు

బళ్లారి టౌన్: ఏపీఎంసీ చట్టాన్ని వెనక్కి తీసుకోనేందుకు ప్రభుత్వ నిర్ణయం తీసుకుందని, దీన్ని వల్ల కాటన్ మిల్లులు నష్టాలను ఎదుర్కోవాల్సి వస్తుందని కాటన్‌మిల్ జిల్లాధ్యక్షుడు జీ.తిప్పేస్వామి పేర్కొన్నారు. శనివారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ... గత బీజేపీ ప్రభుత్వ సవరణ చేయాలని నిర్ణయించిందని అయితే చాలా వ్యతిరేకత వచ్చినందున వెనక్కి తీసుకొందని కాని ఈ ప్రభుత్వం మరల ఆ చట్టాన్ని సవరణ చేసేందుకు సన్నద్ధం అయిందన్నారు. చట్టం అమలు కావడం వల్ల పత్తి రైతులు నేరుగా మిల్లులకు రాకుండా పోతారని, రైతులకు ఎప్పటికప్పుడే దేశ వ్యాప్తంగా పత్తి ధర ఆధారంగా నేరుగా మిల్లుకు వచ్చే పత్తి రైతులకు ధర లభిస్తుందన్నారు. ఏపీఎంసీ నూతన సవరణ చట్టాన్ని రద్దు చేసి విద్యుత్ చార్జీలను కూడా తగ్గించాలన్నారు. సమావేశంలో కాటన్‌మిల్ అసోసియేషన్ నేతలు దొడ్డనగౌడ, వెంకటరమణ, రాజాగౌడ, రఘు, రామ్‌చంద్ర, కిరణ్, మంజునాథ, రవికిరణ్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కాటన్‌మిల్లు నేతలు

ఆ చట్టాన్ని వెనక్కి తీసుకోవాలి

విద్యుత్ చార్జీల పెంపుతో పాటు ఏపీఎంసీ సవరణ చట్టాన్ని వెనక్కి తీసుకోక పోతే తీవ్ర పోరాటం చేపడుతామని జిల్లా రైస్‌మిల్లు యజమానుల సంఘం డిమాండ్ చేసింది. శనివారం సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు హెమయ్యస్వామి, జిల్లా అధ్యక్షుడు బసవరాజ్ తదితరులు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. ఇటీవల నూతన ప్రభుత్వ ఏపీఎంసీ సవరణ చట్టాన్ని అమలు చేసేందుకు మంత్రి మండలిలో తీర్మానం చేసిందని, ఈ చట్టం అమలు వల్ల తమకు అధికారుల నుంచి వేదింపులు మొదలవుతాయన్నారు. తమ సాధక బాధకాలను గ్రహించి నిర్ణయం తీసుకోవాలన్నారు. పదాధికారులు నాగరాజ్, కేపీ.శ్రీనివాస్, శ్రీకాంత్, రమేష్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

కార్మికులు ఐక్యంగా ఉండాలి



జెండాను అవిష్కరిస్తున్న నేతలు

రాయచూరు రూరల్: నేటి సమాజంలో అడుగంటి పోతున్న ఆశయాలు, ఆదర్శాలను ప్రతి ఒక్కరు అలవర్చుకొని కార్మికులు ఐక్యంగా ఉండాలని ఏఐఐఈఏ ప్రధాన కార్యదర్శి రవి అన్నారు. శనివారం ఎల్ఐసీ డివిజన్ కార్యాలయంలో జెండా ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో శరణేగౌడ, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

రూ.7.93 లక్షల టోకరా

హుబ్లీ: సైబర్ మోసగాళ్లు అమాయకులను వంచిస్తూనే ఉన్నారు. తాజాగా ఓ వ్యక్తి సైబర్ నేరగాళ్ల వలలో పడి రూ. 7.93 లక్షలు మోసపోయాడు. ఈ ఘటన ధార్వాడలో చోటుచేసుకుంది. ధార్వాడ బావికట్టి నివాసం మంజునాథ్ బాధితుడు. ఇతనికి టెలిగ్రామ్ యాప్ ద్వారా సైబర్ నేరగాళ్లు సంప్రదించారు. వర్క్ ఫ్రం హోం ఉద్యోగాలు ఉన్నాయని నమ్మించారు. విడతల వారీగా రూ. 7.93 లక్షలు వారి ఖాతాలో జమ చేసుకుని ఆ తరువాత ఫోన్ స్విచాఫ్ చేశారు. బాధితుడు మోసపోయినట్లు గుర్తించి సైబర్ క్రైం పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు.

జేసీబీ యజమానిపై చర్యలు చేపట్టాలి



ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

రాయచూరు రూరల్: జేసీబీ దూసుకుపోయి ముగ్గురు మరణాలకు కారణమైన యజమానిపై చర్యలు చేపట్టాలని సీపీఐఎం డిమాండ్ చేసింది. శనివారం దేవదుర్గ తహసీల్దార్ కార్యాలయం వద్ద ఆందోళన చేపట్టిన అధ్యక్షుడు వీరేష్ మాట్లాడారు. మృతులు విష్ణు, శివరామ్, బలరామ్ కుటుంబాలకు పరిహారం ఇవ్వాలని, బాధ్యుడిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ స్థానిక అధికారికి వినతిపత్రం అందజేశారు.

వైద్యులు దేవుడితో సమానం



జ్యోతి వెలిగిస్తున్న బాబు

రాయచూరు రూరల్: వైద్యులు దేవుడితో సమానమని జిల్లారోగ్య అధికారి సురేంద్ర బాబు అన్నారు. శనివారం నగరంలోని రాయచూరు ప్రభుత్వ వైద్యకీయ కళాశాలలో వైద్యుల దినోత్సవంలో భాగంగా జ్యోతి వెలిగించి మాట్లాడారు. వైద్యో నారాయణ అన్న పదాన్ని సార్థకం చేయాలన్నారు. కార్యక్రమంలో రిమ్స్ అధికారులు బసవరాజ్, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

వృథాగా ఖర్చులు చేయొద్దు



పిల్లల తల్లిదండ్రులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గణేష్

కంప్లి: సన్మానాలకు అనవసరంగా డబ్బులు ఖర్చు చేయొద్దని, ఆ ఖర్చును పిల్లల కోసం ఉపయోగించాలని ఎమ్మెల్యే గణేష్ తెలిపారు. శనివారం తాలూకాలోని ఎమ్మిగనూరు గ్రామంలో నిర్వహించిన కృతజ్ఞత సమారంభంలో పాల్గొని మాట్లాడుతూ గత బీజేపీ ప్రభుత్వం ప్రజలకు అన్యాయం చేసిందని, ప్రజలు ఇప్పటికే తగిన గుణపాఠం నేర్పారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రకటించిన ప్రతి హామీని అమలు చేస్తుందన్నారు. కంప్లి క్షేత్రంలో చేసిన అభివృద్ధి చూసి ప్రజలు తిరిగి తనకు అవకాశం ఇచ్చారని అన్నారు. కురుగోడు కంప్లి కాంగ్రెస్ ప్రముఖులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

మాలూరు: గ్రామీణ ప్రాంతాలలో నిర్వహించే ఉచిత వైద్య శిబిరాలను గ్రామీణులు సద్వినియోగం చేసుకోవాలని లక్కూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ సవితా తెలిపారు. శనివారం లక్కూరు గ్రామంలోని పంచాయతీ కార్యాలయ ప్రాంగణంలో అంధత్వ నివారణ సంస్థ, బెంగుళూరు శంకర నేత్రాలయ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కంటి పరీక్ష, శస్త్ర చికిత్సా శిబిరంలో పాల్గొని మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాలలో ఉచిత ఆరోగ్య శిబిరాలను నిర్వహించడం పేదలకు ఎంతో ఉపయోగకరమని అన్నారు. శంకర నేత్రాలయ ఉచిత కంటి శస్త్ర చికిత్సలను నిర్వహిస్తుండటం సంతోషించదగ్గ విషయమన్నారు. ఈ సందర్భంగా 22 మందికి శస్త్ర చికిత్స నిమిత్తం బెంగుళూరు శంకర నేత్రాలయకు తీసుకెళ్లారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, సీనియర్ ఆరోగ్య అధికారి కృష్ణమూర్తి, శంకర కంటి ఆస్పత్రి వైద్యులు పాల్గొన్నారు.

నోటు పుస్తకాల పంపిణీ

కంప్లి: రాష్ట్ర దళిత విద్యార్థి పరిషత్ సంస్థాపకులు శ్రీనాథ పూజారి జన్మదినం సందర్భంగా కురుగోడు సమీపంలోని కొంచిగేరి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలోని 5వ తరగతి విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా దళిత విద్యార్థి పరిషత్ జిల్లాశాఖ అధ్యక్షులు లక్ష్మణ బండారి మాట్లాడుతూ... అందరూ విద్యకు ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. కార్యక్రమం హెచ్.ఎం.హెచ్ దుర్గప్ప, సంపర్క కార్యదర్శి హెచ్ కే.ఉమేష్, సంతోష్ కుమార్ సభ్యులు రాధ సణ్ణమంజు, చంద్రు, ఆర్.హులుగప్ప, విద్యార్థులు పాల్గొన్నారు.

మిన్నంటిన రోదనలు

- కౌల్ బజార్ కన్నీరు

సాక్షి,బళ్లారి: విజయనగర జిల్లా హొసపేట తాలూకా వడ్డరహళ్లి బ్రిడ్జి వద్ద రోడ్డు ప్రమాదానికి గురై మృతి చెందిన 9 మందికి శనివారం తెల్లవారుజామునే కుటుంబ సభ్యులు అంత్యక్రియలు నిర్వహించారు. శుక్రవారం బళ్లారి నగరంలోని కౌల్‌బజార్‌కు చెందిన 19 మంది ముస్లిం కుటుంబాలు రెండు ఆటోలలో హొసపేటలోని తుంగభద్ర డ్యామ్ వీక్షణకు వెళ్తుండగా లారీ ఢీకొన్న విషయం తెల్సిందే. ఈ ప్రమాదంలో 9 మంది మృతి చెందగా కుటుంబ సభ్యులు, బంధువుల రోదనల మధ్య వారికి శనివారం తెల్లవారుజామున అంత్యక్రియలు నిర్వహించారు.

రూ. 5 లక్షల పరిహారం ఇవ్వాలి : మాజీ మంత్రి డిమాండ్

హొసపేట సమీపంలో రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కుటుంబాలకు రూ. 5 లక్షల పరిహారం ఇవ్వాలని మాజీ మంత్రి శ్రీరాములు డిమాండ్ చేశారు. శనివారం ఆయన మృతుల కుటుంబాలను పరామర్శించారు.

కోలారు వార్తలు...


అకౌంటెంట్‌కు సన్మానం



నటేశ్‌ను సన్మానించిన దృశ్యం

కోలారు: జిల్లాలోని ప్రభుత్వ ఉద్యోగులకు సకాలంలో వేతనాలు అందించిన అకౌంటెంట్ నటేశ్ సేవలు మరిచిపోలేనివని జిల్లా ట్రెజరీ డిప్యూటీ డైరెక్టర్ మహేంద్ర అన్నారు. శనివారం నటేశ్ పదవి విరమణ పురస్కరించుకుని ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ...ట్రెజరీలో 32 ఏళ్ల పాటు నటేశ్ ఉత్తమ సేవలు అందించారని, అందరితో సత్సంబంధాలు కలిగి ఉన్న నటేశ్‌ను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా నటేశ్‌ను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో విద్యాశాఖ అధికారి గిరీష్‌కుమార్, సిబ్బంది శ్రీనివాసమూర్తి, జయప్రకాష్, నాగరాజ్, శివణ్ణ తదితరులు పాల్గొన్నారు.

పురసభ కమిషనర్‌గా పవన్



బాధ్యతలు స్వీకరిస్తున్న పవన్‌కుమార్

కెజీఎఫ్: కెజీఎఫ్ నూతన కమిషనర్‌గా పవన్‌కుమార్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. మాలూరు పురసభ కమిషనర్‌గా ఉన్న పవన్‌కుమార్ కేజీఎఫ్‌కు బదిలీపై వచ్చారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ...నగర అభివృద్ధితో పాటు పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇస్తానన్నారు.

ఆలయంలో ఆషాఢ పూజలు

మాలూరు: తాలూకాలోని లక్కూరు గ్రామంలోని పురాతన లక్ష్మీనారాయణస్వామి దేవాలయంలో ఆషాఢ శనివారం పురస్కరించుకుని విశేష పూజా కార్యక్రమాలను నిర్వహించారు. దేవాలయ ప్రధాన అర్చకులు సురేష్ నేతృత్వంలో మూల విగ్రహానికి అభిషేకం, పంచామృత అభిషేకం, సుప్రభాత సేవ, వేదమంత్ర పారాయణం, ప్రత్యేక అలంకరణ చేశారు. భక్తులు పెద్ద ఎత్తున స్వామివారిని దర్శించుకున్నారు.

మృతుల కుటుంబాలకు మంత్రి పరామర్శ

- క్షతగాత్రులకు మెరుగైన వైద్యం
- 9కి చేరిన మృతుల సంఖ్య



బాధితురాలిని పరామర్శిస్తున్న మంత్రి జమీర్



ఆస్పత్రి వద్ద మృతదేహాలను పరిశీలిస్తున్న మంత్రి

సాక్షి,బళ్లారి/హొసపేట: విజయనగర జిల్లా హొసపేట తాలూకా వడ్డరహళ్లి బ్రిడ్జి వద్ద రోడ్డు ప్రమాదానికి గురైన బళ్లారి కౌల్‌బజార్‌కు చెందిన క్షతగాత్రులు, మృతుల బంధువులను మంత్రి జమీర్ అహమ్మద్ పరామర్శించారు. శుక్రవారం కౌల్‌బజార్‌కు చెందిన 19 మంది శుక్రవారం బక్రీద్ ముగించుకుని రెండు ఆటోలలో కుటుంబ సభ్యులతో తుంగభద్ర డ్యాం వీక్షించేందుకు వెళ్తుండగా లారీ ఢీకొంది. అక్కడికక్కడే ఏడుగురు మృతి చెందగా తాజాగా మృతుల సంఖ్య 9కి చేరింది. శనివారం ఉదయం మంత్రి జమీర్ నగరంలోని ట్రామాకేర్ ఆస్పత్రి, హొసపేటలో క్షతగాత్రులను పరామర్శించి మాట్లాడారు. ఘటన తనను ఎంతో కలచివేసిందని, ఆటోలో పరిమితికి మించి ప్రయాణం చేయడం, డ్రైవర్ నిర్లక్ష్యం ఈ రెండు ప్రమాదానికి కారణమన్నారు. మృతులకు రూ. 2 లక్షలు, క్షతగాత్రులకు రూ. 50 వేలు అందజేస్తామని, బాధితులకు మెరుగైన వైద్యం అందివ్వాలని వైద్యులకు సూచించారు. ఈ సందర్భంగా మృతుల బంధువులు మంత్రి ఎదుట కన్నీరు మున్నీరుగా విలపించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యేలు నారా భరత్ రెడ్డి, గవియప్ప, కేఎంఎఫ్ అధ్యక్షుడు భీమానాయక్, అధికారులు పాల్గొన్నారు.

ప్రాణాలు కాపాడేందుకే సీపీఆర్

- నగర ప్రముఖ వైద్యుడు డాక్టర్ జీ.కే.సుందర్

సాక్షి,బళ్లారి: ప్రతి ఒక్కరికి గుండె ఆరోగ్యం ఎంతో అవసరం. గుండెకు సంబంధించిన సమస్యలను ఎదుర్కోవడం వల్ల దీర్ఘకాలికంగా బాధపడాల్సి ఉంటుందని ప్రముఖ గుండెజబ్బుల వైద్యుడు డాక్టర్ బీ.కే. సుందర్ పేర్కొన్నారు. శనివారం నగరంలోని అనంతపురం రోడ్డులోని సాంస్కృతిక భవనంలో గుండె జబ్బులకు సంబంధించి ఏ విధంగా నివారించుకోవాలన్న దానిపై ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సీపీఆర్ పద్ధతిని చూపించి గుండెపోటు వచ్చినప్పుడు తక్షణం తాత్కాలిక ఉపశమనం చేస్తే కచ్చితంగా ప్రాణాలు కాపాడవచ్చని, ప్రతి ఒక్కరు సీపీఆర్‌ను తెలుసుకోవాలన్నారు. ముఖ్యంగా హార్ట్ ఎటాక్‌ను ఈ మధ్య కాలంలో ఎక్కువ శాతం మంది ఎదుర్కొంటున్నారని, ఉత్తమ అలవాట్లు, సరైన జీవన విధానం, ఆరోగ్యకర ఆహారం, వ్యాయామం వంటివి అలవరచుకోవాలన్నారు. ప్రముఖ పారిశ్రామికవేత్త డాక్టర్ రమేష్‌గోపాల్ మాట్లాడుతూ... నిత్యం వాకింగ్, ప్రాణాయం, యోగా చేస్తూ ఆరోగ్యాన్ని పెంపొందించుకోవాలన్నారు. కార్యక్రమంలో వైద్యులు విద్యాధర కిన్నాళ తదితరులు పాల్గొన్నారు.



సీపీఆర్ చేసే విధానాన్ని చూపుతున్న వైద్యుడు బీకే సుందర్

సమాజాభివృద్ధిలో విలేకర్ల పాత్ర కీలకం

హొసపేటె: సమాజాభివృద్ధిలో విలేకరుల పాత్ర ఎంతో కీలకమని నగర మూడవ అదనపు సివిల్ న్యాయధీశులు చైత్ర తెలిపారు. శనివారం స్థానిక విలేకర్ల సంఘం కర్ణాటక కార్యనిరత విలేకర్ల సంఘం ఆధ్వర్యంలో, తాలూకా న్యాయసేవా ప్రాధికారం సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చట్టంపై అవగాహన కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించి మాట్లాడారు. విలేకర్లకు సమాజంలో తమదైన విశిష్ట స్థానం ఉందని, వారి వల్ల ఎన్నో అవినీతి, అక్రమాలు వెలుగులోకి వచ్చాయన్నారు.



కార్యక్రమంలో పాల్గొన్న అతిథులు

ఈ సందర్భంగా న్యాయవాది కరుణానిధి, విలేకర్ల సంఘం అధ్యక్షులు సత్యనారాయణ, కార్యదర్శి లక్ష్మణ, వెంకోబనాయక తదితరులు పాల్గొన్నారు.

పచ్చదనానికి ప్రాధాన్యత ఇవ్వాలి

రాయచూరు రూరల్: జిల్లాలో పచ్చదానికి ప్రాధాన్యత ఇవ్వాలని అదనపు జిల్లా అధికారి దురుగేశ్ అన్నారు. శనివారం పరిసరాల దినోత్సవం సందర్భంగా మొక్కలు నాటి మాట్లాడారు. మాన్విలో ఎమ్మెల్యే హంపయ్య నాయక్ పర్యావరణ దినోత్సవంలో పాల్గొని మాట్లాడారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలన్నారు

కేంద్ర అభివృద్ధి పనులకు ప్రాధాన్యత ఇవ్వాలి

కోలారు: కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పనులకు అధికారులు ప్రాధాన్యత ఇవ్వాలని ఎంపీ మునిస్వామి అన్నారు. శనివారం జిల్లా పంచాయతీ భవనంలో నిర్వహించిన అభివృద్ధి సమన్వయ, దిశా సమితి సమావేశానికి అధ్యక్షత వహించి మాట్లాడారు. అధికారులు, రాజకీయ నాయకుల ఒత్తిడికి లొంగకుండా ప్రజల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకుని పనిచేయాలని తెలిపారు. కేంద్రం నుంచి వస్తున్న సౌలభ్యాలు ప్రజలకు సక్రమంగా అందించాలని సూచించారు. రాష్ట్రంలో ఉచిత గ్యారెంటీలను అమలు చేయడానికి కేంద్ర ప్రభుత్వ పథకాలను ఆపవద్దని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ పథకాలైన ఉపాధిహామీ తదితర పథకాలను ఆపిందా అన్న ఎంపీ ప్రశ్నకు జిల్లా పంచాయతీ ప్రణాళిక డైరెక్టర్ శృతి నుంచి ఎలాంటి సమాచారం రాకుండా కలెక్టర్ వైపు చూడడంతో ఆగ్రహించిన ఎంపీ అన్ని సమాచారాలు అందించాలి, దేన్ని గోప్యంగా ఉంచకూడదని తెలిపారు. కొన్ని పథకాలు విఫలం కావడానికి అధికారుల నిర్లక్ష్యమే కారణమన్నారు. దీనికి స్పందించిన అధికారి శృతి జలజీవన్ మిషన్ పథకం కింద టెండర్ పిలవకుండా ఆపారని తెలిపారు. సమావేశానికి డీసీసీ బ్యాంకు అధికారులు రాకపోవడం పట్ల ఎంపీ ఆగ్రహం వ్యక్తం చేశారు. సమావేశంలో కలెక్టర్ అక్రం పాషా, విధాన పరిషత్ సభ్యుడు ఇంచర గోవిందరాజులు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీ మునిస్వామి

పాత్రికేయుల సేవలు శ్లాఘనీయం

కేజీఎఫ్: సమాజాభివృద్ధిలో పాత్రికేయులు నిర్వహిస్తున్న పాత్ర శ్లాఘనీయమని ప్రభుత్వ వార్త, సమాచార శాఖ కమిషనర్ హేమంత్ నింబాళ్కర్ తెలిపారు. శనివారం నగరంలో పాత్రికేయుల దినోత్సవ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. పాత్రికేయులు, పోలీసులు సమాజంలో ఎలాంటి ఘటనలు జరిగినా ముందుంటారన్నారు. ముఖ్యమంత్రి మాధ్యమ సలహాదారు కెవి ప్రభాకర్ మాట్లాడుతూ... పాత్రికేయులు, చిన్న పత్రికలు ఎదుర్కొంటున్న సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో పలువురు పాత్రికేయులను సన్మానించారు. కార్యక్రమంలో ఎస్పీ ఎం నారాయణ, పాత్రికేయుల సంఘం జిల్లా అధ్యక్షుడు బీవీ గోపీనాథ్, రాష్ట్ర అధ్యక్షుడు శివానంద తగడూరు, రాష్ట్ర సమితి కోశాధికారి వాసుదేవ హొళ్ల, మీడియా అకాడమి డైరెక్టర్ రూపా, సమాచార శాఖ జిల్లా డిప్యూటీ డైరెక్టర్ రూపా, కెఎస్ గణేష్ తదితరులు పాల్గొన్నారు.



కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

అనుమతి లేని కళాశాలలపై చర్యలు తీసుకోవాలి

కోలారు: జిల్లా వ్యాప్తంగా ఉన్న అనుమతి లేని కళాశాలలపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేస్తూ రైతు సంఘం పదాధికారులు శనివారం కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రైతు సంఘం ఉపాధ్యక్షుడు నారాయణగౌడ మాట్లాడుతూ... విద్యా వ్యవస్థను నేడు కార్పొరేట్ కళాశాలలు తమ కబంధ హస్తాల్లో ఉంచుకున్నాయని, పేద పిల్లలు విద్యకు దూరమవుతున్నారని మండిపడ్డారు. మరో వైపు ప్రభుత్వ కళాశాలల్లో మౌలిక వసతుల లేమిని ఆసరాగా చేసుకుని ప్రైవేటు కళాశాలలు పుట్టగొడుగుల్లాగా పుడుతున్నాయని, విద్యా వ్యవస్థను పూర్తిగా అధ్వానం స్థితికి చేరిందన్నారు. సీఈడీ, నీట్ కోచింగ్‌ల పేరుతో రూ. లక్షలకు లక్షలు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. అనంతరం విద్యాశాఖ డిప్యూటీ డైరెక్టర్ రామచంద్రప్పకు వినతిపత్రం అందజేశారు. ధర్నాలో జిల్లా మహిళా అధ్యక్షురాలు ఎ నళినిగౌడ, ఈకంబళ్లి మంజునాథ్, వక్కలేరి హనుమయ్య, కేతబీ చంద్రు, షారూక్ పాషా, బంగారి మంజు తదితరులు ఉన్నారు.



క్లుప్తంగా

బార్ ఎదుట కొట్లాట



బార్ ఎదుట గొడవ పడుతున్న విద్యార్థి సంఘాల నాయకులు

శివమొగ్గ : బార్ ఎదుట రెండు వర్గాలు కొట్లాడుకున్నఘటనకు సంబంధించిన వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతోంది. శివమొగ్గలోని సవాల్‌లైన్ రోడ్డులో ఉన్న ఒక బార్ ముందు జూన్ 26వ తేదీ కొందరు వ్యక్తులు పరస్పరం గొడవ పడినట్లు ఆ దృశ్యాలను బట్టి తెలుస్తోంది. కాగా ఘటనలో పాల్గొన్నది విద్యార్థి సంఘాల నాయకులని తేలిందని దొడ్డపేట పోలీసులు తెలిపారు. రెండు వర్గాల వారు పరస్పరం ఫిర్యాదు చేసుకున్నట్లు తెలిపారు.

ప్రతిభావంతులకు పురస్కారాలు అందజేత

బొమ్మనహళ్లి : టెన్త్ పరీక్షల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు మాతృ వాత్సల్య ఫౌండేషన్ ప్రోత్సాహకాలు అందజేసింది. బెంగళూరు దక్షిణ నియోజకవర్గ పరిధిలోని బన్నేరుఘట్ట రోడ్డులో ఉన్న సంస్థ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో నటుడు ప్రేమ్, రచయిత సత్యనారాయణ, సీఏ విశ్వనాథ్ పాల్గొని విద్యార్థులకు ప్రతిభాపురస్కారాలు అందజేశారు. రామచంద్రప్ప, సోమశేఖర్ పాల్గొన్నారు.

మహిళా ప్రయాణికులకు సదుపాయాలు



మంత్రి పరమేశ్వర్‌తో సెల్ఫీ తీసుకుంటున్న మహిళలు

తుమకూరు : మహిళా ప్రయాణికులకు బస్టాండ్లలో మెరుగైన సదుపాయాలు కల్పిస్తామని రాష్ట్ర హోం మంత్రి, తుమకూరు జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి డాక్టర్ జీ.పరమేశ్వర్ అన్నారు. తుమకూరు నగరంలో ఉన్న కేఎస్‌ఆర్‌టీసీ బస్టాండులో మహిళా ప్రయాణికులకు కొత్తగా నిర్మించిన పింక్ గదిని శనివారం ఆయన ప్రారంభించారు. కలెక్టర్ కే.శ్రీనివాస్, అధికారి గజేంద్ర కుమార్ పాల్గొన్నారు.

లోకాయుక్తకు చిక్కిన హెడ్ కానిస్టేబుల్

శివాజీనగర: లక్షల రూపాయలు లంచం తీసుకుంటూ హెడ్‌కానిస్టేబుల్ లోకాయుక్తకు చిక్కాడు. దినేశ్ అనే వ్యక్తి చేపట్టే భవన నిర్మాణ పనులకు కోకిల, లక్ష్మణరెడ్డి అనేవారు ఇబ్బంది పెడుతుండేవారు. దీంతో పోలీస్ భద్రత కోరుతూ దినేశ్ పీణ్య పోలీసులను ఆశ్రయించారు. ఇందుకు హెడ్ కానిస్టేబుల్ ఎస్. మరేగౌడ రూ.3లక్షలు లంచం డిమాండ్ పెట్టినట్లు సమాచారం. శుక్రవారం సాయంత్రం రూ.1.5 లక్షలు లంచం స్వీకరిస్తుండగా లోకాయుక్త పోలీసులు దాడి చేశారు. నగదు స్వాధీనం చేసుకొని హెడ్‌కానిస్టేబుల్‌ను అదుపులోకి తీసుకున్నారు.

ఫ్లోరోసిస్ నియంత్రణకు చర్యలు



పోస్టర్లు విడుదల చేస్తున్న దృశ్యం

కృష్ణరాజపురం: జాతీయ ఫ్లోరోసిస్ నియంత్రణ దినం సందర్భంగా హోసకోటె తాలూకా ముత్సంద్ర ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని పల గ్రామాల్లో ఫ్లోరోసిస్‌పై ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం పోస్టర్లు విడుదల చేశారు. తర్వాత తాలూకా ఆరోగ్య శాఖ అధికారి గురురాజ్ ఆధ్వర్యంలో గ్రామాల్లోని బోర్లు, బావుల్లో నీటి శాంపుల్స్ సేకరించి ల్యాబ్స్‌కు పంపారు. పీహెచ్‌సీ వైద్యుడు డాక్టర్ ఉమేష్, వినోదమ్మ, విద్యాశ్రీ పాల్గొన్నారు.

పిల్లలను ప్రభుత్వ బడుల్లోనే చేర్చండి



నోటు పుస్తకాలు అందుకున్న విద్యార్థులతో ఎమ్మెల్యే జ్యోతిగణేష్ తదితరులు

తుమకూరు: ప్రతి ఒక్కరూ తమ పిల్లలను సర్కార్ పాఠశాలల్లో చేర్చాలని నగర ఎమ్మెల్యే జీ.బీ. జ్యోతిగణేష్ సూచించారు. నగరంలోని శిరా గేట్‌లోని ఉత్తర లేఔట్‌లో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో కేఎస్ఆర్, ఆర్ఆర్ అభిమానుల సంఘం, పూర్వ విద్యార్థుల సంఘం, ఎస్‌డీఎంసీఈ పరిపాలన మండలి ఆధ్వర్యంలో శనివారం ఆయన విద్యార్థులకు ఉచితంగా నోటు పుస్తకాలు అంజేశారు. ప్రభుత్వ పాఠశాలలను కాపాడటంలో ఉపాధ్యాయుల పాత్ర అమోఘమన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మెరుగైన సదుపాయాలు కల్పిస్తున్నట్లు తెలిపారు.

డ్రోన్లతో రోడ్డు ప్రమాదాలకు చెక్ ?

- జాతీయ, రాష్ట్ర రహదారుల్లో నిఘా
- అతివేగంతో వెళ్లే వాహనాలను గుర్తించేలా ఏర్పాట్లు
- కసరత్తు చేస్తున్న రోడ్డు భద్రతా ట్రాఫిక్ విభాగం



జాతీయ రహదారిపై డ్రోన్ సంచారం ఇలా ఉంటుంది

బనశంకరి: రోడ్డు ప్రమాదాలు పెచ్చుమీరుతున్న నేపథ్యంలో వాహనదారుల వేగానికి అడ్డుకట్ట వేసేందుకు రోడ్డు భద్రత ట్రాఫిక్ విభాగం పోలీసులు నిర్ణయించారు. అందులో భాగంగా బెంగళూరు–మైసూరు ఎక్స్‌ప్రెస్ వే జాతీయ రహదారితో పాటు రాష్ట్రవ్యాప్తంగా ప్రముఖ రహదారుల్లో డ్రోన్ కెమెరాలను వినియోగించాలని నిర్ణయించారు. ఇప్పటికే బెంగళూరు నగరంలో ట్రాఫిక్ నిర్వహణకు డ్రోన్ కెమెరాలు వినియోగిస్తుండగా జాతీయ, రాష్ట్ర రహదారుల్లో కూడా వాటిని ఏర్పాటు చేస్తారు. జాతీయ రహదారుల్లో ఇష్టానుసారంగా డ్రైవింగ్ చేసినా, పరిమితికి మించి అతివేగంగా సంచరించినా డ్రోన్ కెమెరాలు గుర్తిస్తాయి. అనంతరం ఆ వాహనాన్ని టోల్ వద్ద అడ్డుకుని జరిమానా విధిస్తారు. పలు జిల్లాల్లో 2 కోట్ల విలువ చేసే డ్రోన్ కెమెరాల సరఫరాకు సంబంధించి పోలీస్ శాఖకు రోడ్డు భద్రత సంచార విభాగం ప్రతిపాదనలు అందజేసింది

డ్రోన్ వినియోగం ఎందుకంటే...

9 నెలల అవధిలో బెంగళూరు–మైసూరు ఎక్స్‌ప్రెస్‌వే రహదారిలో 590 ప్రమాదాలు సంభవించగా సుమారు 158 మంది మృత్యువాత పడ్డారు. ఈ ప్రమాదాలకు అతివేగంతో కూడిన డ్రైవింగ్ ప్రధాన కారణమని ట్రాఫిక్ అధికారులు అంటున్నారు. ఈనేపథ్యంలో అతివేగానికి అడ్డుకట్ట వేయాలని రోడ్డు సురక్షిత సంచార విభాగం ఏడీజీపీ అలోక్‌కుమార్ నిర్ణయించారు.

దత్తపీఠ రోడ్డులో డ్రోన్ ప్రయోగం విజయవంతం

చిక్కమగళూరు జిల్లా ముళ్లయ్యనగరికి వెళ్లే రోడ్డులో ట్రాఫిక్ నిర్వహణ కోసం చేపట్టిన డ్రోన్ వినియోగం విజయవంతమైంది. ఈ రోడ్డులో వాహనాల రద్దీతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమస్య తెలుసుకుని డ్రోన్ వినియోగించి ట్రాఫిక్ నిర్వహణ ప్రారంభించగా, అది విజయవంతమైంది.

ఎక్కడెక్కడ డ్రోన్ల వినియోగం.?

బెంగళూరు–మైసూరు ఎక్స్‌ప్రెస్ వే, తుమకూరు–చిత్రదుర్గ, ఉడుపి–మంగళూరు, ధార్వాడ–బెళగావి జాతీయ రహదారుల వద్ద డ్రోన్లు వినియోగించాలని నిర్ణయించారు.

డ్రోన్ ఎలా వినియోగిస్తారంటే...

జాతీయ రహదారుల్లో టోల్‌గేట్ లేదా రహదారుల మధ్య డ్రోన్ కెమెరాలు విహరిస్తాయి. ఈ రహదారుల్లో అతివేగంగా సంచరించే వాహనాల ఆచూకీ కనిపెట్టి ఈ సమాచారం టోల్‌గేట్ వద్ద గల ట్రాఫిక్ పోలీసులకు చేరవేస్తారు. ఆ వాహనాన్ని టోల్ వద్ద అడ్డుకుని నిబంధనల ఉల్లంఘనలపై వాహన దారులకు జరిమానా విధిస్తారని అధికారులు తెలిపారు.

బైక్ ఢీకొని పాదచారి మృతి

మైసూరు: బైక్ ఢీకొని పాదచారి మృతి చెందిన ఘటన మైసూరు జిల్లా పిరియా పట్టణ తాలూకా బెట్టదపుర సర్కిల్ వద్ద చోటు చేసుకుంది. మృతుడిని బెట్టదతుంగ గ్రామానికి చెందిన రంగస్వామి(51)గా పోలీసులు గుర్తించారు. కూలీ పనులు చేసుకుంటూ కుటుంబాన్ని పోషించే ఇతను రోడ్డు దాటుతుండగా ఈ ఘటన జరిగిందని బెట్టద పుర పోలీసులు తెలిపారు.

కరెంటు చార్జీల పెంపుపై రైస్‌మిల్లర్ల నిరసన



కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

తుమకూరు : డిమాండ్ల సాధనకు తుమకూరులోని రైస్‌మిల్లర్ల యజమానులు ఉద్యమించారు. శనివారం ర్యాలీగా కలెక్టరేట్ చేరుకొని ధర్నా నిర్వహించారు. ఆర్ఎల్ రమేష్ బాబు మాట్లాడుతూ విద్యుత్ ధరల పెంపుతో మిల్లులు నిర్వహించడం కష్టసాధ్యంగా మారిందన్నారు. విద్యుత్ చార్జీల ధరలు తగ్గించకపోతే తాము నష్టపోతామన్నారు. చార్జీలు తగ్గించాలని డిమాండ్ చేశారు. అనంతరం కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు.

రూ.5 లక్షల విలువైన ఈ-సిగరెట్లు స్వాధీనం



పోలీసులు స్వాధీనం చేసుకున్న ఈ-సిగరెట్లు

బనశంకరి: బెంగళూరులోని ఎంజీ రోడ్డు చర్చ్‌స్ట్రీట్ ఎంపైర్ హోటల్ ఎదురుగా ఉన్న స్మోక్‌షాప్‌లో నిషేధిత ఈ–సిగరెట్లను విక్రయిస్తున్నట్లు సమాచారంతో శనివారం సీసీబీపోలీసులు దాడిచేశారు. మంగళూరుకు చెందిన అబ్దుల్‌హమీద్, అర్పత్‌ను అరెస్ట్ చేశారు. వారి వద్దనుంచి రూ.5 లక్షల విలువైన ఈ–సిగరెట్, బ్యాటరీ ఇతర విడిభాగాలు స్వాధీనం చేసుకున్నారు. వీటిని విదేశాలనుంచి నగరానికి తీసుకువచ్చి విక్రయిస్తున్నట్లు దర్యాప్తులో వెల్లడైనట్లు తెలిసింది.

గడువు మీరిన ఆహార పదార్థాల విక్రయాలు

- దుకాణాలు, గోదాములపై అధికారుల దాడి
- పెద్ద ఎత్తున బిస్కెట్లు, నూనె, పాలపొడి ఆహార పదార్థాలు స్వాధీనం



సీసీబీ పోలీసులు స్వాధీనం చేసుకున్న గడువు మీరిన ఆహార పదార్థాలు

బనశంకరి: గడువు మీరిన పదార్థాలను విక్రయిస్తూ ప్రజల ఆరోగ్యాలతో చెలగాటమాటమాడుతున్న వ్యాపారులపై సీసీబీ పోలీసులు, ఆహార శాఖ అధికారులు కొరడా ఝుళిపించారు. అలాంటి పదార్థాలు విక్రయిస్తున్న కాటన్‌పేటే పోలీస్‌స్టేషన్ పరిధిలోని నలబందలేన్, ఏఎస్ చార్‌స్ట్రీట్ క్రాస్‌లోని అరిహంత్ ట్రేడింగ్ కంపెనీ దుకాణంపై శనివారం దాడి చేశారు. ఈ సందర్భంగా అవధి మీరిన ఆహారపదార్థాలు పెద్ద ఎత్తున వెలుగు చూశాయి. దీనిపై దుకాణం యజమానిని ప్రశ్నించగా పీవీఆర్‌రోడ్డు రాణాసింగ్ పేటె శ్రీ లక్ష్మీట్రేడర్స్ గోదాము నుంచి తీసుకువస్తున్నట్లు వెల్లడించాడు. దీంతో అధికారులు శ్రీలక్ష్మీట్రేడర్స్ గోదాముపై దాడిచేశారు. వివిధ కంపెనీలకు చెందిన గడువు మీరిన బిస్కెట్, చాక్‌లెట్లు, వంటనూనె, పాల పౌడర్ తదితర ఆహారపదార్థాల నిల్వలు వెలుగు చూశాయి. వాటిని అధికారులు స్వాధీనం చేసుకుని గోదాము యజమానికి నోటీసు జారీ చేశారు.

మంచిపనులు ఎవరు చేసినా అభినందించాల్సిందే

- మంత్రి శివానంద పాటిల్
- మహదేవ బణకార సాంస్కృతిక భవన నిర్మాణానికి శంకుస్థాపన



సాంస్కృతిక భవన నిర్మాణానికి శిలాఫలక ఆవిష్కరణ చేస్తున్న మంత్రి శివానంద పాటిల్

శివాజీనగర: డాక్టర్ మహదేవ బణకార సాంస్కృతిక భవన నిర్మాణానికి బసవరాజ బొమ్మై ఆధ్వర్యంలోని గత బీజేపీ ప్రభుత్వం రూ.2 కోట్ల నిధులు కేటాయించడం అభినందనీయమని హావేరి జిల్లా ఇన్‌చార్జి మంత్రి శివానంద పాటిల్ తెలిపారు. శనివారం హావేరి నగర బసవేశ్వర నగర సీ బ్లాక్‌లో డాక్టర్ మహదేవ బణకార సాంస్కృతిక భవన నిర్మాణానికి శంకుస్థాపనను నెరవేర్చి మాట్లాడారు. ఏ ప్రభుత్వమైనా ఉత్తమ కార్యకలాపాలు చేపడితే ప్రశంసించాలన్నారు. సమాజాన్ని చక్కబెట్టేందుకు మహాదేవ బణకార ఆదర్శ వ్యక్తిగా ఉండేవారని గుర్తుచేశారు. విధానపరిషత్ సభ్యుడు సలీం అహమ్మద్ ఎమ్మెల్సీ నిధుల నుండి రూ. 10 లక్షలు భవన నిర్మాణానికి కేటాయిస్తానని భరోసానిచ్చారు.

విద్యుత్ టవర్ ఎక్కి ధర్నా

కెలమంగలం: ఆస్తి తగాదాలతో మాజీ కౌన్సిలర్ హైటెన్షన్ విద్యుత్ టవర్ ఎక్కి నిరసన తెలిపాడు. ఈ ఘటన డెంకణీకోట ప్రాంతంలో సుమారు నాలుగు గంటలు సాగింది. వివరాలు.. కెలమంగలం సమీపంలోని కాడుద్దనపల్లి గ్రామానికి చెందిన మాజీ కౌన్సిలర్ రవి (42), సమీపంలోని అంచెట్టిదుర్గం గ్రామానికి చెందిన మునిరాజ్‌ల మధ్య ఆస్తి తగాదాలున్నాయి. ఇరువర్గాల వారు కెలమంగలం పోలీసులకు ఫిర్యాదు చేశారు. శుక్రవారం ఇరువర్గాల మధ్య పోలీసులు చర్చలు జరిపారు. పోలీసుల చర్చ సంతృప్తినివ్వకపోవడంతో ఆవేశానికి గురైన రవి డెంకణీకోట తేరుపేట వద్ద హైటెన్షన్ విద్యుత్ గోపురంపైకి ఎక్కి న్యాయం చేయాలని కూర్చున్నాడు. డెంకణీకోట పోలీసులు వచ్చి న్యాయం చేకూరుస్తామని హామీ ఇవ్వడంతో కిందకు దిగివచ్చాడు.

చనిపోయినట్లు భావించి అంత్యక్రియలకు ఏర్పాట్లు

- ఆస్పత్రి బెడ్‌పై లేచి కూర్చున్న పాము కాటు బాధితుడు

యశవంతపుర: పాముకాటుకు గురైన వ్యక్తి ఆస్పత్రిలో చికిత్స పొందుతుండగానే అతను చనిపోతాడని భావించిన కుటుంబ సభ్యులు అంత్యక్రియలకు ఏర్పాట్లు చేయాలని బంధువులకు సమాచారం ఇచ్చారు. ఇంతలోనే బాధితుడు బెడ్ పైనుంచి పైకి లేచి కూర్చున్నాడు. ఈఘటన హుబ్లీలో జరిగింది. గదగ్ జిల్లా నరగుంద తాలూకా హిరేకొప్ప గ్రామంలోని ఓ ఇంటిలో పాము చొరబడగా అదేగ్రామానికి చెందిన సిద్ధప్ప బళగనూరు మద్యం మత్తులో అక్కడకు వెళ్లాడు. ఎలాంటి సురక్షిత ఏర్పాట్లు లేకుండా పామును పట్టేశాడు. అనంతరం దానిని రోడ్డుపై వదిలాడు. మళ్లీ పట్టుకునేందుకు వెళ్లగా పాము నాలుగుసార్లు కాటు వేసింది. దీంతో అతన్ని హుబ్లీ కిమ్స్‌కు తరలించారు. పరిస్థితి విషంగా ఉందని వైద్యులు తెలిపారు. దీంతో సిద్ధప్ప ప్రాణాలు ఉండవని భావించిన కుటుంబ సభ్యులు అంత్యక్రియలు చేయాలని గ్రామంలోని బంధువులకు సమాచారం ఇచ్చారు. ఇంతలోనే ఆస్పత్రి బెడ్‌పై సిద్ధప్ప లేచి కూర్చున్నాడు. దీంతో కుటుంబ సభ్యులు అవాక్కయ్యారు. కాగా బాధితుడికి వైద్యసేవలు కొనసాగిస్తున్నారు.

రెండో టోల్ వసూళ్లపై మంత్రి ఆగ్రహం

మైసూరు : మైసూరు–బెంగళూరు జాతీయ రహదారి రెండవ టోల్ ప్లాజా వద్ద వాహనదారుల నుంచి టోల్ రుసుం వసూలు ప్రారంభించిన కేంద్రసర్కార్‌పై వ్యవసాయశాఖ మంత్రి, మండ్య జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి చలువరాయస్వామి ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం ఆయన మైసూరులో మాట్లాడారు. జాతీయ రహదారిలో బైపాస్ రోడ్డు కూడా లేదని, వీధి దీపాల పనులు పూర్తి కాలేదన్నారు. ఇంతలోపే కేంద్రంలోని బీజేపీ సర్కార్ ప్రధాని మోదీతో జాతీయ రహదారిని ప్రారంభింపజేసిందని మండిపడ్డారు.

ఈడీ దాడులు

బనశంకరి: సైట్లు ఇస్తామని చెప్పి చట్టవిరుద్ధంగా నగదు సేకరించారనే ఆరోపణలతో హిందూస్తాన్ ఇన్ఫ్రాకాన్ ఇండియా ప్రైవేటు లిమిటెడ్ కంపెనీకి చెందిన ఐదుప్రాంతాల్లో ఈడీ అధికారులు దాడిచేశారు. బెంగళూరు, మండ్యతో పాటు ఐదుప్రాంతాల్లో గత నెల 27న సోదాలు చేసి నగదు వ్యవహారాలకు సంబంధించి కీలక ఫైళ్లు స్వాధీనం చేసుకున్నారు.

అధ్యక్షుడిగా నియమించాలి

మండ్య : రాష్ట్ర సఫాయి అభివృద్ధి మండలి రాష్ట్ర డైరెక్టర్.డి.ఆర్. రాజును సఫాయి కర్మచారి కమిషన్ కమిషన్ అధ్యక్షుడిగా నియమించాలని మహేష్ ముట్టినహళ్లి డిమాండ్ చేశారు. శనివారం కలెక్టరేట్ వద్ద రాజును ఆయన ఘనంగా సన్మానించారు.

బ్రాండ్ బెంగళూరుకు 15 వరకు సలహాలు

బనశంకరి: బెంగళూరు సమగ్రాభివృద్ధికి ప్రజలనుంచి సలహాలు, సూచనలు స్వీకరించే ప్రక్రియను ఈనెల 15 తేదీ వరకు పొడిగించారు. బెంగళూరు ప్రజలు, వేరే రాష్ట్రం, విదేశాల్లో ఉన్న రాష్ట్రవాసులు బ్రాండ్ బెంగళూరుకు సలహాలు ఇవ్వవచ్చు. సంచారయుక్త బెంగళూరు, హసిరుబెంగళూరు, స్వచ్ఛబెంగళూరు, జనహిత బెంగళూరు, జలసురక్షిత బెంగళూరు అనే అంశాలపై సలహాలు ఇచ్చేందుకు గతనెల 21 న ప్రత్యేక వెబ్‌పోర్టల్ ఆవిష్కరించిన విషయం తెలిసిందే.

సాహితీవేత్త సోమయాజి మృతి



సోమయాజి(ఫైల్)

యశవంతపుర: ప్రముఖ రచయిత, సాహితీవేత్త ప్రొఫెసర్ పట్టాభిరామ సోమయాజి(65) శనివారం మంగళూరులోని తన నివాసంలో కన్నుమూశారు. మంగళూరు వర్సిటీలో ప్రొఫెసర్‌గా విధులు నిర్వహించిన ఈయన ఉద్యోగ విరమణ తర్వాత అనేక పుస్తకాలు రచించి పేరు గడించారు.

వీహెచ్‌పీ నాయకుడిపై కేసు

యశవంతపుర: రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేసినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న వీహెచ్‌పీ నాయకుడు రఘుపై సకలేశపుర పోలీసులు కేసు నమోదు చేశారు. ఇటీవల సకలేశపుర తాలూకా క్యామనహళ్లిలో ఇద్దరు ముస్లిం యువకులు గేదెలను కాల్చి హత్య చేసి మాంసం అమ్ముతుండగా పట్టుకున్నారు. దీనిని ఖండిస్తూ శుక్రవారం సకలేశపురలో వీహెచ్‌పీ కార్యకర్తలు ఆందోళన చేశారు. వీహెచ్‌పీ కార్యవర్గ సభ్యుడు రఘు మాట్లాడుతూ జీహది మనస్థితి ఉన్న వారు హిందువుల ఇంటి వద్దకు వస్తే తెలుస్తుందంటూ రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేశారు. దీంతో పోలీసులు కేసు నమోదు చేశారు.

రైలులో కత్తులతో హల్‌చల్

యశవంతపుర: తాగిన మత్తులో ఉన్న ఇద్దరు వ్యక్తులు రైలులో ప్రయాణిస్తూ కత్తులతో హల్‌చల్ చేశారు. ఈఘటన దక్షిణకన్నడ జిల్లా మంగళూరులో జరిగింది. శుక్రవారం దాదర్ నుంచి తిరుమనల్వే రైలు ఎక్కిన తమిళనాడుకు చెందిన జయప్రభు, ప్రసాద్‌లు మద్యం మత్తులో రిజర్వేషన్ బోగిలోకి వెళ్లి మహిళా ప్రయాణికులతో అసభ్యంగా ప్రవర్తించి కత్తులు చూపించి బెదిరించారు. టికెట్ కలెక్టర్‌లు బాబు, శ్రీనివాసశెట్టి, తిమ్మప్పగౌడలు స్పందించి ఆ ఇద్దరిని పట్టుకొని పోలీసులకు అప్పగించారు. మంగళూరు రైల్వే పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు.

సిలిండర్ పేలి నలుగురికి గాయాలు

యశవంతపుర: గ్యాస్ సిలిండర్ పేలి నలుగురు గాయపడ్డారు. ఈ ఘటన బెళగావి పట్టణంలో జరిగింది. గాంధీనగర సుభాష్ వీధిలోని ఒక ఇంటిలో మంజునాథ నరసప్ప అథణి, లక్ష్మి దంపతులు నివాసం ఉంటున్నారు. వీరికి వైష్ణవి, సాయిప్రసాద్ అనే చిన్నారులు ఉన్నారు. నరసప్ప కేఎస్‌ఆర్‌టీసీలో డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. ఉదయం విధులకు వెళ్లటానికి సిద్ధమైన భర్తకు టీ చేసి ఇవ్వటానికి భార్య స్టావ్ అన్ చేయగా ఒక్కసారిగా పేలుడు జరిగింది. ఘటనలో వంట సామగ్రి ధ్వంసమైంది. ఘటనలో దంపతులు, వారి పిల్లలు గాయపడ్డారు. శబ్దం రావడంతో అక్కడకు వచ్చిన స్థానికులు క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేపట్టారు.

కారును ఢీకొన్న బస్సు

- దంపతుల మృతి



నుజ్జయిన కారు

మైసూరు : కేఎస్‌ఆర్‌టీసీ బస్సు కారును ఢీకొని దంపతులు మృతి చెందారు. ఈ ఘటన మైసూరు జిల్లా బిళికెరె వద్ద జరిగింది. కొడగు జిల్లా సోమవారపేటె తాలూకా హిరికెర గ్రామానికి చెందిన పీయూ కళాశాల విశ్రాంత ప్రిన్సిపాల్ హెచ్.బి. వెళ్లియప్ప, వీణా దంపతులు శనివారం తమ కారులో మైసూరుకు వెళ్తుండగా బిళికెరె సమీపంలోని రంగయ్యనకొప్పలు వద్ద కేఎస్‌ఆర్‌టీసీ బస్సు ఢీకొంది. ప్రమాద తీవ్రతకు కారు నుజ్జయ్యింది. కారులో ఇరుక్కుపోయిన దంపతులను స్థానికులు బయటకు తీసి ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గం మధ్యలోనే మృతి చెందారని బిళికెరె పోలీసులు తెలిపారు.

ఒకే పోస్టుకు ఇద్దరు బదిలీ

బనశంకరి: బదిలీల విషయంలో ప్రభుత్వం మరోసారి పొరపాటు పడింది. ప్రజాపనుల శాఖ నుంచి ఆరోగ్యశాఖకు డిప్యూటీ చీఫ్ ఇంజినీర్ పోస్టుకు ధర్మప్రసాద్‌గౌతమ్ గాంవ్కర్, సత్యనారాయణరావ్ అనే వారిని నియమిస్తూ ప్రజాపనులశాఖ ఆదేశాలు జారీచేసింది. ఇటీవల రాష్ట్ర జాతీయరహదారి అభివృద్ధి శాఖలో ఒకే పోస్టుకు నలుగురిని సిఫార్సు చేసిన విషయం తెలిసిందే.

ఉపాధ్యాయుడికి వీడ్కోలు



జనార్దనరెడ్డిని సత్కరిస్తున్న దృశ్యం

చింతామణి: పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తూ ఉద్యోగ విరమణ పొందిన జనార్దనరెడ్డిని ఎస్సీ, ఎస్టీ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికింది. వక్తలు మాట్లాడుతూ 28 సంవత్సరాలపాటు జనార్దనరెడ్డి విద్యారంగానికి అందించిన సేవలు ప్రశంసనీయమన్నారు. ప్రదీప్, నాగరాజ్, శివానంద, శాంతమ్మ, తదితరులు పాల్గొన్నారు.

మద్యం మత్తులో తల్లిదండ్రులకు వేధింపులు

- కోపంతో తనయుడికి నిప్పుపెట్టిన తండ్రి
- ఘటన స్థలంలోనే మృతి

సాక్షి బెంగళూరు: చనిపోయాక తండ్రికి తలకొరివి పెట్టి పున్నామనరకం నుంచి తప్పించాల్సిన కుమారుడు మద్యానికి బానిసై తల్లిదండ్రులను వేధించాడు. సహనం కోల్పోయిన తండ్రి తన ఒక్కగానొక్క కుమారుడిని చెట్టుకు కట్టేసి పెట్రోల్ పోసి నిప్పంటించి అంతమొందించాడు. ఈ ఘటన బెంగళూరు గ్రామీణ జిల్లా దొడ్డబళ్లాపుర తాలూకా వాణిగరహళ్లిలో జరిగింది. ఎస్పీ మల్లికార్జున్ తెలిపిన మేరకు వివరాలు.. గ్రామానికి చెందిన జయరామయ్య (58)కు కుమారుడు ఆదర్శ్ (28) ఉన్నాడు. ఇతను మద్యానికి బానిసై మత్తులో తల్లిదండ్రులను దూషిస్తూ వేధించేవాడు. కుమారుడిని ఎలాగైనా మద్యం మానిపించాలని ఓ కౌన్సిలింగ్ సెంటర్‌లో చేర్చాడు. అయినా ఫలితం దక్కలేదు. రోజూ తండ్రీకొడుకుల మధ్య మద్యం విషయంలో గొడవ జరుగుతూ ఉండేది. ఇదే క్రమంలో డబ్బుల కోసం తల్లిదండ్రులను ఆదర్శ్ వేధించేవాడు. ఓదశలో తల్లిని తిడుతూ దాడి చేశాడు. తీవ్రంగా గాయపడిన భార్యను జయరామయ్య ఆస్పత్రిలో చేర్పించి చికిత్స అందించాడు. ఇన్ని రోజులు కొడుకు వేధింపులను సహిస్తూ వచ్చిన తండ్రి.. చివరికి చంపేయాలని నిర్ణయానికి వచ్చాడు. శుక్రవారం రాత్రి కుమారుడిని తన తోటలోని చెట్టుకు కట్టేసి పెట్రోల్ పోసి నిప్పంటించి హత్య చేశాడు. దొడ్డబెళవంగల పోలీసులు జయరామయ్యను అరెస్టు చేసి కేసు దర్యాప్తు చేపట్టారు.

హోసూరు వార్తలు..

డ్యాం కాలువ పనుల పరిశీలన



నిర్మాణ పనులను పరిశీలిస్తున్న కలెక్టర్ శరయు

హోసూరు: క్రిష్ణగిరి జిల్లా ఎన్నేకల్ డ్యాం నుంచి చేపడుతున్న కుడి, ఎడమ కాల్వల నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ శరయు శనివారం పరిశీలించారు. ఎన్నేకల్ పుదూర్ సమీపంలో దక్షిణపెన్నానదికి అడ్డంగా నిర్మించిన డ్యాం నుంచి కుడి, ఎడమ కాల్వలను ఏర్పాటు చేసి రైతులకు సాగునీరందజేయాలని స్థానిక రైతులు కోరుతున్నారు. దీంతో ప్రభుత్వం డ్యాం కుడి, ఎడమ కాల్వల నిర్మాణానికి రూ. 233 కోట్ల నిధులను మంజూరు చేసింది. ఈ నిధులతో కాల్వల నిర్మాణ పనులు వేగవంతంగా జరుతున్నాయి. కాల్వల నిర్మాణం ద్వారా 33 చెరువులతో పాటు 3408 ఎకరాల భూమికి సాగునీరందుతుందని, దీనివల్ల 29942 మెట్రిక్ టన్నుల ఉత్పత్తిని దిగుబడిచేయవచ్చునని కలెక్టర్ తెలిపారు. నిర్మాణ పనుల్లో నాణ్యత పాటించి త్వరగా ముగించి ఆయకట్టు రైతుల వినియోగానికి తీసుకురావాలని సంబంధిత శాఖాధికార్లకు సూచించారు.

పంజాబ్ డ్రైవర్ ఆత్మహత్య

హోసూరు: భార్య విడాకులు తీసుకోవడంతో లారీ డ్రైవర్ ఆత్మహత్య చేసుకొన్న ఘటన సిఫ్‌కాట్‌లో జరిగింది. వివరాల మేరకు పంజాబ్ రాష్ట్రానికి చెందిన సుప్రీత్‌సింగ్ (35) లారీ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. రెండు రోజుల క్రితం హోసూరు ప్రాంతంలోని ఓ పరిశ్రమకు హెల్మెట్ల లోడుతో వచ్చాడు. ఆ రోజు రాత్రి అక్కడే బస చేసిన అతను ఉదయం శవంగా కనిపించాడు. సిఫ్‌కాట్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని కార్మికుల వద్ద విచారణ జరపగా సుప్రీత్ సింగ్ భార్య ఇటీవలే విడాకులు తీసుకుందని, ఆ బాధతో పురుగుల మందు తాగి ప్రాణాలు తీసుకున్నాడని చెప్పారు. శవాన్ని హోసూరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి కేసు నమోదు చేశారు.

రేషన్ బియ్యం పట్టివేత

సబ్‌ఇన్స్పెక్టర్ క్రిష్ణవేణి, పోలీసులు శనివారం వేకువ జాము రాయకోట– క్రిష్ణగిరి రోడ్డుపై వాహన తనిఖీలు నిర్వహించారు. ఈ సమయంలో వ్యాన్‌లో తరలిస్తున్న 1.5 టన్నుల బరువైన 36 బస్తాల రేషన్ బియ్యం పట్టుబడింది. క్రిష్ణగిరి సమీపంలోని చిన్నకొత్తూరు గ్రామానికి చెందిన వ్యాన్ డ్రైవర్ శరవణన్ (22)ని అరెస్ట చేశారు. బెల్లారంపల్లి చుట్టుప్రక్కల గ్రామాల్లో తక్కువ ధరకు రేషన్ బియ్యాన్ని కొనుగోలు చేసి కర్ణాటకకు తరలిస్తున్నట్లు తెలిసింది.

కామాంధునికి ఏడేళ్ల జైలు

క్రిష్ణగిరి: లైంగిక వేధింపులతో మహిళ పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న కేసులో ముద్దాయికి ఏడేళ్ల జైలు శిక్ష విధించారు. వివరాల మేరకు క్రిష్ణగిరి జిల్లా ఊత్తంగేరి తాలూకా సామలపట్టి పంచాయతీ బడదాసంబట్టి గ్రామానికి చెందిన 40 ఏళ్ల మహిళకు పెళ్లి జరిగి ముగ్గురు పిల్లలున్నారు. కూచ్చంబట్టి గ్రామానికి చెందిన బంధువు తిరుమల్ (48) లైంగికంగా వేధిస్తూ వచ్చాడు. 2021 డిసెంబరు 6న పొలం పనులు చేస్తున్న సమయంలో మహిళపై అత్యాచారానికి యత్నించాడు. దీంతో మహిళ జీవితంపై విరక్తి చెంది పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకుంది. ఈ ఘటనపై సామలపట్టి పోలీసులు కేసు నమోదు చేసుకొని తిరుమల్‌ను అరెస్ట్ చేశారు. ఈ కేసు క్రిష్ణగిరి కోర్టులో జరుగుతూ వచ్చింది. శుక్రవారం తుది విచారణ జరిపిన జడ్జి ఉమాదేవి... దోషికి ఏడేళ్ల జైలు శిక్ష విధిస్తూ తీర్పు చెప్పారు.

మారు తండ్రి దాష్టీకం.. బాలికకు గర్భం

హోసూరు: కూతురు వరసైన బాలికను కంటికి రెప్పలా కాపాడుకోవాల్సింది పోయి కామంతో కాటేశాడో కిరాతకుడు. హోసూరులో 12 ఏళ్ల బాలిక్పై అత్యాచారానికి పాల్పడి గర్భవతిని చేసిన మారు తండ్రిని పోలీసులు అరెస్ట్ చేశారు. హోసూరు ప్రాంతానికి చెందిన బాలిక అదే ప్రభుత్వ పాఠశాలలో 6వ తరగతి చదువుతోంది. తండ్రి గత కొద్ది సంవత్సరాల క్రితం మృతి చెందడంతో ఆమె తల్లి 29 ఏళ్ల కార్మికున్ని మరో పెళ్లి చేసుకొంది. ఈ నేపథ్యంలో గత కొద్ది రోజులుగా బాలిక కడుపునొప్పితో బాధపడుతూ వచ్చింది. విషయం తెలుసుకొన్న తల్లి ఆస్పత్రికి తీసుకెళ్లగా మూడు నెలల గర్భవతిగా ఉన్నట్లు తెలిపారు. ఆరా తీయగా మారు తండ్రి తరచూ అత్యాచారానికి పాల్పడినట్లు బాలిక చెప్పగా, తల్లి హోసూరు మహిళా పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని నిందితున్ని అరెస్ట్ చేశారు.

గిరిజన గ్రామానికి తారురోడ్డు



తారురోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న దృశ్యం

కెలమంగలం: ఎన్నో ఏళ్ల వినతుల తరువాత గ్రామానికి తారు రోడ్డు వస్తుండడంతో గిరిజన గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. తళి సమితి కుందుకోట గ్రామం నుంచి ఈరుశెట్టిఏరు గ్రామానికి సుమారు 3.50 కిలోమీటర్ల పొడవునా తారురోడ్డు ఏర్పాటు చేయాలని గిరిజన గ్రామ ప్రజలు చిరకాలంగా ప్రభుత్వాన్ని కోరుతూ వచ్చారు. స్పందించిన తళి యూనియన్ చైర్మన్ శ్రీనివాసరెడ్డి సంబంధిత శాఖాధికార్ల దృష్టికి తీసుకెళ్లి రూ. 1.18 కోట్ల నిధులను మంజూరు చేయించారు. ఆ నిధులతో శనివారం భూమిపూజ చేసి పనులు ప్రారంభించారు. పంచాయతీ అధ్యక్షులు భాగ్యలక్ష్మి, బీడీవో శ్రీనివాసమూర్తి, ఇంజనీర్ విమల, దివాకర్, రాజ, గిరీష్, స్వామి తదితరులు పాల్గొన్నారు.

రైళ్లకు రక్షణ 'కవచం'

రైళ్లు ఢీకొనకుండా కవచ్ వ్యవస్థ



- పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో రూపొందించిన భారత రైల్వే
- అత్యాధునికంగా ప్రపంచస్థాయి ప్రమాణాలతో ఏర్పాటు
- రెండు రైళ్లు ఎదురెదురుగా వస్తే ముందుగానే గుర్తింపు
- ఆటోమేటిక్ బ్రేకులతో కొద్ది దూరంలో రైళ్లు ఆగిపోతాయి
- ప్రస్తుతం దేశంలో 1,450 కిలోమీటర్ల మేరే కవచ్ రక్షణ
- 2024 నాటికి ఢిల్లీ–ముంబయి, ఢిల్లీ–హౌరా మార్గాల్లో విస్తరణ
- అనంతరం చెన్నై–హౌరా, చెన్నై–ముంబయి మార్గాల్లో ఏర్పాటు
- కిలోమీటర్‌కు 50 లక్షల వ్యయం

సాక్షి, అమరావతి: ఒడిశా రాష్ట్రంలో ఇటీవల కోర మాండల్ ఎక్స్‌ప్రెస్‌కు జరిగిన ఘోర ప్రమాదం రైల్వే చరిత్రలో పెద్ద మచ్చే. కవచ్ రక్షణ వ్యవస్థ ఉం డి ఉంటే ఈ ప్రమాదం జరిగి ఉండేది కాదన్న అభి ప్రాయాన్ని నిపుణులు వ్యక్తం చేశారు. రైళ్ల ప్రమా దాల నివారణకు భారత రైల్వే శాఖ రూపొందించిన ఈ కవచ్ వ్యవస్థ ఇప్పటికే దేశంలో కొన్ని ప్రాం తాల్లో ఉంది. దేశవ్యాప్తంగా కవచ్ రక్షణ వ్యవస్థను ఏర్పాటు చేయడానికి 15 ఏళ్లు పడుతుందని రైల్వే శాఖ నివేదిక వెల్లడించింది. స్వర్ణ చతుర్భుజి మార్గంలో 2028 నాటికి అందుబాటులోకి తెస్తామని తెలిపింది. స్వర్ణ చతుర్భుజిలోని చెన్నై – హౌరా మార్గంలో ఆంధ్రప్రదేశ్ ఉన్నందున రాష్ట్రం లో మరో ఐదేళ్లలో (2028నాటికి) కవచ్ వ్యవస్థ అందుబాటులోకి రానుంది.

స్వదేశీ పరిజ్ఞానంతో 'కవచ్'

సాంకేతిక, మానవ తప్పిదాలతో రెండు రైళ్లు ఒకే సమయంలో ఒకే ట్రాక్ మీదకు వస్తే ఢీకొనకుండా నివారించేందుకు రైల్వే రీసెర్చ్ డిజైన్స్– స్టాండర్డ్స్ ఆర్గనైజేషన్ 'కవచ్' పేరుతో ఆధునిక రక్షణ వ్యవ స్థను రూపొందించింది. పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో రైల్వే శాఖ రూపొందించిన ఈ వ్యవస్థను ఇప్పటికే విజయవంతంగా పరీక్షించింది. ప్రపంచస్థాయి ప్రమాణాలతో రూపొందించిన ఈ వ్యవస్థకు ఇంట ర్నేషనల్ ఎలక్ట్రో టెక్నికల్ కమిషన్ అందించే అత్యు త్తమ స్థాయి సేఫ్టీ ఇంటిగ్రిటీ లెవెల్ –4 (ఎస్ఐఎల్ 40) సర్టిఫికేషన్ కూడా రావడం విశేషం. దేశంలో రైళ్లు ఢీకొన్న ఘటనల్లో 89 శాతం ప్రమాదాలకు మానవ తప్పిదాలే కారణమని వెల్లడైంది. దాంతో శాస్త్రీయంగా అధ్యయనం చేసి 'యాంటీ కొల్లిషన్ పరికరాలను' రైల్వే శాఖ రూపొందించింది. దీనిని దక్షిణ మధ్య రైల్వే పరిధిలో పరీక్షించగా, పూర్తి సఫ లీకృతమైంది. దీంతో 'కవచ్'ను దేశవ్యాప్తంగా ఏర్పాటు చేస్తున్నారు. ఇప్పటివరకు దేశంలో కేవలం 1,450 కిలోమీటర్ల మేరే అందుబాటులోకి తెచ్చారు. ఇటీవలి కోరమాండల్ ఎక్స్‌ప్రెస్ దుర్ఘటనతో కవచ్ వ్యవస్థను దేశమంతా దశలవా రీగా విస్తరించేందుకు రైల్వే శాఖ ప్రణాళికను రూపొందించింది. అందుకోసం హెచ్‌బీఎల్ పవర్ సిస్టమ్స్ అనే సంస్థతో కలసి కవచ్ ప్రాజెక్టును చేపట్టినట్టు రైల్వే శాఖ తెలిపింది.

ఇదీ ప్రణాళిక..

- దేశంలో రైళ్ల రద్దీ అత్యధికంగా ఉండే స్వర్ణ చతుర్భుజి మార్గంలో కవచ్ వ్యవస్థను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. అందుకోసం కిలోమీ టర్‌కు రూ.50 లక్షల వ్యయంతో ఈ ప్రాజెక్టుకు రైల్వే శాఖ ఆమోదం తెలిపింది.
- స్వర్ణ చతుర్భుజి మార్గంలో మొదటగా ముం బయి–ఢిల్లీ, ఢిల్లీ–హౌరా రూట్‌లో కవచ్ వ్యవ స్థను నెలకొల్పుతారు. ఇప్పటికే రైల్వే శాఖ ఈ పనులు ప్రారంభించింది. ముంబయి – ఢిల్లీ 1,384 కి.మీ., ఢిల్లీ–హౌరా 1,454 కి.మీ. కలిపి మొత్తం 2,838 కి.మీ. మేర ఈ పనులను 2024 డిసెంబర్‌కు పూర్తి చేయాలన్నది లక్ష్యం.
- రెండో దశ కింద స్వర్ణ చతుర్భుజిలోని ఇతర మార్గాల్లో కవచ్ వ్యవస్థను ఏర్పాటు చేస్తారు. ఆం ధ్ర ప్రదేశ్ మీదుగా చెన్నై–హౌరా మార్గంలో కూడా కవచ్ వ్యవస్థను ఏర్పాటు చేస్తారు. చెన్నై –హౌరా, చెన్నై–బెంగళూరు–ముంబయి మార్గంలో 2024 డిసెంబర్‌లో పనులు ప్రారంభించి 2028నాటికి పూర్తి చేయాలని రైల్వే శాఖ భావిస్తోంది.
- ఆంధ్రప్రదేశ్ గుండా చెన్నై–హౌరా మార్గంలో మొత్తం 1,162 కి.మీ. మేర కవచ్ వ్యవస్థ ఏర్పాటు చేస్తారు. ఈ మార్గంలో కవచ్ వ్యవస్థ పనితీరును పర్యవేక్షించేందుకు విజయవాడ, విశాఖపట్నం, కటక్, బాలాసోర్‌లను ప్రధాన కేంద్రాలుగా గుర్తించారు.
- అనంతరం మూడో దశ కింద చెన్నై–ఢిల్లీ మార్గం లో మొత్తం 2,182 కి.మీ. మేర కవచ్ వ్యవస్థను నెలకొల్పుతారు.

కవచ్ పనిచేస్తుందిలా..

కవచ్ వ్యవస్థలో భాగంగా రైళ్లలో మైక్రో ప్రాసె సర్లు, గ్లోబల్ పొజిషనింగ్ వ్యవస్థ (జీపీఎస్), యాంటీ కొల్లిషన్ పరికరాలను ఏర్పాటు చేస్తారు. రైల్వే ట్రాక్‌లను కూడా ఈ పరిజ్ఞానం తో అనుసంధానిస్తారు. ఇస్రో ప్రవేశపెట్టిన ఉపగ్రహాల నుంచి ఈ పరికరాలు సిగ్నల్స్‌ను స్వీకరిస్తాయి. ఒకే ట్రాక్ మీదకు రెండు రైళ్లు ఒకేసారి పొరపాటున వస్తే మోడెమ్ సహాయం తో ఆటోమేటిగ్గా ఆ రెండు రైళ్లకు పరస్పరం సమాచారం చేరుతుంది. ఒక రైలు ప్రయాణి స్తున్న మార్గంలోనే మరో రైలు కూడా ఎదురుగా వస్తుంటే... నిర్ణీత దూరంలో ఉండగానే ఈ పరిక రాల ద్వారా గుర్తించొచ్చు. దాంతో వెంటనే రైలులో ఆటోమేటిక్ బ్రేకులు పడి రైలు నిలిచిపో తుంది. ఈ పరికరాలు మానవ తప్పిదాలను కూడా గుర్తించి నివారించేందుకు దోహదపడ తాయి. దాంతో రైళ్లు పరస్పరం ఢీకొనకుండా పూర్తిగా నివారించడం సాధ్యపడుతుంది.

అంగన్‌వాడీ కార్యకర్త ఆత్మహత్యా యత్నం ఓ నాటకం



ఆస్పత్రి బెడ్‌పై ఉన్న అంగన్‌వాడీ కార్యకర్తతో మాట్లాడుతున్న టీడీపీ నాయకులు రావి వెంకటేశ్వర రావు, వర్ల కుమార్‌రాజా

- తెర వెనుక హైడ్రామా నడిపిన టీడీపీ నాయకులు, ఎల్లో మీడియా
- ఆమె ఎలుకల మందు తాగలేదని ధ్రువీకరించిన వైద్యులు
- నివేదిక మార్చాలని వైద్యులకు బెదిరింపులు
- ససేమిరా అన్న వైద్యులు

గుడివాడ రూరల్: కృష్ణా జిల్లా పామర్రు నియోజక వర్గం పెదపారుపూడి మండలం గుర్విందగుంటలో అంగన్‌వాడీ కార్యకర్త ఆత్మహత్యాయత్నం నాటకమని తేలిపోయింది. వైఎస్సార్‌సీపీ నాయకుల ఒత్తిళ్లు, బెది రిస్తున్నారంటూ ఆమె చేసిన ఆరోపణలు అవాస్తవమని తేలింది. ఇదంతా ఎల్లో మీడియా, టీడీపీ నాయకులు ఆడించిన డ్రామా అని తేలిపోయింది. ఆమె ఎలుకల మందు తాగలేదని వైద్యులు ధ్రువీకరించారు.

జరిగిందిదీ..

అంగన్‌వాడీ కార్యకర్త అన్నపూర్ణ సక్రమంగా విధులు నిర్వర్తించడంలేదని, బాలలు, గర్భిణులు, బాలిం తలకు అందించాల్సిన పౌష్టికాహారాన్ని పక్కదారి పట్టిస్తున్నారని గ్రామ ప్రజలు ఎంపీటీసీకి ఫిర్యాదు చేశారు. దీంతో ఎంపీటీసీ, ఐసీడీఎస్ అధికారులు రెం డు రోజుల క్రితం అంగన్‌వాడీ కేంద్రంలో తనిఖీ చేశారు. కేంద్రంలో 11 మంది చిన్నారులకు కేవలం ఒక్కరే ఉండటంతోపాటు పౌష్టికాహారాన్ని పక్కదారి పట్టిస్తున్నట్లు నిర్ధారణ అయింది. ఉన్నతాధికారుల విచారణలోనూ ఇదే తేలింది. దీంతో సస్పెన్షన్ తప్ప దని భావించింది. ఈ విషయం తెలిసి అంగన్‌వాడీ సూపర్‌వైజర్ భర్త అయిన ఎల్లో మీడియా విలేకరి, టీడీపీ నాయకులు కలిసి కార్యకర్తతో ఆత్మహత్య డ్రామా ఆడించారు. వారి సూచన మేరకు ఆమె ఎలుకల మందు నోటికి పూసుకుని ఆసుపత్రిలో చేరిం ది. ఎంపీటీసీ వేముల మోహన్, వైఎస్సార్‌సీపీ నాయకుల వేధింపుల వల్లే ఆత్మహత్యకు పాల్పడ్డానని ఆరోపణలు చేసింది. దీనిని అడ్డుపెట్టుకొని ఎల్లో మీడియా, టీడీపీ నాయకులు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం పై బురదజల్లే ప్రయత్నం చేశారు. అయితే, ఆమెను వైద్యులు పరీక్షించి, ఎటువంటి ఎలుకల మందు సేవిం చలేదని నిర్ధారించారు. వైద్యం అవసరం లేదని చెప్పారు. దీంతో టీడీపీ నాయకులు కొందరు విలేకరులను వైద్యుల వద్దకు పంపించి నివేదిక మార్చాలని బెదిరించారు. వీరి బెదిరింపులకు భయపడని వైద్యులు ఆ నివేదికను పోలీసుల ద్వారా బయట పెట్టారు. దీంతో ఎల్లో మీడియా, టీడీపీ నాయకులు తోక ముడిచారు.

సోలార్ పవర్ ఉత్పత్తికి కొత్త నిబంధనలు

- వినియోగదారులు, విద్యుత్ పంపిణీ సంస్థలకు అనుకూలంగా మార్పులు
- ఇకపై ఎవరైనా సోలార్ రూఫ్‌టాప్‌ను ఎక్కడైనా వాడుకోవచ్చు
- ప్రమాదంగానీ, నష్టంగానీ వాటిల్లినప్పుడు డిస్‌కనెక్ట్ చేసేందుకు డిస్కంలకు అధికారం



సాక్షి, అమరావతి: పునరుత్పాదక విద్యుత్ ఉత్పత్తిని ప్రోత్సహించడంలో భాగంగా సోలార్ రూఫ్‌టాప్ సిస్టంను మరింతగా విస్తరించేందుకు ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి (ఏపీఈఆర్సీ) పలు కొత్త నిబంధనలు రూపొందించింది. వాటితో సమ గ్ర గ్రిడ్ ఇంటరాక్టివ్ సోలార్ రూఫ్‌టాప్ ఫోటోవోల్టా యిక్ సిస్టమ్ రెగ్యులేషన్–2023ను ప్రతిపాదించిం ది. సోలార్ రూఫ్‌టాప్ ఫోటోవోల్టాయిక్ ప్లాంట్లు, డిస్కంలు ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కారం గా, అందరికీ ఆమోదయోగ్యంగా ఈ నిబంధనలను రూపొందించినట్లు ఏపీఈఆర్సీ తెలిపింది. రాష్ట్రం లోని డిస్కంల పరిధిలో ఇన్‌స్టాల్ చేసిన, బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్స్ లేని అన్ని గ్రిడ్–ఇంటరాక్టివ్ సోలార్ రూఫ్‌టాప్ ఫోటోవోల్టాయిక్ సిస్టమ్‌లకు ఈ నిబంధనలు వర్తిస్తాయని వెల్లడించింది.

ఇవీ నిబంధనలు

- సోలార్ రూఫ్‌టాప్ సిస్టమ్‌ను ఏర్పాటు చేసు కునేవారికి డిస్కంలు నెట్ మీటరింగ్ సదుపా యాన్ని కల్పించాలి.
- గృహవిద్యుత్ వినియోగదారులు ఏర్పాటుచేసే రూఫ్‌టాప్ సిస్టమ్ ప్రాజెక్టు నుంచి 25 ఏళ్ల పాటు, వాణిజ్య, పారిశ్రామిక విద్యుత్ వినియోగ దారుల నుంచి 12 ఏళ్ల పాటు విద్యుత్ తీసుకు నేలా డిస్కంలు ఒప్పందం చేసుకుంటాయి.
- ఇంటరాక్టివ్ రూఫ్‌టాప్ సిస్టమ్‌ను ఇన్‌స్టాల్ చేయడానికి వినియోగదారుకు అర్హత ఉంది.
- సోలార్ రూఫ్‌టాప్ ఏర్పాటు చేసినవారే దాన్ని సురక్షితంగా చూసుకోవాలి. ఆపరేషన్, నిర్వ హణ బాధ్యత వహించాలి.
- ప్రమాదంగానీ, పంపిణీ వ్యవస్థకు ఏదైనా నష్టం గానీ వాటిల్లినప్పుడు తమ నెట్‌వర్క్ నుంచి సోలార్ నెట్‌వర్క్‌ను డిస్‌కనెక్ట్ చేసే హక్కు డిస్కంలకు ఉంటుంది. వాణిజ్య ఒప్పందం ద్వారా రూఫ్‌టాప్ సిస్టమ్‌ను ఏర్పాటు చేస్తే ఆ ఒప్పందం కాపీని డిస్కంలకు ఇవ్వాలి.
- అన్ని లిమిటెడ్ కంపెనీలు, ప్రభుత్వసంస్థలు, వ్యక్తులు, సంఘాలు, వినియోగదారులు సోలార్ రూఫ్‌టాప్ సిస్టమ్ ఏర్పాటుకు అర్హులే. ఎవరు ఎక్కడైనా పెట్టుకుని విద్యుత్‌ను వాడుకోవచ్చు, విక్రయించవచ్చు.

ఉన్నత విద్యా సంస్థలకు సరళంగా ర్యాంకింగ్ విధానం

- కేంద్రానికి ముసాయిదా నివేదిక ప్రతిపాదనలు
- అభిప్రాయం తెలపాలని అన్ని విద్యాసంస్థలకు ఆదేశం
- ఆ అభిప్రాయాలను అనుసరించి కొత్త విధివిధానాలు

సాక్షి, అమరావతి: దేశంలోని ఉన్నత విద్యా సంస్థ లకు ఇస్తున్న అక్రిడిటేషన్, ర్యాంకింగ్ విధానాన్ని సరళతరం చేయాలని కేంద్ర ప్రభుత్వం సంకల్పిం చింది. నేషనల్ బోర్డు ఆఫ్ అక్రిడిటేషన్, నేషనల్ అసెస్మెంటు అండ్ అక్రిడిటేషన్ కౌన్సిళ్లు దేశంలోని అన్ని ఉన్నత విద్యా సంస్థలకు వాటిలోని నాణ్యతా ప్రమాణాలను అనుసరించి ఏ, ఏ ప్లస్, ఏ ప్లస్ ప్లస్ తదితర కేటగిరీలుగా అక్రిడిటేషన్ (గుర్తింపు) ఇస్తున్నాయి. అలాగే బోధనా సిబ్బంది, మౌలిక సదుపాయాలు, నాణ్యమైన బోధన, ఉత్తీర్ణత తది తర అంశాలను అనుసరించి కేంద్ర విద్యా మం త్రిత్వ శాఖ ఏటా ర్యాంకులు ప్రకటిస్తోంది. నేషనల్ ఇన్‌స్టిట్యూషనల్ ర్యాంకింగ్ ఫ్రేమ్‌వర్క్ (ఎన్ఐఆర్ ఎఫ్) పేరిట ర్యాంకులు నిర్ణయిస్తున్నారు. అన్ని గుర్తింపులు, మంచి ర్యాంకులు ఉన్న సంస్థలకు అవ సరమైన నిధులు కూడా ఇస్తున్నారు. అయితే ఈ అక్రిడిటేషన్, ర్యాంకుల నిర్ణయం ప్రక్రియ సంక్లిష్ట మైనదిగా ఉండటంతో దేశంలోని అనేక ఉన్నత విద్యా సంస్థలు అక్రిడిటేషన్, ఎన్ఐఆర్ఎఫ్ ర్యాం కుల విషయంలో సమస్యలు ఎదుర్కొంటున్నాయి. నిర్ణీత అర్హతలు ఉన్నా కొన్ని ఉన్నత విద్యాసంస్థలు న్యాక్, ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకులకు నోచుకోవడం లేదు. దరఖాస్తు ప్రక్రియ మొదలు నిబంధనలన్నీ సంక్లిష్టంగా ఉన్నాయని ఉన్నత విద్యా సంస్థలు అనేక సంవత్సరాలుగా మొరపెడుతున్నాయి.

కమిటీ ఏర్పాటు..

ఈ నేపథ్యంలో ఈ సమస్యను పరిష్కరించడానికి కేంద్రం అడుగులు వేస్తోంది. ఐఐటీ కాన్పూర్ గవరి ్నంగ్ బోర్డు చైర్‌పర్సన్, ఐఐటీ కౌన్సిల్ స్టాండింగ్ కమిటీ చైర్మన్ అయిన డాక్టర్ కె.రాధాకృష్ణన్ అధ్యక్ష తన ఒక ఉన్నత స్థాయి కమిటీని గతంలో ఏర్పాటు చేసింది. జాతీయ విద్యా విధానం 2020 మార్గదర్శ కాలకు అనుగుణంగా అక్రిడిటేషన్, ర్యాంకింగ్ విధా నంలో సంస్కరణలను ప్రవేశపెట్టాలని ఈ కమిటీ అభిప్రాయపడింది. ఉన్నత విద్యా సంస్థల అక్రిడిటే షన్ ర్యాంకింగ్ కోసం సరళమైన, హేతుబద్ధమైన వ్యవస్థను అనుసరించాల్సిన అవసరాన్ని కమిటీ సూచించింది. ప్రస్తుతం అనుసరిస్తున్న పాత విధా నాల స్థానంలో సాంకేతికతతో నడిచే ఆధునిక వ్యవ స్థల ద్వారా అక్రిడిటేషన్, ర్యాంకింగ్ అమలు చేయాలని పేర్కొంది. అనేక చర్చల తర్వాత, కమిటీ తన ముసాయిదా నివేదికను ఇచ్చింది.

మైండ్ బ్లౌజ్‌ంగ్..!

- రవికెల డిజైన్లలో సరికొత్త రకాలు
- రంగు రాళ్ల పూసలతో కొత్త హంగులు
- చీర ఖరీదును మించిపోతున్న జాకెట్
- మహిళలకు ఉపాధిగా మారిన నయా ట్రెండ్



పిఠాపురం: ఒకప్పుడు ఫ్యాషన్ అంటే అర్బన్‌కే పరిమితం. కానీ కాలం మారింది. సరికొత్త ఫ్యాషన్లు ఇప్పుడు గ్రామీణ ప్రాంతాలనూ తాకుతు న్నాయి. కొత్త పుంతలు తొక్కిస్తున్నా న్నాయి. ముఖ్యంగా మహిళల వస్త్రాల విషయంలో ఎప్పటికప్పుడు కొత్త మార్పులు వస్తున్నాయి. వారి అభి రుచులకు అనుగుణంగా చీరలే కాదు రవిక(జాకె ట్)లూ కొత్త రూపాలను సంతరించుకుంటు న్నాయి. జాకెట్ వస్త్రం ఖరీదు సాధారణమైనా దానిని కుట్టు మిషను మీద తీర్చిదిద్దడానికి బోలెడు ఖర్చవుతోంది. రూ.వెయ్యి నుంచి నుంచి రూ. 10వేల వరకూ కుట్టు వ్యయం అవుతుందంటే విస్తు పోవల్సిందే. గతంలో చీరకు తగ్గ రంగు జాకెట్‌ను మాత్రమే ఎంపిక చేసుకునేవారు. ఇప్పుడు కొత్త హంగులు వచ్చాయి. రకరాల రంగు రాళ్లు, పూసలు, గాజు ముక్కలు, ధారాలతో కళ్లు మిరు మిట్లు గొలిపే కాంతులతో ఆకట్టుకుంటున్నాయి. శుభకార్యాలలో చీరల కంటే జాకెట్ల డిజైనింగుకే మగువలు అగ్రాసనమేస్తున్నారు.

మహిళలకు చేతినిండా పని

ప్రధాన నగరాలలో ఉన్నత వర్గాలకు మాత్రమే పరి మితమైన ఫ్యాషన్లు అన్ని వర్గాలకూ వ్యాపించాయి. గ్లోబలైజేషన్, ఇంటర్‌నెట్, సామాజిక మాధ్యమాల వల్ల ఫ్యాషన్లు ఇట్టే పై నుంచి కింది స్థాయికి చేరు కుంటున్నాయి. కొత్త డిజైన్లను మహిళలు ఎక్కువ ఇష్ట పడుతుండడంతో పల్లెల్లోన్లూ వీరి అభిరుచికి అద్దం పట్టేలా తయారీదారులు వస్తున్నారు. కొత్త డిజైన్లు తయారు చేయడానికి అధునాతన యంత్రా లను ఉపయోగిస్తున్నారు. కానీ కొంత వర్కు చేయ డానికి మహిళలు అవసరమవుతున్నారు. దీంతో వీరికి ఉన్న ఊళ్లోనే ఉపాధి అవకాశాలు మెరుగ య్యాయి. చేతి కుట్లు, పూసలు తొడగడం, జాకెట్లు త్రెడ్‌లు, మ్యాచింగ్, పూసలు, అద్దాలు అలంకరిం చడం వంటి పనులలో ఎక్కువ మంది ఉపాధి పొం దుతున్నారు. కాకినాడ, పిఠాపురం, తుని, పెద్దా పురం, సామర్లకోట తదితర ప్రాంతాల్లో భారీగా ఎంబ్రాయిడరీ వర్కు సెంటర్లు వెలిశాయి. వీటిలో చాలామంది హెల్పర్లుగా, డిజైనర్లుగా పని చేస్తున్నారు.

చీరను మించి పోతున్న జాకెట్టు ధర

రూ.100 నుంచి రూ.లక్ష వరకు చీరల ధర ఉంటే ఇప్పుడు జాకెట్టు వాటికి పోటీ పడుతోంది. చీర ధర కంటే డిజైన్‌ను బట్టి జాకెట్టు ధర రెండు మూడు రెట్లు పెరుగుతోంది. మగ్గం వర్కు మిషన్ ఎంబ్రా యిడరీ వర్కు, వైల్ డూయింగ్ వర్కు,కట్ వర్కులు, ఇలా ఎన్నో రకాల వర్కులు జాకెట్ ధరను పెంచేస్తున్నాయి. స్ప్రింగ్‌ను తలపించే జార్డోసీ గోల్డ్ సిల్వర్ దారంతో కుట్టే కుట్లకు ప్రత్యేక మార్కెట్ ఉంది. రకరకాల బీడ్స్ (పూసలు) స్టోన్స్‌తో తయారు చేసే షుగర్ బీడ్స్, సీడ్ బీడ్స్, జోర్డాన్ డైమండ్ స్టోన్స్, కుందన్ వర్కు,మిర్రర్ వర్కులలో మీనా ఔట్‌లైన్ వర్కు ప్రత్యేక ఆకర్షణగా ఉంటుంది. వీటి ఖరీదు రూ.500 నుంచి రూ.10 వేల వరకు ఉంది. ప్రత్యేక రంగు రాళ్లతో ఆర్డర్లు ఇచ్చి తయారు చేయించుకుంటే రూ.25 వేల నుంచి రూ.70 వేల వరకు ఖరీదు పెట్టాల్సిందే. ఆభ రణాలు వాడే జార్కన్ స్టోన్స్ డిజైన్లతో రూ.లక్ష వరకు జాకెట్‌కు వెచ్చించాలంటే విస్మయమే మరి.



డిజైన్ వర్కులను మిషన్‌పై తయారు చేస్తున్న మహిళలు

వర్కును బట్టి రేటు



డిజైన్లను బట్టి వర్కు ఉం టుంది. వర్కును బట్టి రేటు ఉంటుంది. డిజైన్లను బట్టి సమయం పడుతుంది. ఇవన్నీ రేటుపై ప్రభావం చూపిస్తాయి. ఎక్కువ డిజైన్లు ఉంటే ధర రూ.వేలల్లో ఉంటుంది. కొన్ని డిజైన్లకు 5 నుంచి 20 రోజులు పడుతుంది. మిష న్‌పై డిజైన్ కుట్టినా చాలా వర్కు చేతితో చేయాలి. మాదగ్గర సుమారు 20 మంది మహిళలు పని చేస్తుంటారు. నెల రోజులు ముందుగానే ఆర్డర్లు ఇస్తుంటారు. కలకత్తా నుంచి కార్మికులను తీసుకు వచ్చి డిజైన్లు తయారు చేయిస్తుంటాము.

– సరోజ, నీరజా ఎంబ్రాయిడరీ వర్కు యజమాని, పిఠాపురం

• బ్రాండ్ కోనసీమ

ఓ సోడా కొట్టవోయ్..

- దశాబ్దాలుగా సామాన్యుల దప్పిక తీరుస్తున్న గోలీ సోడా
- గ్యాస్ నీళ్లు గొంతు దిగితే ఆ మజాయే వేరు
- మన సీమలో ప్రత్యేక ఫ్లేవర్లతో తయారీ
- వీటికి ఇక్కడ ఎంతో డిమాండ్

సాక్షి, అమలాపురం: ఓ సోడా కొట్టవోయ్.. ఒకప్పుడు పల్లెలు, పట్టణాల్లో ఎక్కువగా వినిపించే మాట ఇది. పొలాల నుంచి అలసిసొలసి వచ్చిన రైతులు, కూలీలు, వాహనాలపై దూర ప్రాంతాల నుంచి వచ్చిన ప్రయాణీకు లకు దప్పిక తీర్చేది గోలీ సోడానే. గోలీ సోడా.. సోడా బుడ్డి.. గ్యాస్ సోడా.. ఇలా పేరేదైనా ఒకప్పుడు సామాన్యుడి దప్పిక తీర్చే పానీయం ఇది. గోలీ సీసాలో గ్యాస్‌తో కలగలిసిన నీళ్లు (కార్బొనేటెడ్ వాటర్) గొం **తులోకి దిగుతూంట కలిగే అనుభూతే వేరు. అందుకే గోలీ సోడా గమ్మత్తయిన ఎవర్‌గ్రీన్ పానీయం. సాఫ్ట్ డ్రింకులు వచ్చిన తరువాత వీటికి డిమాండ్ తగ్గింది. పాన్ షాపుల్లో కొంత మంది మాత్రమే సోడాలు విక్రయించేవారు. కాలం మారింది. సోడాకు పూర్వ వైభవం వచ్చింది. థమ్సప్, పెప్సీ తరహాలో గోలీ సోడా కూడా కార్పొరేట్ హంగులు** అద్దుకుంది. కొత్త రుచులతో పల్లెల్లో ఆబాలగోపాలాన్నీ ఆకట్టుకుంటోంది.



పళని స్వామి.. పద్దెనిమిది రకాల సోడాలు



పళని స్వామి షాపులో వివిధ రుచుల సోడాలు

అంబాజీపేట మండలం మాచవరానికి చెందిన వర్రే రామ కృష్ణ 'పళని స్వామి గోలీ సోడా' పేరుతో పాన్‌షాప్ నడు పుతున్నారు. గతంలో తమిళనాడు ప్రాంతంలో కొబ్బరి కార్మికునిగా పని చేసిన ఆయన కరోనా సమయంలో స్వగ్రా మానికి తిరిగి వచ్చారు. అంబాజీపేటలోని పి.గన్నవరం మెయిన్ రోడ్డును ఆనుకుని పాన్‌షాప్ ఆరంభించారు. తొలినాళ్లలో సాదా రకం, నిమ్మ సోడాలు మాత్రమే అమ్మేవారు. క్రమంగా సోడాను సరికొత్త రుచులతో అందించాలని నిర్ణయించారు. నీళ్ల సోడా, నిమ్మ, ద్రాక్ష, ఆరెంజ్, లెమన్, పైనాపిల్, సుగంధి, సిట్రా, వామ్, స్ట్రాబె ర్రీ, బ్లూబెర్రీ, మ్యాంగో, రోజ్, వాటర్ మిల న్, వెనిల్లా, కాలాకట్టా, గ్రీన్ ఆపిల్, నేరేడు రకాల ఫ్లేవర్లతో సోడాలు విక్రయిస్తున్నారు. సాధారణ రోజుల్లో 700 వరకూ సోడాలు అమ్మే రామకృష్ణ వేసవిలో 1,200 పైగా విక్ర యిస్తారు. 'ఒకదాని తరువాత ఒకటి కొత్త రుచితో సోడాలు తయారు చేసి అమ్మడం మొదలు పెట్టాను. ఇప్పుడమ్ముతున్న దాని కన్నా ఇంకా ఎక్కువ సోడాలు అమ్మే అవకాశముంది. కానీ కూలింగ్ సరిపోవడం లేదు. పూర్తి స్థాయి కూలింగ్ లేకపోతే సోడా రుచి ఉండదు' అని రామకృష్ణ చెప్పారు.



రామకృష్ణ

తోపుడు బండిపై.. 52 ఏళ్లుగా..

అంబాజీపేట మండలం కె.పెదపూడికి చెందిన దాసరి సత్యనారాయణ 52 ఏళ్లుగా తోపుడు బం డిపై గోలీ సోడాలు విక్రయిస్తూ జీవనోపాధి పొం దుతున్నారు. ఇప్పుడు వయస్సు 68 ఏళ్లు. కె.పె దపూడి, పుల్లేటికుర్రు, ఇరుసుమండ, ముక్కా మల, వ్యాఘ్రేశ్వరం గ్రామాల్లో రోడ్ల మీద బం డి తోసుకుంటూ వెళ్లి ఆయన సోడాలు విక్ర యించేవా రు. తొలి రోజుల్లో ఒక్కో సోడా పది పైసలకు అమ్మేవారు. ఇప్పు డు సాదా రూ.5, నిమ్మ సోడా రూ.8కి అమ్ముతున్నా రు. 'నేను సోడాలు అమ్మే గ్రామాల్లో సోడా బడ్డీలు న్నా నా దగ్గరే తాగేవారు. గతంలో రోజుకు ఎనిమి దిసార్లు తోపుడు బండి నింపి 560 వరకూ సోడాల అమ్మకాలు చేసిన రోజులు న్నాయి. వయస్సు పెరగడంతో ఇప్పుడు ఎక్కువ దూరం వెళ్లలేకపోతున్నాను' అని సత్యనారా యణ 'సాక్షి'కి చెప్పారు.



తోపుడు బండిపై సోడాలు విక్రయిస్తున్న సత్యనారాయణ

66 ఏళ్లుగా సిట్రా షోడా

పి.గన్నవరం మండలం నాగుల్లంక పేరు చెప్పగానే చాలా మందికి సిట్రా సోడా గుర్తుకు వస్తుంది. పి.గ న్నవరం – రాజోలు ప్రధాన రోడ్డును ఆనుకుని నాగుల్లంకలో ఉన్న దుర్గా కూల్‌డ్రింక్స్ అండ్ పాన్ షాపులో సిట్రా సోడాకు మంచి డిమాండ్ ఉంది. ఈ సోడాను కంకటాల నెరేళ్ల 1957లో ప్రారంభిం చారు. అప్పటి నుంచి అంటే.. సుమారు 66 ఏళ్లుగా వారు సిట్రా సోడాలు అమ్ముతున్నారు. తొలుత వీరు గోలీ సీసాల్లో సిట్రా షోడాలు విక్రయించగా, ఇప్పుడు మెషీన్‌తో తయారు చేస్తున్నారు. ప్రస్తుతం ఈ షాపును నెరేళ్ల కుమారులు శ్రీనివాస్, దుర్గా ప్రసాద్, ఈశ్వరరావు, సత్యనారాయణ నిర్వహిస్తున్నారు. 'సోడా అమ్మకాల విధానంలో మార్పు వచ్చినా.. ఫార్ములా పాతదే. రుచి కూడా అదే. అందుకే ఇన్నాళ్లయినా మా వద్ద డిమాండ్ తగ్గ లేదు' అని ఈశ్వరరావు చెప్పారు.



షాపు నిర్వాహకులు శ్రీనివాస్, దుర్గాప్రసాద్, ఈశ్వరరావు, సత్యనారాయణ

కార్పొరేట్ గోలీ సోడా



కార్పొరేట్ సోడాలు

శీతల పానీయాలనే కాదు.. గోలీ సోడాలను సైతం కొత్త రుచులతో మార్కెట్ చేస్తూండటం కార్పొరేట్ సంస్థలకు ఇప్పుడు నయా ట్రెండ్‌గా మారింది. పలువురు సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు, వ్యాపారులు ఇప్పుడు గోలీ సోడా అమ్మకాలు చేపడుతు న్నారు. నగరాలు, పట్టణాల్లోనే కాకుండా ఈ కార్పొరేట్ గోలీ సోడాలు పల్లెలకు సైతం వస్తున్నాయి. రకరకాల ఫ్లేవర్లతో వినియోగదా రులను ఆకర్షిస్తున్నాయి.

వైరల్

2043లో ఒక వానాకాలం

అదేమిటో...వర్షాకాలం రాగానే రోడ్లు మాట తప్పకుండా చెరువులు అవుతాయి. బైక్‌లేమో 'నేనేమైనా బోట్ అనుకున్నావా' అంటూ ముందుకు వెళ్లడానికి మొరాయిస్తాయి. వర్షాకాలంలో రోడ్లు, ట్రాఫిక్ సమస్యలను దృష్టిలో పెట్టుకొని స్క్రిప్ట్ రైటర్, డిజిటల్



క్రియేటర్ ప్రతీక్ అరోరా ఫ్యూచరిస్టిక్ రెయిన్‌వేర్, రోడ్ల చెరువులపైనా కూడా ఎలాంటి ఆటంకం లేకుండా దూసుకుపోయే అత్యాధునిక ఆటోల ఏఐ ఇమేజ్‌లను సృష్టించి 'ఇవి నిజమైతే ఎంత బాగుంటుంది!' అనిపించాడు.

సైన్స్-ఫిక్షన్, హారర్ ఎలిమెంట్స్‌ను ఏఐకి జోడించి 'ఔరా' అనిపిస్తున్నాడు ప్రతీక్.

'వానకాలంలో ముంబై రోడ్లు హారర్ సినిమాల్లా భయపెడతాయి. టెక్నాలజీతో కూడిన ప్రత్యేక దుస్తులు, ప్రత్యేక వాహనాలు ఉంటే తప్ప బయటికి రాలేని పరిస్థితి ఉంది. మీ ఇమేజీలు నిజం కావాలి' అంటూ నెటిజనులు స్పందించారు.



నువ్వే టమాటవైతే... దిగిరా దివి నుంచి భువికి దిగిరా...

టమాటా ధరలు ఆకాశంలో ఉండి ఆందోళన కలిగిస్తున్న మాట ఎలా ఉన్నా, చేతికి చిక్కని, అందనంత ఎత్తులో ఉన్న టమాటపై సోషల్ మీడియాలో వెల్లువెత్తుతున్న మీమ్స్ కడుపుబ్బా నవ్విస్తూ వైరల్ అవుతున్నాయి.

'మా ప్రేమని టమాటాలతో కొనలేరు' అంటాడు ఒక ప్రేమికుడు.

పోజ్ కొడుతున్న టమాటాను ఉద్దేశించి సాటి కూరగాయలు ఇలా అంటాయి...

'నడమంత్రపు సిరి అంటే ఇదే'

మరో మీమ్‌లో... పరుగు పందెంలో డీజిల్, పెట్రోల్‌లతో పాటు టమాట కూడా పాల్గొని నెంబర్‌వన్ స్థానంలో నిలిచి కాలరెగరేస్తోంది.



"ఉల్లిగడ్డ... కోస్తేనే కన్నీళ్లు వస్తాయి. అదేమిటో... టమాట పేరు వింటేనే కన్నీళ్లు వస్తున్నాయి."

ఇచ్చట రెక్కలు అద్దెకు ఇవ్వబడును

'నీలాగ నాకు పది చేతులు లేవు' అనే డైలాగ్ ఇక ముందు వినిపించవచ్చు. జపాన్‌లోని 'యూనివర్శిటీ ఆఫ్ టోక్యో' కు చెందిన ప్రొఫెసర్ మసహికో ఇనామి నేతృత్వంలోని పరిశోధక బృందం 'జీజై ఆర్మ్స్' పేరుతో వేరబుల్ రోబో ఆర్మ్స్‌ను తయారు చేసింది. డ్యాన్స్ లాంటి క్రియేటివ్ ఎక్స్‌ప్రెషన్ నుంచి రెస్క్యూ ఆపరేషన్స్ వరకు ఈ రోబో ఆర్మ్స్ ఉపయోగపడతాయి.

'జీజై' అంటే జపనీస్‌లో స్వాతంత్ర్యం, స్వయంప్రతిపత్తి అని అర్థం.

యసునరి అనే రచయిత రాసిన ఒక కథ చదివిన తరువాత ప్రొఫెసర్ మసహికో ఇనామికి 'వేరబుల్ ఆర్మ్స్' ఐడియా వచ్చింది. 'జీజై ఆర్మ్స్'కు సంబంధించిన ప్రోమో వీడియో వైరల్ అయింది



వధువు నెత్తి కొట్టుకుంది

పెళ్లిళ్లలో మోటు హాస్యాలు, స్నేహితుల ప్రాంక్‌లు శృతి మించుతున్నాయి. కొత్త కోడలు ఇంట్లో అడుగుపెట్టే సమయంలో వధూవరుల తలలను మెల్లగా తాడించాలనే సంప్రదాయం కేరళలో రభస సృష్టించింది. అల్లరి బంధువొకరు వధూవరుల తలలను పట్టి 'ఠాప్పు'మనిపించడంతో వధువు బేర్‌మంది.
ఈ వీడియో వైరల్ అయ్యేసరికి బంధువు పరార్ అయ్యాడు.
మహిళా కమిషన్ ఈ ఘటనను సుమోటోగా తీసుకుంది.
అత్తగారు కళ్లొత్తుకుంటూ ఇదంతా చూస్తూ కోడలితోపాటు నెత్తి కొట్టుకుంది.

మొన్నటి శుక్రవారం సాజిలా అనే అమ్మాయికి, సచిన్ అనే అబ్బాయికి పెళ్లి జరిగింది. ఊరు పాలక్కాడ్‌లోని పల్లస్సేనా అనే చిన్న పల్లె. ఇక వరుణ్ణి, వధువును ఇంట్లోకి ఆహ్వానించాలి. మన దగ్గర ఆ సమయంలో కొన్ని హాస్యాలు, పరాచికాలు నడిచినట్టే అక్కడ కూడా ఏవో చిన్న చిన్న సరదాలు ఉంటాయి. గుమ్మం ముందు నిలుచున్న వధువు సాజిలా, వరుడు సచిన్ బంధువులకు నమస్కారాలు పెట్టి ఇంట్లోకి అడుగు పెట్టే సమయంలో చిన్న సాంగెం బాకీ ఉండిపోయింది. అదేంటంటే వధువు, వరుడు ఒకరి తలను ఒకరు మెల్లగా తాడించుకోవాలి. కాని దీనికో సమే వారి వెనుక చేరిన ఒక అల్లరి బంధువు ఇద్దరి తలలూ పుచ్చుకుని ఠపీమనిపించాడు. ఇందుకు ఏ మాత్రం సిద్ధంగా లేని వధువు తారెత్తిపోయింది. కళ్ల ముందు చుక్కలు కనిపించి ఆ తర్వాత కన్నీటి చుక్కలు రాలి పడ్డాయి. శుభమా అంటూ అత్తారింట్లో కాలు పెడుతుంటే ఏమిటిది అని ఆ అమ్మాయి ఆ వీడియోని తన ఇన్‌స్టాలో పెట్టింది. అంతే.

క్షణాల్లో 20 లక్షల వ్యూస్ వచ్చాయి. కేరళ అంతా ఈ వీడియో ప్రచారమయ్యి 'ఇలాంటి సాంగేలు ఇంకా ఉన్నాయా' అని కొందరు, 'కుర్రాళ్ల ప్రాంక్‌లు శృతి మించుతున్నాయ'ని ఒకరు రకరకాలుగా కామెంట్లు పెట్టారు. గగ్గోలు రేగేసరికి ఆ తలలు కొట్టించిన బంధువు ఫోన్ స్విచ్ఛాఫ్ చేసి పరారయ్యాడు. జరిగిందేదో జరిగింది అనుకుందామనుకున్నా ఈ లోపు కేరళ మహిళా కమిషన్ రంగంలో దిగి సుమోటోగా ఈ ఉదంతాన్ని తీసుకుంది. 'వధువుకు ఎవరు ఇలాంటి బాధ కలిగించారో తేల్చండి' అని తాకీదులిచ్చింది. యూట్యూబ్ చానెళ్లు వధూవరుల వెంట పడ్డాయి. ప్రచారం కోసమో సానుభూతి కోసమో వధువు విపరీతంగా తల పట్టుకుని ఇంటర్వ్యూలు ఇస్తోంది. ఇవన్నీ చూస్తూ పాపం పెళ్లికొడుకు, పెళ్లికొడుకు తల్లి తల కొట్టుకుంటున్నారు.

ఇదొక్కటే కాదు పెళ్లిళ్లలో పిచ్చి పనులు చేయాలనుకునేవారు బాగా తయారయ్యారు. పర్యవసానాలు అర్థం చేసుకుని నవ వధూవరులను సంతోషంగా సౌకర్యంగా ఉంచడమే అందరూ చేయవలసిన పని.



భయం వద్దు మిత్రమా... కూల్‌గా తినుమా!

డైనింగ్ ఎటికేట్‌లో భాగంగా కొన్ని రెస్టారెంట్‌లలో, ఫంక్షన్‌లలో ఫోర్క్, నైఫ్‌లతో తినడం తప్పనిసరి అవుతుంది. అయితే అది అందరికీ సులభం కాకపోవచ్చు. పొరపాట్లు దొర్లవచ్చు. ఎవరైనా గమనిస్తున్నారేమో... అనే ఆలోచనతో కూడా భోజనాన్ని సరిగ్గా తినలేకపోవచ్చు.



'ఇదంతా ఎందుకు... ఫోర్క్, నైఫ్‌లతో సరియైన పద్ధతిలో ఎలా తినాలో నేర్చుకుంటే ఎలాంటి ఇబ్బంది ఉండదు' అంటూ ప్రముఖ బాలీవుడ్ నటి నీనా గుప్తా ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేసిన ట్యుటోరియల్ వీడియో వైరల్ అయింది.

ఈ వీడియోలో ఫోర్క్, నైఫ్‌లతో ఎలా తినాలో చూపించింది నీనా గుప్తా.

ఫ్లాష్‌బ్యాక్‌లోకి వెళితే...

ఒకప్పుడు నీనా కూడా ఫోర్క్, నైఫ్‌లతో తినడం రాక చాలా ఇబ్బంది పడేది. దీంతో పట్టుదలగా తినే పద్ధతిని నేర్చుకుంది.

'నాకైతే చేతులతో తినడమే ఇష్టం' అని నీనా గుప్తా చెప్పడం కొసమెరుపు.

'పవర్'ఫుల్ ఐపీయస్ ఆఫీసర్



మనం సాంకేతికంగా ఎంత వేగంగా దూసుకుపోతున్నా, కొన్ని ప్రాంతాలలో మాత్రం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే... అన్నట్లుగా ఉంది పరిస్థితి. ఉత్తర్‌ప్రదేశ్‌లోని బులంద్‌షహర్‌కు చెందిన 70 సంవత్సరాల నూర్జహాన్ ఇంట్లో ఒక్కసారి కూడా బల్బ్ వెలగలేదు.

ఆ ఇంటికి ఎలక్ట్రిసిటీ లేదు. విషయం తెలిసిన ఐపీయస్ ఆఫీసర్ అనుకృతిశర్మ వ్యక్తిగత చొరవ తీసుకొని ఆ ఇంటికి కరెంట్ తీసుకు వచ్చింది. బామ్మ కళ్లలో వెలుగులు నింపింది.

ఆ ఇంట్లో బల్బ్ వెలగడమే కాదు 'మీరు చల్లగా ఉండాలి' అంటున్నట్లుగా ఫ్యాన్ తిరగడం మొదలుపెట్టింది. దీంతో బామ్మ ముఖం సంతోషంతో వెలిగిపోయింది. అనుకృతిని ఆలింగనం చేసుకొని స్వీట్లు పంచింది.

'ఆమె ముఖంలో కనిపించిన సంతోషం నాకెంతో సంతృప్తిని ఇచ్చింది' అంటూ ఈ వీడియోను ట్విట్టర్‌లో పోస్ట్ చేసింది అనుకృతి.

అనుకృతి శర్మ దయాహృదయానికి నెటిజనులు జేజేలు చెప్పారు.

'బామ్మ ఇంట్లోనే కాదు జీవితంలోనూ వెలుగులు నిండాలి' అంటూ కామెంట్స్ పెట్టారు.

హెల్త్



నిరంతరం కాళ్లు కదిలిస్తూ ఉండే... రెస్ట్‌లెస్ లెగ్ సిండ్రోమ్!

కొందరిని గమనిస్తే... కుర్చీలో కూర్చుని కాళ్లు రెండూ కదుపుతూ ఉంటారు. వాళ్లు ఉద్దేశపూర్వకంగా చేయకపోయినా... అలా కదిలించడం వారికి ఇబ్బందిగానే ఉంటుంది. ఒకవేళ వారు బలవంతంగా దాన్ని నియంత్రించుకుంటే... అది వారికి అనీజీగా అనిపించి... కాసేపటి తర్వాత తమ ప్రమేయం లేకుండానే మళ్లీ కదిలించడం మొదలుపెడతారు. జనాభాలో దాదాపు 3 శాతం మందిలో ఇది ఉంటుంది. ఇలా కాళ్లు కదుపుతూ ఉండే సమస్యను 'రెస్ట్‌లెస్ లెగ్ సిండ్రోమ్' (ఆర్‌ఎల్‌ఎస్) అంటారు. చాలామందిలో ఉండే ఈ సమస్యపై అవగాహన కోసం ఈ కథనం.

కాళ్లు రెండూ అదేపనిగా కదుపుతూ ఉండే ఈ సమస్య కూర్చుని ఉన్నప్పుడు చాలా ఎక్కువగా కనిపిస్తుంటుంది. అంతే కాదు... ఇలాంటివారిని జాగ్రత్తగా గమనిస్తే... ఈ ధోరణి సాయంత్రాలూ, రాత్రి నిద్రకు ఉపక్రమించే సమయంలో ఎక్కువగా ఉంటుంది. వైద్య పరిభాషలో దీన్ని 'విల్లిస్ ఎక్‌బామ్ డిసీజ్' అని కూడా అంటారు. ఇది ఏ వయసువారిలోనైనా కనిపించినప్పటికీ... వయసు పెరుగుతున్న కొద్దీ ఇది కనిపించే అవకాశాలు పెరుగుతాయి. కొందరిలో ఇది ఎంత ఎక్కువ అంటే... వారి నిద్రకు సైతం ఇది అవరోధంగా మారుతుంది. కుటుంబ చరిత్రలో ఈ సమస్య ఉన్నవారి పిల్లల్లోని చాలామందిలో అనువంశికంగా ఈ సమస్య కనిపిస్తుంది.

కారణాలు: ఆందోళనకరమైన పరిస్థితులు ఎదురైనప్పుడు... త్వరగా ఉద్వేగాలకు లోనయ్యేవారు, అతిగా ఆందోళన పడేవారు, యాంగ్జైటీకి గురయ్యేవారిలో ఇది ఎక్కువగా కనిపిస్తుంది. దీర్ఘకాలిక ఒత్తిడికి గురయ్యేవారిలో ఇది ఎక్కువ. .

లక్షణాలు : ● కొందరిలో కాళ్లలో ఇబ్బంది పైకి పాకుతున్నట్లుగా అనిపిస్తుంది. ● కాళ్లు కదుపుతూ ఉంటారు. కాళ్లు కదపడం ఆపితే చాలా ఇబ్బందిగానూ, అలా కదుపుతుంటే హాయిగాను ఫీలవుతారు. ● ఇలా కదిపేవాళ్లలో రాత్రి నిద్రలో అకస్మాత్తుగా కాలి కండరాలు పట్టేస్తాయి. దాంతో అకస్మాత్తుగా నిద్రలేస్తారు. ఒక్కోసారి రాత్రంతా బాధపడతారు. తరచూ నిద్రాభంగాలు, దాంతో వచ్చిన నిద్రలేమితో జీవన నాణ్యత దెబ్బతింటుంది. ● ఈ లక్షణాలున్న కొందరిలో కాళ్లలాగే భుజాలూ కదపడం కనిపిస్తుంది. కానీ ఇది చాలా అరుదు.

చికిత్స / తగ్గడం ఎలా?

● కొందరిలో దానంతట అదే తగ్గిపోవచ్చు. మరికొందరిలో క్రమేణా పెరగవచ్చు. అయితే ఏదైనా కారణం వల్ల ఆర్‌ఎల్‌ఎస్ కనిపించినప్పుడు, ఆ కారకాన్ని తొలగిస్తే సమస్య కూడా తగ్గుతుంది. ● కొన్ని సందర్భాల్లో విటమిన్ – సి, డి, ఈ లోపాల వల్ల ఇది వచ్చిందని భావించినప్పుడు ఆ విటమిన్ మాత్రల్ని సూచిస్తారు. అవి ఆర్‌ఎల్‌ఎస్‌ను తగ్గిస్తాయని స్పష్టమైంది. ● విటమిన్–బి12 లోపం ఉన్నవారిలోనూ 'ఆర్‌ఎల్‌ఎస్' కనిపించడం సాధారణం. అందుకే ఈ సమస్యతో బాధపడే వారికి డాక్టర్లు విటమిన్–బి12 ఇంజెక్షన్లను సూచిస్తారు. ప్రమిపెక్సోల్, ప్రిగాబలిన్ వంటి మందులు మంచి ఫలితాలనిస్తాయి.

అపోహ...

వాస్తవం : ● రెస్ట్‌లెస్ లెగ్ సిండ్రోమ్‌ను కొందరు మానసిక సమస్యనూ, మెదడు లేదా నాడీమండల సమస్యగానూ భావిస్తారు. కానీ అది పూర్తిగా అపోహ మాత్రమే. కాకపోతే యాంగ్జైటీతో పాటు కొన్ని మానసిక సమస్యలు ఉన్నవారిలో ఇది కనిపిస్తుండటం అనే అంశమే ఈ అపోహకు తావిస్తోంది. అంతే తప్ప ఇది మెదడు, నాడీ సంబంధమైన సమస్య లేదా మానసిక సమస్య కాదు. ● కొంతమంది ఇది నరాల్లోని సమస్యగా భావిస్తారు. ఇది సరి కాదు.

నివారణ / నియంత్రణ

● రెస్ట్‌లెస్ లెగ్ సిండ్రోమ్ ఉన్నవారిలో హీమోగ్లోబిన్‌లో ఐరన్ లోపం ఉందేమో చెక్ చేసుకుని, ఒకవేళ ఉంటే దాన్ని భర్తీ చేయాలి. ● కెఫిన్ ఉండే పానీయాలకు దూరంగా ఉండాలి లేదా పరిమితంగా తీసుకోవాలి. ● క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం. ● కాళ్లు రెండూ గోరువెచ్చగా ఉన్న వేణ్నీళ్ల టబ్‌లో ఉంచి, మెల్లగా మసాజ్ చేయడం. ● సమస్య తీవ్రత ఉన్నవారు 'ఫుట్ ర్యాప్ లేదా వైబ్రేటింగ్ ప్యాడ్స్' వంటి ఉపకరణాలను డాక్టర్ల సూచన మేరకు వాడటం.



డాక్టర్ కె. శివరాజు
సీనియర్ ఫిజీషియన్

● హైడ్రడెనైటిస్ సపరేటివా

బాహుమూలాల్లో గడ్డలు!



కొందరికి బాహుమూలాల్లో బఠాణీ గింజ సైజు మొదలుకొని పిల్లలాడుకునే గోలీల సైజు వరకు ఎర్రటి గడ్డలు కనిపిస్తుంటాయి. నిజానికి ఇవి బాహుమూలాల్లో మాత్రమే ... కొందరిలో గజ్జల్లోనూ వస్తాయి. మహిళల్లో రొమ్ము మడతల్లోనూ రావచ్చు. సాధారణంగా రోమాంకురం ప్రాంతాల్లో, స్వేద గ్రంథి ఉన్నచోట వచ్చే ఈ గడ్డలు సాధారణంగా పెద్దగా ప్రాణాంతకం కాదు గానీ... చాలా ఇబ్బంది పెడతాయి. విపరీతమైన నొప్పిని కలగజేస్తాయి. చంకలు, గజ్జల వంటి చోట్ల సమస్య రావడంతో ఇది బయటకు పెద్దగా కనిపించకపోయినప్పటికీ... జనాభాలో దాదాపు నాలుగు శాతం వరకు దీనితో బాధపడతారని అంచనా.వైద్య పరిభాష లో ఈ సమస్యను 'హైడ్రడెనైటిస్ సపరేటివా' (సంక్షిప్తంగా హెచ్‌ఎస్) అంటారు. దీనిపై అవగాహన కోసమే ఈ కథనం.

హైడ్రడెనైటిస్ సపరేటివా అనే సమస్య ఎందుకు వస్తుందో ఇదమిత్థంగా తెలియకపోయినా... సాధారణంగా వెంట్రుకలు ఎక్కువగా ఉండే వారిలో, అధికంగా చెమటలు పట్టేవారిలో, కుటుంబ చరిత్రలో అప్పటికే ఈ సమస్య ఉన్నవారి పిల్లల్లో ఇది ఎక్కువగా వస్తున్న దాఖలాలు ఉన్నాయి. పురుషులతో పోలిస్తే మహిళల్లో ఈ సమస్య మూడింతలు ఎక్కువగా ఉంటుందని అధ్యయనాల్లో తేలింది. పైగా వాళ్లలో అదనంగా రొమ్ము మడతల్లోనూ వచ్చే అవకాశం ఉంది. యౌవనం (ప్యూబర్టీ) నుంచి 40 ఏళ్లలోపు ఈ సమస్య ఎక్కువగా వస్తుంటుంది. ఇన్‌ఫ్లమేషన్‌తో ఎర్రగా కనిపించే ఈ గడ్డలను చూస్తే... అది అంటుకుంటాయేమోనన్న ఆందోళన కలుగుతుంది. కానీ ఇది అంటువ్యాధి కానేకాదు.



డాక్టర్ స్వప్నప్రియ
సీనియర్ డర్మటాలజిస్ట్

'హైడ్రడెనైటిస్ సపరేటివా'కు దారితీసే మరికొన్ని కండిషన్స్

▸ మహిళల్లో స్రవించే ఈస్ట్రోజెన్, పురుషుల్లోని యాండ్రోజెన్ హార్మోన్లలో అసమతౌల్యత; ▸ పొగతాగే అలవాటు ▸ స్థూలకాయం

గడ్డలు వచ్చే మరికొన్ని ప్రదేశాలు...

పైన పేర్కొన్న చంకలు, గజ్జలు, రొమ్ముప్రాంతాలే కాకుండా... నడుము చుట్టూరా, లోతొడలు, పిరుదులు, మలద్వారం ప్రాంతంలోనే కాకుండా మెడ దగ్గర కూడా రావచ్చు.

లక్షణాలు...

▸ వెంట్రుక మొదట్లో స్వేదరంధ్రం దగ్గర నల్లటి మొటిమ (బ్లాక్‌హెడ్)లా వృద్ధి చెందడం.. ▸ బఠాణీ గింజ సైజులో గడ్డ వస్తుంది. మొదట ఒకటిగా మొదలై... తర్వాత వారాలు, నెలలు గడిచేకొద్దీ గుత్తుల్లా కనిపించవచ్చు. ▸ గడ్డ బాగా పెరిగాక ఒక్కోసారి పగిలి చీము, నెత్తురు స్రవించే అవకాశమూ ఉంది. ▸ ఇలా పగిలిన చోటి నుంచి చర్మం కింద సన్నటి దారుల్లా (టన్నెల్స్‌లా) ఏర్పడే అవకాశముంది. ఈ లక్షణాలన్నీ ఒక్కొక్కరిలో ఒక్కోలా కనిపిస్తాయి. కొంతమందిలో లక్షణాలు చాలా తక్కువగా ఉంటే, మరికొందరిలో తీవ్రంగా కనిపించవచ్చు. ఇది ప్రాణాంతకం కాకపోయినప్పటికీ తీవ్రమైన నొప్పి కలిగిస్తుంది. సమస్య తీవ్రత ఎక్కువగా ఉండటం, కదలడానికీ, కాళ్లు, చేతులు కదిలించడానికి ఇబ్బంది పడటం, ఒకే చోట గుత్తులు గుత్తులుగా రావడం, పగిలాక చారలు (స్కార్స్) ఏర్పడి నొప్పి, ఇబ్బందితో పాటు కాస్మటిక్‌గా అసహ్యంగా కనిపించినప్పుడు డర్మటాలజిస్ట్‌ను తప్పక సంప్రదించాలి.

అదనంగా వాడాల్సిన మరికొన్ని మందులు...

▸ ఇమ్యూనిటీని మెరుగుపరచేందుకు అడాలిముమాబ్ వంటి బయలాజికల్స్ వాడాల్సి ఉంటుంది. ▸ ఇన్ఫెక్షన్స్‌ను అరికట్టేందుకు ఓరల్ యాంటిబయాటిక్స్ వాడాల్సి వస్తుంది. ▸ వీటితో పాటు బొటాక్స్ ఇంజెక్షన్లతోనూ, లేజర్ హెయిర్ రిమూవల్ ప్రక్రియలతోనూ, లేజర్ చికిత్సల ద్వారా కూడా చికిత్సలు అందించాల్సి వస్తుంది.

హెచ్‌ఎస్‌తో కనిపించే ఇతర దుష్ప్రభావాలు...

▸ రిపీటెడ్ ఇన్ఫెక్షన్స్ ▸ మలద్వారం వద్ద గడ్డలు వచ్చినప్పుడు ఫిస్టులా వంటి కండిషన్లకు దారితీయవచ్చు.

చికిత్స: ఇది పూర్తిగా తగ్గిపోవడానికి నిర్దిష్టంగా చికిత్స లేదుగానీ... నియంత్రణకు, ఇబ్బంది/నొప్పి తగ్గించడానికి మందులు వాడాల్సి ఉంటుంది. సమస్య తీవ్రతనూ, ఇబ్బంది ఉన్న చోటిని బట్టి డాక్టర్లు మందులు సూచిస్తారు. ఉదాహరణకు... ▸ చర్మరక్షణ (స్కిన్ కేర్)కు... ▸ బాగా చెమటలు పట్టేవారిలో యాంటిపెరిస్పిరెంట్స్ ▸ సమస్య వచ్చిన చోట శుభ్రం చేసేందుకు యాంటిసెప్టిక్ వాష్ ▸ ఇన్‌ఫ్లమేషన్‌ను తగ్గించేందుకు విటమిన్–ఏ వంటి వాటిని సూచించాల్సి ఉంటుంది.

నొప్పి నివారణకు...

▸ నొప్పిని తగ్గించేందుకు నొప్పి నివారణ మందులు (పెయిన్ కిల్లర్స్) ▸ గడ్డలు పగిలిన చోట ఇన్ఫెక్షన్స్ నివారించేందుకు యాంటిబయాటిక్స్ ▸ వేడి కాపడం పెట్టడం

'హైడ్రడెనైటిస్ సపరేటివా' నివారణ ఇలా...

హెచ్‌ఎస్ నివారణ కోసం సూచనలు... ▸ ఆహార నియమాల్లో భాగంగా చాకెట్లు, స్వీట్లు, వేపుళ్ల (ఫ్రైడ్ ఫుడ్స్), జంక్‌ఫుడ్స్ తగ్గించుకోవడం మంచిది. ▸ బాగా చెమటలు పట్టే గుణం ఉన్నవారు చెమటలు తగ్గించుకునేందుకు వీలుగా ఎప్పుడూ చల్లటి చోట్ల ఉండాలి. ఇందుకు వీలుగా వదులుగా ఉండే దుస్తులు ధరించాలి. ▸ స్థూలకాయులు, ఎక్కువ బరువున్నవారు ఎత్తుకు తగినట్లుగా బరువు ఉండేలా నియంత్రించుకోవాలి. ▸ పొగతాగే అలవాటు ఉన్నవారు తక్షణం ఆ అలవాటు మానేయాలి. మద్యం కూడా మానేయడం అవసరం.

మెడి టిప్

మోచేయి నొప్పా?... ఇలా చేసి చూడండి!



మోకాలి నొప్పిలాగే మోచేతికీ నొప్పి రావచ్చు. ఏదైనా పనిచేసే సమయంలో లేదా ఆటలాడేటప్పుడు, అలాగే హైపర్ ఎక్స్‌టెండెడ్ ఎల్బో, తగిలిన చోటే దెబ్బతగలడం వంటి సమస్యలతో మోచేయి నొప్పి రావడం మామూలే. పురుషులతో పోలిస్తే ఇంటి పనులు ఎక్కువగా చేసే మహిళల్లో మోచేతి నొప్పి సాధారణం.

మోచేతి నొప్పికి కొన్ని పరిష్కారాలివి... ● ఆటలాడటం లేదా ఏదైనా పనిచేయడం వల్ల మోచేతి నొప్పి వచ్చి, దాన్ని వంచినప్పుడు నొప్పి పెరుగుతున్నా లేదా ఆ గాయం తాజాది (1 – 2 వారాలదైతే) ఐస్ ప్యాక్ పెట్టడం ద్వారా నొప్పి నుంచి ఉపశమనం పొందవచ్చు. రోజుకు రెండు నుంచి మూడుసార్లు ఐస్ ప్యాక్ పెట్టవచ్చు. ● నొప్పి మరీ ఎక్కువగా ఉంటే వేణ్నీళ్ల కాపడం పెట్టవచ్చు. ● మోచేతి నొప్పి ఉన్నప్పుడు మోచేతి మీద ఎక్కువ బలం పడే వ్యాయామాలు చేయకూడదు. ఉదాహరణకు స్పోర్ట్స్ / బరువులు ఎత్తడం ద్వారా చేసేవి వద్దు. కానీ స్ట్రెచింగ్ వ్యాయామాలు మంచిది. వీటివల్ల త్వరగా ఉపశమనం పొందవచ్చు. ● నొప్పి రెండు వారాలకు పైగా కొనసాగితే తప్పనిసరిగా వైద్య నిపుణులను సంప్రదించాలి.



ఆసియా క్రీడలకు భారత బాక్సింగ్ జట్ల ప్రకటన

వచ్చే ఏడాది జరిగే పారిస్ ఒలింపిక్స్‌కు తొలి క్వాలిఫయింగ్ టోర్నీ అయిన ఆసియా క్రీడల్లో పాల్గొనే భారత బాక్సింగ్ మహిళల, పురుషుల జట్లను శనివారం ప్రకటించారు. ఆసియా క్రీడలు సెప్టెంబర్ 23 నుంచి అక్టోబర్ 8 వరకు చైనాలోని హాంగ్జౌ నగరంలో జరుగుతాయి. **భారత మహిళల జట్టు:** నిఖత్ జరీన్ (51 కేజీలు), ప్రీతి (54 కేజీలు), పర్వీన్ (57 కేజీలు), జాస్మిన్ (60 కేజీలు), అరుంధతి (66 కేజీలు), లవ్లీనా బొర్గోహైన్ (75 కేజీలు). **భారత పురుషుల జట్టు:** దీపక్ (51 కేజీలు), సచిన్ సివాచ్ (57 కేజీలు), శివ థాపా (63.5 కేజీలు), నిశాంత్ దేవ్ (71 కేజీలు), లక్ష్య చహర్ (80 కేజీలు), సంజీత్ (92 కేజీలు), నరేందర్ (ప్లస్ 92 కేజీలు).



ఫైనల్లో భారత్

బెంగళూరు: దక్షిణాసియా ఫుట్‌బాల్ చాంపియన్‌షిప్ (శాఫ్)లో భారత జట్టు తొమ్మిదో టైటిల్‌కు విజయం దూరంలో నిలిచింది. శనివారం జరిగిన సెమీఫైనల్లో సునీల్ ఛెత్రి కెప్టెన్సీలోని టీమిండియా 'పెనాల్టీ షూటౌట్'లో 4–2తో లెబనాన్ జట్టును ఓడించింది. మంగళవారం జరిగే ఫైనల్లో కువైట్ జట్టుతో భారత్ తలపడుతుంది. మరో సెమీఫైనల్లో కువైట్ 1–0తో బంగ్లాదేశ్‌పై గెలిచింది. లెబనాన్‌తో జరిగిన సెమీఫైనల్లో నిర్ణీత సమయం వరకు రెండు జట్లు ఖాతా తెరువలేకపోయాయి. అదనపు సమయంలోనూ గోల్స్ నమోదు కాలేదు. దాంతో విజేతను నిర్ణయించడానికి 'షూటౌట్'ను నిర్వహించారు. 'షూటౌట్'లో భారత్ తరఫున వరుసగా సునీల్ ఛెత్రి, అన్వర్ అలీ, మహేశ్ సింగ్, ఉదాంత సింగ్ గోల్స్ చేశారు. లెబనాన్ తరఫున మాతూక్ తొలి షాట్‌ను భారత గోల్‌కీపర్ గుర్‌ప్రీత్ సింగ్ సంధూ నిలువరించాడు. ఆ తర్వాత వాలిద్, సాదిక్ గోల్స్ చేయగా... బదర్ కొట్టిన నాలుగో షాట్ బయటకు వెళ్లడంతో భారత విజయం ఖరారైంది. గతంలో భారత్ 1993, 1997, 1999, 2005, 2009, 2011, 2015, 2021లలో విజేతగా నిలిచింది.

సెమీస్‌లో శ్రీజ జోడీ ఓటమి

జాగ్రెబ్ (క్రొయేషియా): వరల్డ్ టేబుల్ టెన్నిస్ (డబ్ల్యూటీటీ) జాగ్రెబ్ కంటెండర్ టోర్నీలో భారత్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్న తెలంగాణ అమ్మాయి ఆకుల శ్రీజ పోరాటం ముగిసింది. శనివారం జరిగిన మహిళల డబుల్స్ సెమీఫైనల్లో శ్రీజ–దియా చిటాలె (భారత్) ద్వయం 8–11, 8–11, 8–11తో జీహీ జియోన్–షిన్ యుబిన్ (దక్షిణ కొరియా) జంట చేతిలో ఓటమి పాలైంది.



విండీస్... హతవిధి!

తొలిసారి వన్డే ప్రపంచకప్ టోర్నీకి దూరం

- క్వాలిఫయింగ్‌లోనే నిష్క్రమణ
- 'సూపర్ సిక్స్'లో స్కాట్లాండ్ చేతిలో ఓటమి

వెస్టిండీస్... ప్రపంచ క్రికెట్‌ను శాసించిన జట్టు. కరీబియన్ బౌలింగ్ అంటేనే బ్యాటర్లు బెంబేలెత్తేవారు. తొలి రెండు ప్రపంచకప్ (1975, 1979) టోర్నీలను ఎదురేలేకుండా గెలుచుకుంది. మూడో ప్రపంచకప్‌లో రన్నరప్‌గా నిలిచింది. అయితే ఇది గతం. ఇంతటి ఘన చరిత్ర కలిగిన జట్టు ఇప్పుడు భారత్‌కు రావడం లేదన్నది వర్తమానం. అంటే వన్డే ప్రపంచకప్‌కు కరీబియన్ జట్టు దూరమైంది. క్వాలిఫయింగ్ దశలోనే ఇంటికెళ్లనుంది. ఇది విండీస్ అభిమానులకే కాదు... క్రికెట్ విశ్లేషకులకు పెద్ద షాక్!



కైల్ మేయర్స్ బౌల్డ్

హరారే: వెస్టిండీస్ ప్రపంచకప్ ముచ్చట జింబాబ్వేలో జరుగుతున్న క్వాలిఫయర్స్‌లోనే ముగిసిపోయింది. వన్డే మెగా టోర్నీలో ఆడే అర్హత కోల్పోయింది. 'సూపర్ సిక్స్' దశలో స్కాట్లాండ్ చేతిలో పరాభవంతో కరీబియన్ జట్టు నిష్క్రమణ అధికారికంగా ఖరారైంది. శనివారం జరిగిన కీలక మ్యాచ్‌లో స్కాట్లాండ్ ఏడు వికెట్ల తేడాతో విండీస్‌పై ఘనవిజయం సాధించింది. మొదట బ్యాటింగ్‌కు దిగిన వెస్టిండీస్ 43.5 ఓవర్లలో 181 పరుగులకే కుప్పకూలింది. టాపార్డర్‌లో బ్రాండన్ కింగ్ (22 బంతుల్లో 22; 5 ఫోర్లు) రెండు పదుల స్కోరు చేస్తే మిగతా ఇద్దరు చార్లెస్ (0), బ్రూక్స్ (0) ఖాతానే తెరువలేదు. కెప్టెన్ షై హోప్ (13), కైల్ మేయర్స్ (5) చెత్తగానే ఆడారు. 60 పరుగులకే టాప్–5 వికెట్లను కోల్పోయిన విండీస్ కష్టాల్లో పడింది. ఈ దశలో నికోలస్ పూరన్ (43 బంతుల్లో 21; 2 ఫోర్లు) పెద్దగా మెప్పించలేదు. షెఫర్డ్ (43 బంతుల్లో 36; 5 ఫోర్లు)తో కలిసిన హోల్డర్ (79 బంతుల్లో 45; 3 ఫోర్లు, 1 సిక్స్) వికెట్ల పతనాన్ని అడ్డుకున్నాడు. ఏడో వికెట్‌కు 77 పరుగులు జోడించి ఆదుకున్నాడు. స్కాట్లాండ్ బౌలర్లలో మెక్‌ములెన్ 3, క్రిస్ సోల్, మార్క్‌వాట్, క్రిస్ గ్రీవ్స్ తలా 2 వికెట్లు తీశారు. అనంతరం లక్ష్యఛేదనకు దిగిన స్కాట్లాండ్ 43.3 ఓవర్లలో మూడే వికెట్లు కోల్పోయి 185 పరుగులు చేసి గెలిచింది. ఓపెనర్ మాథ్యూ క్రాస్ (107 బంతుల్లో 74 నాటౌట్; 7 ఫోర్లు), మెక్‌ములెన్ (106 బంతుల్లో 69; 8 ఫోర్లు, 1 సిక్స్) రెండో వికెట్‌కు 125 పరుగులు జోడించి విండీస్ 'కప్' రాతను కాలరాశారు.

కరీబియన్‌కు ఎందుకీ దుస్థితి

జింబాబ్వేకు వచ్చిన వెస్టిండీస్ జట్టులోని సభ్యుల్లో ప్రపంచకప్‌కు అర్హత సాధించాలి... భారత్‌కు వెళ్లాలి అన్న కసి, పట్టుదల కనిపించనే లేదు. అవే ఉంటే ఫీల్డింగ్ ఇంత ఘోరంగా చేయరు. బౌలింగ్ ఎంత పేలవం అంటే... నెదర్లాండ్స్‌తో కీలకమైన సూపర్ ఓవర్లో బౌండరీలు దాటే ఆరు బంతులు (4, 6, 4, 6, 6, 4; హోల్డర్ బౌలర్) వేయరు. నిలకడలేని బ్యాటింగ్‌తో ఆడరు. ఇలా అన్ని రంగాల్లో చెత్త ప్రదర్శన వల్లే రెండుసార్లు 'విజేత' తాజా 'అనర్హత' అయ్యింది. ఇప్పుడు మిగతా 'సూపర్ సిక్స్' దశలో ఒమన్, శ్రీలంకలతో ఆడి ఇంటికెళ్లిపోవడమే మిగిలింది. వెస్టిండీస్ అంటేనే ఒకప్పుడు అరివీర భయంకర బౌలర్లు, దంచికొట్టే బ్యాటింగ్ ఆజానుబాహులు గుర్తొచ్చేవారు. కానీ ప్రస్తుతం నామమాత్రంగా జాతీయ జట్టుకు ఆడే ఆటగాళ్లు... ఫ్రాంచైజీ లీగ్‌ల్లో మాత్రం మెరిపించే వీరులు కనబడుతున్నారు. విండీస్ బోర్డు కుమ్ములాటలు, ఆటగాళ్ల మ్యాచ్ ఫీజులపై తరచూ పేచీలతో స్టార్ ఆటగాళ్లంతా టీమ్ స్పిరిట్ మరిచి వ్యక్తిగతంగా కలిసొచ్చే టి20 లీగ్‌లపై కష్టపడటం నేర్చారు. దీంతో అసలైన సంప్రదాయ క్రికెట్ (టెస్టు), పరిమిత ఓవర్ల ఆట (వన్డే)లను పట్టించుకోవడం మానేశారు. జట్టుగా పట్టుదలతో ఆడటం అనే దాన్నే మర్చిపోయారు. ఇప్పుడు కరీబియన్ ఆటగాళ్లంతా ఐసీసీ తయారు చేసిన భవిష్యత్ పర్యటనల కార్యక్రమం (ఎఫ్‌టీపీ)ను పూర్తి చేస్తున్నారు. కానీ విండీస్ భవిష్యత్తుకు అవసరమైన షెడ్యూల్‌ను ఎప్పుడో పక్కన బెట్టేశారు. అందువల్లే వెస్టిండీస్ జట్టుకు ఈ దుస్థితి దాపురించింది.

నీరజ్ మెరిసె...

- వరుసగా రెండో డైమండ్ లీగ్ టోర్నీలో అగ్రస్థానం



లుసాన్ (స్విట్జర్లాండ్): ఒలింపిక్ చాంపియన్, భారత స్టార్ అథ్లెట్ నీరజ్ చోప్రా మరోసారి మెరిశాడు. ప్రతిష్టాత్మక డైమండ్ లీగ్ సిరీస్‌లో భాగంగా తాను బరిలోకి దిగిన రెండో టోర్నీలోనూ అగ్రస్థానాన్ని సంపాదించాడు. లుసాన్‌లో జరిగిన సీజన్‌లోని ఆరో డైమండ్ లీగ్ మీట్‌లో 25 ఏళ్ల నీరజ్ టైటిల్ గెల్చుకున్నాడు. గాయం కారణంగా నెలరోజులపాటు విశ్రాంతి తీసుకున్న నీరజ్‌కు ఈ మీట్‌లో ఐదో ప్రయత్నం ప్రదర్శన మొదటి స్థానాన్ని ఖరారు చేసింది. ఐదో ప్రయత్నంలో నీరజ్ జావెలిన్‌ను 87.66 మీటర్ల దూరం విసిరాడు. 'ఫౌల్ త్రో'తో మొదలుపెట్టిన భారత స్టార్ రెండో ప్రయత్నంలో జావెలిన్‌ను 83.52 మీటర్లు... మూడో ప్రయత్నంలో 85.04 మీటర్లు విసిరాడు. అనంతరం నాలుగో ప్రయత్నం 'ఫౌల్'కాగా, ఆరో ప్రయత్నంలో జావెలిన్ 84.15 మీటర్ల దూరం వెళ్లింది. జూలియన్ వెబెర్ (జర్మనీ; 87.03 మీటర్లు) రెండో స్థానంలో, జాకుబ్ వాద్లెచ్ (చెక్ రిపబ్లిక్; 86.13 మీటర్లు) మూడో స్థానంలో నిలిచారు. డైమండ్ లీగ్ సిరీస్‌లో భాగంగా మొత్తం ఏడు మీట్‌లలో జావెలిన్ త్రో ఈవెంట్ ఉంది. ఏడు మీట్‌ల తర్వాత టాప్–8లో నిలిచిన వారు సెప్టెంబర్ 16, 17 తేదీల్లో అమెరికాలోని యుజీన్‌లో జరిగే గ్రాండ్ ఫైనల్స్‌కు అర్హత సాధిస్తారు. లుసాన్ మీట్‌లో టైటిల్ నెగ్గిన నీరజ్ ప్రస్తుతం 16 పాయింట్లతో అగ్రస్థానంలో ఉన్నాడు. ఈనెల 21న మొనాకోలో జరిగే డైమండ్ లీగ్ మీట్‌కు దూరంగా ఉండాలని నిర్ణయం తీసుకున్న నీరజ్ ఆగస్టులో జరిగే ప్రపంచ అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్‌లో బరిలోకి దిగుతాడు. లుసాన్ డైమండ్ లీగ్ మీట్‌లో లాంగ్‌జంప్ ఈవెంట్‌లో పాల్గొన్న భారత అథ్లెట్ శ్రీశంకర్ 7.88 మీటర్ల దూరం దూకి ఐదో స్థానంలో నిలిచాడు.

సెమీస్‌లో నార్త్, సెంట్రల్ జోన్

బెంగళూరు: దులీప్ ట్రోఫీ క్రికెట్ టోర్నీలో నార్త్ జోన్, సెంట్రల్ జోన్ జట్లు సెమీఫైనల్లోకి దూసుకెళ్లాయి. శనివారం ముగిసిన క్వార్టర్ ఫైనల్స్‌లో నార్త్ జోన్ 511 పరుగుల తేడాతో నార్త్ ఈస్ట్ జోన్ జట్టుపై... సెంట్రల్ జోన్ 170 పరుగుల తేడాతో ఈస్ట్ జోన్ జట్టుపై విజయం సాధించాయి. ఈనెల 5 నుంచి జరిగే సెమీఫైనల్స్‌లో సౌత్ జోన్‌తో నార్త్ జోన్; వెస్ట్ జోన్‌తో సెంట్రల్ జోన్ తలపడతాయి. సెంట్రల్ జోన్‌తో జరిగిన మ్యాచ్‌లో 300 పరుగుల లక్ష్యాన్ని ఛేదించడానికి బరిలోకి దిగిన ఈస్ట్ జోన్ రెండో ఇన్నింగ్స్‌లో 41.2 ఓవర్లలో 129 పరుగులకే కుప్పకూలింది. ఎడంచేతి వాటం స్పిన్నర్ సౌరభ్ కుమార్ 64 పరుగులిచ్చి 8 వికెట్లు పడగొట్టి సెంట్రల్ జోన్ విజయంలో కీలకపాత్ర పోషించాడు. నార్త్ జోన్‌తో మ్యాచ్‌లో 666 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన నార్త్ ఈస్ట్ జోన్ 47.5 ఓవర్లలో 154 పరుగులకు ఆలౌటైంది. నార్త్ జోన్ బౌలర్లలో పుల్కిత్ నారంగ్ నాలుగు, నిశాంత్ రెండు వికెట్లు పడగొట్టారు.



సౌరభ్



యూకీ బాంబ్రీకి తొలి ఏటీపీ డబుల్స్ టైటిల్

మలోర్కా (స్పెయిన్): భారత అగ్రశ్రేణి టెన్నిస్ ప్లేయర్ యూకీ బాంబ్రీ తన కెరీర్‌లో తొలి ఏటీపీ టోర్నీ టైటిల్ సాధించాడు. మలోర్కా చాంపియన్‌షిప్ ఏటీపీ–250 టోర్నీలో యూకీ బాంబ్రీ (భారత్) –లాయిడ్ హారిస్ (దక్షిణాఫ్రికా) ద్వయం విజేతగా నిలిచింది. పురుషుల డబుల్స్ ఫైనల్లో యూకీ–హారిస్ జోడీ 6–3, 6–4తో రాబిన్ హాస్ (నెదర్లాండ్స్)–ఒస్వాల్డ్ (ఆస్ట్రియా) జంటను ఓడించింది. విజేతగా నిలిచిన యూకీ–హారిస్ జోడీకి 48,380 యూరోల (రూ. 43 లక్షల 31 వేలు) ప్రైజ్‌మనీ లభించింది.

ఇంగ్లండ్ లక్ష్యం 371: ప్రస్తుతం 114/4

లండన్: యాషెస్ సిరీస్ రెండో టెస్టులోనూ ఆస్ట్రేలియా ఆధిపత్యం కొనసాగడంతో ఇంగ్లండ్ ఓటమి దిశగా పయనిస్తోంది. 371 పరుగుల లక్ష్యంతో రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన ఇంగ్లండ్‌ను ఆసీస్ సీమర్లు స్టార్క్ (2/40), కమిన్స్ (2/20) వణికించారు. దీంతో ఆట నిలిచే సమయానికి ఇంగ్లండ్ 31 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 114 పరుగులు చేసింది. డకెట్ (50 బ్యాటింగ్; 6 ఫోర్లు), స్టోక్స్ (29 బ్యాటింగ్; 1 ఫోర్, 1 సిక్స్) క్రీజులో ఉన్నారు. సీమర్ స్టార్క్ ధాటికి ఓపెనర్ క్రాలీ (3), ఒలీ పోప్ (3) నిలువలేకపోయారు. కమిన్స్... రూట్ (18; 2 ఫోర్లు), బ్రూక్ (4)లను అవుట్ చేశాడు. విజయానికి ఇంకా 257 పరుగుల దూరంలో ఉన్న ఇంగ్లండ్ చేతిలో 6 వికెట్లున్నాయి. అంతకుముందు ఓవర్‌నైట్ స్కోరు 130/2తో శనివారం రెండో ఇన్నింగ్స్ కొనసాగించిన ఆస్ట్రేలియా 101.5 ఓవర్లలో 279 పరుగుల వద్ద ఆలౌటైంది. డ్రింక్స్ విరామం వరకు ఖ్వాజా (77; 12 ఫోర్లు), స్మిత్ (34; 5 ఫోర్లు) బాగానే ఆడినప్పటికీ తర్వాత స్వల్ప వ్యవధిలో ఈ ఇద్దరితో పాటు హెడ్ (7) వికెట్‌ను కోల్పోయింది. రెండో సెషన్‌లో ఇంగ్లండ్ బౌలర్లు మరింత కట్టుదిట్టంగా బౌలింగ్ చేయడంతో 40 పరుగుల వ్యవధిలో మిగతా సగం వికెట్లను కోల్పోయి ఆలౌటైంది. బ్రాడ్ 4, టంగ్, రాబిన్సన్ చెరో 2 వికెట్లు తీశారు. తొలి ఇన్నింగ్స్‌లో 91 పరుగుల ఆధిక్యం కలుపుకొని ఆసీస్ ప్రత్యర్థి ముందు 371 లక్ష్యాన్ని నిర్దేశించింది.



డకెట్

సినిమా



వెంకటేశ్
జాన్ అబ్రహాం
శివ రాజ్‌కుమార్
కార్తీ
దుల్కర్ సల్మాన్

నాగేశ్వరరావు కోసం ఐదుగురు స్టార్స్

హీరో రవితేజ సినిమాకి రెండోసారి మాట ఇచ్చారు హీరో వెంకటేశ్. రవితేజ నటించిన 'క్రాక్' (2021)కి వాయిస్ ఓవర్ ఇచ్చిన వెంకటేశ్.. తాజాగా 'టైగర్ నాగేశ్వరరావు' చిత్రానికి ఇచ్చారు. వంశీ దర్శకత్వంలో రవితేజ టైటిల్ రోల్ చేస్తున్న చిత్రం ఇది. ''అది 70వ దశకం. బంగాళాఖాతం తీర ప్రాంతంలోని ఒక చిన్న గ్రామం. దడదడ మంటూ వెళ్లే రైలు ఆ ప్రాంతం పొలిమేర రాగానే గజగజ వణుకుతుంది. ఆ ఊరు మైలురాయి కనబడితే జనం అడుగులు తడబడతాయి. దక్షిణ భారతదేశపు నేర రాజధాని.. 'స్టూవర్టుపురం'. ఆ ప్రాంతానికి ఇంకో పేరు కూడా ఉంది.. 'టైగర్ జోన్'. ద జోన్ ఆఫ్ టైగర్ నాగేశ్వరరావు..' అంటూ టైగర్ నాగేశ్వరరావు చరిత్రని తన వాయిస్‌తో వెంకటేశ్ పరిచయం చేసిన తీరు సినిమాపై ఆసక్తి పెంచుతోంది. ఈ సినిమా కాన్సెప్ట్ వీడియోకు హిందీలో జాన్ అబ్రహాం, కన్నడలో శివ రాజ్‌కుమార్, తమిళంలో కార్తీ, మలయాళంలో దుల్కర్ సల్మాన్ వాయిస్ ఓవర్ ఇచ్చారు. 1970ల నేపథ్యంలో స్టూవర్టుపురంలోని గజదొంగగా ముద్రపడిన నాగేశ్వరరావు జీవితం ఆధారంగా రూపొందుతోన్న ఈ సినిమా అక్టోబర్ 20న తెలుగు, హిందీ, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో రిలీజ్ కానుంది.

మాటే మంత్రము


ఒక సినిమా గురించి ఒక స్టార్ పరిచయం చేస్తే ఆ మాటలు మంత్రాల్లా పని చేస్తాయి. ప్రేక్షకుల దృష్టి ఆ సినిమావైపు మళ్లేలా చేస్తాయి. ఆ మాటలు సినిమాకి అదనపు ఆకర్షణ అవుతాయి. అందుకే కొన్ని చిత్రాలకు స్టార్స్‌తో 'వాయిస్ ఓవర్' చెప్పిస్తుంటారు. అలా ఈ మధ్యకాలంలో 'వాయిస్ ఓవర్' ఇచ్చిన స్టార్స్ గురించి తెలుసుకుందాం.



సిద్ధు జొన్నలగడ్డ

సాలే గురించి చెప్పిన టిల్లు

'డీజే టిల్లు' సినిమా సూపర్ హిట్ కావడంతో హీరో సిద్ధు జొన్నలగడ్డ క్రేజ్ అమాంతం పెరిగిపోయింది. ప్రత్యేకించి యూత్‌లో అతని ఫాలోయింగ్ రెట్టింపయ్యింది. ఈ క్రేజ్ దృష్ట్యా 'భాగ్ సాలే' చిత్ర యూనిట్ సిద్ధు జొన్నలగడ్డతో వాయిస్ ఓవర్ చెప్పించింది. తన వాయిస్‌తో 'భాగ్ సాలే' చిత్ర నేపథ్యాన్ని వివరిస్తారు సిద్ధు.



కమల్ హాసన్

దళపతికి ఉలగ నాయగన్ మాట

ఇళయ దళపతి విజయ్ హీరోగా నటిస్తున్న తాజా చిత్రం 'లియో'. ఈ సినిమాకి ఉలగ నాయగన్ (లోక నాయకుడు) కమల్‌హాసన్ వాయిస్ ఓవర్ ఇచ్చారట. 'మాస్టర్' తర్వాత విజయ్–లోకేష్ కాంబినేషన్‌లో 'లియో' సినిమా తెరకెక్కుతోంది. ఇందులో త్రిష హీరోయిన్‌గా, సంజయ్ దత్ విలన్‌గా చేస్తున్నారు. జూన్ 22 విజయ్ పుట్టినరోజు సందర్భంగా కొత్త లుక్ రిలీజ్ చేశారు. త్వరలో విడుదల కానున్న ఈ చిత్రం టీజర్‌కి కమల్‌హాసన్‌తో వాయిస్ ఓవర్ చెప్పించారని టాక్. అలాగే ఈ చిత్రంలో కమల్ హాసన్ అతిథి పాత్రలో కనిపిస్తారని కోలీవుడ్ సమాచారం. అక్టోబర్ 19న తమిళ, తెలుగు భాషల్లో ఈ చిత్రం విడుదల కానుంది.



ప్రేమ్
సంజయ్ దత్
మోహన్ లాల్
విజయ్ సేతుపతి

కేడీ కోసం మల్టీ స్టార్స్

యాక్షన్ కింగ్ అర్జున్ మేనల్లుడు ధ్రువ సర్జా హీరోగా నటిస్తున్న తొలి పాన్ ఇండియా చిత్రం 'కేడీ: ది డెవిల్'. ప్రేమ్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో రీష్మా నానయ్య హీరోయిన్. శిల్పా శెట్టి, సంజయ్ దత్, విజయ్ సేతుపతి కీలక పాత్రలు చేస్తున్నారు. పీరియాడికల్ యాక్షన్ డ్రామాగా రూపొందుతోన్న ఈ సినిమా కన్నడతో పాటు తెలుగు, హిందీ, మలయాళం, తమిళ భాషల్లోనూ విడుదలకానుంది. ఈ సినిమా టైటిల్ టీజర్‌కి కన్నడలో చిత్ర దర్శకుడు ప్రేమ్ వాయిస్ ఓవర్ ఇవ్వగా, హిందీలో సంజయ్ దత్, మలయాళంలో మోహన్ లాల్, తమిళంలో విజయ్ సేతుపతి ఇచ్చారు. ఇంకా తెలుగు వాయిస్ ఓవర్ పూర్తి కాలేదట. అక్టోబర్ 15న ఈ చిత్రాన్ని రిలీజ్ చేయడానికి చిత్రయూనిట్ సన్నాహాలు చేస్తోంది.



కృష్ణ చైతన్య

డిసెంబరులో ఘంటసాల ది గ్రేట్

ప్రముఖ గాయకుడు ఘంటసాల వెంకటేశ్వర రావు జీవితం ఆధారంగా రూపొందిన చిత్రం 'ఘంటసాల ది గ్రేట్'. గాయకుడు కృష్ణ చైతన్య టైటిల్ రోల్ చేయగా, ఘంటసాల భార్య సావిత్రి పాత్రను మృదుల చేశారు. 'ఘంటసాల పాటశాల' సంకలనకర్త సీహెచ్ రామారావు దర్శకత్వంలో గాయకుడు జీవీ భాస్కర్ నిర్మాణ సారథ్యంలో ఫణి నిర్మించారు. ఈ సినిమాను డిసెంబరులో విడుదల చేయనున్నట్లు చిత్ర యూనిట్ వెల్లడించింది. ఈ సందర్భంగా జరిగిన విలేకర్ల సమావేశంలో సీహెచ్ రామారావు మాట్లాడుతూ– ''ఘంటసాలగారి గురించి తెలియని చాలా విషయాలను ఈ సినిమాలో చూపించనున్నాం. ఘంటసాలగా కృష్ణచైతన్య సరిపోయారని గతంలో ఎస్పీ బాలుగారు అన్నారు. అదే మా తొలి సక్సెస్‌గా భావిస్తున్నాం'' అన్నారు. ''ఘంటసాలగారి పాత్ర చేయడం నా అదృష్టం'' అన్నారు కృష్ణచైతన్య. ''2018లోనే ఈ సినిమా టీజర్‌ను ఎస్పీ బాలుగారితో రిలీజ్ చేయించాం. అయితే ఘంటసాలగారి కుటుంబంతో కొన్ని లీగల్ సమస్యలొచ్చాయి. ఇప్పుడు వాళ్లే ఈ సినిమాకు సపోర్ట్ ఇస్తున్నారు'' అన్నారు జీవీ భాస్కర్. చిత్ర సమర్పకులు లక్ష్మీ ప్రసాద్ పాల్గొన్నారు.

కొత్తదనం ఉంటే చిన్న సినిమాలు సక్సెస్ అవుతాయి

– నిర్మాత కేఎస్ రామారావు



నిహాల్, కేఎస్ రామారావు, ఆశ్లేషా

కర్ణాటకలోని ఓ ప్రాంతంలో జరిగిన వాస్తవ ఘటన ఆధారంగా తెరకెక్కిన పీరియాడికల్ చిత్రం 'శాంతల'. నిహాల్ కోదాటి హీరోగా పరిచయమవుతున్న ఈ చిత్రంలో ఆశ్లేషా ఠాకూర్ హీరోయిన్. శేషు పెద్దిరెడ్డి దర్శకత్వంలో యిర్రంకి సుబ్బలక్ష్మి సమర్పణలో నిర్మాత కేఎస్ రామారావు పర్యవేక్షణలో డా. యిర్రంకి సురేష్ నిర్మించారు. ఈ సినిమాలోని రెండు పాటలను యూనిట్ విడుదల చేసింది. ఈ సందర్భంగా జరిగిన విలేకర్ల సమావేశంలో కేఎస్ రామారావు మాట్లాడుతూ– ''కథలో కొత్తదనం ఉంటే చిన్న చిత్రాలు హిట్టవుతాయి. 'శాంతల' సబ్జెక్ట్ బాగుంది. ఆ నమ్మకంతోనే నేనీ టీమ్‌తో కలిశాను. తెలుగు, హిందీ, మరాఠీ, తమిళ, కన్నడ, మలయాళంలో చేశాం. సినిమా మీద మా నమ్మకానికి ఇదో ఉదాహరణ'' అన్నారు. ''నన్ను, నా కథను నమ్మిన కేఎస్ రామారావుగారికి థ్యాంక్స్'' అన్నారు శేష్. ''నా హృదయానికి దగ్గరైన చిత్రమిది'' అన్నారు నిహాల్. ''సంగీతం, నృత్యం కలగలిపిన మ్యూజికల్ ఫిల్మ్ ఇది'' అన్నారు చిత్ర సంగీతదర్శకుడు విశాల్ చంద్రశేఖర్.

సినిమా సక్సెస్ అని రాజమౌళి అన్నారు

– ప్రణీత్



శ్రీ సింహా కోడూరి, నేహా సోలంకి హీరో హీరోయిన్లుగా నటించిన క్రైమ్ కామెడీ ఫిల్మ్ 'భాగ్ సాలే'. ప్రణీత్ బ్రహ్మాండపల్లి దర్శకత్వంలో అర్జున్ దాస్యన్, యష్ రంగినేని, కళ్యాణ్ సింగనమల నిర్మించిన ఈ చిత్రం ఈ నెల 7న రిలీజ్ కానుంది. ఈ సందర్భంగా జరిగిన విలేకరుల సమావేశంలో ప్రణీత్ బ్రహ్మాండపల్లి మాట్లాడుతూ – ''భాగ్ సాలే' కల్పిత కథ. నిజాం‌కు ఉంగరాలపై ఆసక్తి ఉండేదంటారు. ఈ సినిమా కథ కూడా ఓ ఉంగరం చుట్టూ తిరుగుతుంది. అందుకే హైదరాబాద్ నేపథ్యం ఎంచుకున్నాం. ఇందులో శ్రీ సింహా పాత్ర కాస్త స్వార్థంతో కూడి ఉంటుంది. సినిమా అంతా పరిగెత్తడమే. అందుకే 'దౌడ్', 'పరుగు' వంటి టైటిల్స్ అనుకున్నాం. కానీ సౌండింగ్ బాగుందని 'భాగ్ సాలే' ఫిక్స్ చేశాం. ట్రైలర్ చూసి, శ్రీ సింహాతో రాజమౌళిగారు ఈ సినిమా సక్సెస్ అవుతుందని చెప్పారట. దీన్ని నేను పెద్ద కాంప్లిమెంట్‌గా భావిస్తున్నాను. ఇక దర్శకుడు హరీష్ శంకర్ గారి అసోసియేషన్‌తో ఓ స్పోర్ట్స్ ఫిల్మ్ చేయాలనే ఆలోచనలో ఉంది'' అన్నారు.

సంక్రాంతి బరిలో...



తేజా సజ్జా

తేజా సజ్జా హీరోగా ప్రశాంత్ వర్మ దర్శకత్వంలో రూపొందిన చిత్రం 'హను–మాన్'. అమృతా అయ్యర్ హీరోయిన్. చైతన్య సమర్పణలో కె. నిరంజన్‌రెడ్డి నిర్మించిన ఈ చిత్రం సంక్రాంతి సందర్భంగా జనవరి 12న రిలీజ్ కానుంది. శనివారం ఈ చిత్రం కొత్త పోస్టర్‌ను విడుదల చేశారు. ''హనుమంతుని శక్తులు పొందిన ఈ సినిమా హీరో అంజనాద్రి కోసం ఎలా పోరాటం చేస్తాడనేది కథ. తెలుగు, తమిళ, కన్నడ, మలయాళం, హిందీ, మరాఠీ, ఇంగ్లిష్ భాషలతో పాటు స్పానిష్, కొరియన్, చైనీస్, జపనీస్‌తో సహా పలు భారతీయ భాషల్లో పాన్ వరల్డ్ స్థాయిలో రిలీజ్‌కు ప్లాన్ చేస్తున్నాం'' అని చిత్ర యూనిట్ పేర్కొంది.

ఫ్యామిలీ ఎంటర్‌టైనర్



షేర్, సుమన్

కనిక, ఆమని, రవిశర్మ, జ్యోతి రెడ్డి, మేక రామకృష్ణ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ 'హర ఓం హర'. షేర్ దర్శకత్వంలో దేవేంద్ర మదన్ సింగ్ నేగి, అశోక్ ఖుల్లార్ నిర్మించారు. ఈ సినిమా టైటిల్ లోగోను రిలీజ్ చేసిన సుమన్ మాట్లాడుతూ– ''ఈ సినిమా మంచి విజయం సాధించాలి. దర్శకుడు షేర్ కెరీర్ ఈ చిత్రంతో మరో స్థాయికి వెళ్లాలి'' అన్నారు. ''మాది సినిమా కుటుంబం కాకపోవడంతో కెరీర్ స్టార్టింగ్‌లో కష్టాలు పడ్డాను. ఈ చిత్రంలో ఓ చిన్న పాత్ర కూడా చేశాను. ఈ సినిమా ప్రేక్షకులను అలరిస్తుంది'' అన్నారు షేర్.


సస్పెన్స్.. థ్రిల్...



అర్జున్ దాస్, దుషారా

'ప్రేమిస్తే, వైశాలి, షాపింగ్ మాల్' వంటి విజయవంతమైన చిత్రాలను నిర్మించిన ప్రముఖ దర్శకుడు శంకర్ తాజాగా 'బ్లడ్ అండ్ చాక్లెట్' చిత్రాన్ని నిర్మించారు. 'షాపింగ్ మాల్, ఏకవీర' తదితర చిత్రాల దర్శకుడు వసంత బాలన్ ఈ చిత్రానికి దర్శకుడు. ఎస్ పిక్చర్స్ పతాకంపై రూపొందిన ఈ చిత్రంలో అర్జున్ దాస్ హీరోగా, దుషారా విజయన్ హీరోయిన్‌గా నటించారు. ఈ చిత్రం ఫస్ట్ లుక్, టీజర్‌ను సోషల్ మీడియా ద్వారా నిర్మాత 'దిల్ రాజు' విడుదల చేశారు. సస్పెన్స్ థ్రిల్లర్‌గా రూపొందిన ఈ చిత్రం తెలుగు, తమిళ భాషల్లో ఈ నెల 21న రిలీజ్ కానుంది. తెలుగులో ఎస్.ఆర్.డి.ఎస్ సంస్థ విడుదల చేయనుంది.

చిన్న ఉపాయం



ఆకాష్

గాయని సునీత తనయుడు ఆకాష్ హీరోగా, భావనా వళపండల్ హీరోయిన్‌గా పరిచయమవుతున్న చిత్రం 'సర్కారు నౌకరి'. గంగనమోని శేఖర్ దర్శకత్వంలో కె. రాఘవేంద్రరావు నిర్మిస్తున్న ఈ సినిమా ఫస్ట్ లుక్‌ను రిలీజ్ చేశారు. 'ఒక్కడి ఆలోచనతోనే విప్లవం మొదలవుతుంది, పెద్ద రోగం – చిన్న ఉపాయం' అనే క్యాప్షన్స్ ఉన్నాయి. ''ఓ కొడుకు, అలానే అతని తల్లి కల నిజమైన క్షణాలివి. నువ్వు ఈ ప్రపంచానికి చెప్పాలనుకుంటున్న కథలే కాదు, యాక్టర్ కావాలన్న నీ కలను సాకారం చేసుకోవడం కోసం నువ్వు పడ్డ శ్రమ, సినిమాల పట్ల నీ ప్రేమకు ఈ ఫస్ట్ లుక్ అద్దం పడుతుంది'' అన్నారు సునీత. ఈ చిత్రానికి సంగీతం: సురేష్ బొబ్బిలి.

గమనిక

సాక్షి పెళ్ళిచూపులు ఒక వివాహ వేదిక మాత్రమే. ప్రకటనదారులకు సంబంధించి ఎట్టి హామీలకు పత్రిక సాక్ష్యం కాదు. ఈ వేదికలో వచ్చే ప్రకటనల సాధ్యాసాధ్యాలు, వధూవరుల వివరాలను పెండ్లి పెద్దలు స్వయముగా వెళ్ళి పరిశీలించిన తరువాత నిర్ణయాలు తీసుకోవాలి. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. కావున పాఠకులు ఈ విషయాన్ని గమనించి మీకు తగిన సంబంధాన్ని నిర్ణయించుకోండి.

వధువు కావలెను



మాదిగ (హిందూ)/29 సం॥/ 5'11"/ B.Tech(Civil)SWE/14L PA/Own House/ కోట్ల ప్రాపర్టీ గల/ఏకైక వరునికి వధువు కావలెను. Ph: 6281925716 [H-781243]

క్రిస్టియన్ మాదిగ/కట్నం ప్రసక్తిలేదు/ B.Tech/ C.Govt. Asst. ఇంజనీర్/NTPC/ 1 Lakh pm/ 5'11" ఎత్తు/ 29 సం॥ల అందమైన వరుడుకి వధువు కావలెను. Ph: 9963410191 [HA-13607]

2వ పెళ్లి/B.Tech/ Govt. Asst. ఇంజనీర్/ పంచాయతీరాజ్ Dept./ 55,000/-pm/ 5'10" ఎత్తు/ 35 సం॥ల అందమైన వరుడుకి వధువు కావలెను. Ph: 9963757612 [HA-13610]

SC మాల/కట్నం ప్రసక్తిలేదు/B.Tech, IIT/ C. Govt. డిప్యూటీ మేనేజర్/SBI/ 1,25,000/- pm/ 5'8" ఎత్తు/ 30 సం॥ల అందమైన వరుడుకి వధువు కావలెను. Ph: 8897389698 [HA-13610]

క్రిస్టియన్ మాల/27/5'7"/B.Tech, IIT/SWE/60Lakhs PA/వరుడుకి తగిన వధువు కావలెను. Ph: 8919759359 [H-780719]

రెడ్డి 50 సం॥లు, వ్యవసాయం వరునికి 35/45 మధ్య వయసు గల బాధ్యతలు లేని విడో/ డైవర్స్/ ఒంటరి/ అనాథ అయినా/ OK పిల్లలు లేని వధువు కావలెను. డైరెక్ట్: 7989232843 [HA-13611]

హిందూ కమ్మ/5'10"/ 51 yrs, కోట్ల స్థిరాస్తి గల ఒంటరి వ్యక్తికి కుల, వయో ప్రసక్తిలేని మంచి మనసు గల వధువు కావలెను. Ph: 9949642660 [H-781345]

కాపు/ 56 y/ 5'10"/ ఎటువంటి బాదరాబందీ లేని ఒంటరి వరుడుకి వధువు కావలెను. కుల, మత పట్టింపులేదు. 60 సం॥ లోపు వారు సంప్రదించండి. Ph: 9381571775 [H-781345]

రజక/కట్నం ప్రసక్తిలేదు/B.Tech/ C. Govt. ఎలక్ట్రికల్ ఇంజనీర్/ రైల్వే/ 80,000/- pm/ 5'10" ఎత్తు/ 29 సం॥ల అందమైన వరుడుకి వధువు కావలెను. Ph: 8341650195 [HA-13609]

యాదవ/కట్నం ప్రసక్తిలేదు/M.Tech, IIT/ Govt. A.E.E / ఇరిగేషన్ Dept./ 85,000/- pm/ 5'8" ఎత్తు/ 28 సం॥ల వరుడుకి వధువు కావలెను. Ph: 9515755529 [HA-13609]

SC మాదిగ క్రిస్టియన్/M.Tech, IIT/ Govt. A.E.E / ONGC/ 14 Lakhs P.A/ 5'9" ఎత్తు/ 28 సం॥ల వరుడుకి వధువు కావలెను. Ph: 9676995093 [HA-13609]

SC మాదిగ/MA/ Govt. Sr. అసిస్టెంట్/75,000/- pm/ 5'7" ఎత్తు/ 29 సం॥ల అందమైన వరుడుకి తగిన వధువు కావలెను. Ph: 7032068965 [HA-13609]

క్రిస్టియన్ మాల/కట్నం ప్రసక్తిలేదు/28/ 5'10"/ B.Tech/ C. Govt. Asst. మేనేజర్/SBI/ 1 Lakh pm/ అందమైన వరుడుకి వధువు కావలెను. Ph: 6309258463 [HA-13609]

K.C. రెడ్డి మ్యారేజ్ బ్యూరో ప్రై॥ లి॥

రెడ్డి మ్యారేజ్ బ్యూరో India, Abroad Matches Fast Settlement: Deals with all regions in A.P. & Telangana (For Reddy's only) Cont: K.C. Reddy, Address: 106, A K Enclave, Phase II, 8-2-350, Road No. 3, Banjara Hills (Near Furniture Mall), Hyderabad. Ph: 9849321309 / 9347807015. PLEASE CHECK MY WHATSAPP STATUS. Email: kcreddy43@gmail.com, Facebook.com/kcreddymarriagebureau

వధువు కావలెను

Reddy/B.Tech / MS /(SWEDEN)/5L/ M and 3L/M Rental income Very Handsome Boy/1997/5'9"/60Cr. * Cont : K.C. Reddy-Hyd. Ph: 9849321309

Reddy/Business / B.Tech /Very Handsome Boy/1997/ 5'11"/ 100Cr/ 4Cr/yr Income-Hyd. * Cont: K.C. Reddy - Hyd. Ph: 9849321309/9347807015

Reddy/Business / Very Handsome Boy/ 1995/5'9"/500Cr/8L/M Rental Income/ BA/Hyd. * Cont : K.C. Reddy-Hyd. Ph:9849321309/9347807015

Reddy/B.Tech / MS/H1 / USA/Handsome Boy/1994/5'11"/100K/150Cr/ Hyd. * Cont: K.C. Reddy-Mar-Bureau-Hyd. Ph: 9849321309/ 9347807015

Reddy/MBBS/MD/Very Handsome Boy/1995/5'10"/400Cr/Hyd. * Cont : K.C. Reddy-Mar-Bureau-Hyd. Ph: 9849321309/9347807015

Reddy/ Divorcee/ IIT/ B.Tech/ M.Tech/ Dual degree/India or USA Flexible/ 200K /1992/6'/H1/Visa/Now in Hyd. * Cont:K.C. Reddy-Hyd- Ph: 9849321309

Reddy/USA Doctor V.Handsome Boy/ 1995/5'8"/10Cr. *USA Citizen/ MD/ 1988/6'/ * Cont : K.C. Reddy-Hyd. Ph: 9849321309/9347807015

Reddy/USA Doctor / H1 / Visa / MD/ 1990/5'10"/700K/500Cr *Cont: K.C. Reddy-Mar-Bureau-Hyd. Ph: 9849321309/9347807015

Reddy/Now in Hyd/BE/BITS/MS/ USA/140K/400Cr/One Week Stay in Hyd-1995/6'/ *Cont: K.C. Reddy-Hyd Ph: 9849321309/ 9347807015

Reddy/RichFamilyBusiness/B.Tech/ 1990/6'/1000Cr. *1989/5'11"/500Cr. *1994/ 5'11"/250Cr. *1993/5'10"/200Cr * Cont: K.C. Reddy-Ph: 9849321309

వరుడు కావలెను

Reddy /Divorcee/B.Tech/ Software Job Hyd/1993/5'4"/ 50L/yr/10Cr/ *Cont: K.C. Reddy-Mar-Bureau-Hyd. Ph: 9849321309/9347807015

Reddy/B.Tech/(NIT)/Most Beautiful/1998/5'3"/Software Job Hyd/ 70L/yr/Rich Family. *Cont: K.C. Reddy-Hyd-Ph: 9849321309

Reddy/IIT/B.Tech/MS/USA/Beautiful/ 1996/5'7"/Rich Family. *IIT/USA/H1/ 1994/5'4"/ * Cont: K.C. Reddy-Hyd-Ph: 9849321309/9347807015

Reddy/High Class Family/Rich. *B.Tech/ MBA/1995/5'5"/100Cr. &1997/5'4"/150Cr. *1994/5'6"/100Cr. *1994/5'3"/200Cr. * Cont: K.C. Reddy- Hyd- Ph: 9849321309

Reddy/Doctors/Hyd/High Class Family/ Rich. *MBBS/ MD/1994/5'6"/ 100Cr. *1998/5'5"/25Cr. *1998/5'7"/ 50Cr. * Cont: K.C. Reddy-Hyd-Ph: 9347807015

Reddy/Most Beautiful/Very Young/ Rich. *B.Tech/2001/5'3"/25Cr. *1998/ 5'4"/25Cr. *1999/5'2"/ *Cont: K.C. Reddy -Hyd Ph: 9849321309/ 9347807015

Reddy/B.Tech / Most Beautiful / Hyd/ 1992/ 5'3"/40Cr. *1996/5'7"40Cr. *1998/ 5'5"/100Cr. *1999/5'8"/15Cr. * Cont: K.C. Reddy-Hyd- Ph: 9347807015

Reddy/Divorcee/ Rich Family/ B.Tech/ Most Beautiful. *1991/5'4"/10Cr. *MBBS/ 1994/ 5'5"/50Cr. *B.Tech//1985/5'5"/400Cr. *Cont: K.C.Reddy-Hyd-Ph: 9849321309

Reddy/USA Doctors/MBBS/ MD/ 1992/ 5'7"/50Cr. *1992/5'4"/50Cr. *1990/5'6"/. *1989/5'4" *1992/5'4"/15Cr. *1996/5'2"/20Cr. * Cont: K.C. Reddy-Hyd. Ph: 9849321309

Reddy/USA Doctor/Needs Doctor (or) Engineer USA/1996/5'8"/40Cr. *Cont: K.C. Reddy-Mar-Bureau-Hyd. Ph: 9849321309/9347807015 [D-519]

బ్రాహ్మణ/2వ పెళ్లి / 35yrs / పిల్లలు లేరు/కట్నం ప్రసక్తి లేదు/పురోహిత్ well settled వరుడికి వధువు కావలెను. Ph: 8688860224 [WB-14113]

మాల/30 సం॥/ 5'10" / B.Tech/ IIT (కాన్పూర్) SWE Job 25L P/A Well Settled Family వరుడికి తగిన వధువు కావలెను. 7702195227 [HA-10942]

గంగపుత్ర (బెస్త)/30 సం॥/5'9"/ సెంట్రల్ Govt.Job/B.Tech/MBA/12L P/A/ Only Son బాగా స్థిరపడిన Family వరుడికి తగిన వధువు కావలెను. 6301621607 [HA-10942]

పద్మశాలి/29 సం॥/5'9"/B.Tech/ MBA/ 20L P/A/SWE Job/Well Settled in Hyd/10Cr ఆస్తి, సంప్రదాయపు కుటుంబము వరుడికి తగిన వధువు కావలెను. 8897091964 [HA-10942]

Reddy, Now Hyd-28/5'10"/B.Tech-MS-USA. *32/5'10"/MBBS Residency USA. *28/5'10"/B.Tech IIT-MS-USA-350K/ Rich. Cont: P.P.Reddy-9391198332. [H-189212]

Reddy, 25/5'4"/M.Com. *22/ 5'4"/B.Com. *26/ 5'4"/B.Tech/ SWE-Hyd. Cont: P.P.Reddy-9391198332. [H-189212]

Reddy, 2nd Marriage-42/5'9"/ B.Tech-MS-USA Citizen. *32/5'10"/ B.Tech-MS USA. *32/5'9"/B.Tech-SWE-Hyd. Cont: P.P.Reddy-9391198332. [H-189212]

★

రెడ్డి/లేట్ మ్యారేజ్/32y/నెలకు లక్ష రూపాయల ఆదాయం సొంత ఇల్లు కోట్ల ప్రాపర్టీ గల హైదరాబాద్ వరుడికి కుల, కట్నం ప్రసక్తి లేని అమ్మాయి కావలెను. డైవర్స్/విడో అయినా OK. డైరెక్ట్. Ph: 7989079290 [H-781441]

★★

నో బ్రోకర్స్ : 48 సం॥ ఆర్థికంగా స్థిరపడి, బిజినెస్ చేస్తున్న, పిల్లలు లేని, BC, డివోర్స్ వరుడికి OC / BC వధువు కావలెను. మీ ఫోటో + బయోడేటా పంపగలరు. డైరెక్ట్ : 9515999969. [A-776735]

కాపు : 54 సం॥ 5.7" వెల్ సెటిల్డ్ బిజినెస్ 30,000/- PM ఒంటరిగా గల వరునకు వెల్ సెటిల్డ్ ఒంటరి మహిళ O.C / B.C కావలెను. ✆ 63020 12275 [O-787274]

అవినాష్ రెడ్డి మ్యారేజెస్ (D.V. కోటి రెడ్డి)

రెడ్డిలకు మాత్రమే. D.V. కోటిరెడ్డి, 690, Road No:-3, Banjara Hills (TV-9, Opp: Colony) (IOC Petrol Bunk Side Road) Hyd. +91 9848011818 / +91 9393311818 (Tuesday Holiday) Timings : 10 am - 6 pm. www.avinashreddy.com, e-mail: avinash11818@gmail.com

వధువు కావలెను

రెడ్డి BE, MS, 28, 5' 11", Engineer, 170 K, 200 Crores, H1, USA. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MS, 30, 6' 0", Associate, 140 K, 200 Crores, USA. Avinash Reddy Marriages, 690, Road No. 3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MS, 30, 5' 8", SWE, 140 K, 26 Crores, H1, USA. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MS, 31, 5' 11", Sr. Analyst, 250 K, 20 Crores, H1, USA. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

వరుడు కావలెను

రెడ్డి Citizen BBA, 27, 5' 7", Associate, USA, Rich Family. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MS, 26, 5' 7", SWE, 170 K, 40 Crores, H1, USA. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MS, 25, 5' 3", 25 Crores, USA, Fair & Slim. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MS, 25, 5' 7", SWE, 100 K, 10 Crores, USA. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.



NATA-2023
June 30, July 1, 2
DALLAS - USA
98480 11818
D.V. Koti Reddy

రెడ్డి BS, 28, 5' 7", Sr. Engineer, 150 K, 5 Crores, USA. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MS, 27, 6' 0", SWE, 200 K, 15 Crores, H1, USA. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MS, 26, 5' 11", SWE, 105 K, 30 Crores, H1, USA. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Residency Doctor, 32, 5' 11", H1, USA, Handsome. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MTech, 26, 5' 7", SWE, 6 L P/A, 4 Crores, Hyd. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MS, 25, 5' 6", 5 Crores, USA, Fair & Slim. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Citizen BS, MD, 25, 5' 2", USA, Rich Family. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MS, 30, 5' 7", SWE, 120 K, 2 Crores, H1, USA. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818. LETTER

వరుడు కావలెను



No Caste bar/1, 2వ 1 కోటి నుండి 100 కోట్ల ప్రాపర్టీ గల వధువులు కలరు. వారికి తగిన వరులు కావలెను. ఇల్లరికం Ok. త్వరగా చేసుకునే వారి కోసం మాత్రమే. Ph: 7794960803 [H-781345]

కమ్మ/కుల పట్టింపు లేదు/48yrs/5'4"/కలర్ ఫెయిర్/Govt జాబ్/85K Per Month/No Children/ ఇల్లరికం కావలెను. స్వంత ఇల్లు గల వధువుకి వరుడు కావలెను. #9581120134 [H-780719]

కుల ప్రసక్తి లేదు/విడో/46yrs/Mines & Geology (Dept)/1L PM/Own Villa/21 ఎ॥ ల్యాండ్ /మంచి ఆస్తులు గల ఆర్థికంగా స్థిరపడిన అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 8790120745 [H-781243]

వైశ్య/విడో/48y/5'6" / C.Govt.Job / VRS /70K PM/ Granite Business Finance/Own House/20 ఎ॥ పొలం /4 L PM/కోట్ల ప్రాపర్టీ గల ఫ్యామిలీకి కోల్పోయిన వధువుకు FC/BC ఇల్లరికం వరుడు కావలెను. Ph: 9160725801 [H-781243]

కుల పట్టింపు లేదు/విడో/58y/Fair / ఆంధ్ర/ Govt Rtd/పెన్షన్/40,000/-PM/Real Estate, Lands/ Own House పిల్లలులేని ఏ బాదర బందీలేని ఏకైక వధువుకు FC/BC (ఇల్లరికం వరుడు కావలెను) Ph: 8519803423 [H-781243]

బ్రాహ్మణ/విడో/60y/ తెల్లని ఛాయ/ప్రభుత్వ రిటైర్డ్/ సొంత ఇల్లు/ పొలాలు మంచి ఆర్థిక స్థోమత గల సాంప్రదాయ కుటుంబానికి చెందిన వధువుకు వరుడు కావలెను. కుల ప్రసక్తిలేదు. Ph: 9010484478 [H-788912]

కాపు/53y/ విడో/B.Ed/ సొంత ఇల్లు/ 4 ఎకరాల ల్యాండ్ మార్బుల్ షాప్ గల వధువుకి కుల, ఆస్తి పట్టింపులేని వరుడు కావలెను. Ph: 9703982351 [H-788912]

రెడ్డి/58y/ విడో/5'5"/V.Fair/ Govt. (HM), సొంత ఇల్లు & రెంట్స్/ 25 ఎకరాల కొబ్బరితోట, బిజినెస్ గల సాంప్రదాయక వధువుకు వరుడు కావలెను. కుల, ఆస్తి ప్రసక్తిలేదు. Ph: 9492718486 [H-788912]

రెడ్డి/విడో/58y/5'4"/Fair/ పెన్షనర్ రెండు చిన్న ఇల్లులు ఏ బాదరాబందీలేని వెల్‌సెటిల్డ్ ఒంటరి వధువుకు వరుడు కావలెను. కుల ప్రసక్తిలేదు. Ph: 9121509718 [H-788912]

OC/విడో/60y/ తక్కువ చదువు 8 ఎకరాల పంట పొలం/ 2 వాటాల సొంత ఇల్లు & రెంట్స్/50K pm గల అందమైన ఒంటరి వధువుకి కుల ప్రసక్తిలేని వరుడు కావలెను. Ph: 6301342958 [H-788912]

SC హిందుమాల/B.Tech/Govt. Asst. ఇంజనీర్/ ఇరిగేషన్ Dept./ 60,000/-pm/ 5'4" ఎత్తు/ 25 సం॥ల అందమైన వధువుకి వరుడు కావలెను. Ph: 8297439565 [HA-13607]

ముదిరాజ్/C.A/ C. Govt. బ్యాంక్ P.O/ పంజాబ్ నేషనల్ బ్యాంక్/54,000/-pm/ 5'5" ఎత్తు/ 25 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 9908222406 [HA-13607]

SC హిందు మాదిగ/50 లక్షల ఆస్తి/ B.Tech/ Govt. Asst. ఇంజనీర్/ ఎలక్ట్రికల్ Dept./ 60,000/-pm/ 5'5" ఎత్తు/ 25 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 9963410191 [HA-13607]

యాదవ/M.Sc/ C. Govt. అకౌంటెంట్ ఆఫీసర్/ ఇన్‌కమ్ ట్యాక్స్ Dept./ 50,000/-pm/ 5'5" ఎత్తు/ 25 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 9966760501 [HA-13607]

SC మాదిగ/2వ పెళ్లి/ కుల ప్రసక్తిలేదు/ B.Tech/ C.Govt. Asst. మేనేజర్/SBI/ 70,000/- pm/ 5'4" ఎత్తు/ 36 సం॥ల పిల్లలులేని అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 9550650024 [HA-13610]

SC మాల/26/5'4"/ B.Tech/ SWE/ 60K pm/ వెల్‌సెటిల్డ్ ఫ్యామిలీ గల అందమైన వధువుకు వరుడు కావలెను. వాట్సప్: 9346691344 [HA-13610]

మాదిగ/B.Tech/ C. Govt. ఎంప్లాయి/ రైల్వే/50,000/-pm/ 5'4" ఎత్తు/ 24 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 9642459724 [HA-13610]

కుల పట్టింపులేదు/2వ పెళ్ళి/37yrs/ Govt. ఎంప్లాయ్/ 3,00,000/- (pm) బాగా స్థిరపడి కోట్ల ప్రాపర్టీ కలిగిన అందమైన వధువుకు వరుడు కావలెను (పిల్లలు ఉన్నా & ఇల్లరికం Ok) సంప్రదించండి: 7386598413 [H-788771]

కాపు/45yrs/ కుల పట్టింపులేదు/ఫెయిర్/ Govt. ఎంప్లాయ్/ 1.2 లక్ష (pm), వెల్‌సెటిల్డ్ ఫ్యామిలీ & 4 సొంత ఇల్లులు కలిగిన అందమైన వధువుకి వరుడు కావలెను (ఇల్లరికం Ok) సంప్ర: 8374802603 [H-788771]

కాపు/కుల పట్టింపులేదు/రెండవ పెళ్లి/32y/ విడో/ సొంత ఇల్లులు/రెంట్స్/పిల్లలు లేరు/ సొంత ప్రాపర్టీ/ ఎలాంటి బాదరాబందీలేని వధువుకు వరుడు కావలెను. (అర్జెంట్). (ఇల్లరికం Ok) (నో బ్రోకర్స్). Ph:7799083500,7386660643 [H-788771]

OC/40yr/ 5'3"/ Govt. ఎంప్లాయ్/ 70K (pm), MD/ ఫెయిర్, అందమైన వధువుకి Any OC & BC గవర్నమెంట్ OR ప్రైవేట్ జాబ్ వరుడు కావలెను. సంప్ర: 8688671906 [H-788771]

బ్రాహ్మణ/45yrs/5'2"/కలర్ : fair/PG,M.Ed/ Govt.Job/85K Per Month. Plots/Own House వెల్ సెటిల్, ఇల్లరికం/any caste అయినా OK వధువుకు వరుడు కావలెను. Ph: 79958 25318 [H-780719]

రెండోపెళ్ళి/59y &57y & 55y/Govt& 53y/ 51y&49y/&47y&45y&43y/Govt&41y/40y&39y&37y&36y&34y&33y&32y&31&30y&29y&27y/"మా సేవ":PH/WA : 9291503949. [H-780719]

రెడ్డి విడో/ కుల, మత, ఆస్తి ప్రసక్తి లేదు/ A:30, Qly: డిగ్రీ/బిజినెస్‌లు కలిగిన అందమైన వధువుకి 1st or 2nd మ్యారేజ్ వరుడు కావలెను (ఇల్లరికం OK) ఫోన్: 9515673252 [HA-13611]

కాపు 2nd మ్యారేజ్: కుల, మత, ఆస్తి ప్రసక్తి లేదు/ వయస్సు: 29, చదువు: డిగ్రీ/ సాఫ్ట్‌వేర్ అందమైన వధువుకి మంచి వరుడు కావలెను. 1st/ 2nd అయినా OK. ఫోన్: 9121300377 [HA-13611]

మాల: 26/5'4"/ B.Tech, IIT, MBA, IIM, 30 Lakhs PA/ వధువుకి తగిన వరుడు కావలెను. No Brokers. ఫోన్: 9493285326 [HA-13611]

హిందూ/5'4"/32 yrs, పేద యువతి, Q: 10th, సంప్రదాయ కుటుంబం గల యువతికి తగిన వరుడు కావలెను. కుల, వయో ప్రసక్తి లేదు. Ph: 8374672391 [H-781345]

SC మాదిగ/5'5"/ 29 yrs. వధువుకి సొంత ఇల్లు Hydలో ఉండే Well Settled వరుడు కావలెను. డైరెక్ట్. Ph: 9110559126 [H-781345]

SC మాల & క్రిస్టియన్/M.Tech (EEE)/ C.Govt. డిప్యూటీ మేనేజర్/SBI/ 65,000/- pm/ 5'4" ఎత్తు/ 26 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 9676995093 [HA-13609]

SC మాల/B.Tech/ C.Govt. బ్యాంక్ Asst. మేనేజర్/55,000/- pm/ 5'4" ఎత్తు/ 25 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 8341650195 [HA-13609]

బ్రాహ్మణ: 26/5'4"/B.Tech/ *28/5'3"/ B.Sc *30/5'4"/MBA/27/5'3"/ ఇంటర్ వధువులకు వరులు కావలెను కట్నాలు ఆశించని/ మధ్యతరగతి/ పురోహితులకు ప్రత్యేకం. Ph: 7207634758 [H-13609]

క్రిస్టియన్ మాల/40 లక్షల ఆస్తి/ ఏకైక కుమార్తె/ 25/5'4"/ B.Tech/ C. Govt. Asst. మేనేజర్/కెనరా బ్యాంక్/50,000/- pm/ అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 6309258463 [HA-13609]

రజక/ఏకైక కుమార్తె / C.A /చార్టర్డ్ అకౌంటెంట్/50,000/- pm/ 5'4" ఎత్తు/ 26 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 8897389698 [HA-13609]

II డైవర్స్/CNOB 32 సం॥/ 5'4"/B.Tech/SWE/Job 10L P/A/Own House అందమైన వధువుకు తగిన వరుడు కావలెను. 8897091964 [HA-10942]

Reddy, Widow 37 సం॥లు, 18 సం॥లు వయస్సు గల పాప ఉన్నది. ఉద్యోగస్తుడు గాని, బాగా స్థిరపడిన Reddy వరుడు కావలెను ✆ : 94417 57088 [R-73]

Sunni Muslim/30/5'6"/Parents Invite Correspondence for their Beautiful Daughter, Looking for a Well Settled Groom Working in Hyd. 9949344520 [H-792895]

Reddy Br. 26/5'6"/B.Tech (Bits) MS-USA/200Cr. *24/5'5"/B.Tech- MS-USA. 20Cr. *25/5'6"/B.Tech, SWE, 20Cr. Cont: P.P.Reddy-9391198332 [H-189212]

Reddy/30/5'5"/MD (Pediatrics) 15Cr. *24/5'5"/MD (Radiology) 2nd yr. *25/5'5"/MD (Gynic). Cont : P.P.Reddy-9391198332 [H-189212]

★★

Wanted Bridegroom for BARIKI / SC MBBS / 26 yrs / 5'5" / medium to fair complexion, NEET PG aspirant, suitable Super Specialist / Specialist doctor. contact WhatsApp : Retd. Professor No: 9949442343. NO MEDIATORS Pls. [A-776762]

వేదికలు



కుల పట్టింపులేని అన్ని కులాల వారికి 1వ/2వ/లేట్/విడో/పెన్షనర్స్ స్త్రీలకు & పురుషులకు వ: 21-80 సం॥ పెళ్లి సంబంధాలు త్వరగా చూడబడును. సంప్ర: 8886577413 [H-788771]

రజక వివాహ వేదిక (1994)/ డాక్టర్స్/ ఇంజినీర్స్/ Abroad/ USA/ UK/ B.Ed/ Govt Job సంబంధాలకై సంప్రదించండి ఫోన్: 8106303155/ 9391265304. [H-781243]

రెండవ పెళ్లి సంబంధాలు మాత్రమే. అన్ని కులాలకు వయస్సుతో నిమిత్తం లేకుండా మంచి పేరు, సాంప్రదాయ పద్ధతి మరియు ఇల్లరికం సంబంధాలు కలవు. Ph: 9346631045 [H-780719]

వడ్డెర వధువు వివాహ సంబంధాలు కుదుర్చబడును. దేశ, విదేశ తక్షణ సంబంధాల కొరకు సంప్రదించండి: 9381553423 [HA-13611]

శుభమస్తు మ్యారేజ్ బ్యూరో TM/Est: 1995, గౌడ, ఈడిగ, శెట్టి బలిజ, 1st/2nd దేశ/విదేశ సంబంధాలకై సం॥ S.వాములు గౌడ్, లింగాల కాంప్లెక్స్, DSNR, Hyd. వ్యవస్థాపకురాలు: స్వర్గీయ S.శారదాగౌడ్, Ph: 8790690809 [H-781497]

ధృవ మ్యారేజెస్. అన్ని కులాల వారికి 1/2/విడో/డైవర్స్ తగిన సంబంధాలు చూడబడును. 22 నుండి 60 సం॥ వారికి. 9949395407 [H-780919]

కుల పట్టింపు లేని అన్ని కులముల వారికి మొదటి, రెండవ సంబంధములు చూడబడును. SWE, Govt, Pvt, Business మొదలగు సంబంధములు కలవు. 6301621607 [HA-10942]

సెకండ్ మ్యారేజీలకు మాత్రమే. అన్ని కులాలవారికి వయస్సుతో నిమిత్తం లేకుండా ఫాస్ట్ సెటిల్‌మెంట్ చేయబడును. సంప్ర: 8555980066/6302543297 [HA-10941]

Brahmin పెళ్ళి సంబంధాలకై సంప్ర: Verified Profilesతో నమ్మకమైన సంస్థ: Srinivas Ph: 8500688938/ Blue Trend Matrimonial (P) Ltd. [HA-13616]

Reddy పెళ్ళి సంబంధాలకై సంప్ర: Verified Profilesతో నమ్మకమైన సంస్థ: Srinivas Ph: 8500688938/ Blue Trend Matrimonial (P) Ltd. [HA-13616]

Kamma-Kapu పెళ్ళి సంబంధాలకై సంప్ర: Verified Profilesతో నమ్మకమైన సంస్థ. Srinivas Ph: 8500688938/ Blue Trend Matrimonial (P) Ltd. [HA-13616]

Madiga - Mala పెళ్ళి సంబంధాలకై సంప్ర: Verified Profilesతో నమ్మకమైన సంస్థ. Shyam, Ph: 7702272594/ Blue Trend Matrimonial (P) Ltd. [HA-13616]

Christian పెళ్ళి సంబంధాలకై సంప్ర: Verified Profilesతో నమ్మకమైన సంస్థ: Shyam, Ph: 7702272594/ Blue Trend Matrimonial (P) Ltd. [HA-13616]

పెళ్లి-పెళ్లి-పెళ్లి. ఎక్కడ ! ఎప్పుడు!! ఎలా !!! సాఫ్ట్‌వేర్స్, డాక్టర్స్, అబ్రాడ్‌లిప్ వారికి ప్రత్యేక శ్రద్ధతో ఫాస్ట్ సెటిల్‌మెంట్. 20 years, పూర్ణ మ్యాట్రిమోని, తిరుపతి, 7093722724. [T-1455]

వాసవి విజయవాడ వారి ఆధ్వర్యంలో 9-7-23 తేది ఉ. 9 గం॥లకు 63వ ఆర్యవైశ్య వధూవరుల ఉచిత వివాహ పరిచయ వేదిక మరియు మ. 2 గం॥లకు 18వ పునర్వివాహ పరిచయవేదిక విజయవాడ, KBN కాలేజీలో జరుగును. వివరాలకు ✆ 99895 00130 [B-422]

Only Reddys కళ్యాణం మ్యారేజ్ బ్యూరో, గచ్చిబౌలి ఆంధ్రా, తెలంగాణ, US, UK, AS, Canada సంబంధములు కుదుర్చబడును. 9392234044, 9849517613 [G-785792]

★

Free Registration బ్రాహ్మణ మరియు అన్ని కులాల SWE, Govt. Doctors, MNC Matches, Late & 2nd Matches కై సంప్రదించండి: 9704656103, 9533608887 (Whatsapp). [HA-245]

పద్మశాలి వధూవరుల స్వయంవరం (Online) 9th July Free Registration. bhavanimatrimony.com. Hyderabad. Ph: 9704656103, 9533608887 [HA-195]

★★

గాంధర్వ మ్యారేజెస్ : ఆంధ్ర మరియు తెలంగాణ అంతటా అన్ని కులముల మతముల వారికి సంబంధాలు చూడబడును. 8985611100. [C-785857]

మాల (క్రైస్తవ, హిందూ) B.Tech, M.Tech, MS, MBA, MBBS చదువులతో డాక్టర్స్, సాఫ్ట్‌వేర్, బ్యాంక్, Govt జాబ్ చేస్తున్న వధూవరుల వివరాలకు Kalyanamala.org. ✆ 94405 45049. [B-1193455]

నేడే సింహగిరి ప్రదక్షిణ

సాక్షి, విశాఖపట్నం: శ్రీవరాహ లక్ష్మీనరసింహ స్వామి గిరి ప్రదక్షిణ ఆదివారం ఉదయం 6 గంటలకు ప్రారంభం కానుంది. విశాఖపట్నంలోని సింహాచలం క్షేత్రంలో వెలసిన సింహగిరి తొలి పావంచా వద్ద కొబ్బరికాయ కొట్టి భక్తులు గిరి ప్రదక్షిణ ప్రారంభిస్తారు. మధ్యాహ్నం 2 గంటలకు సింహాద్రి అప్పన్న ప్రచార రథం గిరి ప్రదక్షిణ జరిగే మార్గం గుండా ప్రారంభమవుతుంది. ఇందుకు సంబంధించి జిల్లా యంత్రాంగం పూర్తి ఏర్పాట్లు చేపట్టింది. రెవెన్యూ, దేవదాయ, వైద్యారోగ్య శాఖలతో పాటు జీవీఎంసీ అధికారులు పలుమార్లు సమీక్షలు నిర్వహించారు. గిరి ప్రదక్షిణ కొండచుట్టూ గల 32కి.మీ. మార్గంలో సాగుతుంది. 16 భారీ వైద్య శిబిరాలు, స్టాఫ్ నర్సులు, ఇతర వైద్యసిబ్బందితో 15 సాధారణ మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేశారు. ప్రతి 2 కి.మీ. ఒక అంబులెన్స్ చొప్పున మొత్తం 16 అంబులెన్స్‌లను సిద్ధం చేశారు. వీటితో పాటు పలు ప్రైవేట్ ఆస్పత్రులు సైతం స్వచ్ఛందంగా వైద్య శిబిరాల్ని ఏర్పాటు చేస్తున్నాయి.

రాజ్యాంగ స్వరూపాన్ని మార్చే ప్రయత్నమే యూనిఫాం సివిల్ కోడ్

ముస్లిం జేఏసీ రాష్ట్ర కన్వీనర్ మునీర్‌అహ్మద్ షేక్



మునీర్ అహ్మద్ షేక్

లబ్బీపేట(విజయవాడ తూర్పు): కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెడతామంటున్న యూనిఫాం సివిల్ కోడ్‌తో రాజ్యాంగ స్వరూపాన్ని మార్చే ప్రయత్నం చేస్తున్నారని ముస్లిం జేఏసీ రాష్ట్ర కన్వీనర్, ఆలిండియా మిల్లీ కౌన్సిల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మునీర్ అహ్మద్ షేక్ అన్నారు. విజయవాడలో శనివారం మీడియాతో మాట్లాడుతూ లౌకిక, ప్రజాస్వామ్య దేశంలో ఉమ్మడి పౌరస్మృతి సాధించడం సాధ్యం కాని అంశమన్నారు. గిరిజనులు, బడుగు, బలహీనవర్గాలు వివాహ సంప్రదాయాలు, వారసత్వపు హక్కులు దత్తత వంటి అనేక విషయాల్లో వారి వారి ధర్మాలను అనుసరిస్తున్నారని చెప్పారు.

కనిపించే దైవం.. డాక్టర్లు

- టీడీపీ పాలనలో సెల్‌ఫోన్ వెలుగులో ఆపరేషన్లు
- సీఎం జగన్ హయాంలో వైద్య రంగం పూర్తిగా బలోపేతం
- 'డాక్టర్స్ డే' కార్యక్రమంలో మంత్రి విడదల రజిని

గుంటూరు మెడికల్/చిలకలూరిపేట: కనిపించే దైవం వైద్యులేనని.. వారు ఎంతో మంది ప్రాణాలను నిలబెడుతున్నారని వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజిని అన్నారు. గుంటూరు ప్రభుత్వాస్పత్రిలో శనివారం 'డాక్టర్స్ డే'ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఉమ్మడి ఏపీలో వైద్య రంగంలో సంస్కరణలు తీసుకొచ్చిన నాయకుడు దివంగత సీఎం డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి అని చెప్పారు. 'డాక్టర్స్ డే'లో బీసీ రాయ్‌తో పాటు డాక్టర్ వైఎస్సార్‌ను కూడా స్మరించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఆరోగ్యశ్రీతో పాటు 108 అంబులెన్సులు, 104 వాహనాలు తదితర గొప్ప కార్యక్రమాలను ప్రవేశపెట్టి.. ఎంతో మంది ప్రాణాలను కాపాడారని కొనియాడారు. ఆ తర్వాత వైద్య, ఆరోగ్య రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చిన ఘనత సీఎం జగన్‌కు దక్కుతుందన్నారు. ప్రభుత్వాస్పత్రులను అభివృద్ధి చేసేందుకు 'నాడు-నేడు' కింద ఏకంగా రూ.16 వేల కోట్లకు పైగా నిధులను వైఎస్ జగన్ ప్రభుత్వం ఖర్చు చేస్తోందని చెప్పారు. గ్రామస్థాయి నుంచి బోధనాస్పత్రుల వరకు అన్నింటినీ అత్యాధునిక వసతులతో తీర్చిదిద్దుతున్నట్లు తెలిపారు. ఫ్యామిలీ డాక్టర్ విధానం ద్వారా రాష్ట్ర ప్రజలకు సీఎం జగన్ ఎంతో మేలు చేస్తున్నారని వివరించారు. ప్రభుత్వ వైద్యుడు రోగి ఇంటికే వెళ్లి సేవలందించడం గొప్ప విషయమన్నారు. వైద్య, ఆరోగ్య రంగంలో వేలాది ఖాళీలను భర్తీ చేస్తూ.. వైద్యులపై భారాన్ని తగ్గిస్తున్నామన్నారు. ఇదే గుంటూరు ప్రభుత్వాస్పత్రిలో టీడీపీ పాలనలో సెల్‌ఫోన్ వెలుగులో ఆపరేషన్లు చేశారని గుర్తు చేశారు. ఇప్పుడు గుంటూరు ప్రభుత్వ సమగ్రాస్పత్రిని పూర్తి స్థాయిలో అభివృద్ధి చేస్తున్నామన్నారు. అంతకుముందు రోగులకు పండ్లు పంపిణీ చేశారు. అలాగే నాట్కో ఫౌండేషన్ వైస్ చైర్మన్ నన్నపనేని సదాశివరావు, డాక్టర్లు పాదిల ప్రసాద్, గంగా లక్ష్మి, బూసిరెడ్డి నరేంద్రరెడ్డి, సుధాకర్, రాజేంద్రప్రసాద్, తారకనాథ్, మద్దినేని గోపాలకృష్ణయ్య, మురళీ బాబూరావు, ఫణిభూషణ్, రాజేంద్రప్రసాద్, సుబ్రహ్మణ్యం, కేఎస్ఎన్ చారి తదితరులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మంత్రి విడదల రజిని

ప్రతి ఒక్కరికీ లబ్ధి చేకూర్చేందుకు..

ప్రభుత్వ పథకాలను అర్హులందరికీ అందించేందుకు, సమస్యలు ఏవైనా ఉంటే పరిష్కరించేందుకు, ఎలాంటి ఫీజు లేకుండా ధ్రువీకరణ పత్రాలు అందజేసేందుకు 'జగనన్న సురక్ష' కార్యక్రమం చేపట్టినట్లు మంత్రి రజిని చెప్పారు. పల్నాడు జిల్లా చిలకలూరిపేటలో శనివారం ఆమె మీడియాతో మాట్లాడారు. సంక్షేమ పథకాలకు అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ న్యాయం చేయాలన్న ఆశయంతో సీఎం జగన్ ఈ కార్యక్రమానికి నాంది పలికారని తెలిపారు. దేశంలోనే ఇలాంటి గొప్ప కార్యక్రమం ఏ రాష్ట్రంలోనూ లేదన్నారు. మీడియా కూడా సహకరించి ప్రజలకు మేలు కలిగేలా ప్రచారం కల్పించాలని కోరారు.

గ్రామ స్థాయిలో క్యాన్సర్ స్క్రీనింగ్ జరగాలి

వైద్య ఆరోగ్య శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఎంటీ కృష్ణబాబు

గుంటూరు మెడికల్/లబ్బీపేట(విజయవాడ తూర్పు) : గ్రామ స్థాయిలోనే క్యాన్సర్ స్క్రీనింగ్ జరగాలని, పైలెట్ ప్రాజెక్టుగా అనకాపల్లి జిల్లాను తీసుకున్నామని వైద్య ఆరోగ్య శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఎంటీ కృష్ణబాబు చెప్పారు. గుంటూరు జీజీహెచ్ నాట్కో క్యాన్సర్ సెంటర్‌లో శనివారం నేషనల్ క్యాన్సర్ గ్రిడ్(ఎన్‌సీజీ) ఏపీ చాప్టర్ రాష్ట్ర స్థాయి వార్షిక సమావేశం రెండో రోజు కార్యక్రమానికి కృష్ణబాబు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. వైజాగ్ కేజీహెచ్, కర్నూలు జీజీహెచ్‌లలో ఆరు నెలల్లోగా పూర్తి స్థాయిలో క్యాన్సర్ చికిత్సలు అందుబాటులోకి తెస్తామన్నారు. భవిష్యత్‌లో కాకినాడ, అనంతపురంలలో పూర్తి స్థాయి క్యాన్సర్ చికిత్సలు అందుబాటులోకొస్తాయని తెలిపారు. అన్ని ప్రైవేట్ ఆస్పత్రులు నేషనల్ క్యాన్సర్ గ్రిడ్ ఏపీ చాప్టర్ గొడుగు కిందకు రావాలన్నారు. గతేడాదిలో ఆరోగ్య శ్రీ కింద క్యాన్సర్ చికిత్సకు రూ.600 కోట్లు ప్రభుత్వం వెచ్చించిందని చెప్పారు. ప్రైవేట్ ఆస్పత్రుల్లో నేషనల్ క్యాన్సర్ గ్రిడ్ ఏర్పడి ఏడాదవుతున్నా క్యాన్సర్ రోగుల వివరాల్ని ఎందుకు నమోదు చేయలేదని ప్రశ్నించారు. గుంటూరు జీజీహెచ్‌లో నాట్కో క్యాన్సర్ సెంటర్ ఏ1 స్థాయికి పెంచుతామని, మరో ఆరు నెలల్లో పెట్ సీటీ స్కాన్ వైద్య పరికరాన్ని ఇస్తామని వెల్లడించారు. సమావేశానికి ముందు పలువురు వైద్య అధికారులతో కృష్ణబాబు నాట్కో క్యాన్సర్ సెంటర్‌లో సమీక్ష నిర్వహించారు. కార్యక్రమంలో ఆరోగ్యశ్రీ సీఈవో ఎంఎన్ హరేంధిరప్రసాద్, ఏపీఎంఎస్ఐడీసీ ఎండీ మురళీధర్ తదితరులు పాల్గొన్నారు.



వైద్యాధికారులతో సమీక్షలో ఎంటీ కృష్ణబాబు

సికిల్ సెల్ ఎనీమియా నిర్మూలనకు కార్యాచరణ

రాష్ట్రంలో సికిల్ సెల్ ఎనీమియాను పూర్తిస్థాయిలో నిర్మూలించేందుకు కార్యాచరణ ప్రణాళిక రూపొందించి అమలు చేయనున్నట్లు ఎంటీ కృష్ణబాబు అన్నారు. జాతీయ సికిల్ సెల్ ఎనీమియా నిర్మూలన ఉద్యమ కార్యక్రమాన్ని శనివారం ప్రధాని నరేంద్ర మోదీ మధ్యప్రదేశ్ నుంచి వర్చువల్‌గా ప్రారంభించారు. విజయవాడ సిద్ధార్థ వైద్య కళాశాల లెక్చర్ గ్యాలరీ నుంచి మంత్రి విడదల రజిని, ఎంటీ కృష్ణబాబు, ఆరోగ్య, కుటుంబ సంక్షేమశాఖ కమిషనర్ జె.నివాస్‌లు వర్చువల్‌గా హాజరయ్యారు.

వైద్యరంగంలో రాష్ట్ర ప్రభుత్వ కృషి అభినందనీయం

ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ జి.రవికృష్ణ

కర్నూలు(హాస్పిటల్): వైద్యరంగంలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలు అభినందనీయమని ఇండియన్ మెడికల్ అసోసియేషన్(ఐఎంఏ) రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ జి.రవికృష్ణ అన్నారు. కర్నూలులో ఐఎంఏ నూతన భవన ప్రారంభోత్సవం శనివారం జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన డాక్టర్ జి.రవికృష్ణ మాట్లాడుతూ వైఎస్సార్ ఆరోగ్యశ్రీ, ఫ్యామిలీ ఫిజీషియన్ విధానం అమలుతోపాటు వైద్యుల పోస్టుల భర్తీ, వైద్యులకు పదోన్నతులు కల్పించడం వైద్యరంగంపై ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధిని తెలియజేస్తోందన్నారు. కేవలం 20 పడకలు ఉన్న ఆస్పత్రిలోనూ ఆరోగ్యశ్రీ అమలు చేస్తుండటంతో చిన్నచిన్న పట్టణాల్లోనూ పేదలకు ఈ పథకం ద్వారా వైద్యసేవలు మరింత చేరువ అవుతున్నాయని చెప్పారు. ఈ-ప్రిస్క్రిప్షన్ విధానం అమలు చేస్తే శిక్షణలేని వ్యక్తులు వైద్యం చేయడాన్ని అరికట్టవచ్చని అభిప్రాయపడ్డారు. రోగుల మధ్య అంతరాన్ని తగ్గించేందుకు 'ఆవో.. గాంవ్ చలే' కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు.

ఎస్సీ రైతులకు ప్రభుత్వ ఊతం

- రాష్ట్రంలో 29,272 మంది ఎస్సీ రైతుల ఎంపిక
- ఒక్కొక్కరికీ రూ.10వేల విలువైన కిట్ పంపిణీ

సాక్షి, అమరావతి: ఎస్సీ రైతులు ప్రకృతి వ్యవసాయం చేసేలా ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తోంది. వ్యవసాయ ఉపకరణాల పంపిణీ, శిక్షణ ఇచ్చేందుకు ప్రభుత్వం రూ.60కోట్లు కేటాయించింది. రాష్ట్రంలో దాదాపు 90వేల రైతు కుటుంబాలు ప్రకృతి వ్యవసాయం చేస్తున్నాయి. వారిలో 29,272 ఎస్సీ రైతులను గుర్తించి వారికి అవసరమైన సహకారాన్ని అందించి ప్రోత్సహిస్తోంది. జీరో బడ్జెట్ సహజసిద్ధమైన సాగు (జడ్‌బీఎన్ఎఫ్) కోసం ఒక్కో రైతుకు రూ.10వేల విలువైన కిట్‌ను అందిస్తున్నారు. ఈ కిట్‌లో విత్తనాలు, లింగాకర్షక బుట్టలు, కషాయాలు తయారు చేసేందుకు ఉపయోగపడే డ్రమ్ములు, టార్పాలిన్ పట్టాలు వంటివి అందిస్తున్నారు. ఎస్సీ కార్పొరేషన్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సహకారంతో ఎస్సీ రైతులు ప్రకృతి సాగుపై దృష్టి సారిస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రకృతి వ్యవసాయ సాగు చేపట్టిన రైతులకు ప్రత్యేకంగా నైపుణ్యాభివృద్ధి శాఖ ద్వారా శిక్షణ ఇస్తున్నారు. జీరో బడ్జెట్ నేచురల్ ఫార్మింగ్ కోసం విత్తన శుద్ధి దగ్గర్నుంచి సాగు పద్ధతులు, సహజసిద్ధమైన ద్రావణాల తయారీ వంటి అనేక పద్ధతులపై శిక్షణ ఇస్తున్నారు. ఎరువులు, పురుగుమందుల విచ్చలవిడి వినియోగంతో కలుషితమైన మట్టిని తిరిగి ఆరోగ్యవంతంగా మార్చేందుకు అనుసరించాల్సిన పద్ధతులను వ్యవసాయం-ఉద్యానవన శాఖల ద్వారా అవగాహన కల్పిస్తున్నారు. భూసారాన్ని పెంపొందించేందుకు అవసరమైన ఎరువు, సహజ ద్రవ ఎరువులు, జీవామృతం తయారీని నేర్పుతున్నారు.

క్లుప్తంగా...

మాచ్‌ఖండ్‌లో రికార్డు స్థాయిలో విద్యుత్ ఉత్పత్తి



ముంచంగిపుట్టు (అల్లూరి సీతారామరాజు జిల్లా): ఆంధ్రా–ఒడిశా రాష్ట్రాలు సంయుక్తంగా నిర్వహిస్తున్న మాచ్‌ఖండ్ జల విద్యుత్ కేంద్రంలో విద్యుత్ ఉత్పాదన గాడిలో పడింది. చాలా సంవత్సరాల తర్వాత రికార్డు స్థాయిలో విద్యుత్ ఉత్పాదన జరిగింది. ప్రస్తుతం ఆరు జనరేటర్ల సాయంతో 118 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి జరుగుతోంది. దీంతో జూన్ నెలలో రికార్డు స్థాయిలో 79.042 మిలియన్ యూనిట్లు ఉత్పాదన జరిగింది. మాచ్‌ఖండ్ జల విద్యుత్ కేంద్రం ఇన్‌చార్జి ఎస్ఈ బి.గోవిందరాజులు శనివారం మాట్లాడుతూ ప్రాజెక్టు అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది కష్టానికి తగిన ఫలితం దక్కిందన్నారు. రానున్న రోజుల్లో నూరుశాతం విద్యుత్ ఉత్పాదన జరిగేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

సింహాద్రి ఎన్టీపీసీలో మూడో యూనిట్ షట్‌డౌన్

పరవాడ: అనకాపల్లి జిల్లా పరవాడ సమీపంలోని సింహాద్రి ఎన్టీపీసీలో 500 మెగావాట్ల సామర్థ్యం కలిగిన మూడో యూనిట్‌లో చేపట్టనున్న వార్షిక మరమ్మతుల నేపథ్యంలో శనివారం తెల్లవారు జామున విద్యుదుత్పత్తిని నిలిపివేశారు. యూనిట్‌లో 45 రోజుల పాటు నిర్వహించే వార్షిక మరమ్మతులు పూర్తి కాగానే యూనిట్ నుంచి విద్యుదుత్పత్తిని పునరుద్ధరిస్తారు. ప్రస్తుతం 1, 2, 4 యూనిట్ల నుంచి యథావిధిగా విద్యుదుత్పత్తి జరుగుతుందని ఎన్టీపీసీ అధికారులు తెలిపారు.

విమానంలో మైనర్ బాలికకు లైంగిక వేధింపులు

- నిందితుడికి రిమాండ్

సాక్షి బెంగళూరు : లైంగిక వేధింపుల ఆరోపణలపై బెంగళూరులోని కెంపేగౌడ అంతర్జాతీయ విమానాశ్రయం పోలీసులు తమిళనాడుకు చెందిన అమ్మవాసై మురుగేషన్ (51) అనే వ్యక్తిని అరెస్టు చేశారు. మంగళవారం రాత్రి దోహా నుంచి బెంగళూరుకు వస్తున్న విమానంలో 13 ఏళ్ల మైనర్ బాలికతో మురుగేషన్ అసభ్యంగా ప్రవర్తించాడని బాలిక తండ్రి క్యాబిన్ క్రూ సిబ్బందికి ఫిర్యాదు చేశాడు. విమానం బెంగళూరు ఎయిర్‌పోర్టుకు చేరుకోగానే వారు మురుగేషన్‌ను పోలీసులకు అప్పగించారు. అనంతరం బాలిక తండ్రి కెంపేగౌడ అంతర్జాతీయ విమానాశ్రయ పోలీసు స్టేషన్‌లో సైతం మురుగేషన్‌పై ఫిర్యాదు చేశాడు. వారు కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరచగా, జ్యుడీషియల్ కస్టడీకి తరలించాలని ఆదేశించింది. మురుగేషన్ దోహాలోని ఒక ప్రైవేటు కంపెనీలో పీఆర్‌వోగా పని చేస్తున్నాడు. కాగా, తాను ఎలాంటి తప్పు చేయలేదని మురుగేషన్ వాపోతుండడం గమనార్హం.

పిల్లలు తండ్రి వద్దే ఉంటామంటే.. అక్రమ నిర్బంధం కాదు

పిల్లలకు తండ్రే సహజ సంరక్షకుడు

- అక్రమ నిర్బంధం లేనప్పుడు హెబియస్ కార్పస్ పిటిషన్ విచారణ సాధ్యం కాదు
- పిల్లలను భర్త అక్రమంగా నిర్బంధించారంటూ ఓ మహిళ పిటిషన్
- పిల్లలతో స్వయంగా మాట్లాడిన న్యాయమూర్తులు
- తండ్రి వద్దే ఉంటామని చెప్పిన పిల్లలు
- వారు తండ్రి అక్రమ నిర్బంధంలో లేరని స్పష్టీకరణ



సాక్షి, అమరావతి : 'పిల్లలు ఇష్టపూర్వకంగా, స్వచ్ఛందంగా తండ్రి వద్ద ఉంటే అది అక్రమ నిర్బంధం కాదు. పిల్లలకు తండ్రే సహజ సంరక్షకుడు. సహజ సంరక్షకుడిగా పిల్లలను తన సంరక్షణలో పెట్టుకునేందుకు తండ్రి అర్హుడు. హెబియస్ కార్పస్ పిటిషన్ విచారణకు అక్రమ నిర్బంధమే పరమావధి. అక్రమ నిర్బంధం లేదా అక్రమ కస్టడీ లేనప్పుడు హెబియస్ కార్పస్ పిటిషన్‌ను విచారించడం సాధ్యం కాదు' అని హైకోర్టు తేల్చి చెప్పింది. తన పిల్లలను తన భర్త అక్రమంగా నిర్బంధించారంటూ ఓ మహిళ దాఖలు చేసిన హెబియస్ కార్పస్ పిటిషన్‌ను తోసిపుచ్చింది. పిల్లల అభిప్రాయాన్ని స్వయంగా తెలుసుకున్న అనంతరం న్యాయమూర్తులు జస్టిస్ చీకటి మానవేంద్రనాథ్ రాయ్, జస్టిస్ తర్లాడ రాజశేఖరరావు ధర్మాసనం ఇటీవల తీర్పు వెలువరించింది. తండ్రి వద్దే ఉంటామని పిల్లలు స్పష్టంగా చెప్పినందున, పిల్లల కస్టడీ కావాలనుకుంటే చట్ట ప్రకారం సివిల్ కోర్టును ఆశ్రయించవచ్చని ఆ మహిళకు సూచించింది. ఆమె పిటిషన్ దాఖలు చేసుకుంటే తాము వ్యక్తపరిచిన అభిప్రాయాలతో సంబంధం లేకుండా స్వతంత్రంగా విచారించాలని కింది కోర్టును ఆదేశించింది.

తన పిల్లలను తన భర్త డాక్టర్ భానుమూర్తి అక్రమంగా నిర్బంధించారని, వారిని కోర్టు ముందు హాజరు పరిచేలా పోలీసులను ఆదేశించాలని కోరుతూ చిత్తూరు జిల్లాకు చెందిన దేవప్రియ శిరీష హైకోర్టులో హెబియస్ కార్పస్ పిటిషన్ దాఖలు చేశారు. హాస్టల్‌లో ఉంటూ ఇంటర్ చదువుతున్న తన కుమార్తెను, అలాగే ఏడేళ్ల కుమారుడిని తన భర్త బలవంతంగా తీసుకెళ్లిపోయారని తెలిపింది. ఈ వ్యాజ్యంపై జస్టిస్ మానవేంద్రనాథ్ రాయ్ ధర్మాసనం విచారణ జరిపింది. పిటిషనర్ తరపు న్యాయవాది వాదనలు వినిపిస్తూ.. పిటిషనర్ భర్త ఆమెను వదిలేసి మరో మహిళతో ఉంటున్నారని, అలాంటి వ్యక్తి వద్ద పిల్లలను ఉంచడం ప్రమాదకరమని అన్నారు. ధర్మాసనం ఆదేశాల మేరకు ఇద్దరు పిల్లలను పోలీసులు కోర్టు ముందు హాజరుపరిచారు. పిల్లలతో న్యాయమూర్తులు మాట్లాడారు. 17 ఏళ్ల కుమార్తె మానసికంగా చాలా పరిపక్వతతో ఉన్నట్లు ధర్మాసనం తెలిపింది. హాస్టల్ నుంచి తనను తండ్రి బలవంతంగా తీసుకెళ్లలేదని, పరీక్షల అనంతరం వేసవి సెలవుల్లో తండ్రి వద్ద ఉండేందుకు తానే వెళ్లానని కుమార్తె చెప్పినట్లు పేర్కొంది. ఏడేళ్ల కుమారుడు కూడా తండ్రితోనే ఉంటానని చెప్పాడని తెలిపింది. తండ్రితో పాటు ఉంటున్న మహిళతో కలిసి తాము తండ్రి వద్దే సంతోషంగా ఉంటామని వారిద్దరూ ధర్మాసనానికి తెలిపారు. పిల్లల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకున్న ధర్మాసనం, తండ్రి వద్ద ఉండటం పిల్లలకు ప్రమాదకరం కాదని స్పష్టం చేసింది. వారి ఇష్టానుసారమే తండ్రి వద్ద ఉంటున్నారని తెలిపింది. దీనిని అక్రమ నిర్బంధంగా చెప్పడం సాధ్యం కాదంది. దేవప్రియ శిరీష దాఖలు చేసిన పిటిషన్‌ను పరిష్కరిస్తున్నట్లు తెలిపింది.

అర్హత గల పిల్లలు పాఠశాలల్లో ఉండేలా చేద్దాం : ప్రవీణ్ ప్రకాష్



సాక్షి, అమరావతి: అర్హత గల పిల్లలంతా పాఠశాలల్లో ఉండేలా జిల్లా విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని పాఠశాల విద్యాశాఖ ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్ ఆదేశించారు. నూరు శాతం జీఈఆర్ సాధించేందుకు రాబోవు 15 రోజులు చాలా కీలకమైనవిగా శనివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. సెప్టెంబర్ ఒకటి 2005 తర్వాత, 31 ఆగస్టు 2018 ముందు జన్మించిన పిల్లలు తప్పనిసరిగా పాఠశాల లేదా కళాశాలలో ఉండాలన్నారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) ఆదేశాల మేరకు ఈ అంశాన్ని జిల్లా కలెక్టర్లు ప్రతి రోజూ సమీక్షించడంతో పాటు పిల్లల చేరికపై స్థానికంగా వలంటీర్ల సహకారం తీసుకోవాలని సూచించారు. గత విద్యా సంవత్సరంలో పది, ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షల తర్వాత కూడా ఉత్తీర్ణత సాధించని విద్యార్థులకు తిరిగి ప్రవేశాలు కల్పించాలన్నారు. ఐదు, ఎనిమిది, పది తరగతులు పాసైన విద్యార్థులంతా నూరుశాతం పైతరగతుల్లో ఉండాలని, విద్యార్థి సమాచార పోర్టల్‌లో వారందరి పేర్లను నమోదు చేయాలని ఆదేశించారు. జిల్లా కలెక్టర్లకు సహకారం అందించేందుకు నలుగురు సీనియర్ అధికారులు అందుబాటులో ఉంటారన్నారు.

ఎన్ఎస్‌టీఎల్ డైరెక్టర్‌గా అబ్రహం బాధ్యతల స్వీకరణ



శ్రీనివాసరావు నుంచి బాధ్యతలు స్వీకరిస్తున్న అబ్రహం

సాక్షి, విశాఖపట్నం :నేవల్ సైన్స్ అండ్ టెక్నాలజీ ల్యాబొరేటరీస్(ఎన్ఎస్‌టీఎల్) డైరెక్టర్‌గా డాక్టర్ అబ్రహం వర్గీస్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. పూర్వపు డైరెక్టర్ డాక్టర్ శ్రీనివాసరావు డీఆర్‌డీవోకు బదిలీ కావడంతో ఆయన స్థానంలో అబ్రహాన్ని రక్షణ మంత్రిత్వ శాఖ నియమించింది.నౌకా దళ వ్యవస్థ రూపకల్పన, అభివృద్ధిలో మూడు దశాబ్దాలుగా సేవలందిస్తున్నారు. ఐఈఈఈ విశాఖపట్నం బే–సెక్షన్ చైర్మన్‌గానూ వ్యవహరించారు.

పాస్‌పోర్టు పోగొట్టుకుని.. మతిస్థిమితం కోల్పోయి..

బంగ్లా మహిళకు విశాఖలోని ప్రభుత్వ మానసిక ఆస్పత్రిలో చికిత్స



సూపరింటెండెంట్‌తో మాట్లాడుతున్న బంగ్లాదేశ్ అధికారులు

ఏయూక్యాంపస్: భారత దేశ పర్యటనకు వచ్చి బంధువుల నుంచి తప్పిపోయి, పాస్‌పోర్టు పోగొట్టుకుని, మానసిక అనారోగ్యానికి గురయిన మహిళ వివరాలను బంగ్లాదేశ్ అధికారులు పరిశీలించారు. 2019 సంవత్సరంలో గుర్తుతెలియని, మతిస్థిమితం లేని మహిళ పోలీసుల సహాయంతో విశాఖలోని ప్రభుత్వ మానసిక ఆస్పత్రిలో చేరింది. చికిత్స అందించిన వైద్యులు ఆమె వివరాలు తెలుసుకునే ప్రయత్నం చేశారు. బంగ్లాదేశీయురాలని తెలుసుకున్న అధికారులు ఇంటెలిజెన్స్, బంగ్లాదేశ్ దేశ రాయబార కార్యాలయానికి సమాచారం అందించారు. వాసవ్య మహిళా మండలి ప్రతినిధి మాధవి ప్రత్యేక చొరవ తీసుకుని ఆస్పత్రిలో చేరిన మహిళ పేరు రహీమ అక్తర్‌గా గుర్తించారు. బంగ్లాదేశ్‌లోని వారి కుటుంబ సభ్యుల చిరునామా సేకరించారు. శనివారం బంగ్లాదేశ్ కాన్సులర్ మినిస్టర్ సెలిమ్ మహమ్మద్ జహంగీర్, అసిస్టెంట్ కాన్సులర్ రవి శర్మ ప్రభుత్వ మానసిక ఆస్పత్రికి స్వయంగా వచ్చి మహిళ వివరాలు తెలుసుకున్నారు. కాగా, రహీమ అక్తర్‌ను త్వరలోనే బంగ్లాదేశ్‌కు తీసుకువెళతారని ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కేవీ రామిరెడ్డి తెలిపారు.

అన్ని రైతు బజార్లలో సబ్సిడీ టమాటా విక్రయం

- సీఎం ఆదేశాలతో మార్కెటింగ్ శాఖ ద్వారా టమాటా సేకరణ
- మార్కెటింగ్ శాఖ కమిషనర్ రాహుల్ పాండే



సాక్షి, అమరావతి: రాష్ట్రంలోని ప్రధాన నగరాలు, పట్టణ ప్రాంతాల్లోని అన్ని రైతుబజార్లలో సబ్సిడీ టమాటా విక్రయిస్తున్నట్లు మార్కెటింగ్ శాఖ కమిషనర్ రాహుల్ పాండే తెలిపారు. ఏప్రిల్–మే నెలల్లో ఉధృతంగా వీచిన వడగాలులు, ఆ తర్వాత కురుస్తున్న ఆకస్మిక వర్షాలతో మహారాష్ట్రతో పాటు పలు రాష్ట్రాల్లో పంట దెబ్బతిని దిగుబడులు గణనీయంగా తగ్గడంతో మార్కెట్‌లో టమాటా ధరలు పెరిగాయన్నారు. రాష్ట్రంలోని మదనపల్లి వ్యవసాయ మార్కెట్‌లోనే ప్రస్తుతం క్వాలిటీని బట్టి కిలో రూ.86 నుంచి రూ.124 వరకు పలుకుతున్నదన్నారు. వినియోగదారులపై ధరల భారం పడకూడదన్న సంకల్పంతో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు మార్కెట్ ఇంటర్ వెన్షన్ స్కీమ్ కింద మార్కెటింగ్ శాఖ ద్వారా మార్కెట్‌లో జోక్యం చేసుకుని రైతుల నుంచి గిట్టుబాటు ధరకు టమాటా కొనుగోలు చేస్తున్నామన్నారు. ప్రభుత్వానికి ఆర్థిక భారమైనప్పటికీ కిలో రూ.100కుపైగా కొనుగోలు చేసి.. రైతు బజార్లలో కిలో రూ.50కే విక్రయిస్తున్నామని చెప్పారు. ఇప్పటికే వైఎస్సార్, విశాఖ, కర్నూలు, విజయవాడ, గుంటూరు, తిరుపతి, నెల్లూరు, వంటి ప్రధాన నగరాల్లోని రైతుబజార్లలో ప్రత్యేక కౌంటర్ల ద్వారా సబ్సిడీ టమాటా విక్రయాలు చేపట్టామని, రానున్న రెండు మూడు రోజుల్లో రాష్ట్రంలోని అన్ని రైతుబజార్లకు విస్తరింపజేస్తామని రాహుల్ పాండే వివరించారు.

పారదర్శకంగా పంటల బీమా

- 30 వేల పంట కోత ప్రయోగాలు
- వాస్తవాలు తెలుసుకోకుండా అడ్డగోలు రాతలు
- ఈనాడు కథనాన్ని ఖండించిన వ్యవసాయ శాఖ



సాక్షి, అమరావతి:రైతుపై పైసా భారం లేకుండా ఈ–పంటలో నమోదే ప్రామాణికంగా ఉచిత పంటల బీమా అమలు చేస్తున్న ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అని వ్యవసాయ శాఖ కమిషనర్ చేవూరు హరికిరణ్ స్పష్టం చేశారు. 'ఉచిత పంటల బీమా.. అంతా మాయ' శీర్షికన ఈనాడు ప్రచురించిన కథనాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్టు శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాష్ట్రంలో సాగవుతున్న వ్యవసాయ, ఉద్యాన పంటలను జాయింట్ అజమాయిషీ కింద ఈ పంటలో నమోదు చేయడంతోపాటు 93 శాతం రైతుల బయోమెట్రిక్ అథంటికేషన్ పూర్తి చేశామన్నారు. ఈ–క్రాప్ నమోదు చేసి ప్రతి రైతుకు రశీదు కూ డా ఇస్తున్నామన్నారు. కొత్తగా ఎవరి పేర్లను చేర్చడం, తీ సేయడం కానీ చేయడం లేదన్నారు. ఖరీఫ్–2022 సీజన్‌కు సంబంధించి 10.20 లక్షల మంది అర్హత పొందితే. వారికి రూ.1, 117.21 కోట్ల బీమా పరిహారాన్ని జూలై 8న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పంపిణీ చేస్తార న్నారు. ఈ పథకం ద్వారా గడిచిన నాలుగేళ్లుగా లబ్ధి పొందుతున్న రైతులను అయోమయానికి గురిచేయాలన్న ఏకైక లక్ష్యంతో ఈనాడు నిత్యం అబద్ధాలను అచ్చువేస్తోందన్నారు.

30 వేల పంట కోత ప్రయోగాలు చేశాం

దిగుబడి ఆధారిత పంట నష్టం అంచనాలను లెక్కించేందుకు రాష్ట్ర వ్యాప్తంగా 30 వేల పంట కోత ప్రయోగాలు చేసినట్టు హరికిరణ్ పేర్కొన్నారు. వాతావరణ ఆధారిత పంట నష్టం అంచనా కోసం రాష్ట్ర వ్యాప్తంగా 2,817 వాతావరణ కేంద్రాల్లో నమోదైన సమాచారాన్ని (అధిక/లోటు వర్షపాతం, ఉష్ణోగ్రతలు) పరిగణనలోకి తీసుకుని బీమా పరిహారాన్ని లెక్కించామన్నారు. సత్యదూరమైన ఇలాంటి కథనాలతో రైతులను గందరగోళానికి గురి చేయడం మానుకోవాలని హితవు పలికారు.

పవన్.. ఎమ్మెల్యేగా కూడా గెలవలేవు

- ఎంపీ నందిగం సురేష్



సాక్షి, అమరావతి: వారాహి లారీ ఎక్కి తిరుగుతూ.. సభ జరిగిన చోటల్లా ఎందుకంత ఆవేశంతో ఊగిపోతున్నావంటూ జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్‌పై ఎంపీ నందిగం సురేష్ మండిపడ్డారు. ఇలాగైతే ఆకు రౌడీవి కాగలవేమో.. ఎమ్మెల్యేగా కూడా గెలవలేవు అన్నారు. శనివారం తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ.. పవన్‌కళ్యాణ్ రాజకీయ నాయకుడిలా వ్యవహరించడం లేదని.. అసాంఘిక శక్తిలా వీరంగం చేస్తూ రాష్ట్రానికి హానికరమైన వ్యక్తిగా తయారయ్యారని ధ్వజమెత్తారు. 2014 నుంచి అలసట లేకుండా చంద్రబాబుకు బానిసత్వం చేస్తున్నారని ఎద్దేవా చేశారు. ప్రజాబలం ఉన్న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ఒంటరిగా ఎదుర్కొనే ధైర్యం లేక చంద్రబాబు, పవన్‌కళ్యాణ్ వంద తలలు పెట్టుకుని కసరత్తు చేస్తున్నారని విమర్శించారు.

ఏ క్లాస్ నుంచి ప్యాకేజీ అందుకున్నావ్?

అమరావతిలో పేదలకు సీఎం వైఎస్ జగన్ ఇళ్ల స్థలాలు ఇస్తుంటే అడ్డుకున్న చంద్రబాబును పెత్తందారు అనకుండా ఎలా పిలుస్తామని పవన్‌ను ఎంపీ నందిగం ప్రశ్నించారు. 'ప్యాకేజీని ఏ క్లాస్ నుంచి అందుకున్నావ్. 2019 ఎన్నికల్లో నువ్వు పోటీ చేసిన స్థానాల్లో ఖర్చు పెట్టిన డబ్బు ఏ క్లాస్ నుంచి వచ్చింది. పేదలకు ఇళ్ల పట్టాలు ఇవ్వొద్దని వ్యతిరేకించడం ఏరకమైన క్లాస్ వార్. పేద పిల్లలకు ఇంగ్లిష్ మీడియంను వ్యతిరేకించడం ఏ క్లాస్‌వార్' అంటూ నిలదీశారు.

అభిరుచికి అగ్ర తాంబూలం



- వివిధ రుచులతో మళ్లీ ఊపందుకున్న కిళ్లీ
- విందు భోజనాల్లో చివరిదైనా దీనిని పెద్దపీటే
- మత్తు ప్రవేశంతో చాన్నాళ్లు దూరమైన పాన్
- ఇప్పుడు రకరకాల ఫ్లేవర్స్‌తో మనసు దోచుకుంటున్న స్వీట్‌కిళ్లీ

కొవ్వూరు: ఆకులో వక్కాపెట్టి...సున్నం మెట్టి. ..చిలకా చుట్టి...ముద్దుగా నోట్లో పెట్టి అంటూ దంపతులను ఆన్యోన్యతను కిళ్లీ ద్వారా చాటారు పాటల రచయిత వేటూరి. పాట మాటలా ఉన్నా కిళ్లీది మాత్రం జీవితంలో ముఖ్యమైన పాత్రే. విందు భోజనం తర్వాత అందరి కళ్లూ ఆత్రంగా వెతికేది దీనినే. ఇది ఉంటేనే పరిపూర్ణం. ఒకప్పుడు ఘనమైన పాత్ర పోషించిన కిళ్లీపై మత్తు ప్రభావం పడిన తర్వాత జనాభిప్రాయం మారిపోయింది. ఒక్కమాటలో చెప్పాలంటే కిళ్లీ వేసుకోవడం తప్పు అనే భావన ఏర్పడింది. ఆరోగ్యానికి హానిని తలపెట్టే కారకాలు జోడించడంతో నెమ్మదినెమ్మదిగా దూరమయ్యారు కిళ్లీ ప్రేమికులు.

గతంలో పెద్దపాత్రే

గతంలో భోజనమంటే ఆకు వక్కా ఉండాల్సిందే. ఇంట్లోనే చాలామంది దీనిని తయారు చేసుకుని భోజనానంతరం వేసుకునేవారు. ఇది చాన్నాళ్లుగా అలవాటుగా సాగింది. తమలపాకుల సాగు కూడా ఎక్కువగా ఉండేది. పూర్వపు తూర్పు గోదావరి జిల్లాలోని తుని రూరల్ మండలంలో తమలపాకు సాగు ఎక్కువే. దూర ప్రాంతాలకు కూడా ఎగుమతులు జరిగేవి. పెళ్లిళ్లు లేదా మరే శుభకార్యం నిర్వహించినా కిళ్లీ ఉండాల్సిందే. తిన్న ఆహారాన్ని అరిగించే గొప్ప శక్తి దీనికి ఉండటమే ఇందుకు కారణం. గతంలో చిన్నపాటి బడ్డీ షాపులను కిళ్లీబడ్డీలుగా వ్యవహరిస్తుంచేవారు. ఇప్పటికి కొందరు అదే పేరు వాడుతుంటారు. ఈ బడ్డీలలో తప్పనిసరిగా కిళ్లీ విక్రయించేవారు. శ్రమతో కూడిన పని అయినా కష్టమర్లను దూరం చేసుకోలేక చిరు వ్యాపారులు కిళ్లీ తయారు చేస్తుంటారు.

మారిన ట్రెండు

ఇప్పుడు ట్రెండ్ మారింది. మిఠాయి కిళ్లీ పలు రూపాలను సంతరించుకుంది. మళ్లీ ఉనికిని పదిలపర్చుకుంటోంది. పసందైన రుచులతో అందుబాటులోకి వచ్చింది. అన్నీ వయస్సుల వారిని ఆకట్టుకుంటోంది. విందు భోజనాల్లో మళ్లీ తనదైన ప్రత్యేక పాత్ర పోషిస్తోంది. ఫంక్షన్లలో ఎన్ని రకాల కిళ్లీలు పెడితే అంత గొప్పగా ఫీలవుతున్నారు. మిఠాయి కిళ్లీలో 20 నుంచి 25 రకాల వరకు వచ్చాయంటే విస్తుపోవాల్సిందే. సాధారణ కిళ్లీ ఖరీదు రూ.10 నుంచి రూ.15 వరకు ఉంటుంది. కానీ ఇప్పుడు రకరకాల ఫ్లేవర్లు అద్దుతున్నారు. చాక్లెట్, వెనీలా,ఖర్జూరం,యాపిల్, స్ట్రాబెర్రీ, బ్లూబెర్రి,పైనాపిల్,ఆరంజ్, మిక్స్‌డ్‌ఫ్రూట్ ఫాన్, యాలకుల ఫాన్, వాటర్ మిలన్ (పుచ్చ కాయ), మామిడి, ఆరంజ్,డబుల్ యాపిల్, ఫైర్ కిళ్లీ అంటూ రక రకాల రుచుల్లో మార్కెట్లో లభ్యమవుతున్నాయి. ఇలాంటి కిళ్లీ ఖరీదు రూ.30 వరకు ఉంటోంది. చిన్న పిల్లల అభిరుచికి తగ్గట్టు వివిధ ఫ్లేవర్స్ అందుబాటులోకి వచ్చాయి. సుమారు వెయ్యి మందితో ఫంక్షన్ నిర్వహిస్తే కిళ్లీ బడ్జట్ రూ.15వేలు నుంచి రూ.30 వేల వరకూ ఉంటోంది.



అభిరుచులకు అనుగుణంగా..



జనం అభిరుచులకు అనుగుణంగా కిళ్లీలు తయారు చేస్తున్నాం. వంటింట్లో వాడుకునే సుగంధ ద్రవ్యాలు,సరకులతోనే తయారుచేస్తాం. 20కి పైగా రకాల పాన్ లున్నాయి. ఉభయ గోదావరి జిల్లాల్లో ఫంక్షన్లకు కిళ్లీలు అందజేస్తున్నాం. కొత్తగా ఫ్లైవర్స్‌తో తయారు చేయడం వల్ల ఈ మధ్య డిమాండ్ బాగుంది.

–లాలం రాజేష్, కోటిపల్లి బస్టాండ్,రాజమహేంద్రవరం

Published and printed by V. Murali on behalf of Jagati Publications Limited, Published from Vishnu Motor Plaza, 2nd Floor, 31-A, Jawaharlal Nehru Road, Ekkattuthangal, Chennai -600 032 and Printed Jagati Publications Limited, Survey No.172, Vegata Village, Jadigenalhalli, Hoskote Taluk,Bangaluru Rural Dist, MNS Printers Private Limited, Survey no. 76/1, Noombal Village, Velappanchavadi, Poonamallee High Road, Chennai - 600 077. Impression Printing & Packaging Limited, C-18-19-20, Sector -59, Noida, Uttar Pradesh-201 301, Dangat Media Pvt Ltd.,22 Dighe MIDC, Navi Mumbai, Maharashtra- 400708. Editor: V. Murali, (Responsible for selection of News under the PRB Act)
RNI No:TNTEL/2008/25943